

# 2014-2015 లో మేషరాశి ఫలితములు

| ఆదాయం -14 | వ్యయం - 02 | రాజ - 04 | అవ -05 |
|---|---|---|---|

**అశ్విని 1, 2, 3, 4 పాదములు, భరణి 1, 2, 3, 4 పాదములు, కృత్తిక 1వ పాదముల యందు జన్మించిన వారు "చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, ఆ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మేషరాశికి చెందినవారు.**

## 2014-2015 సంవత్సర ఫలితములు

**మేషరాశి -** మేషరాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. కఠినమైన కొన్ని సమస్యల పరిష్కారానికి దారి దొరుకుతుంది. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా బాధ్యతలు పెరుగుతాయి. కళా సాహిత్య రంగాల పరంగా మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. సంతాన పురోగతి బాగుంటుంది. ఉద్యోగంలో బదిలీ యత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఉన్న స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. స్వగృహ నిర్మాణం కల నెరవేరుతుంది. విద్యా సంబంధమైన అంశాలు కలిసి వస్తాయి. మూడింట ఉన్న గురుగ్రహం వల్ల పెద్ద వాళ్ళ అండదండలు లభిస్తాయి. వివాదాస్పద వ్యవహారాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు. అయినప్పటికీ వివాదాస్పద వ్యవహారాలు మిమ్మల్నే వెతుక్కుంటూ వస్తాయి. అయితే మీకున్న మంచి పేరు వల్ల సమస్యలను అధిగమించగలుగుతారు. శత్రువర్గం బలహీనపడటం మీకు లాభించే అంశంగా మారుతుంది. బినామీ పేర్లతో వ్యాపారాలు చేసి లాభపడతారు. దుష్ప్రచారాలు పట్టించుకోకుండా మీ పని మీరు చేసుకుపోవడం వల్ల సానుకూల ఫలితాలను సాధిస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. సహోదర వర్గం వల్ల మేలు కలుగుతుంది. రాజకీయపరమైన నిర్ణయాలు లాభిస్తాయి. నయవంచకుల సలహాలను పక్కన బెడతారు. ఉన్నతాధికారులు మీ శ్రమని గుర్తిస్తారు. పిల్లల విద్యావిషయమై వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకోవాలనే ఆలోచనలు వస్తాయి. సహోద్యోగులు మీమీద పుట్టిస్తున్న పుకార్లు ఉత్తివేనని నిరూపించుకుంటారు. ముఖ్యమైన సభలకు, సమావేశాలకు ఆహ్వానాలు అందుతాయి. బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. అవార్డులు, రివార్డులు వస్తాయి. దొంగస్వామీజీల మోసకారి మాటలు నమ్మి నష్టపోయే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. ముఖ్యమైన విషయాలు గోప్యంగా ఉంచటం వల్ల ఎంతగానో లాభపడతారు. మీరు ఊహించని ఒక నూతన బాధ్యతను సంతోషంగా స్వీకరిస్తారు. బదిలీ కోరుకునే వారికి ఉద్యోగంలో బదిలీ లభిస్తుంది. విదేశీ ఉద్యోగ, విద్యాయత్నాలు ఫలిస్తాయి. ప్రతిష్మాత్మకమైన యూనివర్సిటీల్లో సీటు లభిస్తుంది. కార్యాలయంలో సహోద్యోగుల తగాదాలు తారాస్థాయికి చేరతాయి. బంధువుల్లో కూడా విభేదాలు పతాక స్థాయికి చేరతాయి. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మీరు మౌనం పాటిస్తారు.

---

ప్రేక్షక పాత్ర వహిస్తారు. టి.వి., సినీ యాంకర్లకు, కళాకారులకు నూతన అవకాశాలు కలిసి వస్తాయి. వచ్చిన అవకాశాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటారు. దురభ్యాసాలకు, విందులు, వినోదాలకు దూరంగా ఉంటారు. సంగీత, సాహిత్యాది, లలితకళల పట్ల ఆసక్తి కనబరుస్తారు. సంతానం అభివృద్ధి వల్ల, సమాజంలో వాళ్ళు చేస్తున్న కార్యక్రమాల వల్ల మీ పరపతి, గౌరవం పెరుగుతుంది. నిరుద్యోగులైన విద్యావంతులకు తాత్కాలిక ఉద్యోగాలు, పార్టుటైం ఉద్యోగాలు లభిస్తాయి. సంవత్సర ద్వితీయార్థంలో ఉద్యోగాలు పర్మినెంటు అవుతాయి. వాహన యోగ్యత, స్వగృహ యోగ్యత గోచరిస్తున్నాయి. కలలు కనే స్వాతంత్ర్యం, హక్కు మనకి ఉంది. కానీ అవి నిజం చేయటమా? వద్దా? అన్నది భగవంతుడి సంకల్పంతోనే సాధ్యమవుతుంది. ఎప్పుడో ఒరిగిపోయిన (గతించిన) జీవుల జ్ఞాపకాలు మనస్సును బాధిస్తాయి. మీరు చేసిన ఆధ్యాత్మిక కార్యక్రమాల తాలూకు విషయాలు పదిమంది మెచ్చుకునేలా ఉంటాయి. చాలామంది మీ మార్గాన్నే అనుసరిస్తారు. మానసిక సంతోషంకోసమే ధర్మకార్యాలు చేస్తారు. ప్రచారం కోసం కాదు. మనల్ని మనం సంస్కరించుకుంటే సమాజాన్ని ఉద్ధరించినట్లే అని భావిస్తారు. ఎవరూ చెప్పకుండా మీకు మీరే కొన్ని మార్పులు తెచ్చుకుంటారు. తృతీయ, చతుర్థ స్థానాలలో సంచరించు గురు గ్రహ ప్రభావం, సప్తమ, అష్టమ స్థానాలలో సంచరించు శని గ్రహ ప్రభావం ఒకటవ, పన్నెండవ స్థానంలో సంచరించు కేతు గ్రహ ప్రభావం, సప్తమ, షష్ఠమ స్థానాలలో సంచరించు రాహుగ్రహ ప్రభావం, గురు శుక్ర మౌఢ్యములు రవి, చంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. మనం ఇతరులకు ఏమి చేసాం అన్నది ఆలోచించండి. ఇతరులు మీకు ఏమి చేశారని ఆలోచించవద్దు. నిరాశ చెందవద్దు. మీ కర్తవ్యాన్ని మీరు నిర్వహిస్తారు. ఫలితం కోసం ఎదురుచూడరు. శారీరక రుగ్మతల కన్నా, మానసిక రుగ్మతలు చాలా ప్రమాదకరమని గ్రహిస్తారు. అసూయ, ద్వేషాలకు దూరంగా ఉంటారు. మంచి జరిగినా, చెడు జరిగినా ఏమాత్రం ప్రతిస్పందన ఉండదు. ఇది మీకు మీరుగా తెచ్చుకున్న మార్పు. విదేశాలలో ఉన్న మీ బంధువర్గానికి, మిత్రులకు ఇక్కడి ఆస్తులు కొనుగోలు చేయటంలో సహకరిస్తారు. బాధ్యత అంతా మీరే తీసుకొని ఆస్తులు కొంటారు. ఆస్తుల విలువ రెట్టింపు అవుతుంది. బంధుమిత్రుల సంతోషానికి అవధులు ఉండవు. సన్నిహితులు ఇచ్చిన బహుమానాలు స్వీకరించరు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలకు, సేవాసంస్థలకు, సాంస్కృతిక సేవాసంస్థలకు మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. కష్టపడటంలో ఉన్న ఆనందాన్ని గుర్తిస్తారు. మీరు చెప్పే మంచి మాటలు, బోధనలు అందరికీ నచ్చుతాయి. అందరూ ఆచరిస్తారు. మీ ఇంట్లో వాళ్ళకి మాత్రం మీ మాటలు రుచించవు. కుటుంబ వ్యవహారాలను నిర్లక్ష్యం చేస్తున్నారనే అపవాదు వస్తుంది. ఎటువంటి విమర్శలకూ ప్రతిస్పందించకుండా నిండు కుండలాగా ఉంటారు. విలువ లేని వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చి మాట్లాడటానికి ఇష్టపడరు. ఆచరణలో మీ ఈ నిర్ణయం మంచి ఫలితాలనిస్తుంది. పోటీ పరీక్షలు, రాజకీయపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. సాంకేతిక పరమైన విద్యలో చక్కగా రాణిస్తారు. వ్యాపార సంబంధమైన విషయాలు కూడా లాభిస్తాయి. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల కొన్ని చికాకులు సంభవిస్తాయి, మీరు అభిమానించి ఆశపెట్టుకున్న వ్యక్తులు మంచి స్థితిని సాధిస్తారు. మీ మనోబలానికి, మనోధైర్యానికి కారణం అవుతారు. ఎన్ని విధాలుగా చెప్పినా మారని వ్యక్తులు కొంతమంది ఉంటారు. వాళ్లలో మార్పు తీసుకురాలేమని గ్రహించి వదిలివేస్తారు. దైవ సంకల్పం

---

తడికాళ్ళతో పడుకోరాదని ధర్మశాస్త్రం.

ముందు మానవుడు చాలా బలహీనుడని కొన్ని సంఘటనలు నిరూపిస్తాయి. మార్పు, పరివర్తన కాలానుగుణంగానే వస్తాయి గానీ మన ప్రయత్నాల వల్ల రావని గ్రహిస్తారు. ఇన్సూరెన్సుల విషయంలో జాగ్రత్త వహించండి. చోరభయం పొంచి ఉందని గ్రహించండి. పూర్వీకులు వ్రాసిన డాక్యుమెంట్లు, వీలునామాల్లోని లోపాలు కీలక సమయంలో ఇబ్బంది పెడతాయి. స్పష్టత లేని పెద్దల అభిప్రాయాలు సంకటానికి గురిచేస్తాయి. జ్ఞాపక శక్తిని పెంచుకునే ప్రయత్నాలు చేస్తారు. మార్షల్ ఆర్ట్సు పట్ల ఆకర్షితులు అవుతారు. అన్యభాషలు తెలుసుకోవటం చాలా అవసరం అని భావిస్తారు. ఈ దిశగా మీరు శక్తివంచన లేకుండా కృషి చేస్తారు. సహోదర, సహోదరి వర్గానికి రహస్యంగా ఆర్థిక సహాయం చేస్తారు. ఫ్యాన్సీ షాపుల వారికి, ఎలక్ట్రానిక్ వస్తువుల విక్రేతలకు, స్టేషనరీ వ్యాపారస్తులకు, బ్యూటీపార్లర్ల వారికి చేతి వృత్తుల పని వారికి, సుగంధ ద్రవ్య వ్యాపారులకు, ఎగ్జిబిషన్ కౌంటర్స్ వారికి, హోల్‌సేల్ వ్యాపారులకు అనుకూలంగా ఉంది. మీ ద్వారా ఎంతగానో సహాయం పొంది రాజకీయ పదవిని అలంకరించిన వారు ముఖ్యమైన సమయంలో సహాయం చేయకుండా ముఖం చాటు చేస్తారు. విలువైన భూముల్ని, వస్తువుల్ని కొనుగోలు చేస్తారు. వాటి విలువ చాలా పెరుగుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో ఉన్న వారికి మంచి లాభాలు వస్తాయి. వ్యాపారపరంగా నూతన నిర్ణయాలు తీసుకుంటారు. అవి సానుకూల ఫలితాలనిస్తాయి. ప్రజాదరణ పొందుతాయి. చెప్పుడు మాటలు విని అయినవాళ్లని దూరం చేసుకొని నష్టపోతారు. దురుసుగా మాట్లాడి అయినవాళ్లని దూరం చేసుకోవడం మంచి లక్షణం కాదు. కోపంలో మీరు ఇలా చేసినప్పటికీ వాస్తవాలను బేరీజు వేసుకుంటారు. విషయాలను కంటితో చూసి నిజాలను నిర్ధారించుకుంటారు. విలాసవంతమైన జీవితానికి కావాలనే దూరంగా ఉంటారు. అన్ని రంగాల కొనుగోలు యత్నాలు ఫలవంతం అవుతాయి. తోటలు కొనుగోలు విషయంలో నిపుణులను సంప్రదించి కొనుగోలు పూర్తి చేస్తారు. వస్త్రవ్యాపారం చేసుకునే వారికి సాధారణ ఫలితాలు ఉన్నాయి. శ్రమకి తగిన ఫలితం లభించదు. అన్నదమ్ముల మధ్య ప్రేమానురాగాలు బాగానే ఉంటాయి. నిర్మాణ రంగంలో రాణిస్తారు. మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు, నీటికి సంబంధించిన వ్యాపారాలు బాగుంటాయి. కోర్టు వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. అనుకూలమైన తీర్పులు వస్తాయి. ట్రావెల్స్, ఆటో మొబైల్స్ వ్యాపారం బాగుంటుంది. ఇతర పేర్లమీద చేసే వ్యాపారాలు బాగుంటాయి. భాగాల పంపిణీ ధరపై విభేదాలు పొడ చూపుతాయి. వివాదాలకు దూరంగా ఉండాలని మీ లాభాలు తగ్గించుకుంటారు. ఇతరుల పేరు మీద వ్యాపారాలు చేయకూడదని నిర్ణయించుకుంటారు. చెక్కులు బౌన్స్ అవ్వడం చికాకు కలిగించే వ్యవహారంగా మారుతుంది.

ఫైనాన్షియల్ స్కీమ్స్, లక్కీ డ్రాల వల్ల నష్టపోతారు. మొండి బాకీలు కొంతవరకు అనుకూలిస్తాయి. కొంత సొమ్ము చేతికి అందుతుంది. పాల ఉత్పత్తులు, ఇంటర్నెట్ సెంటర్, వైద్య పరికరాలు అమ్మే వ్యాపారాలు మీ అంచనాలకు మించి బాగుంటాయి. షేర్ల వ్యాపారం వల్ల నష్టపోతారు. ఆన్‌లైన్ వ్యాపారాలు వద్దు. వస్తు పద్ధతి విషయంలో మీరు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కొంత అపశృతులు చోటు చేసుకుంటాయి. శుభకార్యాలు చేస్తారు. మీ మీద ఉన్న బరువుబాధ్యతలు తీర్చుకుంటారు. పునర్వివాహ సంబంధ విషయాలు కూడా సానుకూల పడతాయి. కంప్యూటర్ దగ్గర అవసరాన్ని మించి ఎక్కువగా కూర్చోవద్దు. సినీ వినోదానికి,

టి.వి. వినోదానికి ప్రాముఖ్యతనిస్తారు. క్షమించరాని వ్యక్తులను కూడా క్షమించి వాళ్లకి ఒక దారి చూపిస్తారు. మీరు ఎంత చేసిననా వ్యక్తుల్లో మాత్రం మార్పు రాదు. అంతర్గత వేదన చెప్పుకోవడానికి మనుషులే కరువవుతారు. శుభకార్యాల నిమిత్తం ధనాన్ని విశేషంగా ఖర్చు చేస్తారు. అవినీతి పరులైన అధికారుల వల్ల కొన్ని చికాకులు ఏర్పడతాయి. అంతరాత్మ సాక్షిగా తీసుకున్న నిర్ణయాలకే కట్టుబడి ఉంటారు. ఉద్యోగపరంగా నూతన బాధ్యతలు సంతోషం కలిగిస్తాయి. మీడియాపరంగా మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. మీడియాపరంగా మీరు కోరుకున్న అవకాశాలు కలిసి వస్తాయి. కీలకమైన రాష్ట్రప్రభుత్వ ఉద్యోగం వస్తుంది. రాజకీయ పదవులలో ఉన్న వారికి అధికార దుర్వినియోగం అన్న అపవాదు వస్తుంది. జాగ్రత్త వహించండి. అవివాహితులైన వారికి వివాహ యోగ్యత ఉంది. సంతానం లేని వారికి సంతాన యోగ్యత ఉంది. మీ వ్యక్తిగత విషయాలను, కుటుంబ విషయాలను బహిర్గతం చేస్తున్న వ్యక్తిని గమనించి దూరంగా ఉంచుతారు. పాత స్నేహితులను, భాగస్వాములను కలిపి చర్చించి నూతన వ్యాపారం ప్రారంభిస్తారు. కొన్ని సందర్భాలలో చదివిన చదువుకూ, చేసే ఉద్యోగానికీ సంబంధం ఉండదు. బిజినెస్ మానేజ్‌మెంట్‌లో రాణిస్తారు. కొత్త బాధ్యతలు సరిగ్గా నిర్వర్తించలేక పోతున్నారన్న అపవాదులు, ఆరోపణలు వచ్చే అవకాశం ఉంది. అన్నింటికీ మీ శక్తిసామర్థ్యాలే జవాబు అవుతాయి. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహించండి. వీలైనంత వరకు సెల్ఫ్ డ్రైవింగ్‌కి దూరంగా ఉండండి. అభివృద్ధి సాధించడంకన్నా మీరు వెళ్ళి చేయలేని పనులను నిర్వహించడానికి అవసరమైన సామర్థ్యంగల సన్నిహితులు కరువవుతారు. యూనియన్లకు సంబంధించిన విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలు అవుతాయి. మీ వ్యక్తిగత పరపతి పెరగటంతో పాటు, శత్రువులు కూడా పెరుగుతారు. సమాజంలో ఓ స్థాయి కలిగిన వారు కూడా మీపై నిష్కారణంగా అసూయ, ద్వేషం పెంచుకుంటారు. నిత్యం నాగసింధూరం ధరించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ఉద్యోగపరంగా మీపై కక్ష సాధించాలనుకునే మీ పై అధికారికి స్థాన చలనం కలగడంతో మీరు ఊపిరి పీల్చుకుంటారు. మరొకరి తరపున మీరు లిఖితపూర్వకమైన అభ్యర్థనలు వ్రాయవలసి వస్తుంది. తప్పించుకోవడానికి మార్గం దొరకదు. మీకు అత్యంత సన్నిహితులైన వారికి అండదండగా ఉండి సహాయం చేస్తారు. బంధుమిత్రులకు సహాయం చేయటం వల్ల గృహంలో కొన్ని చికాకులు ఎదురవుతాయి. మీ సంతాన విషయంలో ముఖ్యంగా వారి చదువుల నిమిత్తం కొన్ని స్పష్టమైన నిర్ణయాలు చేయవలసి వస్తుంది. అధిక ధనం చెల్లించవలసిన పరిస్థితి రావచ్చు పెండింగ్‌లో ఉన్న బిల్లులు సమయానికి చేతికి అందుతాయి. గురుగ్రహ ప్రభావం వల్ల వాహనాన్ని మారుస్తారు. మనోధైర్యం కోల్పోకుండా సంఘటనలను ధైర్యంగా ఎదుర్కొంటారు. ప్రభుత్వపరమైన ఉత్తర్వులు, కాంట్రాక్టులు మీ అంచనాల మేరకు ఫలిస్తాయి. సాంకేతిక కారణాల వల్ల కొన్ని ఆస్తులను అమ్మడానికి ఆటంకాలు వస్తాయి. వృత్తి ఉద్యోగాల పరంగా మీ కంటే పెద్ద స్థాయి కలిగిన వారిలో ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఉభయులకు ఆసక్తికరమైన అంశాలపై ఒప్పందం కుదురుతుంది. ఆరోగ్యపరమైన విషయాలలో కొంత జాగ్రత్తలు అవసరం. పార్శ్వపు నొప్పి బాధించవచ్చు. ఇ.ఎన్.టి. సమస్యలు రావచ్చు. గతంలో పాల్గొన్న క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అప్పటి పరిచయాలు, సర్టిఫికెట్లు ఇప్పుడు మీకు ఉపయోగపడతాయి. మానసిక ప్రశాంతతకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. ప్రాథమికంగా చిన్న కోర్టులలో తీర్పులు మీకు

అనుకూలంగా వస్తాయి. అయినప్పటికీ అంతం లేని అలోచనలతో మీ మనసు ఆందోళనకి గురి అవుతుంది. దూరప్రాంతాల నుండి వచ్చే వార్తల వల్ల మీ మనస్సు, పనులు సానుకూల పడతాయి. కుదుట పడతాయి. కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలు, పంచాయితీలలో లావాదేవీలు మీకు అనుకూలంగా ఉంటాయి. సంవత్సర ద్వితీయార్థంలో ఆర్థిక ప్రణాళికలు, నూతనమైన రూపు రేఖలు దిద్దుకుంటాయి. రావలసిన బకాయిలకు గట్టి హామీ లభిస్తుంది. కొన్ని అభ్యుదయకర కార్యక్రమాలను మీకు పట్టనట్టుగా చూడవలసి వస్తుంది. ఆరోపణలు వస్తాయని తెలిసి కూడా కొన్ని బాధ్యతల్ని స్వీకరిస్తారు. ఇది సరియైన నిర్ణయం అని భావించే మీ అంతరాత్మసాక్షిగా న్యాయం చేయడానికి మీరు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారు. ఖర్చులు తగ్గించుకోవడానికి మీరు చేసే పనులు ఫలించవు. ఈ సంవత్సరం శక్తికంకణం ధరించాలి. రుద్రపాశుపత హోమం చేయాలి. సొంతవాళ్ళ వల్ల ఊహించని అధర్మ నిర్ణయాలు వినవలసి వస్తుంది. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండి, అందరి దృష్టిలో ధర్మమూర్తులుగా ప్రఖ్యాతిగాంచిన వారు మీ విషయంలో అధర్మ నిర్ణయాలు చేస్తారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు సైతం మీ పట్ల విపక్ష చూపిస్తారు. మీరు ఒక ప్రాంతానికో, కులానికో చెందిన వారుగా ముద్రవేస్తారు. మీ అభివృద్ధి చూసి ఓర్చుకోలేని వాళ్లు మీరు ఇవ్వవలసిన స్వల్ప మొత్తం కోసం పదేపదే విసిగిస్తారు. అయితే పెద్ద మొత్తంలో మీకు రావలసిన ధనానికి సంబంధించి తేదీలేని వాయిదాలు వేసే ప్రబుద్ధులు తారసపడతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో, పూజా కార్యక్రమాల్లో ఏకాగ్రత కుదురుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో ఉద్యోగపరంగా మీరు కోరుకున్న అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. ముఖ్యమైన కార్యక్రమాలకు సంబంధించి ప్రాథమిక చర్చలకు, వ్రాతకోతలను పూర్తి చేయగలుగుతారు. సమష్టిగా వ్యాపారాన్ని ప్రారంభించి విజయపథంలో నడిపిస్తారు. సిబ్బందికి, భాగస్వాములకు మీ మనస్తత్వం అర్థం కాక విధిలేని పరిస్థితుల్లో మిమ్మల్ని అంటిపెట్టుకొని ఉంటారు. సంస్థలో గ్రూపు రాజకీయాలు లేకుండా చేస్తారు. కొన్ని అవినీతి భాండాలకు సంబంధించిన విషయాల సెగ మీ సన్నిహితుల్ని ఇబ్బంది పెడుతుంది. వాస్తవాలను వెలికితీసే బాధ్యత నెత్తిన వేసుకొని మీ వాళ్ళు నిర్దోషులని నిరూపిస్తారు. ఎవరి మాటలు లెక్క చేయకుండా ధర్మబద్ధంగా మీ బాధ్యతలు నిర్వర్తిస్తారు. జాతకం ప్రకారం ఏ రుద్రాక్ష మీకు సరిపోతుందో అదే మీరు ధరించండి. మొత్తం మీద ఈ సంవత్సరం మేషరాశి వారికి అభివృద్ధి కనిపిస్తుంది. ముఖ్యమైన బాధ్యతల్ని విజయవంతంగా నిర్వహించగలుగుతారు.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు సంప్రదించండి. 8466932223/4/5 - 9014126121,**

**మేషరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం ఎక్కువగా అనుకూల ఫలితాలు సూచిస్తున్నాయి. జీవితాశయం సాధిస్తారు. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. మంచి ఉద్యోగం చేస్తారు. విద్యా సంబంధమైన విషయాల్లో పురోగతి బాగుంటుంది. వైద్యవిద్యకి సంబంధించిన మీ కృషి ఫలిస్తుంది. అవివాహితులైన స్త్రీకి వివాహ కాలం. సంతానంలేని వారికి సంతాన ప్రాప్తి. మీరు ఎంతగానో అభిమానించిన వ్యక్తిని సమాజం కోసం వదులుకోవలసి వస్తుంది. ఎంతో కష్టతరమైన కార్యక్రమాల్ని ఎవరి ప్రోత్సాహం లేకుండా ఒంటరిగా పోరాడి సాధిస్తారు. కుటుంబ బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తిస్తారు. కుటుంబానికి అండగా నిలబడతారు. పదవిలో ఉండి పదిమందికి సహాయపడతారు. మీకు మీరుగా ఏమీ చేసుకోలేరు. సంతాన సంబంధ విషయాల్లో స్వల్ప ఒడిదుడుకులు ఏర్పడతాయి. మొండిగా ఉన్న సంతాన విషయంలో

ఎంతో ఓర్పు వహిస్తారు. మెల్లగా మంచి మాటలతో వారిని దారిలో పెట్టగలుగుతారు. జీవితభాగస్వామితో విభేదాలు వస్తాయి. సర్దుకొని పోవడానికి ప్రయత్నిస్తారు. కొందరి విషయంలో జీవితభాగస్వామితో విసిగిపోయి విడిపోవడం సంభవిస్తుంది. మీ మంచితనాన్ని అలుసుగా తీసుకొని మీమీద పెత్తనం చేసే స్త్రీల విషయంలో కాస్త ఆలస్యంగా ప్రతిఘటిస్తారు. మీతో వైరం పెట్టుకోవడానికే భయం కలిగే పరిస్థితులు సృష్టిస్తారు. సహోదర, సహోదరీ వర్గానికి అండగా ఉంటారు. ఇచ్చిన చేబదులు తిరిగి రాదు. జాగ్రత్త వహించండి. ఇతరులకు ఇచ్చిన ధనం అప్పుకాదు, దానం అని భావించండి. ఆరోగ్యపరమైన విషయాల్లో జాగ్రత్త తీసుకోవాలి. ఎలర్జీ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. చాలామంది మీ మీద చూపిస్తున్న ప్రేమాభిమానాలు మీరున్న స్థితిని చూసి, మీరు సంపాదిస్తున్న ధనాన్ని చూసి మాత్రమేనని ఆలస్యంగా గ్రహిస్తారు. ఆభరణాలు, వాహనం కొనుగోలు చేస్తారు. సెంటిమెంటు వస్తువుల విషయంలో జాగ్రత్త వహించండి. నిజం నిప్పులాంటిది అది ఎప్పటికైనా బయటపడుతుంది. అదే విధంగా మీ నిజాయితీ వెలుగుచూస్తుంది. గోరంతలు, కొండంతలుగా చేసి మీమీద అపవాదులు ప్రచారం చేసిన వాళ్ళు తలదించుకునే పరిస్థితి వస్తుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపిస్తారు. దొంగ స్వామీజీలను నమ్మి నష్టపోతారు. ఉద్యోగంలో పదోన్నతులు వస్తాయి. కొన్ని సందర్భాలలో న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి వస్తుంది. క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతులు అందరికీ నచ్చుతాయి. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండండి. గతంలో నేర్చుకున్న ఇతర భాషల వల్ల బాధపడతారు. అసూయాగ్రస్తమైన ఈ సమాజంలో మీకు ఇష్టం లేని విషయాలు పట్టించుకోకండి. మీకు ఇష్టమైన విషయాలపైన దృష్టిని కేంద్రీకరించండి. సాధ్యమైనంత వరకు మీకు అనుకూలమైన వాతావరణంలో ఉండండి. ప్రభుత్వపరమైన ఉత్తర్వులు మీకు లాభాన్ని చేకూరుస్తాయి. సంగీత, సాహిత్య రంగాల్లో అవార్డులు, కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. జీవితంలో కొత్త వ్యక్తుల ప్రవేశం అనేక కొత్త మలుపులకు దారి తీస్తుంది. దూరప్రాంతాల్లో చదువుకోవాలన్న మీ ఆశ నెరవేరుతుంది. మీ మనస్సులో ఉన్న మాటని తెలియచేసి చాలామందికి విరోధి అవుతారు. తల్లిదండ్రులు, పెద్దలు, బంధువులతో విభేదాలు వచ్చే పరిస్థితులు సంభవిస్తాయి. ఆకస్మికంగా శుభకార్యాలు నిశ్చయం అవుతాయి. స్వయం సంపాదనతో స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. బ్యూటీపార్లర్లు లాభిస్తాయి. అలంకార సంబంధమైన వ్యాపారాలు, పరిశోధనలు లాభిస్తాయి. క్రూర మనస్తత్వం కలిగిన వ్యక్తులతో కొంతకాలం సహజీవనం చేయవలసి వస్తుంది. సుందరమైన, మనోహరమైన ప్రదేశాలను సందర్శిస్తారు. వంశాభివృద్ధి జరుగుతుంది. పెద్దల ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. మీ కష్టానికి దైవానుగ్రహం తోడవుతుంది. ప్రతిరోజూ లక్ష్మీతామర వత్తులతో, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి మంచి జరుగుతుంది.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**9849453449-040-24758435**

**గమనిక -: స్వాతిహెర్బల్స్‌కు సంబంధించిన పూజా సామగ్రి లేబుల్‌పై 040-24758435 నెంబరు చూసి కొనండి. నకిలీవి కొని మోసపోవద్దు. స్వాతిహెర్బల్స్ లేబుల్ పరిశీలించి తీసుకోండి.**



# 2014-2015 లో వృషభరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 08 | వ్యయం - 11 | రాజ - 07 | అవ - 05 |

**కృత్తిక 2, 3, 4, పాదములు, రోహిణి 4 పాదములు, మృగశిర 1, 2 పాదములందు పుట్టినవారు మరియు "ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వు, వె, వో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృషభరాశికి చెందినవారు.**

## 2014-2015 సంవత్సర ఫలితములు

**వృషభరాశి -** వృషభరాశి వారికి ఈ సంవత్సరం బాగుంది. జీవితాశయం నెరవేర్చుకోవడానికి విశేషంగా కృషి చేస్తారు. విద్యాసంబంధమైన విషయాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు, సాంకేతిక విద్య, వైద్య విద్యకు సంబంధించిన అంశాలు అతి కష్టం మీద సానుకూల పడతాయి. వివాహాది శుభకార్యాలకు సంబంధించిన విషయాలు సానుకూల పడతాయి. నూతన ఆస్తులను కొనుగోలు చేస్తారు. ప్రతిష్ఠాత్మకమైన యూనివర్సిటీల్లో సీటు లభిస్తుంది. రాజకీయపరమైన వ్యూహాలు లాభిస్తాయి. రాజకీయపరంగా వచ్చిన నూతన బాధ్యతల్ని వినూత్నంగా నిర్వహిస్తారు. శత్రువర్గాన్ని లెక్కచేయరు. రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులతో మంచి సంబంధ బాంధవ్యాలు కలిగి ఉంటారు. సమాజాన్ని మోసం చేస్తున్న వ్యక్తులను, సంస్థలను ప్రజాబలంతో ఎదుర్కొంటారు. అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తారు. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. మంచి ఉద్యోగం లభిస్తుంది. నిరుద్యోగులైన విద్యావంతుల కష్టాలు తీరతాయి. ఆరోగ్య సంబంధిత విషయాల్లో, సెల్ఫ్ డ్రైవింగ్ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. సహోదర, సహోదరీ వర్గానికి గోప్యంగా సహాయం చేస్తారు. కీలక సమయాల్లో వాళ్ళని ఆదుకుంటారు. సన్నిహితులు, మిత్రులు, మీ ద్వారా సాయం పొందుతారు. నూతన వ్యాపారం కలిసి వస్తుంది. ప్రస్తుతం చేస్తున్న వ్యాపారంలో చాలా రకాల మార్పులు చేస్తారు. దీర్ఘకాలిక ఋణాలు తీర్చివేస్తారు. మానసిక ప్రశాంతత కలిగి ఉంటారు. మీకు రావలసిన ధనం మాత్రం అంత సులభంగా చేతికి అందదు. లక్షల్లో ఇచ్చిన ధనాన్ని వేలల్లో వసూలు చేసుకుంటారు. హుందాగా కనపడటానికి, అలంకరణకు ప్రాముఖ్యతనిస్తారు. విలువైన కాస్మోటిక్స్‌ని పదేపదే కొనుగోలు చేస్తారు. కుటుంబంలో అశాంతి వాతావరణం లేకుండా మీకు మీరుగా చాలా వరకు సర్దుకుపోతారు. స్త్రీల వల్ల చికాకులు, విభేదాలు సంభవిస్తాయి. జ్యేష్ఠ కుమార్తె లేక జ్యేష్ఠ కుమారుడి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. శుభకార్యాలు మీ శక్తికి మించి ఘనంగా చేస్తారు. ఇది మీ బంధువుల్లోనూ, మిత్రుల్లోనూ అసూయకు దారి తీస్తుంది. అయినవాళ్ళే ప్రతిదానికి అసూయపడితే ఇక బయటి వాళ్ళ సంగతి ఏమిటి? అనే

ప్రశ్న ఉత్పన్నమవుతుంది. బాధ కలిగించే విషయాలను పట్టించుకోకూడదని నిర్ణయించుకుంటారు. బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు సమకూరుతాయి. కోర్టులలో ఉన్న వివాదాస్పద వ్యవహారాలు మీకు అనుకూలంగా మారతాయి. కోర్టు తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. మీ మంచి తనాన్ని ఆసరాగా తీసుకొని కొంతమంది బంధువులే మోసం చేయాలని అనుకుంటారు. ఎక్కడా సంతకాలు పెట్టకండి. మధ్యవర్తిగా ఉండవద్దు. అత్యవసరంగా సంతకాలు చేయాల్సిన పరిస్థితే వస్తే నిపుణుల సలహాలు తీసుకుని సంతకాలు చేయండి. మూతపడ్డ పరిశ్రమలను తక్కువ ధరకి కొనుగోలు చేసి తద్వారా వ్యాపారం ప్రారంభిస్తారు. ఇతరుల గుడ్‌విల్ మీకు ఉపయోగపడుతుంది.

మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలకు, సేవా సంస్థలకు మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. అదే సమయంలో కొన్ని విమర్శలు కూడా వినిపిస్తాయి. విమర్శల ద్వారా వచ్చిన సూచనలను పాటించి ఎక్కడా లోపం లేకుండా చేసుకుంటారు. ప్రతి విషయాన్నీ రెండు వైపులా ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు. ఇది మీకు లాభించే అంశం. కొన్ని విషయాల్లో నిర్ణయం తీసుకోకపోవడమే మంచి నిర్ణయం అని భావిస్తారు. మీరు మెతక మనిషి అని ఇతరులు వేలెత్తి చూపినా మీరు మాత్రం మీ వైఖరిని మార్చుకోరు. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. ఇతరులకి సంబంధించిన వస్తువులు, డాక్యుమెంట్లు మీ దగ్గర దాచి పెట్టాల్సిన పరిస్థితి వస్తే తిరస్కరించండి. ఎంత మీకు సన్నిహితులైనవారు అయినా సరే నిర్మొహమాటంగా వ్యవహరించండి. పార్టు టైం ఉద్యోగాలు చేస్తున్న వారికి, తాత్కాలిక ఉద్యోగాలు చేస్తున్న వారికి ఉద్యోగాలు పర్మనెంటు అవుతాయి. అనుకూలమైన గురుగ్రహ, శనిగ్రహ ప్రభావాల వల్ల అవివాహితులైన వారికి వివాహం కుదురుతుంది. కాస్త ఆలస్యమైనా మంచి సంబంధం కుదురుతుంది. వైవాహిక జీవితం బాగుంటుంది. అభిప్రాయాలు కుదరక కొంతమంది వ్యక్తులతో శాశ్వతంగా లేక చట్టబద్ధంగా విడిపోవటం జరుగుతుంది. అవినీతిపరులైన అధికారులకు దూరంగా ఉంటారు. కార్యాలయంలో మీ స్థానాన్ని, స్థాయిని పదిలం చేసుకోగలుగుతారు. ప్రభుత్వపరమైన అధికార ఉత్తర్వులు, కాంట్రాక్టులు, సబ్–కాంట్రాక్టులు, లాభిస్తాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలను విస్మరించరు. అనేక పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. మీ శక్తి కొద్ది దాన, ధర్మాలు చేస్తారు. దేవాలయ ప్రతిష్ఠకు, అందుకు సంబంధించిన వ్యవహారాలకు పూర్తిగా సహకరిస్తారు. ముఖ్యమైన పనులు ఉన్నప్పుడు వ్యయ ఏకాదశ స్థానాల్లో సంచరించు కేతుగ్రహ ప్రభావం షష్ఠమ, పంచమ స్థానాలలో సంచరించు రాహుగ్రహ ప్రభావం, ద్వితీయ, తృతీయ స్థానాలలో సంచరించు గురుగ్రహ ప్రభావం, షష్ఠమ సప్తమ స్థానాలలో సంచరించు శని గ్రహ ప్రభావం గురు, శుక్రమౌఢ్యములు, రవి చంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల కోసం, పితృదేవతల జ్ఞాపకార్థం కొన్ని కార్యక్రమాలు చేస్తారు. కొంత ధనాన్ని వెచ్చిస్తారు. విదేశాల్లో స్థిరపడిన మీ ఆత్మీయ వర్గంతో కలిసి తాత్కాలికంగా వ్యాపారాలు చేస్తారు. మంచి లాభాలు సంపాదిస్తారు. జల, వాయు, ఆహార కాలుష్యం పట్ల జాగ్రత్త వహించండి. ఆలోచించకుండా వెంటనే సమాధానం చెప్పటం మీ శక్తి మర్చిపోయి చేసే వాగ్దానాల వల్ల కొన్ని చేదు అనుభవాలు తప్పవు. కొన్ని సందర్భాలలో

రహస్యంగా అప్పులు చేస్తారు. రహస్యంగానే తీర్చివేస్తారు. ఆర్థిక సమస్యలు వచ్చినప్పుడు ఆదాయ మార్గాలు అప్పటికప్పుడు ఏర్పడతాయి. దైవానుగ్రహం సంపూర్ణంగా ఉందని భావిస్తారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో రాణిస్తారు. చాలా సందర్భాలలో మీ కృషికి తగ్గ ఫలితం లభిస్తుంది. మానవత్వం అక్కడక్కడా మిగిలి ఉంది అని ఋజువు చేసే విధంగా కొన్ని సంఘటనలు జరుగుతాయి. నిత్యం నాగసింధూరం ధరించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. దూరప్రాంత ప్రయాణం లాభిస్తుంది. గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. ప్రేమ వివాహాలు కలిసి రావు. పునర్వివాహం కోసం ప్రయత్నించే వారికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. వైరి వర్గం చర్యల వల్ల ఉద్యోగ బదిలీ తప్పక పోవచ్చు. రుద్రపాశుపతహోమం చేయించండి. వ్యాపార సంబంధమైన విషయాల్లో కొన్ని మార్పులకు మీరు అంగీకరించని కారణంగా కొన్ని అగ్రిమెంట్స్ వాయిదా పడతాయి. ప్రత్యర్థివర్గంలోని గ్రూపు రాజకీయాలను మీకు అనుకూలంగా మార్చుకోగలుగుతారు. ఈ విషయంలో కుటుంబ సభ్యుల సహాయ, సహకారాలు అందుతాయి. చెప్పుకోదగిన కారణం లేకుండా ముఖ్యమైన వ్యక్తులు కొంతకాలం దూరం అవుతారు. ఎదుటివారి భావాలను గౌరవించకపోయినా కనీసం వారు చెప్పే విషయాలను ఓపిగ్గా వినండి. మీ వల్ల కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడ్డాయన్న ఆరోపణలు రాకుండా జాగ్రత్త వహించండి. సన్నిహితుల విషయంలో అతిగా జోక్యం చేసుకోవద్దు. 'అతి సర్వత్రా వర్జేయత్' అన్న సామెతని గుర్తుంచుకోండి. వైవాహిక సంబంధమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారు చట్టపరంగా విడిపోవడం అనివార్యంగా తోస్తుంది. గతంలో విభేదించిన విషయాలను ప్రస్తుతం సమర్థించవలసి వస్తుంది. సొంతవాళ్ళ మీద ఎక్కువగా ఆధారపడవద్దు. జాతకం ప్రకారం రుద్రాక్షలు ధరించండి. అపోహలతో చేసే నిర్ణయాలు నష్టం కలిగిస్తాయి. సెక్యూరిటీకి ప్రాధాన్యతనివ్వండి. కొన్ని వ్యాపారాల్లో రొటేషన్ లాభాలు బాగుంటాయి. ఖర్చులు, అధికంగా కావటం వల్ల లాభాలు అంతగా కనబడవు. వ్యాపార సంబంధమైన విషయాల్లో మీతో చర్చించకుండా మీ భాగస్వాములు స్వతంత్ర నిర్ణయాలు తీసుకుంటారు. ఇది మీకు ఎంతో ఆగ్రహం కలిగిస్తుంది. సమయం వచ్చినప్పుడు సమాధానం చెప్పొచ్చు అని మిన్నకుంటారు. సాహిత్య, కళా, విద్యా, సామాజిక పరిశోధన రంగాల్లో మీరు చేసిన కృషికి, చేస్తున్న కృషికి తగిన గుర్తింపు, గౌరవం, కీర్తి లభిస్తాయి. అవార్డులు కూడా లభిస్తాయి. ఆపదలు తప్పుకుంటే మిగిలేది అదృష్టమేనని గ్రహించండి. స్థిరాస్తుల వ్యవహారంలో పెద్దలు మీకు అనుకూలంగా వ్యవహరిస్తారు. స్పెక్యులేషన్, షేర్స్ ఎక్కువ ఆసక్తి కలుగజేస్తాయి. మనస్సు ఎంత వద్దు అనుకున్న ఆ మార్గాల వైపే లాగుతాయి. స్త్రీలతో విభేదాలు, స్త్రీల అనారోగ్యం ఇబ్బంది కలుగజేస్తాయి. మంచి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి. కొన్ని కారణాల వల్ల వాటిని పూర్తిగా వినియోగించుకోలేరు. అందరినీ ధిక్కరించి ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని పూర్తి చేయగలుగుతారు. స్వగృహ యోగ్యత, వాహన యోగ్యత కూడా కలుగుతుంది. విందులు, వినోదాలు, పిక్‌నిక్‌లకు దూరంగా ఉండటం మంచిది. మందుల వ్యాపారులకు, వైద్యులకు, లోహపు పనివారికి, చేతివృత్తి పనివారికి విద్యారంగంలో ఉన్నవారికి, పరిశోధన రంగంలో ఉన్నవారికి, ఆహారధాన్యాల వ్యాపారులకు, కూరగాయల వ్యాపారులకు ఈ సంవత్సరం

అనుకూలంగా ఉంది. సొంత మనుషుల ద్వారా ఆశించిన పనులు నెరవేరవు. దీనికి గాను మరొకరిని వెతుక్కొనవలసి వస్తుంది. కోర్టు తీర్పులు అనుకూలంగా వచ్చినా ఆచరణలు ఆలస్యంగా వస్తాయి. స్వీయ రక్షణకు సంబంధించిన ఆయుధాలకు లైసెన్స్‌లు మంజూరవుతాయి. ప్రభుత్వపరమైన ఉత్తర్వులు, కాంట్రాక్టులు మీ అంచనాల మేరకు అందుతాయి. మీరు కొన్న స్థిరాస్తుల విలువ అనూహ్యంగా పెరుగుతుంది. కానీ వాటిని అమ్మాలని ప్రయత్నిస్తే సాంకేతిక కారణంగా వాటిని అమ్మకం చేయలేరు. మీ సంస్థలోని భాగస్వాములు, సహోద్యోగులు ఓర్పులేని వారై ఉంటారు. ఇది మీకు ఇబ్బంది కలిగించే అంశంగా మారుతుంది. మీకంటే పెద్ద స్థాయి కలిగిన వారితో ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఉభయులకు ఆసక్తికరమైన అంశాలపై ఒప్పందం కుదురుతుంది. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు అవసరం. ఈఎన్‌టి సమస్యలు రావచ్చు. అదనపు బాధ్యతలు, అధికారాలు స్వీకరించకూడదని నిర్ణయించుకుంటారు. ఎప్పుడో వచ్చిన మెరిట్ సర్టిఫికెట్స్ ఇప్పుడు మీకు బాగా ఉపయోగపడతాయి. వివాహాది శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మీ మిత్ర వర్గానికి శత్రువులైన వారందరికీ మీరు శత్రువుగా ఉండవలసిన అవసరం లేదు అని గ్రహించండి. చాలా విషయాల్లో మీకు కృషికన్నా, అదృష్టం వల్లనే మేలు కలుగుతుంది. సిద్ధగంధంతో శ్రీవేంకటేశ్వర స్వామి వారిని అర్చించండి. మంచి జరుగుతుంది. వ్యవసాయ దారులకు శ్రమకు తగిన ఫలితం ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ లభిస్తుంది. పాత శత్రువులు మళ్ళీ తెరమీదకి వస్తారు. నిష్కారణమైన నిందలు, అపోహలు, ఆరోపణలు మానసికి ఒత్తిడికి కారణం అవుతాయి. గతంలో మీరు అమలు చేసిన మార్గదర్శక సూత్రాలు అందరికీ ఆచరణ సూత్రాలు అవుతాయి. కనిపించని కృతజ్ఞత కొరకు ఎదురు చూసి నిరాశ పడతారు. ప్రేమ వివాహాల విషయంలో మీ పంతం నెగ్గించుకుంటారు. ఉద్యోగంలో, వ్యాపారంలో ప్రత్యర్థుల కుతంత్రాలు ఫలించవు. మీ స్వయం కృతాపరాధాలే ఇబ్బందికి గురి చేస్తాయి. దురభ్యాసాలకు బానిసలైన సిబ్బంది వల్ల నష్టం కలుగుతుంది. కొందరికి ఇతరుల మీద ద్వేషం, మీ మీద అభిమానంగా మారి సహాయ పడతారు. ప్రత్యర్థి వర్గానికి తగిన కారణం చూపి ఇబ్బందుల పాలు చేయగలుగుతారు. మీరు కలలు కన్న గమ్యాన్ని చేరుకుంటారు. మీపై వచ్చిన ఆరోపణలకు వివరణ ఇవ్వరు. దృష్టి మరల్చే ప్రయత్నం చేసి విజయం సాధిస్తారు. ఎంతో కష్టపడి సాధించిన పదవి వల్ల మానసిక ప్రశాంతత ఉండదు. గతంలో విభేదించిన విషయాలను ప్రస్తుతం సమర్థించవలసి వస్తుంది. స్వంత వాళ్ళ మీద ఎక్కువగా ఆధార పడవద్దు. చోరభయం పొంచి ఉంది – జాగ్రత్త వహించండి. సంవత్సర ద్వితీయార్థంలో కాంట్రాక్టులు, సబ్–కాంట్రాక్టులు, లైసెన్స్‌లు, లీజు పొడిగించే అంశాలు కొంత వివాదాస్పదం అవుతాయి. ప్రతిచిన్న విషయానికి పలుకుబడి ఉపయోగించాల్సి వస్తుంది. అధికారంలో ఉన్న రాజకీయనాయకుల జోక్యం అనివార్యం అవుతుంది. స్నేహితులతో, అభిరుచి కలిగిన వ్యక్తులతో ఒక మంచి ప్రయాణం చేస్తారు. మనసుకి ఎంతో ఆనందం కలుగుతుంది. కుటుంబంలో మీరు కోరుకున్నట్లుగానే మంచి మార్పులు వస్తాయి.

పేరు ప్రతిష్ఠలు, లాభం ఆశించకుండా సేవా దృక్పథంలో కష్టమైన పనులు నిర్వహిస్తారు. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించి కోర్టు తీర్పులు ఉపసంహారం కలిగిస్తాయి. మీ

ప్రయోజనాలు రక్షించుకోవడానికి ఎవరూ సహకరించలేని పరిస్థితుల్లో, విధిలేని పరిస్థితుల్లో లంచాలు ఇచ్చి కార్యక్రమాలు విజయవంతం చేసుకుంటారు. వ్యక్తిగత సంభాషణల ద్వారా ప్రత్యర్థుల కార్యకలాపాలు బయటపడతాయి. ఉద్యోగపరంగా దొర్లిన పొరపాట్లకు వెంటనే సంజాయిషీ ఇచ్చి సమస్య పెద్దది కాకుండా జాగ్రత్త వహిస్తారు. స్థిరాస్తులకు సంబంధించి వివాదాలు ఏర్పడతాయి. కొన్ని కోర్టు వ్యవహారాలు ఎటూ తేలక చికాకు కలిగిస్తాయి. విందులు, వినోదాలు మీకు లాభించేవి కావని గుర్తించండి. ఇతరులు ఇచ్చే విలువైన బహుమతులు కానుకలుగా స్వీకరించవద్దు. వ్యవహారాల గురించి పెద్దలతో మాట్లాడుతున్నప్పుడు సంయమనం పాటించండి. దీర్ఘకాలికంగా వాయిదా పడుతున్న దైవ సంబంధమైన మొక్కులను తీరుస్తారు. ఆంతరంగిక చర్చలు జరిగేచోట కొత్త వారిని రానివ్వకండి. ముఖ్యమైన పత్రాలు, ఆర్థిక లావాదేవీలు ఎవరూ ఊహించని చోట భద్రపరచండి. టెండర్‌లు, జాబ్ వర్క్‌లు, ఎగుమతులు అనుకూలిస్తాయి. మీ మనోధైర్యంతో తీసుకున్న ఒక నిర్ణయం మీ జీవితాన్నే ఒక మలుపు తిప్పబోతున్న విషయం ఆ క్షణాన మీకు తెలియదు. ఆత్మీయులు, అయినవారు వద్దని వారించినా మీ ఆత్మసాక్షికి విరుద్ధంగా నిర్ణయం చేయలేక మీ మనస్సు చెప్పిందే చేస్తారు. వృత్తి, ఉద్యోగాల పరంగా ఏదో ఒక వర్గానికి కాపు కాయవలసిన పరిస్థితి నుండి తప్పుకుంటారు. సభలు, సమావేశాలు ప్రధాన ప్రాధాన్యతను సంతరించుకుంటాయి. బహిరంగ సభల్లో ప్రసంగించ వలసిన అవసరం ఏర్పడుతుంది. జ్యేష్ఠ సంతానం వల్ల మీకు మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. దొంగ స్వామీజీలను నమ్మి మోసపోతారు. చెప్పుడు మాటలు నమ్మి మోసపోతారు. దురుసుగా మాట్లాడి అయినవాళ్ళను దూరం చేసుకుంటారు. ఊహలు, అపోహలు, వీడి, వాస్తవాలు తెలుసుకొని జీవించటం చెప్పదగిన సూచన. వస్త్రవ్యాపారం చేసే వారికి ఫలితాలు మధ్యస్తంగా ఉన్నాయి. కళా, సాహిత్య రంగాలలో మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. మీడియా పరంగా ఖ్యాతి లభిస్తుంది. హోల్‌సేల్, రీటైల్ వ్యాపారులకు అనుకూలంగా ఉంది. నిర్మాణ రంగంలో ఉన్నవారికి అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. కోళ్ళఫారాలు, పశువుల పెంపకం లాభిస్తాయి. వ్యాపారాన్ని విస్తరింప చేస్తారు. ఫారిన్, కొలాబరేషన్ కంపెనీలతో వ్యాపారపరమైన సంబంధ బాంధవ్యాలు పెట్టుకుంటారు. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు లాభిస్తాయి. ప్రభుత్వరంగ సంస్థల ద్వారా మేలు పొందుతారు. పైరవీలు చేసి ప్రభుత్వపరమైన ఆర్డర్‌లు సంపాదిస్తారు. అదృష్టం కలిసి వస్తుంది. అధిక శ్రమకి ఓర్చి వృత్తి, వ్యాపారాలలో మంచి ఫలితాలు సాధిస్తారు. వ్యూహాలు, ప్రతివ్యూహాలు నిత్యకృత్యం అవుతాయి. ఊహించని పరిణామాలు ఏర్పడి ధైర్యంగా ఉంటారు. కష్టపడి సంపాదించుకున్న రాజకీయ పదవులు ఊహించినంత ఉపయోగపడవు. పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెరుగుతుంది. గ్రంథ రచన చేయాలనే ఆలోచన వస్తుంది. విహార యాత్రల కోసం విరివిగా ఖర్చుపెడతారు. రహస్య ప్రయాణాలు చేస్తారు. లబ్ది పొందుతారు. వృధా ఖర్చులు చాలా వరకు అరికడతారు. బద్ధకం, నిద్ర, నీరసం, మతిమరుపు వల్ల కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు ఇరకాటంలో పడతాయి. బంధువుల్లో మిమ్మల్ని ఆదరించేవారుంటారు. నిరాదరించేవారు కూడా ఉంటారు. ఈ రెండింటినీ సమానంగానే పరిగణలోకి తీసుకుంటారు. శాంతి, ఓర్పు, సహనం కలిగి ఉంటారు. మిత్రులకు సహాయ

సహకారాలు అందజేస్తారు. అయితే మిత్రుల నుండి వచ్చే చిన్నపాటి సమస్యలు తలనొప్పిగా మారతాయి. మీమీద అతిగా ఆధారపడుతున్న సన్నిహితుల పట్ల అసహనం ప్రదర్శిస్తారు. కొందరి విషయంలో ఆర్థిక బంధాలే అభిప్రాయ భేదాలకు దారి తీస్తాయి. ఈ-మెయిల్స్, ఉత్తర, ప్రత్యుత్తరాల పట్ల జాగ్రత్త వహిస్తారు. సందర్భోచిత నిర్ణయాలు లాభిస్తాయి. మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయి. నూటికి 95% విషయాల్లో కృషి, పట్టుదల కనిపిస్తుంది. ముక్కుమీద కోపం ఇబ్బందులు తెచ్చిపెట్టి లౌక్యంగా వాటిని అధిగమిస్తారు. కొన్ని మొండి విషయాలకు సంబంధించి విస్తృత చర్చలు జరుపుతారు. రాజీయత్నాలు ఫలిస్తాయి. కొన్ని సందర్భాల్లో మీ నిజాయితీని నిరూపించుకోవలసి వస్తుంది. కొన్ని ముఖ్యమైన పనులు వాటికవే పూర్తి అవుతాయి. వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. నైతిక బాధ్యతలు నెరవేర్చడానికి ఎంతగానో శ్రమిస్తారు. ధనాన్ని ఖర్చు చేస్తారు. సానుకూలమైన ఫలితాలు సాధిస్తారు. బంధువులలో కొత్త బంధుత్వాలు ఏర్పడతాయి. యోగాసనాలు, మెడిటేషన్ వంటి వాటిని ఆచరించి మంచి ఫలితాలు సాధిస్తారు. ఇతరుల వ్యక్తిత్వానికి ప్రభావితం కానంతవరకు మీకు ఎదురులేదు. “స్వార్థము అనేటి మూడక్షరములు మెత్తని మాట పవిత్రమైన స్నేహాన్ని విధ్వంసం చేస్తుంది.” ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించండి. చిన్నపాటి ప్రయోజనాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వకూడదని నిర్ణయించుకుంటారు. మీ సన్నిహితుడు దురాశకు పోయి నష్టపోవటం మీకు బాధ కలిగిస్తుంది. అనవసర విషయాల్లో జోక్యం చేసుకోకూడదని కచ్చితంగా నిర్ణయం తీసుకుంటారు. సంప్రదాయాలకు విలువనిస్తారు. సనాతన విద్యలపట్ల ఆసక్తి చూపిస్తారు. ఆధ్యాత్మికరంగంలో విశేషంగా పాల్గొంటారు. మీపై కొంత మంది అసంతృప్తి కలిగి ఉంటారు. నరదృష్టి అధికంగా ఉంది. ప్రతినిత్యం నాగసింధూరం ధరించండి. అష్టమూలికాతైలంతో దీపారాధన చేయండి. పెంపుడు జంతువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. వెన్నుపోటు రాజకీయాలను వారిస్తారు. ఒక సమస్య తీరితే మరో సమస్య పుట్టుకొస్తుంది. ఎంతో ఓపికతో అన్నింటినీ పరిష్కరిస్తారు. కొన్ని పనులు వాయిదా మీద వాయిదాగా నిదానంగా సాగటం దిక్కుతోచని స్థితిగా అనిపిస్తుంది. గతంలో ఆగిపోయిన నిర్మాణ పనులు పూర్తి అవుతాయి. మూతపడ్డ కొన్ని విషయాలను పునఃప్రారంభిస్తారు. కేశ సంరక్షణకు ప్రాముఖ్యతనిస్తారు. చిన్నచిన్న విషయాలకు కూడా ఎక్కువగా ప్రతిస్పందిస్తారు. ఇతరుల సలహాలను ఎక్కువగా మనస్సుకి తీసుకోరు. అందరి సలహాలు వింటున్నట్లుగా నటిస్తారు. మీకుతోచింది మీరు చేసుకుపోతారు. మొత్తం మీద ఈ సంవత్సరం కొన్ని ఘన విజయాలు సాధిస్తారు. చెప్పుకోదగిన స్థాయిలో సన్నిహితులకు సహాయం చేస్తారు. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు సంప్రదించండి. 9849453449-040-24750274**

**వృషభరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. జీవిత ఆశయాన్ని సాధిస్తారు. శుభకార్యాలు నిర్విఘ్నంగా జరుగుతాయి. మీమీద ఉన్న బాధ్యతలను సక్రమంగా నెరవేర్చుతారు. కొన్ని విషయాలకు సంబంధించి జీవిత భాగస్వామితో విభేదాలు

వస్తాయి. ఏకాభిప్రాయం కుదరదు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కళారంగాలకు సంబంధించిన విషయాలు బాగున్నాయి. దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. విలువైన వస్తువులు అని భావించి దిక్కుమాలిన వస్తువులను కొంటారు. వైద్య విద్యకు సంబంధించిన విషయాలు మీరు అనుకున్నట్లుగా జరుగుతాయి. ప్రభుత్వపరంగా మంచి ఉద్యోగం వస్తుంది. రాజకీయ పదవులు వచ్చే అవకాశం ఉంది. గతంలో లభించిన రాజకీయ పదవి వల్ల లాభపడతారు. అయిన వాళ్ళకి, సొంతవాళ్ళకి అరమరికలు లేకుండా ఎంతో సహాయం చేస్తారు. మీకున్న అవకాశాలను ఉపయోగించుకొని పది మందికి ఉపయోగపడే పనులు చేస్తారు. విలువైన బంగారు ఆభరణాలు, స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. అవివాహితులైన వారికి వివాహ కాలం. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి సంభవం. అడుగడుగునా సమస్యలను అధిగమించవలసి వస్తుంది. ఆటంకాలు చాలా వస్తాయి. జీవితంలో ఎదురీదుతున్నామన్న భావన కలుగుతుంది. ఎవరూ అండగా లేరన్న భావన కృంగదీస్తుంది. కొంతకాలం సన్నిహితంగా మెలిగిన వ్యక్తితో శాశ్వతంగా విడిపోవలసివస్తుంది. ప్రేమ వివాహాలు విఫలం అవుతాయి. అలంకార సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. జ్యేష్ఠ కుమారుడు లేక కుమార్తె వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. ఇంటికి అవసరమైన, ఖరీదైన వస్తువులు కొనుగోలు చేస్తారు. స్వార్థపూరితమైన ఈ ప్రపంచంలో ఎంతో మందికి సహాయం చేసి నష్టపోతారు. కీలకమైన సమయంలో మాట సహాయం చేసే వాళ్లు కూడా కరువవుతారు. చిన్నచిన్న వ్యాపారాలు చేస్తారు. లాభాలు గడిస్తారు. ప్రభుత్వపరమైన స్కీంలు కొన్ని మీకు ఉపయోగపడతాయి. చిట్టీలు, ఫైనాన్స్ వ్యాపారం చేసే వాళ్లు నష్టపోతారు. తనఖా పెట్టిన వస్తువుల్ని విడిపిస్తారు. "స్త్రీకి స్త్రీయే శత్రువు" అన్న సామెత మీ విషయంలో నిజమవుతుంది. సంగీతంలో మీకున్న ప్రావీణ్యతకు మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. మీడియాపరంగా విశేష ఖ్యాతి లభిస్తుంది. వృత్తి ఉద్యోగాలపరంగా మీరు తీసుకున్న నిర్ణయాలు వివాదాస్పదం అవుతాయి. మీ నీతికి, నిజాయితీకి లభించేవి ఆరోపణలు, అపోహలు. ఎవ్వరు ఎంతగా భయపెట్టినా జంకకుండా మీ బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తిస్తారు. వెన్నుచూపి పారిపోవటం మీ చరిత్రలో లేదు అని నిరూపిస్తారు. దివారాత్రములు వృత్తి ఉద్యోగాల కోసం శ్రమించినా గుర్తింపు రాని ఉద్యోగాలను మానేసి మరొక చోట ఉద్యోగం చూసుకుందామని భావిస్తారు. ఏది ఏమైనా సంవత్సర ప్రథమార్థం కంటే ద్వితీయార్థం బాగుంది. ప్రతిరోజూ లక్ష్మీతామర వత్తులతో, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**8466932223/4/5 - 9014126121**

**గమనిక -: స్వాతిహెర్బల్స్‌కు సంబంధించిన పూజా సామగ్రి లేబుల్‌పై 040-24758435 నెంబరు చూసి కొనండి. నకిలీవి కొని మోసపోవద్దు. స్వాతిహెర్బల్స్ లేబుల్ పరిశీలించి తీసుకోండి.**

**గుణహీనుడయిన వాని అందము వ్యర్థము.**



# 2014-2015 లో మిథునరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 11 | వ్యయం - 08 | రాజ - 03 | అవ - 01 |

**మృగశిర 3, 4 పాదములు, ఆరుద్ర 4 పాదములు, పునర్వసు 1, 2, 3 పాదములందు పుట్టినవారు "కా, కి, కూ, ఖం, జ్ఞ, ఛ్ఛా, కే, కో, హా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మిథునరాశికి చెందినవారు.**

# 2014-2015 సంవత్సర ఫలితములు

**మిథునరాశి -** ఈ రాశి వారికి ఈ సంవత్సరం బాగుంది. వృత్తి, ఉద్యోగాల పరంగా పురోగతి బాగుంటుంది. జీవితాశయం సాధించగలుగుతారు. విద్యా సంబంధమైన, ఉద్యోగ సంబంధమైన విషయాలు బాగున్నాయి. విదేశీయాన సంబంధమైన విషయాలు లాభిస్తాయి. ధనం సంపాదించడానికి మీ వ్యూహాలు సక్రమమైన ఫలితాన్ని ఇస్తాయి. మీ తెలివితేటల వల్ల, మీరు చేసే పనుల వల్ల మీరే కాకుండా ప్రక్కవారు కూడా లాభపడతారు. లాభాలు వచ్చే వాటిలో ధనాన్ని పెట్టుబడిగా పెడతారు. సంతానం కోసం ధనాన్ని విశేషంగా ఖర్చు చేస్తారు. దాచి పెడతారు. సేవకా సిబ్బంది వల్ల లాభపడతారు. మీ బాధ్యతలకు సంబంధించి కొన్ని వివాదాస్పద విషయాల్లో జోక్యం చేసుకుంటారు. మీ ప్రకటనల వల్ల, మాటల వల్ల కొంతమంది పరువు నష్టం దావా వేసే అవకాశం ఉంది. సమాజ సేవలో మంచి ప్రఖ్యాతి వస్తుంది. వృద్ధాశ్రమాలను చక్కగా నిర్వహిస్తారు. విరాళాలు వస్తాయి. వేలం పాటలో విలువైన వస్తువులను చౌకగా కొనుగోలు చేస్తారు. మీ సన్నిహిత, సహచరులను దీర్ఘకాలిక వేధింపుల నుండి విముక్తి చేస్తారు. అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటారు. మితిమీరిన మంచితనం చేదు అనుభవాలకు దారి తీస్తుంది. ముఖ్యమైన విషయాల్లో, కీలక సమయంలో ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటారు. సహోదర, సహోదరీ వర్గానికి వీలైనంత అండగా ఉంటారు. మీ అభివృద్ధి మీ మిత్రులకు అసూయ కలిగిస్తుంది. విలువైన ఆస్తులను కొనుగోలు చేస్తారు. గతంలో కొనుగోలు చేసిన ఆస్తులకు విపరీతమైన ధనం లభిస్తుంది. భాగస్వామ్యంలో చేసే ఏ వ్యాపారమైనా కలిసి వస్తుంది. ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీల్లో చదువుకోవడానికి సీటు వస్తుంది. వైద్యవిద్యలో గుర్తింపు లభిస్తుంది. కష్టానికి తగిన ఫలితం ప్రతి విషయంలోనూ లభిస్తుంది. వినూత్నమైన ఆధ్యాత్మికమైన వ్యాపారాలు బాగుంటాయి. నూతన వాహనాన్ని, నూతన గృహాన్ని కొనుగోలు చేస్తారు. విందులు, వినోదాలకు దూరంగా ఉంటారు. అయినప్పటికీ కొన్ని విందులకు వెళ్ళవలసి వస్తుంది. కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. విషమనస్తత్వం కలిగిన వ్యక్తుల వైఖరి ప్రత్యక్షంగా చూస్తారు. దీనిని లెక్క చేయకుండా మీరు అనుకున్న కార్యక్రమాన్ని ధైర్యంగా నడిపిస్తారు. ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల వద్ద పలుకుబడి ఉన్నా ఉపయోగించుకోవడానికి ఇష్టపడరు. కెరీర్‌పరంగా నూతన శిఖరాలను అధిరోహిస్తారు.

ఇతరులు మీ వ్యక్తిత్వానికి ప్రభావితం కావడం జరుగుతుంది. సనాతన విద్యల పట్ల ఆసక్తి చూపిస్తారు. దానికోసం కొంత సమయాన్ని వెచ్చిస్తారు. గతించిపోయిన ఓ జీవి జ్ఞాపకాలు మనోవేదనకి కారణం అవుతాయి. మీరు చెప్పే మాటలు, సూచనలు, సమాజానికి, స్నేహితులకు ఎంతగానో ఉపయోగపడతాయి. కానీ ఇంట్లో వాళ్ళకి మాత్రం మీ మాటలు ఎంత మాత్రం రుచించవు. మీరు మాట్లాడే ప్రతి పదంలోనూ వైషమ్యం ఉందని భావిస్తారు. ఉద్దేశపూర్వకంగా మీరు చెప్పిన పనులు చేయరు. ఇది మీ ఓర్పుకి, సహనానికి పరీక్షగా మారినా కోపాన్ని అదుపులో ఉంచుకుంటారు. వాళ్ళని మార్చలేము అని నిర్ణయించుకుంటారు.

అనంతమైన కాలచక్ర భ్రమణంలో మార్పులు కచ్చితంగా వస్తాయి. మంచిమాటలు పెడచెవిన పెట్టిన మీరు ఫలితం ఎలా ఉంటుందో తెలుసుకుంటారు. విదేశాలలో ఉద్యోగం చేసే వారికి ఉద్యోగంలో ఉన్నత స్థితి లభిస్తుంది. ఆహార నియమాలు పాటిస్తారు. అరుగుదలకు సంబంధించిన ఇబ్బందులు వస్తాయి. వాహనాన్ని నడిపేటప్పుడు జాగ్రత్త వహించండి. రాష్‌డ్రైవింగ్ పనికి రాదు. సెల్ఫ్ డ్రైవింగ్‌కి వీలైనంత దూరంగా ఉండండి. దూరప్రాంత ప్రయాణాలు చేసి రహస్య చర్చలు కొనసాగించి లాభం చేకూర్చే ఒప్పందాలను కుదుర్చుకుంటారు. కొన్ని వృథా ప్రయాణాలు కూడా చేయాల్సి వస్తుంది. ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ఐ.ఏ.యస్., ఐ.పి.యస్., ఐ.ఐ.టి. వంటి వాటికి ఎంపిక అవుతారు. గణిత విద్య (Charted Accountant) లాభిస్తుంది. వైద్య రంగంలో దయామయుడిగా పేరు పొందుతారు. వైద్యం పరమార్థం కేవలం డబ్బులు సంపాదించడం కాదని, దీని ద్వారా కొన్ని జీవితాలు నిలబెట్టడానికి భగవంతుడు అవకాశం ఇచ్చాడని భావిస్తారు. విశ్రాంతి అనే పదాన్ని మర్చిపోతారు. ప్రతి క్షణం కష్టపడితే గానీ ఉన్నత స్థానాన్ని దక్కించుకోలేమన్న భావన మీ మదిలో కలుగుతుంది. ఒక స్థాయి సాధించడానికి ఎంత కష్టపడ్డారో అది నిలబెట్టుకోడానికి మరింత కష్టపడాల్సి వస్తుంది. వృత్తి, ఉద్యోగాల పరంగా మీ స్థాయిని, స్థానాన్ని నిలబెట్టుకోవడానికి బహు విధాలుగా శ్రమిస్తారు. స్థిర, చరాస్తుల పంపకాల విషయంలో విశాల హృదయంతో ప్రవర్తిస్తారు. శల్య సారథ్యం చేసే వారు అధికమవుతారు. "స్నేహము అనెడి మూడక్షరముల తియ్యటి మాట మన సంస్కృతి సంప్రదాయాలలో ప్రముఖమైన స్థానాన్ని పొంది ఎన్నో మహత్తరమైన కార్యక్రమాలకు, ఆదర్శమైన విషయాలకు సమాజ పరిరక్షణలో ప్రధాన భాగం వహించి వర్ధిల్లుతుంది. స్నేహమే జీవితంగా, ప్రాణంగా భావించి, స్నేహానికి నిజమైన అర్థాన్ని తెలియజేసిన మహనీయులు ఎందరో ఉన్నారు. పవిత్రమైన స్నేహం ముందు ధనం గానీ, రాజ్యాధికారం గానీ, మరే ఇతర ప్రలోభాలు గానీ పని చేయవని, స్నేహం శాశ్వతమైన, పవిత్రమైన బంధం అని భావించి దీనిని ఆచరించి మనకు సందేశాలు అందించిన మహనీయులు ఎందరో ఉన్నారు. స్వార్థము అనెడి మూడక్షరముల విషపు మాట పవిత్రమైన స్నేహాన్ని విధ్వంసం చేస్తుంది. స్నేహానికి కొత్త భాష్యాలు, వక్రభాష్యాలు చెబుతుంది. స్నేహం వ్యాపారం అని స్వార్థం తేల్చి చెబుతుంది". ఎంత మందికి ఎన్ని విధాలుగా సహాయపడినా కృతజ్ఞత, అభిమానం అనేది మచ్చుకైనా కానరాదు. ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి, కుటుంబాన్ని పోషించడానికి ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు గట్టి పునాది వేయడానికి అందుకు అవసరమైన ధనం కోసం సిద్ధాంతాన్ని పణంగా పెట్టవలసి వస్తుంది. వృద్ధులు, పెద్దల సంక్షేమానికి ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఆదర్శవంతమైనా మార్గంలో సక్రమంగా నడుస్తున్న బంధువర్గం నుండి విమర్శలు వస్తాయి. ఇది ఎంతో బాధ కలిగించే అంశంగా మారుతుంది. చిల్లర ఖర్చులు అధికం అవుతాయి.

దూరప్రాంతంలో ఉన్న మీ వాళ్ళను కొంతకాలం ఆర్థికంగా ఆదుకోవాల్సి వస్తుంది. కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరిగినా వాటిని అమ్మడానికి వీలు లేని పరిస్థితి వస్తుంది.

ప్రతి విషయంలోనూ ఇంట్లో వాళ్ళ జోక్యం అవసరం అవుతుంది. చర్మసంబంధమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. సంతానం ప్రేమగా చూసుకుంటారు. సంతానం వల్ల సంఘంలో గౌరవం పెరగటమే కాకుండా మానసిక సంతోషం కలుగుతుంది. ప్రజా సంబంధాల్ని విస్తృత పరచుకుంటారు. ప్రతి విషయాన్నీ తెలుసుకోవాలన్న ఆరాటం పెరుగుతుంది. ప్రతి విషయంలోనూ సహనం కోల్పోకుండా, విచక్షణాయుతంగా ప్రవర్తిస్తారు. రుచికరమైన ఆహారాన్ని మాత్రమే స్వీకరిస్తారు. సంప్రదాయక వంటకాల పట్ల ఇష్టం పెంచుకుంటారు. ఫాస్ట్‌ఫుడ్ పట్ల అయిష్టంగా ఉంటారు. భాగస్వామ్య వ్యాపారాల్లో జరుగుతున్న మోసాన్ని గ్రహించి, నమ్మక ద్రోహులను సాగనంపుతారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం అవుతుంది. మితిమీరిన ఆత్మవిశ్వాసం, నమ్మకం పనికిరాదని గ్రహిస్తారు. జీవిత భాగస్వామితో సర్దుకుపోవడానికి మౌన పోరాటం చేస్తారు. విద్యారంగంలో ఉన్నవారికి అత్యంత అనుకూల కాలం. మానవత్వం లేని మనుషుల దగ్గర ఎంత మొత్తుకున్నా శూన్యం అని గ్రహిస్తారు. సమాజంలో ఉన్నత స్థాయి కలిగి మహోన్నతమైన భావాలు కలిగిన వ్యక్తులతో కొంతకాలం కలిసి పని చేస్తారు. వాళ్ళకి మీరు సన్నిహితులు అవుతారు. ఇది మీకు ఎంతో సంతృప్తికరంగా ఉంటుంది. దైవానుగ్రహం ఉంటే ఏదైనా సాధ్యమే అని కాలం మరోసారి ఋజువు చేస్తుంది. ఆకస్మిక ధన ప్రాప్తి కలుగుతుంది. మీ క్రియేటివిటీతో రూపొందించిన సీరియల్స్, డాక్యుమెంట్స్ మంచి ప్రజాదరణ పొందుతాయి. కార్యాలయంలో ఇతరుల అసమర్థత మీ పాలిట వరంగా మారుతుంది. ముఖ్యమైన కార్యాలు, పనులు మీ చేతికి అప్పగించబడతాయి. గతంలో ఆగిపోయిన ఒక అమ్మకం వల్ల ప్రస్తుతం లాభం పొందుతారు. లాభాలు ఆశించిన వాటిపై కొద్దిగా లాభాలు వస్తాయి. యాదృచ్ఛికంగా చేసిన కార్యక్రమాల వల్ల ప్రయోజనాలు ఎక్కువగా వస్తాయి. నేర్పుగా కొన్ని విషయాల నుండి తప్పుకొని, చేదు వాస్తవాలు గ్రహిస్తారు. జీవితం యాంత్రికంగా సాగుతున్నట్లు తోస్తుంది. ముఖ్యమైన వ్యక్తులతో మీకున్న సంబంధ బాంధవ్యాలను మరింత పటిష్టం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు. బంధువర్గంలో ఉన్న పెద్దలే నవ్వుతూ ద్రోహం చేస్తారు. మీకు వ్యతిరేకమైన తీర్పులు చేస్తారు. ఆర్థికంగా పరిపుష్టి కలిగిన వారికే ఇంకా మేలు చేయాలనే పంచాయితీలు చేస్తారు. వాళ్ళను ఎదిరించి, ధిక్కరించి ప్రయోజనం లేదని తెలుసుకుంటారు. వయస్సులో పెద్దవారు అనే నమ్మకం ఉంచినందుకు మీ పొరపాటుకు ఈ శిక్ష పడాల్సిందేనని మౌనంగా బాధని దిగమింగుకుంటారు. " కాలగమనం ఎప్పుడు ఒకలా ఉండదు. అలా ఉంటే అది కాలమే కాదు " వివాదాలను నిదానంగా అధిగమిస్తారు. స్నేహితుల సహాయ సహకారాల వల్ల వ్యాపారంలో లాభించే ఆర్డర్లు వస్తాయి. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లాభపడతారు. ఎంత చిన్న పనికైనా ఒకటికి పదిసార్లు చేయడానికి సిద్ధపడతారు. సంవత్సర ద్వితీయార్థంలో పోటీ కార్యక్రమాలు, రాజకీయాలు చోటు చేసుకుంటాయి. కాంట్రాక్టులు, వర్క్ ఆర్డర్లు, టెండర్లు, సబ్-లీజులు, కాంట్రాక్టులు ఫలితం తేలకుండా కొంతకాలం పెండింగ్‌లో ఉంటాయి. తనఖాలో ఉన్న వస్తువులను, డాక్యుమెంట్లను విడిపించి కొన్ని మొండి బాకీలను సర్దుబాటు చేస్తారు. చిన్నచిన్న ప్రయోజనాలకు సైతం ఎంతో సంతోషిస్తారు. ఉన్నంతలో తృప్తిపడతారు. నిర్మాణ కార్యక్రమాలు మెల్లగా పురోగమనంలో ఉంటాయి. సన్నిహితుడైన ఆత్మీయుడికి మధ్యవర్తిగా లేదా హామీగా ఉండవలసి రావచ్చు.

అదనపు బరువు బాధ్యతలు విసుగు పుట్టిస్తాయి. ఉద్యోగపరంగా, వ్యాపారపరంగా మనస్సుకు ప్రశాంతత ఉండదు. లగ్న ద్వితీయాలలో సంచరించు గురుగ్రహ ప్రభావం, ఏకాదశ, దశమ స్థానాల్లో సంచరించు కేతుగ్రహ ప్రభావం, పంచమ, చతుర్థ స్థానాల్లో సంచరించు రాహుగ్రహ ప్రభావం, పంచమ, షష్ఠమ స్థానాల్లో సంచరించు శనిగ్రహ ప్రభావం, గురు,శుక్ర మౌఢ్యములు, రవి, చంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. వ్యాపారపరంగా వచ్చిన లాభాలను వ్యాపార విస్తరణకు, పాత బాకీలను తీర్చడానికి ఖర్చు పెడతారు. శారీరకంగా, మానసికంగా ఒత్తిడి అధికమైనా భరిస్తారు. వ్యాపార వ్యవహారంతో కూడిన ఓ కీలక ప్రయాణం లాభిస్తుంది. దూరప్రాంత విదేశీయాన ప్రయాణాలు ఫలిస్తాయి. కఠోరంగా శ్రమిస్తారు. అసాధారణమైన ఫలితాలు సాధిస్తారు. ప్రభుత్వ పరంగా మీకు రావాల్సిన ప్రయోజనాలు, ప్రమోషన్లు, అవార్డుల కోసం అంతర్గత పోరాటం తప్పనిసరి అవుతుంది. భాగస్వాముల ఖర్చు ఉమ్మడి ఖాతాల్లో వాడటం వాళ్ళ వాటాలను మించిపోతుంది. ఇలాంటివి సామరస్యంగా నాలుగు గోడల మధ్య పరిష్కరిస్తారు. యూనియన్‌కి సంబంధించిన కార్యక్రమాల్లో మీ అవసరం లేదన్నట్లుగా ప్రవర్తించిన ఒక వర్గం ఇప్పుడు మీ పై ఆధారపడుతుంది. ప్రతి పనికీ మీరే ముందుకు వెళ్ళవలసి ఉంటుంది. యూనియన్‌లో, సమాజంలో మీ ప్రతిష్ఠ పెరుగుతుంది. మీపై మోపబడిన నిందలు ఉట్టి బూటకాలు అని తేలిపోతుంది. ఇలాంటి కార్యక్రమాల వల్ల మీ వ్యక్తిగత పనులకు ఆటంకాలు ఎదురవుతాయి. దీనిని గమనించి మీ వ్యక్తిగత పనులకు కూడా ప్రాధాన్యతనివ్వటం మంచిది. మీ వ్యాపారాలపై ఎక్కువగా టాక్స్ పడే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. ఏ పని అయినా పట్టుదలతో సాధించి తీరాలని ఒక స్థిరమైన నిర్ణయానికి వస్తారు. కుటుంబ వ్యవహారాల్లో గోప్యంగా వ్యవహరిస్తారు. మీరు సంపాదించిన ఆస్తి మీ కష్టార్జితం అని ఋజువు చేసుకోవలసిన పరిస్థితి వస్తుంది. పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించడానికి జాగ్రత్తలు తీసుకుంటారు. కుటుంబ విషయాలు, వ్యక్తిగత విషయాలు పిల్లల ముందు చర్చించకపోవడం మంచిది. అమ్మకాలు, కొనుగోళ్ళకు సంబంధించిన వ్యవహారాల్లో ఎంత జాగ్రత్తగా ఉన్నా మాట తప్పే మనుషుల వల్ల కొంత నష్టపోతారు. జలవనరులు ఆదుకుంటాయి. విదేశాల్లో ఉన్న మీ వాళ్లు మీకు అండగా నిలుస్తారు. ఇతరుల నిష్కారణమైన ద్వేషానికి మీరు మందు కనిపెట్టలేరని గ్రహించండి. ముఖ్యమైన అధికారులు కొందరు నిబంధనలకు తిలోదకాలిచ్చి మీకు అన్యాయం చేశారని విచారించవద్దు. మీ ప్రయోజనాలు రాచబాటలో వస్తాయి. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మీరు చేసిన మేలు మర్చిపోతారు. డబ్బులు తీసుకుని మీ వ్యతిరేక వర్గానికి మేలు చేస్తారు. దీర్ఘకాలిక పోరాటానికి మీరు సంకల్పించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో చికాకులు పోయి మంచికాలం వచ్చినట్లుగా కొన్ని సంఘటనలు నిరూపిస్తాయి. మీ నెలసరి ఆదాయం రెట్టింపు అవుతుంది. మారిన సామాజిక, రాజకీయ పరిస్థితులు మీకు సంతోషాన్ని కలిగిస్తాయి. మీ సన్నిహిత వర్గానికి చట్టపరమైన చిక్కులు, టాక్స్‌లు వసూలు చేసే అధికారుల వల్ల ఇబ్బందులు మీ శత్రువర్గం వల్ల ఏర్పడతాయి. గృహంలోని వ్యక్తుల ఆరోగ్యం గురించి ప్రత్యేకించి శ్రద్ధ తీసుకోవలసి వస్తుంది. స్పెక్యులేషన్‌లో, ఆన్‌లైన్ వ్యాపారాల్లో నష్టపోకుండా జాగ్రత్తపడటమే మీకు పరోక్షమైన లాభం. క్లిష్టమైన సమయంలో ఎవరి వద్ద చెప్పుకోదగిన ధనం లేనప్పుడు, మీ వద్ద ఉన్న ధనం గొప్ప అవకాశాన్ని కలిగిస్తుంది. సాంకేతిక, వైద్య రంగాల్లోని వారికి ప్రజాదరణ, ప్రభుత్వపరమైన అవార్డులు సూచిస్తున్నాయి. వ్యాపారంలో చేసే మార్పులు,

ప్రచారం సత్ఫలితాల్ని ఇస్తాయి. మాటలను కటువుగా ఉపయోగించే వైఖరి, ఆలోచించకుండా వెంటనే సమాధానం చెప్పుట, శక్తిని పరిశీలించుకోకుండా వాగ్దానాలు చేయుట వలన కొన్ని చేదు అనుభవాలు తప్పవు. కరస్పాండెన్స్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వైద్య, విద్య, మందుల వ్యాపారం, ఎరువుల వ్యాపారం, ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు, రియల్ ఎస్టేట్, వస్త్ర వ్యాపారం, విదేశీ యత్నములు అనుకూల దిశలో పయనిస్తాయి. "స్నేహం అక్కడక్కడ మిగిలి ఉందని కొన్ని సంఘటనలు ఋజువు చేస్తాయి." వ్యాపార సంబంధమైన నూతన ఒప్పందాలకు, కొన్ని మార్పులకు, శుభకార్యాలకు మీరు అంగీకరించని కారణంగా అవి వాయిదా పడతాయి. విలువైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. ప్రత్యర్థి వర్గంలోని గ్రూపు రాజకీయాలు మీకు అనుకూలిస్తాయి. ముఖ్యమైన విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం మీకు సంతృప్తి కలిగిస్తుంది. మీ మంచి ప్రవర్తనతో ముఖ్యమైన వ్యక్తులను, ఆత్మీయులను దగ్గరకు తెచ్చుకుంటారు. ఏకపక్ష నిర్ణయాలు చేయకుండా ఎదుటి వారు చెప్పిన విషయాలను జాగ్రత్తగా వినండి. మీ వలన మంచి కార్యక్రమాలు వాయిదా పడ్డాయన్న నిందలు రాకుండా జాగ్రత్త వహించండి. మీ మిత్రవర్గానికి శత్రువులైన వారందరితో మీరు శత్రుత్వం పెంచుకోకండి. ఇది ఎప్పటికైనా మీకు లాభించే అంశంగా మారుతుంది. కృషి, క్రమశిక్షణ వల్ల మరింత మేలు జరుగుతుంది. వైవాహిక జీవితంలో కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడతాయి. దీని ప్రభావం వృత్తి, ఉద్యోగాల మీద లేకుండా జాగ్రత్త వహించండి. సమస్యల్ని ప్రారంభంలోనే పరిష్కరించుకోవటం మంచిది. రాజకీయపరమైన సంబంధ బాంధవ్యాలు పెంచుకుంటారు. ఎప్పుడూ లేని విధంగా రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకుంటారు. ప్రభుత్వ, ప్రైవేటు పరంగా రావలసిన బిల్లులు సకాలంలో అందుతాయి. దీర్ఘకాలిక అనారోగ్య విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ అవసరం. హేతుబద్ధమైన కోరికలలో ఆధ్యాత్మికమైన కార్యక్రమాలు నిర్వహిస్తారు. సంతానం విషయంలో మీరు ఎదురు చూస్తున్న వీసా వస్తుంది. వాళ్ళ పురోగతికి ఖర్చు చేయవలసిన ధనం చేతికి అందుతుంది. ఈ విషయంలో కొంత గర్వం ఏర్పడుతుంది. మానసిక ప్రశాంతత ఏర్పరచుకోవడానికి శ్రమిస్తారు. అయితే మానసిక ప్రశాంతత పరిస్థితుల ప్రాబల్యం వల్ల వచ్చేది గాని, తెచ్చి పెట్టుకుంటే వచ్చేది కాదని గ్రహిస్తారు. సమస్యలు పరిష్కారం కావాలి. కొంతమందికి దారి దొరకాలి. అప్పుడే అన్ని విధాలుగా మీకు ప్రశాంతత లభిస్తుంది. రచనా వ్యాసంగాలకు పేరు వస్తుంది. ఒక కొత్త కోణంలో వాటిని ఆవిష్కరిస్తారు. కోరికలు అనంతాలు అవి తీరవు. ఒక కోరిక తీరితే మరో కోరిక – ఇలా కోరికలు చీమల బాట లాగా సాగుతూనే ఉంటాయి. ఈ ఆశపాశాల వలయం నుండి బయటపడాలి. అందుకు తగిన విధంగా సన్నద్ధం కావాలి. ఎంత కష్టపడిన అవిశ్రాంతంగా శ్రమించినా ఒరిగేది లేదు. మంచితనం, దానధర్మాలు మన కీర్తిప్రతిష్ఠలే సుస్థిరంగా నిలిచేవి. ఈ రకమైన వైరాగ్య ధోరణి నివురుగప్పిన నిప్పులాగా అంతర్గతం అవుతుంది. పరిస్థితులు కలిసిరాక కలిగిన నిర్వేదం కాదు. పరిస్థితులు బాగానే ఉన్నాయి. ఈ వేదాంతం మనసులోతులోంచి వచ్చింది. కొన్ని కార్యసాధనలకు ఈ వేదాంతమే మూలం అవుతుంది. సంస్థాపరమైన విషయాలు, కుటుంబ పరమైన విషయాలు గోప్యంగా ఉంచడానికి జాగ్రత్తలు తీసుకుంటారు. సంవత్సర ద్వితీయార్థంలో ఆంతరంగిక వ్యక్తులను దూరంగా ఉంచుతారు. లేదా స్థాన మార్పిడి చేస్తారు. సేవకా సిబ్బంది వలన, సహోద్యోగుల వలన నష్టాలు ఏర్పడతాయి. ఇతరులకు మీరు సంజాయిషీలు ఇవ్వవలసిన పరిస్థితులు వస్తాయి. సుదూర ప్రాంతంలో ఉన్న మీ ఆత్మీయులు అభివృద్ధిని సాధిస్తారు. ఇది

మీ మానసిక సంతోషానికి కారణం అవుతుంది. ఇతరులకు సంబంధించిన వస్తువులుగానీ, పత్రాలుగానీ, డాక్యుమెంట్లు గానీ మీ దగ్గర ఉండటం వల్ల ఇబ్బందులు కలుగవచ్చు. ఎవరినీ నొప్పించకుండా మీ జాగ్రత్తలు మీరు తీసుకోండి. సంసారంలో ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ అనే అంశాలు తలెత్తుతాయి. యజమానిగా మీకు ఎలాంటి గుర్తింపు లేదని గ్రహిస్తారు. మీ వాదనలు, విన్నపాలు స్నేహితుల, బంధువుల వద్ద ఆదరణకి నోచుకుంటాయి. అయితే వాళ్ళ సానుభూతి ఎందుకూ పనికిరాదు. విద్యాసంబంధమైన విషయాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన విషయాలు, విదేశీయాన ఉద్యోగ విషయాలు మీ సామర్థ్యం వల్లనే ఫలిస్తాయి. మీ శక్తి సామర్థ్యాలు మీ ప్రతిభ అకస్మాత్తుగా చాలా మందికి గుర్తుకు వస్తాయి. మీకు రావలసిన ధనం మెల్లిమెల్లిగా చేతికొస్తుంది. సామాజిక జీవితంలో సెంటిమెంట్లకు ప్రాధాన్యతనిస్తారు. ఇందుకు విరుద్ధంగా మీ సన్నిహితులు ప్రేమ వివాహాలకు సంబంధించి స్వతంత్రంగా తీసుకొను నిర్ణయాలను మీరు వ్యతిరేకిస్తారు. ఎందరు ఎన్ని విధాలుగా చెప్పినా మీ అభిప్రాయంలో మార్పు రాదు. నిత్యం నాగసింధూరం ధరించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. వృత్తి, ఉద్యోగాల పరంగా పరిస్థితి స్థిరంగా ఉంటుంది. ప్రతి పని స్వయంగా చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇతరులను నమ్మి పని పూర్తిగా అప్పగించరు. ఒకవేళ అప్పగించవలసిన పరిస్థితి వచ్చినా అది మీ పర్యవేక్షణలోనే పనులు పూర్తయ్యేలా చూస్తారు. ఇది ఒక్కటే చెప్పుకోదగిన లోటుగా ఉంటుంది. జీవిత పాఠశాలలో కష్టాలే పాఠాలు. సమర్థవంతంగా సమస్యలు గట్టెక్కడమే ఉత్తీర్ణత. నిస్వార్థంగా మబ్బును తాకి గాలి వర్షాన్ని కురిపించినట్లు ఫలాపేక్ష లేక సహాయపడే మిత్రవర్గం, కష్టకాలంలో దూరంగా తప్పుకొనే బంధువర్గం ఈ రెండు వర్గాలు మీకు ప్రతి సందర్భంలోనూ తారసపడుతూనే ఉంటారు. మీరు విచక్షణా జ్ఞానంతో ఎటువంటి మొహమాటాలకూ తావివ్వకుండా ప్రాధాన్యతలను అనుసరించి వ్యవహరించటం వల్ల లాభపడతారు. దైవ కార్యాలు, దీక్షల వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది. గతించిన వారి జ్ఞాపకార్థం కొన్ని దానధర్మాలు చేస్తారు. సంతానం, కళా సాహిత్య రంగాల్లో రాణించడం వల్ల నూతన ఉత్సాహం కలుగుతుంది. మొత్తం మీద ఈ సంవత్సరం బాగుంది. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.


**స్వచ్ఛమైన రుద్రాక్షలకు సంప్రదించండి. 8466932223/4/5 - 9014126121**

**మిథునరాశి స్త్రీలకు ప్రత్యేకం** - ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. మీకు ఇష్టమైన ఉద్యోగం వస్తుంది. మంచి సంబంధం కుదురుతుంది. కుటుంబ ప్రతిష్ఠను నిలబెడతారు. అవివాహితులకు వివాహ కాలం. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి సంభవం. సాధారణ విద్యలోనూ, వైద్యవిద్యలోనూ బాగా రాణిస్తారు. మీరు కోరుకున్న చోట చదువుకోవడానికి చక్కని అవకాశం లభిస్తుంది. చదువు కోసం దివారాత్రులు శ్రమిస్తారు. స్వగృహ యోగ్యత ఏర్పడుతుంది. ఇష్టమైన సామాగ్రి కొనుగోలు చేయగలుగుతారు. అసూయ, ద్వేషాలవల్ల చిన్నచిన్న విషయాలే చిలికి చిలికి గాలివాన అవుతాయి. స్వయం ఆర్థిక పరిపుష్టి సాధిస్తారు. సంపాదించిన ధనాన్ని సద్వినియోగం చేస్తారు. కళా సాహిత్య రంగాల్లో ప్రతిభని పెంచుకొనగలుగుతారు. ఆత్మీయులతో, జీవిత భాగస్వాములతో అభిప్రాయ భేదాలు వచ్చే అవకాశం ఉంది. ప్రేమ వివాహాలు సఫలం కావు. ఇష్టం లేని వ్యక్తులతోటి చట్టబద్ధంగా విడిపోతారు. ఆరోగ్యం, విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్త వహించాలి. జుట్టు సంరక్షణకి

ప్రత్యేకమైన శ్రద్ధలు తీసుకోవాలి. పిహెచ్.డి వస్తుంది. వృత్తి, ఉద్యోగాల పరంగా నూతన అవకాశాలు కలిసి వస్తాయి. జీతం ఆధారంగా ఉద్యోగ నిర్ణయం చేయరు. ప్రదేశం ఆధారంగా ఉద్యోగ నిర్ణయం చేస్తారు. ధనాన్ని పొదుపు చేస్తారు. లాభాన్ని పెట్టుబడిగా పెడతారు. మీరు వినోదానికి ఎక్కువగా ప్రాధాన్యతనిస్తున్నారని మీపై ఆరోపణలు వస్తాయి. కొన్ని పుకార్లు తాత్కాలికంగా ఇబ్బంది పెడతాయి. మీరు చేయదలచుకున్న కార్యక్రమాల్ని నిర్భయంగా చేస్తారు. ఎక్కువ మంది సలహాలు తీసుకోరు. జీవితభాగస్వామి మాటలు మీరు ఖాతరు చేయలేదన్న మాటలు వస్తాయి. మీరు ఎంత సర్దుకుపోయినా వివాదాస్పద మనిషిగానే ముద్ర పడతారు. సొంత వ్యాపారాలు కలిసి వస్తాయి. బ్యూటీపార్లర్‌ల నిర్వహణ బాగుంటుంది. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు కూడా కలిసి వస్తాయి. మాతృవర్గం వైపు బంధువులకు సహాయం చేయవలసి వస్తుంది. కొన్ని సందర్భాలలో మీరు కష్టపడి సంపాదించిన సొమ్ము మీద మీకు అధికారం లేకుండా పోతుంది. సెంటిమెంట్ వస్తువులు చేజారిపోతాయి. ఇంట్లో చిల్లర దొంగతనాలు ఆశ్చర్యం కలిగిస్తాయి. కీలక సమయంలో సహోదర వర్గం సహాయపడతారు. అన్యభాషలు నేర్చుకోవాలన్న మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆత్మవిశ్వాసం, మనోబలం పెరుగుతుంది. అవకాశవాదులు మళ్ళీ దరిచేరుతారు. క్రీడల పట్ల, డ్రైవింగ్ పట్ల మనస్సు మొగ్గు చూపుతుంది. అతి కష్టం మీద వాళ్ళను మీ దరి చేరనీయకుండా నిరోధించగలుగుతారు. ప్రతిష్టాత్మకమైన పోటీల్లో విజయం లభిస్తుంది. చిన్నతనంలో మిమ్మల్ని ఆదరించి, అభిమానించిన ఉపాధ్యాయులను ఆదుకుంటారు. వాళ్ళకి కావలసిన సహాయం చేస్తారు. ఉమ్మడిగా ఏ కార్యక్రమాలూ చేపట్టవద్దు. ఒంటరిగా ప్రతి కార్యక్రమాన్నీ నిర్వహించటం మేలు. సీటు బదిలీ కోసం చేసే ప్రయత్నాలు సానుకూల పడతాయి. ముఖ్యమైన డాక్యుమెంట్ల భద్రతావిషయంలో జాగ్రత్త వహించండి. వీసా లభిస్తుంది. గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. వాహన సౌఖ్యం ఏర్పడుతుంది. వీలైనంత వరకు విభేదాలకు దూరంగా ఉండండి. మీకు మీరుగా సమస్యని పెద్దది చేయవద్దు. మరొకరు సమస్యను పెద్దది చేస్తే అప్పటికప్పుడు ఒక నిర్ణయం తీసుకోవచ్చు. మీ ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని నిలబెట్టుకోవడానికి ఎంతో శ్రమించాల్సి వస్తుంది. ఐ.ఏయస్,ఐ.పియస్ వంటి సివిల్ సర్వీస్‌లకు ఎంపికవుతారు. ఐ.ఐ.టి, సి.ఎ, యం.బి.ఎ.లలో కూడా రాణిస్తారు. ఎంత సాధించినా గర్వపడరు. పెద్దల పట్ల గౌరవం కలిగి ఉంటారు. ముఖ్యంగా తల్లిదండ్రుల మాట వింటారు. ఈ సంవత్సరం జీవితం నూతన మలుపు తిరుగుతుంది. ఆ మలుపు మీకు అనుకూలంగా మారుతుంది. ప్రతి రోజూ అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**
**8466932223/4/5 - 9014126121**

**గమనిక -: స్వాతిహెర్బల్స్‌కు సంబంధించిన పూజా సామాగ్రి లేబుల్‌పై 040-24758435 నెంబరు చూసి కొనండి. నకిలీవి కొని మోసపోవద్దు. స్వాతిహెర్బల్స్ లేబుల్ పరిశీలించి తీసుకోండి.**



# 2014-2015 లో కర్కాటకరాశి ఫలితములు

| ఆదాయం - 05 | వ్యయం - 08 | రాజ - 06 | అవ - 01 |
|---|---|---|---|

**పునర్వసు 4వ పాదము, పుష్యమి 1, 2, 3, 4 పాదములు, ఆశ్లేష 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు "హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కర్కాటకరాశికి చెందినవారు.**

# 2014-2015 సంవత్సర ఫలితములు

**కర్కాటకరాశి -** కర్కాటకరాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. సంవత్సర ప్రథమార్థం కన్నా ద్వితీయార్థం బాగుంది. శుభకార్యాల నిమిత్తం, విందుల నిమిత్తం, విద్యల నిమిత్తం డబ్బు ఖర్చు చేస్తారు. విదేశాల్లో ఉద్యోగం లభిస్తుంది. దూరప్రాంత ప్రయాణాలు లాభిస్తాయి. నూతన వాహనం కొనుగోలు చేస్తారు. స్వగృహ నిర్మాణం అనే చిరకాల కోరిక నెరవేరుతుంది. ఇప్పటికే స్వగృహం ఉన్నవారికి విలువైన స్థిరాస్తులు ఏర్పడతాయి. సాంకేతిక, వైద్య,న్యాయరంగాల్లో రాణిస్తారు. స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. నూతన భాషలను అభ్యసిస్తారు. ఐ.ఏ.యస్., ఐ.పి.యస్., ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపికవుతారు. ఎ.పి.పి.యస్.సి వంటి పరీక్షల్లో కూడా సానుకూల ఫలితాలు వస్తాయి. ఆహార నియమాలు పాటిస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. విదేశాలు వెళ్ళడానికి అవకాశాలు వస్తాయి. విదేశాల్లో ఉన్న వారికి గ్రీన్ కార్డ్ లభిస్తుంది. కళా, సాహిత్య రంగాల్లో రాణింపు ఉంటుంది. ప్రజాసంబంధాలు పెంచుకుంటారు. ఉన్నత ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. పార్ట్‌టైం జాబ్‌లు పర్మనెంట్ అవుతాయి. ఉన్నతాధికారులు మీ శ్రమను గుర్తిస్తారు. కుటుంబ విషయాల కారణంగా కొంతమంది వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకుంటారు. అవార్డులు, రివార్డులు లభిస్తాయి. దొంగ స్వామీజీల వల్ల నష్టపోతారు. నిర్మాణ సంబంధమైన పనులు వేగవంతం అవుతాయి. సొంత వ్యాపారాలు, భాగస్వామ్య వ్యాపారాలు బాగుంటాయి. కోర్టు తీర్పులు అనుకూలంగా వస్తాయి. విద్యాసంబంధమైన విషయాలు బాగుంటాయి. మెరిట్ మార్కులు వస్తాయి. దగ్గరి దాకా వచ్చి, దూరంగా వెళ్తున్న సంబంధాలు ఈ సంవత్సరం కుదురుతాయి. వివాహం ఘనంగా చేస్తారు. రాజకీయపరమైన జీవితం బాగుంటుంది. వ్యక్తిగత, కుటుంబ ప్రతిష్ఠలను పెంచుకోగలుగుతారు. స్థాయి తక్కువ మనుషులతో సంబంధ బాంధవ్యాలు తెంచుకుంటారు. మానసికమైన ఉల్లాసాన్ని, మనోధైర్యాన్ని కలిగి ఉంటారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో, యూనియన్ కార్యక్రమాల్లో మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయి. కారణాలు ఏమైనా కొంతమంది సన్నిహితులు దూరం అవుతారు. మరి కొంతమంది సన్నిహితులు అవుతారు. వృత్తి, ఉద్యోగ విషయాల్లో కఠినంగా ప్రవర్తిస్తారు. న్యాయబద్ధంగా మీరు వ్యవహరించే తీరు చాలా మందికి నచ్చదు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యా సంస్థలు గట్టి పోటీని, విమర్శలను ఎదుర్కొనవలసి వస్తుంది. సంతానం విషయంలో కొన్ని కఠినమైన నిర్ణయాలు అనివార్యం

**అన్ని ఆశ్రమాలలోకి గృహస్థాశ్రమం గొప్పది.**

అవుతాయి. వృత్తిపరంగా నక్క మనస్తత్వం కలిగిన వ్యక్తుల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. మహోన్నత శిఖరాలను అధిరోహించాలన్న మీ ఆశయాలకు సంబంధించిన కృషి పురోగతిలో ఉంటుంది. మీ వ్యక్తిగత, వ్యాపార, ఆర్థిక సంబంధ విషయాలు ఎంత గుట్టుగా ఉంటే అంతమంచిది. ఈ రాశిలో జన్మించిన వారికి ప్రేమ వివాహాలు చెప్పదగినవి కావు. తాత్కాలిక వ్యామోహంలో జీవితాన్ని కష్టాల పాలు చేసుకోవద్దు. మధ్యమధ్యలో జీవిత భాగస్వామితో విభేదాలు ఏర్పడతాయి. ఈ రాశిలో జన్మించిన కొంతమంది చట్టబద్ధంగా, శాశ్వతంగా విడిపోయే పరిస్థితులు గోచరిస్తున్నాయి. విదేశాల్లో ఉన్న మీ సన్నిహితులు పురోగతిలో ఉంటారు. అవసరమైన సమయంలో మిమ్మల్ని ఆదుకుంటారు. తోటల పెంపకం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఆధునిక వ్యవసాయం పట్ల ఆసక్తి పెంచుకుంటారు. మీ అభిరుచికి తగిన విధంగా ఒక గార్డెన్ హౌస్‌ని ఏర్పాటు చేసుకుంటారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరు. అందరితో చర్చించి నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తారు. అందరినీ కలుపుకుపోయే పద్ధతిని అనుసరిస్తారు. పెట్టిన పెట్టుబడి లాభాల రూపంలో ఉండిపోవడం సంభవం. విశేషించి వ్యక్తిగత అవసరాలకు, కుటుంబ అవసరాలకు ఖర్చులు విశేషంగా సూచిస్తున్నాయి. మీ దైనందిన జీవితంలో వినూత్నమైన మంచి మార్పులు వస్తాయి. కార్యాలయంలో రాజకీయాలు అధికమవుతాయి. వర్గ సంబంధమైన రాజకీయాలు చోటు చేసుకుంటాయి. ఇతరుల సలహాలు నచ్చితే అమలు చేయండి. ఇతరులు సలహాలు చెప్పలేని వాతావరణం మాత్రం కల్పించవద్దు. పట్టుదలతో పాటు పట్టువిడుపులు కూడా మంచికి దారి తీస్తాయి. నూతన కొనుగోళ్లు లాభిస్తాయి. వివాదాస్పద అంశాలు, పంచనామాలు మీకు అనుకూలంగా మారతాయి. వైరి వర్గం గుడ్‌విల్‌ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తారు. భవిష్యత్తులో వ్యాపారానికి ఉపయోగపడే ఖాళీ స్థలాన్ని రహస్యంగా కొనుగోలు చేస్తారు. యోగాభ్యాసాల ద్వారా ఆరోగ్యం ఎంతో మెరుగవుతుంది. ప్రభుత్వపరంగా, ప్రైవేటు పరంగా రావలసిన బిల్లులు ఆలస్యం అవుతాయి. లైసెన్స్ రెన్యువల్ సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడుతుంది. ఆర్థిక సంస్థల నుండి, బ్యాంక్‌ల నుండి లోను తీసుకుంటారు. అతికష్టం మీద ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. ప్రాధాన్యత లేని సీటుకు తాత్కాలికంగా బదిలీ అవుతారు. వృత్తి, ఉద్యోగాల్లో ఎదురవుతున్న రాజకీయాలను, రాజకీయ పలుకుబడితోనే అధిగమిస్తారు. కుటుంబ వ్యవహారాల్లో కొంత అప్రశాంతత ఏర్పడుతుంది. ఎవరినీ ఏమీ అనకుండా తలవంచుకొని వెళ్తే గొడవలు ఉండవు. ఇదేమిటని ప్రశ్నిస్తే గొడవలు, తగాదాలు. చిన్న పిల్లలకు కూడా సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడుతుంది. కుటుంబంలో సమీప బంధువుల జోక్యం ఈ అప్రశాంత వాతావరణానికి కారణం అవుతుంది. యుక్తిగా (తెలివి)గా వ్యవహరించి వాళ్ళని కుటుంబ వ్యవహారాలకు దూరంగా ఉంచుతారు. పోటీ పరీక్షల్లో ఘన విజయం సాధిస్తారు. తద్వారా మంచి అవకాశాలు కలిసి వస్తాయి. ఒకానొక సందర్భంలో మీ ఉద్యోగానికి సంబంధం లేని చదువుని ప్రారంభిస్తారు. పెద్దల ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. గతించిపోయిన వ్యక్తుల జ్ఞాపకాలు మధ్యమధ్యలో బాధిస్తాయి. విద్యారంగంలో కృషి చేసే వారికి ఆ రంగంలోనే ఉద్యోగం వస్తుంది. వ్యాపార సంబంధమైన విషయాలు నిశితంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటారు. మీ ఆలోచన మీ భాగస్వాములతో చెప్పి, వారిని ఒప్పించి మీరు చేసే నూతన వ్యవహారాల వల్ల లబ్ధి పొందుతారు. కోర్టు తీర్పులు మీ సంస్థలకు అనుకూలంగా వస్తాయి. కోర్టు తీర్పు అమలుకు నోచుకోవడానికి సమయం పడుతుంది. చాలా సందర్భాల్లో మీ మేధస్సు ప్రశంసించబడుతుంది.

వాస్తవిక దృష్టితో ఆలోచించి తెలివితేటలు, శక్తి సామర్థ్యాలు కలిగిన వారిని దరి చేర్చుకుంటారు. కుల, మత వర్గాలకు అతీతంగా శక్తి సామర్థ్యాలకు పెద్ద పీట వేస్తారు. ఏరోనాటికల్ ఇంజనీర్‌గా మీ ప్రతిభ రాణిస్తుంది. ఉద్యోగపరంగా ఇతరులపై వచ్చిన నిందలు, ఆరోపణలు ఎంతవరకు వాస్తవమో తేల్చి నివేదిక ఇవ్వవలసిన బాధ్యత మీపై పడుతుంది. సున్నితమైన ఈ అంశంలో వాస్తవాల కన్నా, మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్ణయాలు చేస్తారు. మధ్యవర్తుల మాటలు నమ్మి వాస్తవాలు విస్మరించి ఒక పొరపాటు సమాచారాన్ని మీరు కూడా ధృవీకరిస్తారు. ఇందువల్ల మీ సన్నిహిత, బంధువర్గం నష్టపోతారు. అదనపు ఆదాయ మార్గాలను అన్వేషిస్తారు. మీ అన్వేషణ ఫలిస్తుంది. నూతన ఆదాయ మార్గాల్లో శ్రమించి మంచి ఫలితాన్ని పొందుతారు. శ్రమించి వ్యక్తిగత, కుటుంబ ప్రతిష్ట నిలబెట్టుకుంటారు. దీనికై పట్టుదలగా కృషి చేస్తారు. ఇదే విషయం మీ సంతానానికి కూడా బాధ కలిగిస్తుంది. బాగా చదువుకొని కుటుంబ ప్రతిష్ఠ నిలబెట్టడానికి సంతానం ఉత్సాహంగా శ్రమిస్తారు. కొన్ని ముఖ్యమైన ఆర్థిక అవసరాల కొరకు విలువైన స్థిరాస్తులు తాకట్టు పెడతారు. ప్రయాణాలు, రహస్య చర్చలు ఫలిస్తాయి. మీ ఓపిక, ఓర్పు చాలా విజయాలకు కారణం అవుతుంది. విద్యార్థినీ విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశాలు లభిస్తాయి. రాత్రిపూట చేసే ఆలోచనలు కలిసి వస్తాయి. మధ్యవర్తిత్వం చేయటం వల్ల కొన్ని చట్టపరమైన ఇబ్బందులు రావచ్చు. ఆర్థికపరమైన విషయాల్లో మధ్యవర్తిత్వం చేయవద్దు. వివాహాది శుభకార్యాల విషయాల్లో మధ్యవర్తిత్వం వహిస్తారు. బాధ్యత అంతా మీపైనే వేసుకుంటారు. మీ ఇంట్లో జరిగే శుభకార్యానికి బంధుమిత్రుల నుండి ఇదేరకమైన సహాయ సహకారాలు లభిస్తాయి. ఒక పదవికి సంబంధించి మీ పేరు పరిశీలనలో ఉంటుంది. ఇన్సూరెన్స్ విషయంలో జాగ్రత్త వహించండి. అందుకు సంబంధించిన పత్రాలను కూడా భద్రంగా ఉంచండి. ఖర్చు పెట్టినందుకు తగిన సంతోషం, శ్రమించినందుకు తగిన ప్రతిఫలం లభిస్తాయి. వైరి వర్గం గురించి రహస్య సమాచారం మీ చేతికి అందుతుంది. వాళ్లు తప్పు చేశారనే సాక్ష్యాధారాలు కొన్ని మీ చేతికి లభిస్తాయి. తొందరపడకుండా సమయం, సందర్భం కోసం ఎదురు చూస్తారు. ప్రేమ పెళ్ళిళ్లకు సంబంధించిన వ్యవహారాలు చికాకు కలిగిస్తాయి. నిద్వంద్వంగా తోసిపుచ్చుతారు. పునర్వివాహం చేసుకోవాలనుకునే వారికి ప్రయత్నాలు ఫలిస్తాయి. స్పెక్యులేషన్‌కి దూరంగా ఉండటం చెప్పదగిన సూచన. కొన్ని అమ్మకాలకు సంబంధించిన విషయాల్లో విశేషంగా లాభపడతారు. ఋణాలు తీరుస్తారు. తనఖాలు విడిపిస్తారు. విలువైన వస్తువుల్ని, ఆభరణాల్ని కొనుగోలు చేస్తారు. అనుకూలమైన ఫలితాలు మొత్తం మీకే దక్కవు. విషయ వ్యవహారాల్లో ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులకు వాటాలు పంచవలసి వస్తుంది. మీ ఎదుగుదల, అభివృద్ధి కొందరికి కంటకంగా మారుతుంది. అసూయాగ్రస్తులైన ఇటువంటి వారితో మీ సన్నిహితులు కూడా చేరటంతో మీకు ఆశ్చర్యం కలిగించే అంశంగా మారుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో ముఖ్యమైన వ్యక్తులకు మీరే ఆంతరంగికులు అవుతారు. "చీకటిని చీల్చి రవి కిరణం" ప్రకాశించినట్లుగా ఎంతో శ్రమించగా వచ్చిన ఫలితాలు ఆనంద డోలికల్లో మిమ్మల్ని మైమరపిస్తాయని భావిస్తారు. మాయో ! మర్మమో గానీ కొందరి జీవితం వడ్డించిన విస్తరి. కష్టపడకుండానే ఫలితాలు చేతికి వస్తాయి. కాదు. కాదు వారు ఇతరుల కష్టాన్ని, వాటి తాలూకు ఫలితాలను నక్క తెలివితో తమకు అనుకూలంగా మలచుకుంటారు. ఆశించిన లాభాలు మీ చేతికి అందుతున్న వేళ ఇలాంటి వారే తటస్థిస్తారు. జాగ్రత్త వహించండి. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థలకు ఆర్థిక సహాయం లభిస్తుంది. పన్నులు వసూలు చేసే

అధికారుల వల్ల ఇబ్బందులు రావచ్చు. జాగ్రత్త వహించండి. చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే వారికి కాలం చాలా అనుకూలంగా ఉంది. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం చేయటమా? మానివేయటమా? అన్న డోలాయమానంలో పడతారు. నూతన అవకాశాన్ని ఉపయోగించుకోవటమా? వదిలేయటమా? అన్న ఆలోచన వస్తుంది. ఉపయోగం లేని వ్యక్తుల సాంగత్యం ఇబ్బందిగా మారుతుంది. వాళ్ళని వదిలించుకోవటం చాలా ఇబ్బందిగా మారుతుంది. మేలు చేస్తారని మీరు భావించిన వ్యక్తులు ముఖం చాటేస్తారు. కీడు చేస్తారని మీరు భయపడిన వ్యక్తులు మేలు చేస్తారు. సహోదర వర్గం సమాజంలో మంచి స్థాయిని సాధిస్తారు. మీకు అండగా నిలబడతారు. క్రయవిక్రయాల్లో బంధువులు లేక మధ్యవర్తులు వాళ్ళ స్వార్థ ప్రయోజనాల కోసం మిమ్మల్ని పక్కదారి పట్టించే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. మహోన్నతమైన వ్యక్తులతో కలిసి పనిచేయాలన్న మీ ఆకాంక్ష నెరవేరుతుంది. కుటుంబ సమస్యలు సమసిపోతాయి. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. ఆధ్యాత్మికమైన ప్రసంగాలు, స్వామీజీల ప్రబోధనలు మిమ్మల్ని ఎంతగానో ఆకర్షిస్తాయి. కొన్ని విషయాల్లో గుర్తింపు లభించలేదని మీరు పడినటువంటి బాధకి ఉపశమనం కలుగుతుంది. సంతాన పురోగతి బాగుంటుంది. అనంతమైన వారి కోరికలను తీర్చడానికి మిక్కిలి శ్రమించాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో సంతానం మీద ప్రేమకొద్దీ ఇలా ప్రవర్తిస్తున్నానో లేక వాళ్ళ బెదిరింపులకు భయపడి ఇలా ప్రవర్తిస్తున్నానా? అనే మీమాంస ఏర్పడుతుంది. మోకాళ్ళకు సంబంధించిన నొప్పులు, కాళ్ళకి సంబంధించిన నొప్పులు, చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన సమస్యలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అంశంగా గోచరిస్తుంది. మీ అత్యంత సన్నిహితమైన మిత్ర వర్గాన్ని కూడా ఉపేక్షించకుండా ఉద్వాసన చెప్పవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. కార్యాలయ సంబంధమైన విషయాలు కొన్ని అభూతకల్పనలతోటి మీడియా ద్వారా వెల్లడవుతాయి. కార్యాలయ ప్రతిష్టకు తాత్కాలికంగా భంగం కలుగుతుంది. ఆర్థికంగా పరిపుష్టి సాధించడానికి మీ ప్రణాళికలకు తగినటువంటి విషయాలకు ఒక ఉన్నత వ్యక్తి సహకారం లభిస్తుంది. స్త్రీ సంతానానికి సంబంధించిన విషయాలు సంతోషపెడతాయి. వాళ్ళ పురోగతి బాగుంటుంది. ఒక ఉన్నతమైనటువంటి పదవికి మీ పేరు సిఫారసు చేయబడుతుంది. గతంలో మీ వల్ల ప్రయోజనం పొంది రాజకీయంగా ఉన్నత స్థానాలు పొందిన వ్యక్తులు తిరిగి మీ సహాయ సహకారాలు అర్థిస్తారు. నక్క మనస్తత్వం కలిగిన వ్యక్తులను మళ్లీ ప్రోత్సహించకూడదని కఠిన నిర్ణయం తీసుకుంటారు. మీ సహాయ, సహకారాలు అందించరు. మీ విలువ, మీ గుడ్‌విల్ అందరికీ తెలిసి వస్తుంది. ఉన్నతస్థానంలో ఉన్న రాజకీయనాయకులు, అధికారులు మీ శ్రమను గుర్తిస్తారు. స్త్రీలతో ఏర్పడిన విభేదాలు సమసిపోతాయి. బంధువుల్లో బంధుత్వాలు కలుపుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దూరప్రాంతంలో ఉన్న మీ సంతానానికి, ఆత్మీయులకు చిన్నపాటి ఇబ్బందులు ఎదురవుతాయి. వాళ్ళకి తగిన మనోధైర్యంను కలిగించటంలో సమర్థవంతంగా మీ కర్తవ్యాన్ని నెరవేరుస్తారు. ఇతరుల పేరు మీద చేసే బినామీ వ్యాపారాలు కలిసి వస్తాయి. ప్రభుత్వ సంబంధమైన పైరవీలు అనుకూలిస్తాయి. ఊహించనటువంటి పరిణామాలు వృత్తి, ఉద్యోగాల్లో ఎదురైన మీ తెలివి తేటలతో వాటిని అధిరోహించగలుగుతారు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల రూపంలో ధనాన్ని మదుపు చేస్తారు. జీవితంలో ఇది మీరు అనుకున్న వ్యక్తులకు ఉపయోగపడాలని ఆశిస్తారు. ఇతరుల బలవంతం మీద ఫైనాన్షియల్ స్కీంలలో చేరుతారు. అందువల్ల కొన్ని చేదు అనుభవాలు ఏర్పడతాయి. కుటుంబంలో ఐకమత్యం లోపించటం వల్ల రెండు నెలలు మానసిక ప్రశాంతత కరువవుతుంది. తాత్కాలికంగా సర్దుకుపోయే మనస్తత్వం

ఏర్పరచుకోవటం వల్ల మీరు ఆశించిన మార్పులు ఇతరులలోనూ, సొంత వారిలోనూ వస్తాయి. తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు, వీటికి సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉంటారు. మీ శత్రువర్గం చేసే ఫోర్జరీ సంతకాలు, ఆకాశ రామన్న ఉత్తరాల వల్ల స్వల్పమైన చిక్కులు ఏర్పడతాయి. ఆయుర్వేద వైద్యం పట్ల మక్కువ పెరుగుతుంది. బలవంతులైన ప్రత్యర్థుల బలహీనతలు మీకు దొరుకుతాయి. వాటిని మీరు సక్రమంగా వినియోగించుకోగలుగుతారు. సంవత్సర ద్వితీయార్థంలో దూరప్రాంతంలో ఉన్న మీ వాళ్లకి గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. కాలం సజావుగా సాగుతున్నప్పటికీ వర్గవైషమ్యాలు, రాయబారాలు విసుగు కలిగిస్తాయి. వాటిని వదిలించుకోలేని పరిస్థితి, పూర్తిగా వదిలి పెట్టలేని పరిస్థితి ఏర్పడుతుంది. కోపాన్ని అదుపులో ఉంచుకోవడం వల్ల లాభపడతారు. ఆంతరంగికులని మీరు నమ్మి ఇతరుల గురించి చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదాస్పదం అవుతాయి. పునర్వివాహాల విషయంలో సహాయపడతారు. జీవితభాగస్వామి ఆరోగ్యవిషయమై శ్రద్ధ వహించాలి. భేదాభిప్రాయాలు సృష్టించి కుటుంబ అశాంతికి కారణమైన వారిని గుర్తించి కూడా ఎలాంటి చర్యా తీసుకోలేరు. మీ శత్రువర్గానికి సన్నిహితం అయిన సలహాదారులు మీకు ఆంతరంగికులు అవుతారు. అసత్య ప్రచారం చేస్తున్న మీ ప్రత్యర్థులు మీకన్నా బలవంతులైనా మీరు లెక్క చేయరు. వాళ్ళ ద్వారా వచ్చిన రాయబారాలు, రాజీయత్నాలు మీరు నమ్మరు. నమ్మినట్లు నటిస్తారు. పరిస్థితులను జాగ్రత్తగా అంచనా వేసి సొంత వ్యూహాలను అమలు చేస్తారు. సన్నిహిత బంధువులు, ఆత్మీయులు రాజకీయ ప్రవేశం చేయటం వల్ల వాళ్ళకు మద్దతుగా మీరు క్రియాశీల రాజకీయాల్లో పాల్గొనాల్సి వస్తుంది. రాజకీయాల వల్ల ఓ వర్గం దూరమవుతారు. చిల్లర మల్లర తగాదాలను పదేపదే పరిష్కరించాల్సి వస్తుంది. ఈ రకమైన వాతావరణానికి దూరంగా ఉండటానికి చాలా ప్రయత్నిస్తారు. వంశాభివృద్ధి కలుగుతుంది. సన్మానాలు, సత్కారాలు పొందుతారు. విందు, వినోద కార్యక్రమాల్లో మీరు ఎప్పుడూ ఆకర్షణ బిందువుగా నిలుస్తారు. సమాజంలో వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతలున్న వ్యక్తులకు మీ స్వహస్తాలతో సత్కరించి మంచి పేరు తెచ్చుకుంటారు. మీరు ఏ విషయం చెప్పిన వద్దు, కాదు అని అపశకునాలు పలికి మిమ్మల్ని నిరుత్సాహపరిచే వ్యక్తులు, మీ కార్యక్రమాలు విజయవంతంగా సాగటం చూసి సిగ్గు విడిచి మరల మీతోనే నడుస్తారు. పూర్వీకుల ఆస్తిపాస్తులు న్యాయపరంగా మీకు చెందవలసినవి మూడు వంతులు మీ చేతికి అందుతాయి. మిగిలిన ఒకవంతు మొత్తం కాజేయాలని సంకల్పించినవారు దక్కించుకుంటారు. ఆస్తికోసం, ధనం కోసం తల్లిదండ్రులతో కూడా విరోధం కల్పించే ప్రయత్నం చేస్తారు. మీకు లేని ఉద్దేశాలను మీపై ఆపాదించి రక్తసంబంధీకులకు దూరం చేయాలని బంధువులలో ఓ కూటమి విశేషంగా ప్రయత్నాలు చేస్తుంది. అయితే సహోదర వర్గం మీకు అండగా నిలిచి దుష్పరిణామాలు సంభవించకుండా మీకు అండగా నిలబడతారు. లాటరీలు, జూదాలు, క్రికెట్, బెట్టింగ్‌లు పనికిరావు. ఇష్టదేవతా ప్రార్థన ప్రధాన ప్రస్తావనాంశం అవుతుంది. ఏకాంతంగా ఏకాగ్రతగా చాలాసేపు భగవతార్చన చేయగలుగుతారు. ఇతరులు ఇబ్బంది పెట్టలేనంత స్థితిలో మీరుంటారు. స్త్రీలతో సంబంధబాంధవ్యాలు, రచ్చకెక్కనంతవరకు మీకు వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. పోలీసుశాఖలో పనిచేస్తున్న వారికి మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. భాగస్వాముల మీద నమ్మకం ఉండదు. వారి లావాదేవీలను ఓ కంట కనిపెట్టి ఉంటారు. ప్రత్యామ్నాయ భాగస్వాముల కోసం అన్వేషిస్తారు. ప్రభుత్వరంగ సంస్థల నుండి రావలసిన రాయితీలు లభిస్తాయి. విద్యాపరంగా అభివృద్ధి బాగున్నప్పటికీ ఇతరులతో పోల్చి చూసుకున్నప్పుడు కొంత లోటుగా అనిపిస్తుంది. ఇలాంటి వాటిని పట్టించుకోకుండా మీ కృషిని కొనసాగించడమే మీకు చెప్పదగిన సూచన.

కర్కాటకరాశి వారికి వ్యయంలో జన్మరాశిలో సంచరించు గురుగ్రహ ప్రభావం, భాగ్య దశమ స్థానాలలో సంచరించు కేతుగ్రహ ప్రభావం, చతుర్ధ, తృతీయ స్థానాల్లో సంచరించు రాహుగ్రహ ప్రభావం, చతుర్థ, పంచమాల్లో సంచరించు శనిగ్రహ ప్రభావం, గురు మౌఢ్యమి, శుక్రమౌఢ్యమి, రవిచంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. పగకు, ప్రతీకలకు అతీతంగా పెద్ద మనిషిగా వ్యవహరిస్తారు. కొన్ని సందర్భాల్లో ఎందుకు కృషి చేస్తున్నామో, దేని గురించి కృషి చేస్తున్నామో దీనికి అంతం ఎప్పుడో అర్థం కాని అయోమయ స్థితి ఏర్పడుతుంది. కొన్ని కార్యక్రమాలను మధ్యలో వదిలివేద్దాం అనుకుంటే సన్నిహిత, సహచర వర్గం అంగీకరించదు. మోసపూరిత డాక్యుమెంట్ల వల్ల దొంగస్వామీజీల వల్ల, నకిలీ వస్తువుల వల్ల నష్టపోయే అవకాశం ఉంది. మీరు నిర్ణయం తీసుకొని సంతకం చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించి సంతకం చేయండి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నాగసింధూరం ధరించండి. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీ, విద్యార్థులకు విద్యాయోగం బాగుంది. నిత్యం సరస్వతీ తిలకం ధరించడం మంచిది.

మిమ్మల్ని నిష్కారణంగా నిందిస్తున్న వారికి పరోక్షంగా సమాధానమిస్తారు. పెద్దలు, వృద్ధులు, తల్లిదండ్రుల అభిమతానికి అనుగుణంగా నడచుకుంటారు. సహోదర వర్గంలోని ఒకరికి రహస్యంగా సహాయం చేస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో వివాదాస్పద విషయాలకు చాలా వరకు దూరంగా ఉంటారు. ఉద్యోగపరంగా ప్రాధాన్యత లేనటువంటి స్థానాలలో కొంతకాలం పనిచేసినప్పటికీ తర్వాత మెరుగైనటువంటి స్థానాన్ని సంపాదిస్తారు. మీ ప్రాధాన్యతను తగ్గించేటటువంటి ప్రయత్నాలు తాత్కాలికంగానే ఫలిస్తాయి. ఉన్నంతలో మానసిక ప్రశాంతత ఏర్పరచుకోవడంలో ఆనందం ఉన్నదని గ్రహిస్తారు. మీ వ్యవహారశైలిలో అనేకమైన మార్పులు తెచ్చుకుంటారు. లౌక్యంగా, తెలివిగా ప్రవర్తిస్తారు. జ్యేష్ట సంతానం విషయంలో మరింత శ్రద్ధ వహిస్తారు. పరస్పర విరుద్ధ భావాలతో కొట్టుమిట్టాడుతున్న ఇద్దరు మొండివాళ్ళని కలపడానికి మీ వంతు ప్రయత్నాలు చేస్తారు. మీ సమస్యల కంటే అధికంగా ఇతరుల సమస్యల్ని పరిష్కరించడానికి సమయం కేటాయించవలసి వస్తుంది. అర్థం లేని రాజకీయాలు, మనుషుల ఆంతర్యం చికాకు కలిగిస్తాయి. భ్రాంతితో, భయంతో జీవనం వెళ్ళదీస్తున్న వ్యక్తులను చేరదీసి ధైర్యం చెబుతారు. ఫర్నిచర్ వ్యాపారం, ఫాస్ట్‌ఫుడ్ వ్యాపారం, బేకరీలు, హాస్టల్‌లు మొదలైనవి అనుకూలంగా ఉంటాయి. మీ మనస్తత్వానికి విరుద్ధంగా మీకు ఇష్టం లేకపోయినా కొన్ని పైరవీలు చేయాల్సివస్తుంది. భాగస్వామ్య వ్యాపారాలు లాభాల దిశలో నడుస్తాయి. కొన్ని మొండి బాకీలు వసూలవుతాయి. ప్రభుత్వపరంగా, ప్రైవేటు పరంగా రావలసిన ధనం అతికష్టం మీద చేతికొస్తుంది. బ్యాంకు బ్యాలెన్స్ చూసుకోకుండా చెక్కులు ఇవ్వటం వల్ల స్వల్ప ఇబ్బందులు ఎదురవుతాయి. నిర్మాణపరమైన పనులకు సంబంధించి మంచి ఖ్యాతి లభిస్తుంది. ఊహించని ఆర్థిక పరిణామాలు కొన్ని ఎదురవుతాయి. వాటి కొరకు ధనం తెచ్చి సర్దుబాటు చేయవలసి వస్తుంది. ఫైనాన్షియల్ స్కీంలకు సంబంధించి దూరంగా ఉండండి. లాభం చేకూర్చే ప్రయాణాలు, వ్యూహ ప్రతివ్యూహాలు, ఆర్థికపరమైన రహస్య లావాదేవీలు మొదలైనవి చోటు చేసుకుంటాయి. యోగాసనాలు, మెడిటేషన్ పట్ల దృష్టిని కేంద్రీకరిస్తారు. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.


**స్వచ్ఛమైన రుద్రాక్షలకు సంప్రదించండి. 8466932223/4/5 – 9014126121**

**కర్కాటక రాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. విద్యా సాంస్కృతిక క్రీడారంగాల్లో విశేషంగా రాణిస్తారు. రాజకీయ సంబంధమైన జీవితం

బాగుంటుంది. మీ శక్తి సామర్థ్యాలకు గానూ, ప్రభుత్వరంగ, ప్రైవేటు సంస్థల పరంగా గౌరవప్రదమైన పురస్కారాలు లభిస్తాయి. పోటీ పరీక్షలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటారు. ఎలాగైనా విజయం సాధించాలనే మీ మొండితనం విజయవంతమైన ఫలితాలనిస్తుంది. ప్రేమ వివాహాలకు సంబంధించి కీలకమైన నిర్ణయాలు తీసుకోవలసి వస్తుంది. దీనిపై మీ అభిప్రాయాన్ని దాటవేయడానికి సమయం ఉండదు. విద్యపరంగా విశేషించి సాంకేతిక విద్యలో బాగా రాణిస్తారు. తల్లిదండ్రులతో పెనవేసుకున్న అనుబంధాలు ఏమవుతాయోనన్న సందిగ్ధ పరిస్థితి ఏర్పడుతుంది. కార్యాలయంలో అనుకూలమైనటువంటి వాతావరణం ఉంటుంది. ప్రమోషన్ లభిస్తుంది. విదేశీయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. వైవాహిక జీవితంలో కొద్దిపాటి ఒడిదుడుకులు ఏర్పడవచ్చు. మీ పిల్లలపై ఇతరులు చూపే మమకారం కృత్రిమంగా తోస్తుంది. మీ పిల్లలపై ఇతరులు పెత్తనం మీకు నచ్చని అంశంగా మారుతుంది. ఒకప్పుడు మీరు అత్యంతంగా గౌరవించిన వ్యక్తులే బద్ధశత్రువులు అవుతారు. మీ దైనందిన జీవితానికి భిన్నంగా నూతన రంగాల్లో ప్రవేశించాల్సి వస్తుంది. అయితే అందులోనూ రాణింపు, గౌరవం లభిస్తాయి. పిల్లలను మందలించేటప్పుడు పరుషమైన పదజాలాన్ని ఉపయోగించవద్దు. పిల్లలను కొట్టకుండా ఏ విషయమైనా బుజ్జగించి చెప్పండి. కీలకమైన విషయాల్లో పెద్దల సలహాలు కోరతారు. మీ బాధను, మీకు జరుగుతున్న అన్యాయాన్ని, మీ ఆక్రోశాన్ని వెల్లబోసుకుంటారు. బంధువుల మధ్య, స్నేహితుల మధ్య సయోధ్య కుదర్చడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. మీరు కోరుకున్న ఉద్యోగం లభించడం మీ మానసిక ఆనందానికి కారణం అవుతుంది. వ్యాపార పరమైన విషయాలు వ్యాపారంలో రొటేషన్లు బాగుంటాయి. లీజులు, లైసెన్స్‌లు, రెన్యువల్స్ మీకు అనుకూలంగా ఉంటాయి. జాలి,దయలేని శాడిస్టు అధికారుల వల్ల కొద్దికాలం ఇబ్బంది పడతారు. వంశపారంపర్యంగా రావలసిన ఆస్తిలో మీ వాటా మీకు దక్కుతుంది. జ్యేష్ఠ సంతాన విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచవలసి వస్తుంది. మొండి వాళ్లను సరైన దారిలో పెట్టవలసిన కష్టతరమైన బాధ్యత మీపై పడుతుంది. ఆవేశంలో మీరు మాట్లాడిన మాటలకు నష్టపోవటం, చింతించవలసి రావటం జరుగుతుంది. ప్రతికూలమైన గ్రహాల ప్రభావం వల్ల జీవిత భాగస్వామి లేక తత్సమానమైన వ్యక్తితో విభేదాలు, లేక విడిపోవడం సంభవించవచ్చు. పునర్వివాహం చేసుకునే ఉద్దేశం ఉన్న వారికి ఆ ప్రయత్నాలు ఫలిస్తాయి. జీవితాన్ని ఉత్సాహంగా ప్రారంభించగలుగుతారు. మీపై ఇతరుల పెత్తనంలేకుండా ఉండటానికి తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. నూతన కోర్సులను పూర్తిచేసి అనుకూలమైన ఫలితాలను సాధిస్తారు. కాకతాళీయంగా మీరు అభ్యసించిన కోర్సు ఇప్పుడు మీకు అక్కరకు వస్తుంది. దూరదృష్టితో మీరు చేసే ప్రతి పని కలిసి వస్తుంది. మీ చెడు కోరుకునే వారు మీకు అత్యంత సమీపంలో ఉన్నారన్న విషయం గమనించండి. అనుకూలమైన గ్రహ ప్రభావం వల్ల స్వగృహ యోగం కలుగుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో వృత్తి, ఉద్యోగాల పరంగా అనుకూలమైన మార్పులు చోటు చేసుకుంటాయి. జ్యేష్ఠ సంతానం విషయంలో మీరు తీసుకున్న జాగ్రత్తలు సత్ఫలితాలను ఇస్తాయి. కుటుంబంలో ఒకరికి ఉన్నత విద్యాస్థితి ఏర్పడుతుంది. అవివాహితులైన వారికి ఈ సంవత్సరం వివాహకాలం. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవి పూజ చేయండి. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**8466932223/4/5 - 9014126121**



# 2014-2015 లో సింహరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 08 | వ్యయం - 02 | రాజ - 02 | అవ - 04 |

**మఖ 1, 2, 3, 4 పాదములు, పుబ్బ 1, 2, 3, 4 పాదములు, ఉత్తర 1వ పాదముల యందు పుట్టినవారు "మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు సింహరాశికి చెందినవారు.**

## 2014-2015 సంవత్సర ఫలితములు

**సింహరాశి** - సింహరాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. సంవత్సర ద్వితీయార్థం కంటే ప్రథమార్థం బాగుంటుంది. జీవితంలో మంచి స్థానాన్ని సాధిస్తారు. సమాజంలో అత్యున్నతమైన పేరు సాధిస్తారు. అందరినీ ఒకే తాటిపై నడిపించి మిశ్రమ ఫలితాలు సాధిస్తారు. విశ్వాసం లేని వారిని ఆదరించకుండా దూరంగా ఉంచటం అనేది చెప్పదగిన సూచన. గతంలో చేసిన పొరపాట్లు మళ్ళీ చేయవద్దు. ముఖ్యమైన వ్యక్తులతో మీకున్న సంబంధ బాంధవ్యాలను సరిదిద్దుకోవడానికి ప్రయత్నించి విజయం సాధిస్తారు. మనోహరమైన మీ మాటల విన్యాసంతో ఎదుటివారిని ఆకట్టుకుంటారు. వ్యాపారాభివృద్ధి జరుగుతుంది. కుటుంబంలోనూ, స్నేహితుల్లోనూ, ఐకమత్యం సాధించడానికి మీరు చేసిన ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఎన్ని రకాలుగా సహాయం చేసినా, ఎంత చెప్పి చూసినా కొంతమంది వ్యక్తుల్లో మార్పు రాదని చాలా ఆలస్యంగా గ్రహిస్తారు. ఆర్థిక పరమైన అంచనాలు మీరు ఊహించిన దానికన్నా రెట్టింపు అవుతాయి. ఎంత ఆదాయం ఉన్నా కొన్ని సందర్భాల్లో ఆర్థికంగా సర్దుబాటు చేసుకోవడానికి ఇబ్బంది పడాల్సి వస్తుంది. కార్యాలయంలో మీతోపాటు కొందరికి ప్రమోషన్స్ వస్తాయి. ఈ రకమైన వాస్తవాలు మీ నిర్వేదనకు, నిరాశకు దారి తీస్తాయి. శ్రమించిన వాడికి, దొంగకు ఒకే విధమైన స్థానం, సన్మానం మీరు సహించలేరు. కొన్ని త్యాగాలు చేయడానికి సిద్ధపడతారు. అసమర్థులతో, స్వార్థపరులతో కలిసి అందలం ఎక్కడం కన్నా, నడిచి వెళ్ళటమే మేలు అని గ్రహిస్తారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించి మంచి ఉద్యోగం సాధిస్తారు. విదేశీయాన సంబంధమైన ప్రయత్నాలు, గ్రీన్‌కార్డ్ యత్నాలు ఫలిస్తాయి. ఐ.ఐ.టి. వంటి సాంకేతిక విద్యలకు ఎంపికవుతారు. మంచి యూనివర్సిటీల్లో సీటు లభిస్తుంది. సివిల్ సర్వీసులకు ఎంపికవుతారు. మీ కష్టం వృథా పోదు. మీ కష్టానికి తగిన గుర్తింపు వస్తుంది. భగవంతుడి అనుగ్రహం ఉంది. వ్యాపార సంబంధమైన విషయాల్లో కొత్త కోణాలను ఆవిష్కరిస్తారు. వ్యాపారంలో రొటేషన్, లాభాలు బాగుంటాయి. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. పాత బాకీలు తీర్చివేస్తారు. మొండికి పడ్డ బకాయిలు చేతికి అందివస్తాయి. తల్లిదండ్రులకు, పెద్దలకు అత్యంత ప్రాధాన్యతనిస్తారు. వాళ్ళకి చెప్పనిదే ఏ పనీ చేయరు. స్నేహం అంటే వ్యాపారం అని మీ దృష్టిలో తేలిపోతుంది. వ్యాపారాత్మక స్నేహాలు అనవసరం అని భావిస్తారు. ప్రతి విషయంలోనూ స్వప్రయోజనాలకే ప్రాముఖ్యతనివ్వాలని

నిర్ణయించుకుంటారు. ఆడపిల్లలను మీరు అతి గారాబం చేయటం వల్ల కొన్ని విమర్శలు వస్తాయి. ఎవరు ఎన్ని మాట్లాడుకున్నా కూతురిపట్ల మీ ప్రేమాస్పదమైన వైఖరి మారదు. కుటుంబ సభ్యుల సౌకర్యం కొరకు అధికంగా డబ్బు ఖర్చు చేస్తారు. ఇతరుల కష్టాల్లో పాలుపంచుకోకూడదని నిర్ణయించుకుంటారు. అవివాహితులైన వారికి వివాహ కాలం. అరిష్ట ఉద్వాసనకు నల్లవత్తులతో దీపారాధన చేయండి. ప్రభుత్వపరమైన కాంట్రాక్టులను, లీజులను తక్కువ ధరకే దక్కించుకుంటారు. వ్యాపార విస్తరణ చేయడానికి నూతన భాగస్వాములను కలుపుకుంటారు. స్త్రీలతో అభిప్రాయ భేదాలు కొంతకాలం ఇబ్బంది పెడతాయి. గొప్ప పనులు సాధించడానికి మహోన్నతమైన వ్యక్తుల సహకారంతో పనిలేదు. పట్టుదల ఉంటే చాలు అని నిరూపిస్తారు. వివాహాది శుభకార్యాలకు ముఖ్యమైన వ్యక్తిగా హాజరవుతారు. స్వయం అభివృద్ధి ప్రణాళికలు కామధేనువు వలె మేలు చేస్తాయి. విదేశీ వస్తువులు అమితంగా ఆకర్షిస్తాయి. విందులు, వినోదాలు, విలాసాల కొరకు ధనాన్ని అధికంగా ఖర్చు చేస్తారు. నిజంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేస్తారు. సామాజిక చర్చలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. సహోదర, సహోదరీ వర్గం నుండి శుభవార్తలు అందుకుంటారు. ఇతర భాషలలో కూడా ప్రావీణ్యత సాధించగలిగితే మరిన్ని మంచి ఫలితాలను అందుకోగలమని భావిస్తారు. కఠినమైన బాధ్యతల్ని కూడా విజయవంతంగా నిర్వహిస్తారు. ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకుంటారు. వ్యాపార విస్తరణ చేస్తారు. రాజకీయరంగంలోని వారికి అనుకూల ఫలితాలు సూచిస్తున్నాయి. నూతన కార్యక్రమాలను తిరిగి ప్రారంభించడానికి కావలసిన వనరులను సమకూర్చుకుంటారు. ముఖ్యమైన విషయాల్లో భాగస్వాములతో లేక కుటుంబ సభ్యులతో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. గృహం, లేక స్థలం కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల్లో అధిక ఒత్తిడి, శ్రమ కలిగి ఉంటారు. చాలా విషయాల్లో ఒంటరి పోరాటం చేయకతప్పదు. ఇతరులు అడిగే ప్రశ్నలకు ఓర్పుగా సమాధానం చెప్పటం మంచిది. మీ ప్రమేయం లేకుండానే మిమ్మల్ని వివాదంలోకి లాగే యత్నాలు మీ శత్రువర్గం చేయటం జరుగుతుంది. జాగ్రత్త వహించండి. విదేశాల్లోని మీ వారికి గ్రీన్‌కార్డ్ లభించిందనే శుభవార్త అందుకుంటారు. క్రయవిక్రయాల్లో మెలకువలు పాటించండి. కళ్లు అలసటకు లోను కాకుండా జాగ్రత్తలు తీసుకోండి. దృష్టిదోషం వచ్చే అవకాశం ఉంది. ఆర్థిక వ్యవహారాలు ఒక దారిన పడతాయి. ముఖ్యమైన కార్యక్రమాలు ఒడిదుడుకులు లేకుండా పూర్తి చేయగలుగుతారు. మానసికమైన సంతోషాన్ని, ధైర్యాన్ని కలిగి ఉంటారు. ఉద్యోగస్తులు మధ్యవర్తిత్వం ద్వారా లబ్ధి పొందుతారు. కార్యాలయంలో సమస్యలు సమసిపోతాయి. చాలా విషయాల్లో గతంలో కంటే సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. విడిపోవాలని నిర్ణయించుకున్న వ్యక్తులతో విడిపోతారు. ఉన్నవాళ్ళతో సుఖంగా ఉండగలుగుతారు. రాజకీయంగా కొంతమంది వ్యక్తులకు అండగా నిలిచి, వారి విజయం కోసం పరిశ్రమిస్తారు. శ్రీకృష్ణపరమాత్మ అర్జునుడి విజయం కొరకు సారథ్యం వహించిన విధంగా మీరు వ్యవహరించి చరిత్ర పుటల్లో నిలిచిపోతారు. క్రీడాసాంస్కృతిక, సాహిత్య రంగాల్లో గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగంలో ఊహించిన విధంగా ప్రమోషన్ వస్తుంది. నూతన వ్యాపారానికి సంబంధించిన ఆలోచనలు అమలవుతాయి. ఇంటి వాతావరణాన్ని వదిలి ఉండలేక వేరే ప్రాంతాల్లో మంచి అవకాశాలు వచ్చినా తిరస్కరిస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో ప్రేమ వివాహం ఫలిస్తుంది. అయితే సంసార విషయంలో ఒడిదుడుకులుంటాయి. వస్త్ర వ్యాపారం చేసే వారు ఋణాలు ఇవ్వకుండా ఉండటం మేలు. స్థిరమైనటువంటి ఒక ఆస్తిని అమ్మడానికి సరైన ధర వచ్చినా మీరు అమ్మరు. మొండికి పడ్డ

ఓ అధికారి మీ మీద నిష్కారణమైన ద్వేషం పెంచుకుని ఎంతమంది ప్రముఖులు చెప్పినా మీకు అనుకూలంగా నిర్ణయం తీసుకోడు. ప్రతి విషయంలోనూ మీకు సైంధవుడిలా అడ్డుపడుతున్న ఆ అధికారికి స్థాన చలనం కలుగుతుంది. ఇది మీకు ఎంతో ఊరట కలిగించే అంశంగా మారుతుంది. స్థిరంగా మీ కార్యక్రమాలను చేసుకోగలుగుతారు. జ్యేష్ఠ కుమారుడిని మీరు అతి గారాబం చేయటం వల్ల ఇంట్లోనే విమర్శలు వస్తాయి. ఎవ్వరు ఎన్ని మాట్లాడుకున్నా పెద్ద కొడుకు పట్ల మీ ప్రేమాస్పద వైఖరి మారదు. ఈ విషయంలో మీ తల్లిదండ్రులు మిమ్మల్ని సమర్థిస్తారు. కుటుంబ సభ్యుల సౌకర్యం కోసం విశేషంగా ధనాన్ని ఖర్చు చేస్తారు.

సంవత్సర ద్వితీయార్థంలో టాక్సులు వసూలు చేసే అధికారుల ద్వారా మీ ప్రత్యర్థులు వ్యూహ, ప్రతివ్యూహాలు చేసి కొంత మేరకు నష్టాన్ని కలిగిస్తారు. రాజకీయ పరపతిని ఉపయోగించి చాలా వరకు నష్టాన్ని నివారించుకోగలుగుతారు. ప్రత్యర్థులను తక్కువగా అంచనా వేసినందుకు చింతిస్తారు. ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించిన సమస్యలు ఏర్పడతాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల గురించి కుటుంబంలో అంతర్గత రాజకీయాలు బయటపడతాయి. కోర్టు పరమైన సమస్యలు సంవత్సర ప్రథమార్థంలో ఇబ్బంది పెట్టినా ద్వితీయార్థంలో సానుకూల పడతాయి. బంధువర్గం వారి స్వప్రయోజనాల కోసం మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. వారికి మీరు సహాయనిరాకరణ చేస్తే, మీ ఇంట్లోని వారి ద్వారా మీపై ఒత్తిడి పెంచుతారు. అన్ని విషయాలను సమన్వయ పరచుకొని ఆలోచన చేసే " తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ" అన్న విధంగా ప్రవర్తిస్తారు. శుభకార్యాలకు సంబంధించి కొన్ని ఋణాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇష్టం లేకపోయినా గ్యారంటీ సంతకాలు చేయవలసి వస్తుంది. ఎంతోకాలంగా మీరు నమ్ముకున్న వ్యక్తికి గొప్పగా సహాయం చేస్తారు. సినీ,కళా పరిశ్రమలోని వారికి మంచి రోజులు గోచరిస్తున్నాయి. టీవీ రంగంలోనివారికి మంచి ఫలితాలు లభిస్తాయి. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాల్లో కొన్ని అవకతవకలు చోటు చేసుకుంటాయి. ఎంతమంది పక్కన ఉన్నా, ఎన్ని విధాలుగా కలిసి వచ్చినా ఒంటరిగా ఉన్నామన్న భావన మీ మనస్సులో ప్రబలంగా నాటుకుంటుంది. వ్యక్తులకు, వ్యక్తులకు మధ్య ఉన్నవి కేవలం వాణిజ్య సంబంధాలే తప్ప ఇంకోటి లేదు అన్న భావన మిమ్మల్ని వైరాగ్యం వైపు నడిపిస్తుంది. అత్యంత సన్నిహితులైన స్నేహితులను నమ్మి కొన్ని ముఖ్యకార్యక్రమాలు వాళ్ళకి అప్పగిస్తారు. అయితే కార్యక్రమాలు విజయవంతం అవుతాయి కానీ ఫలితాలు మాత్రం మీ దాకా రావు. సొమ్ము చేతికి రాకపోగా స్నేహితులతో విభేదాలు ఏర్పడతాయి. దూరప్రాంత వ్యాపారాలకు సంబంధించి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రాజకీయ పరపతి వల్ల ఆర్థికంగా ఎదుగుతారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆకస్మికంగా విలువైన ఆస్తులను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కొన్ని పరిస్థితుల ప్రభావం వల్ల తోడబుట్టిన వాళ్ళకు అండగా నిలువ వలసిన పరిస్థితి ఏర్పడుతుంది. తీర్థయాత్రలకు, ఆధ్యాత్మిక విషయాలకు సమయాన్ని, ధనాన్ని వెచ్చిస్తారు. ఒరిగిపోయిన (చనిపోయిన) ఒక జీవి జ్ఞాపకాలు మిమ్మల్ని తీవ్రంగా బాధిస్తాయి. ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధిస్తారు. వైద్య విద్యను అభ్యసించాలన్న మీ అభిలాష నెరవేరుతుంది. ప్రింటింగ్, ప్రచార సంబంధిత విషయాలు లీజులు, సబ్–లీజులు మీకు అనుకూలంగా లాభిస్తాయి. మీ ప్రయోజనాలను స్థిరంగా కాపాడుకోగలుగుతారు. డాక్యుమెంట్లు, విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్త వహించాలి. దురుసుగా మాట్లాడి, చొరవగా చొచ్చుకుపోయే వ్యక్తుల వల్ల మీ ప్రయోజనాలు దెబ్బతినే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో ముఖ్యమైన వ్యక్తులు చెప్పుడు మాటలు విని మీ నుండి కనీసం వివరణ కోరకుండా ఏకపక్ష నిర్ణయాలు

చేస్తారు. కమర్షియల్ ఏరియాలో ఒక విలువైన ఆస్తిని కొనుగోలు చేయగలుగుతారు. ధాన్యం వ్యాపారులకు, అలంకార సామాగ్రి, వ్యాపారాలు, సుగంధ ద్రవ్య వ్యాపారాలు, స్టేషనరీ వ్యాపారాలు, తోలు ఉత్పత్తులతో చేయు వ్యాపారాలు తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు, జల సంబంధమైన వ్యాపారాలు, ఆహార సంబంధమైన వ్యాపారాలు కలిసి వస్తాయి. లాభసాటిగా ఉంటాయి. జీవిత భాగస్వామితో సంప్రదింపులు జరిపేటప్పుడు సంయమనం పాటించడం మంచిది. ఆధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగించుకొని ఎక్కువగా లాభపడతారు. విలువైన కాలాన్ని మీకు అనుకూలంగా మలచుకుంటారు. ప్రధానంగా నిజమైన స్నేహ సంబంధాలను వృద్ధి చేసుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు. అదే విధంగా సమాజంలో ఉపయుక్తమైన వారితో మిత్రత్వం ఏర్పరచుకుంటారు. క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతుల వల్ల లాభపడతారు. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. జీవితం స్థిరమైన దిశగా సాగుతున్నట్లు తోస్తుంది. స్వల్పమైన అనారోగ్యాల వల్ల కొంత చికాకు ఏర్పడుతుంది. అరిష్ట ఉద్వాసనకు నల్ల వత్తులతో దీపారాధన చేయండి. స్త్రీలతో నిష్కారణ విభేదాలు ఏర్పడే అవకాశం ఉంది. రాత్రిపూట చేసే దీర్ఘాలోచనలు ఫలిస్తాయి. అవగాహనాలోపం వల్ల మీ భాగస్వాముల్లో ఒకరు తీసుకున్న నిర్ణయం మిమ్మల్ని స్వల్పంగా నష్టపరుస్తుంది. సంతానం చదువుతోపాటు, కళా, సాంస్కృతిక రంగాల్లో రాణిస్తారు. ప్రజా సంబంధాలు పెంచుకోవడానికి వివిధరకాలైన మార్గాలను అనుసరిస్తారు. రహస్య రాయబారాలు కీలకం అవుతాయి. అవి ఫలిస్తాయి. న్యాయస్థానాల ద్వారా చట్ట బద్ధంగా కొందరితో విడిపోయే అవకాశం ఉంది. చెప్పుడు మాటలు విని ఇతరులు ప్రోత్సహించటం వల్ల ఈ రకమైన ఎడబాటు సంభవిస్తుంది. సమస్యలను పొడిగించకుండా వెనువెంటనే నిర్ణయాలు తీసుకోవటం వల్ల కొన్ని సందర్భాల్లో లాభపడతారు. కొన్ని సందర్భాల్లో నష్టపోతారు. ఏది ఏమైనా ఆచితూచి వ్యవహరించడం, నిపుణుల సలహాలు తీసుకోవడం చెప్పదగిన సూచన. మీరు క్రమశిక్షణతో ఉండటం వల్ల ఇంట్లో పరిస్థితులు అనుకూలంగా మారతాయి. కొన్ని సందర్భాల్లో మిత్రుల వ్యసనాలను సమర్థించవలసి వస్తుంది. మీ వాక్చాతుర్యం, శక్తి సామర్థ్యాలు అక్కరకు వస్తాయి. ఎంత ధనం వచ్చినా నిలవడం లేదు అన్న చింత తీరుతుంది. నిలువ (సేవింగ్స్) ధనం ఏర్పడుతుంది. పగలు, ప్రతీకారాలకు దూరంగా ఉంటారు. అవకాశం వచ్చినా శత్రువర్గాన్ని ఏమీ చేయక విడిచి పెడతారు. సనాతన విద్యల పట్ల ఆసక్తి కనబరుస్తారు. వీలైనంత నిరాడంబరంగా ఉండటానికి ప్రయత్నిస్తారు. మీ సన్నిహిత వర్గం దురాశకు పోయి నష్టపోవడం జరుగుతుంది. మీ మాట విననందుకు వారిని కొంతకాలం దూరంగా ఉంచుతారు. చాలా విషయాల్లో మంచి వ్యక్తిగా, మాట తప్పని వ్యక్తిగా మిమ్మల్ని మీరు నిరూపించుకుంటారు. కొన్ని ప్రతికూల గ్రహగతుల కారణంగా ఒక సమస్య తీరితే మరో సమస్య తయారవుతుంది. కొంతమంది విషయంలో మీరు చూపించే మితిమీరిన మంచితనం చేదు అనుభవాలకు దారి తీస్తుంది. ఆరోగ్యపరంగా ప్రకృతి వైద్యవిధానాలను అనుసరిస్తారు. అవి మీకు సరిపడక మానుకుంటారు. కనిపించిన ప్రతి దానినీ ఆచరించాలని అనుకోవద్దు. లేని పోని తంటాలను కొని తెచ్చుకోవద్దు. చాలా కాలంగా మీరు అనుకుంటున్న దూరప్రాంత ప్రయాణం చేస్తారు. ఇందువల్ల ఆర్థికంగా ప్రయోజనం పొందగలుగుతారు. వైజ్ఞానిక రంగంలో ఉన్న వారికి, డాక్టర్లకు, లాయర్లకు బోధన రంగంలో ఉన్న వారికి మంచి ఫలితాలు గోచరిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి కాలం కలిసి వస్తుంది. వినోద కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తారు. కళాకారులను ప్రోత్సహిస్తారు. బద్ధకం, అతినిద్ర వల్ల కొన్ని కార్యక్రమాలు దెబ్బతింటాయి. సంవత్సర ద్వితీయార్థంలో వ్యాపారపరంగా వినూత్న ప్రయత్నాలు

చేసి లాభాలకన్నా మంచి పేరు ప్రఖ్యాతలు పొందుతారు. ఒక నెలరోజుల పాటు కారణం లేని, నిష్కారణమైన అసంతృప్తి నెలకొని ఉంటుంది. నిద్రలేమి, పీడకలల వల్ల, అజీర్తి వల్ల, ఎలర్జీ వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. ప్రభుత్వం నుండి మీకు రావలసిన బిల్లులు రావడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఆర్థికపరమైన ఒత్తిడి తాత్కాలికంగా ఏర్పడుతుంది. ఈ విషయాన్ని ముందుగా గ్రహించి మీకు రావలసిన బిల్లులు పెండింగ్‌లో పడకుండా జాగ్రత్తలు తీసుకోండి. వాయిదా పద్ధతిలో కొన్ని కొనుగోలు చేస్తారు. షేర్లకు, ఆన్‌లైన్ వ్యాపారాలకు దూరంగా ఉండండి. టి.వి. యాంకర్లుగా ప్రయత్నిస్తున్నవారికి అనుకూల కాలం. రుచికరమైన ఆహారాన్ని స్వీకరించినప్పుడల్లా ఏదో ఒకరకమైన ఆరోగ్య సమస్య ఎదురవుతుంది. ఎన్ని విధాలుగా ఇబ్బందులు పెట్టినా మొత్తం మీద ఈ సంవత్సరం ఆర్థిక పరమైన అంశాలు, విద్యాపరమైన విషయాలు, అధికార ప్రాప్తికి సంబంధించిన విషయాలు అనుకూలిస్తాయి. మనోధైర్యం, జీవిత స్థిరత్వం కలుగుతుంది. జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో మానసికమైన ఒత్తిడి (డిప్రెషన్), కండరాల నొప్పులు, తరచూ విసుగు కలిగించే అనారోగ్యం ఏర్పడవచ్చు. జాగ్రత్త వహించండి. డాక్యుమెంట్లు, లిఖిత పూర్వక వ్యవహారాల యందు అప్రమత్తంగా ఉండాలి. కొనుగోలులో మోసపోయే అంశాలు ఉన్నాయి అప్రమత్తతతో మెలగండి. మీ పెట్టుబడి ధనంతో, పలుకుబడితో లేదా మీ పరపతిని ఉపయోగించి తప్పులు చేస్తున్న వారిని దూరంగా పెడతారు. వాళ్ళని పూర్తిగా నిర్మూలించడానికి అవకాశం ఉన్నా ఆ పనిని చేయరు. అసమర్థులకు, అధికార దుర్వినియోగం చేసే వారికి మీరు అండగా ఉన్నారన్న ఆరోపణలు, అపోహలు, రావచ్చు. వ్యక్తిగత విషయాలు, కుటుంబ విషయాలతో ముడిపడిన ముఖ్యమైన విషయాల్లో ఒక్కసారిగా తొందరపడుట సరి అయినది కాదు అని మనసులో అనుకుంటారు. పరిపతి కలిగిన వారితో పరిచయాలు మరింత బాగుంటాయి. పదేపదే స్నేహితులకు సహాయ, సహకారాలు అందించడం చికాకుగా మారుతుంది. మీ రక్తసంబంధీకులకు, ఇతరులకు మీరు చేసే సహాయం ఎలా ఉన్నా గృహంలో మాత్రం అశాంతి పెరుగుతుంది. సంతానంలేని వారికి సంతానం కలుగుతుంది. అవివాహితులకు వివాహకాలంగా చెప్పవచ్చు. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీ, విద్యార్థులు బాగా రాణిస్తారు. ప్రతిరోజూ సరస్వతీ తిలకం ధరించాలి. ఎంతటి వారినైనా మీ మాటల చాతుర్యంతో ఆకట్టుకుని పనులు పూర్తి చేసుకోగలుగుతారు. లేట్‌నైట్ పార్టీలలో అపశ్రుతులు చోటు చేసుకుంటాయి. గడచిపోయినటువంటి సంఘటనల గురించి ఆలోచించకుండా భవిష్యత్తుకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. సంతానం గురించి అధికంగా ఆలోచిస్తారు. వారి అభివృద్ధికి కావలసిన వనరులను సమకూర్చుతారు. జీవిత భాగస్వామితో ఏర్పడిన స్వల్ప విభేదాలు చిలికి చిలికి గాలివాన కాకుండా ఆదిలోనే పరిష్కరించుకుంటారు. మొండిధైర్యంతో మీ పనిని మీరు చేసుకుపోతారు. సన్నిహితులు వద్దని వారించినా భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటారు. శాస్త్ర,సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. సంఘంలో మీకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవడానికి గాను, అవిశ్రాంతంగా శ్రమిస్తారు. స్త్రీల సహాయ, సహకారాలు లభిస్తాయి. శత్రువర్గాన్ని ఏ మాత్రం లెక్కపెట్టరు. సన్నిహితులు, స్నేహితులు, సేవకాబృందం యొక్క బాగోగులు పరిశీలించి వారికి మీ వంతు సహాయం అందిస్తారు. మీ వైఖరిలో స్వల్పమైన మార్పులను గ్రహస్థితి సూచిస్తోంది. అయితే ఇవి మంచి మార్పులుగానే ఉంటాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంది. అదనపు ఆదాయ మార్గాలు కూడా కలిసి వస్తాయి. పుస్తక పఠనం పట్ల ఆసక్తి కనబరుస్తారు. దీర్ఘకాలిక సమస్యలు ఓ కొలిక్కి వస్తాయి. కుటుంబ వ్యవహారాలకు అధిక ప్రాముఖ్యతనిస్తారు.

జీవితభాగస్వామి సలహాలు, సూచనలు పాటిస్తారు. ఊహించని అతిథుల రాక మీకు ఆనందాన్ని కలిగిస్తుంది. రొటీన్‌గా సాగుతున్న జీవితంలో కొత్త దనాన్ని కోరుకుంటారు. అన్ని విషయాల్లోనూ గోప్యంగా వ్యవహరిస్తారు. ఉపయుక్తంలేని విషయాలను పట్టించుకోరు. మీ పరిచయస్తులలో ఉన్నత స్థానం సాధించిన వారిని చూసి ఆశ్చర్యపోతారు. మీకూ అటువంటి మంచిరోజు వస్తుందని మీకు మీరే ఓదార్చుకుంటారు. దూరప్రాంతాలలోని మీ శ్రేయోభిలాషుల నుండి శుభసమాచారం తెలియవస్తుంది. దెబ్బతిన్న సంబంధాలు మెరుగుపరచుకునే ప్రయత్నం చేస్తారు. దూరపు బంధువుల నుండి, ఆప్తుల నుండి అహ్వానాలు అందుకుంటారు. శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. కుటుంబంలో ఐక్యత మీ ఆనందానికి, పురోభివృద్ధికి కారణం అవుతుంది. కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. వ్యాపార పరంగా స్వల్పమైన మార్పులు చేయగలిగితే అధిక లాభాలను సాధించవచ్చునని శ్రేయోభిలాషులు మీకు సలహాలనిస్తారు. సంతానం భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని ధనాన్ని పొదుపు చేయాలని భావిస్తారు. మీకు ఇష్టంలేని వ్యక్తులతో చర్చలు జరుపవలసి వస్తుంది. మానసిక సంఘర్షణకు తావు ఇవ్వకండి. ఇందువల్ల ఎటువంటి ఉపయోగం ఉండదు. వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన ఫలితాలు సాధించగలుగుతారు. ముఖ్యంగా ప్రతి విషయంలోనూ గంటలు, గంటలుగా ఆలోచించే విధానానికి స్వస్తి చెబుతారు. ఒక పొరపాటు సమాచారాన్ని విని అదే నిజమని భావిస్తారు. నిత్యం అష్టమూలికాతైలంతో దీపారాధన చేయండి. నిత్యం సర్వదోషనివారణ చూర్ణంతో స్నానం చేయండి. కొనుగోలు, రిజిస్ట్రేషన్ ఆర్థిక పత్రాల అంశంపై తుది నిర్ణయానికి వస్తారు. మీ భాగస్వాముల నిర్ణయాల వల్ల ఎంతో ప్రయోజనం పొందవలసిన వ్యవహారంలో కొద్దిపాటి ప్రయోజనాలే మీకు దక్కుతాయి. ఏకాదశ, ద్వాదశ రాశులలో సంచరించు గురుగ్రహ ప్రభావం, శని తృతీయ, చతుర్థ రాశులలో సంచారం, కేతువు నవమ, అష్టమాలలో సంచరించు ప్రభావం, రాహువు తృతీయ, ద్వితీయ రాశులలో సంచరించు ప్రభావం, గురు, శుక్ర మౌఢ్యములు, రవి, చంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. మొత్తం మీద ఈ సంవత్సరం గడచిన రెండు సంవత్సరాలకంటే అనుకూలంగానే ఉంటుంది. నవగ్రహదోష నివారణార్థం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు సంప్రదించండి. 9849453449-040-24758435**


**సింహరాశి స్త్రీలకు ప్రత్యేకం** - ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. సంవత్సర ప్రథమార్థం కన్నా, ద్వితీయార్థం బాగుంది. విద్యా సంబంధమైన విషయాల్లో రాణిస్తారు. సాంకేతిక విద్య, వైద్య, విద్యల్లో బాగా రాణిస్తారు. గొప్ప చదువు చదవాలన్న మీ చిరకాల వాంఛ నెరవేరుతుంది. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు లాభిస్తాయి. దూరప్రాంతంలో ఉన్న బంధువులు, స్నేహితులు సహాయ, సహకారాలు అందిస్తారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించి మంచి ఉద్యోగం సంపాదిస్తారు. ఆర్థికంగా కుటుంబానికి అండగా ఉంటారు. మీ సుఖం, సంతోషం చూసుకోకుండా ఇతరుల కోసం శ్రమిస్తారు. చిన్న వయస్సులోనే పెద్దరికపు బాధ్యతలు నెత్తిన వేసుకుంటారు. తల్లిదండ్రుల పట్ల, పెద్దల పట్ల గౌరవ భావం కలిగి ఉంటారు. సహోదర, సహోదరీ వర్గానికి అండగా ఉంటారు. వాళ్ళ భవిష్యత్తు కోసం ఏదైనా చేయాలని ఆలోచిస్తారు. కార్యాలయంలో రాజకీయాలు విసుగు పుట్టిస్తాయి. అనుకూలమైన చోటుకి బదిలీ అవుతారు. ఉద్యోగంలో నీతి, నిజాయితీలే మీకు రక్షణగా నిలుస్తాయి. ఆత్మీయులని నమ్మిన వారు మోసం చేస్తారు. ప్రేమ పెళ్ళిళ్లు ఉట్టి బూటకమని తేల్చివేస్తారు. ఒకళ్లని నమ్మబోయే

ముందు చాలా విషయాలు పరిశీలించుకొని, సమయం తీసుకుని ఒక నిర్ణయానికి వస్తారు. ఎదుటి వాళ్లు చెప్పేదాంట్లో మీకు నిజాల కన్నా, అబద్ధాలే ఎక్కువగా కనిపిస్తాయి. గత అనుభవాల వల్ల ఈ విధంగా ప్రవర్తిస్తారు. వస్త్ర వ్యాపారం చేసేవారికి, బ్యూటీపార్లర్ నడిపేవారికి కాలం అనుకూలంగా ఉంది. పాత ఋణాలు తీర్చి వేస్తారు. ప్రభుత్వసంబంధమైన రాయితీలు లభిస్తాయి. గృహంలో ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేసే ప్రయత్నాలు చేస్తారు. ప్రతిరోజూ ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ పూజ చేయాలి. సర్వరక్షాచూర్ణంతో స్నానం చేయాలి. విలువైనటువంటి ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఆభరణాల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. స్వగృహంలేని వారికి ఆ కోరిక తీరుతుంది. సంతానాన్ని క్రమశిక్షణలో పెట్టడానికి చాలా శ్రమిస్తారు. ముఖ్యంగా జ్యేష్ఠ సంతానం విషయంలో జాగ్రత్త చాలా అవసరం. పరిస్థితులు మీ చేయిదాటి పోకుండా జాగ్రత్త పడతారు. అనుకూలమైన గురుగ్రహ ప్రభావం వల్ల పదవి లభిస్తుంది. ఉద్యోగంలో ఉన్నత స్థితి లభిస్తుంది. ఐ.ఏ.యస్., ఐ.పి.యస్., ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపికవుతారు. నిరుద్యోగులైన వారికి అతి కష్టం మీద ఉద్యోగం లభిస్తుంది. మీరు చదువుకున్న చదువుకి సార్థకత ఏర్పడుతుంది. ఇతరులు మీకు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవుతాయి. మీరు కూడా ఇతరులకు చెక్కులు ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించండి. బ్యాంకులకు సంబంధించిన క్రెడిట్ కార్డులు, ఎటిఎమ్ కార్డుల విషయంలో భద్రత వహించండి. స్టేషనరీ పుస్తకాల వ్యాపారం చేసే వారికి కాలం అనుకూలంగా ఉంది. జీవిత భాగస్వామితో సర్దుకుపోవటం కష్టంగా అనిపిస్తుంది. విధిలేని పరిస్థితులలో ఒక వ్యక్తితో చట్టపరంగా విడిపోవలసి వస్తుంది. ఆర్థికంగా పురోగతి సాధిస్తారు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. సెల్ఫ్ డ్రైవింగ్ నేర్చుకుంటారు. కళా, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. రాజకీయ పదవి లభిస్తుంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. కొందరి విషయంలో జరుగుతున్న అన్యాయానికి గాను, మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తారు. పునర్వివాహ సంబంధమైన ప్రయత్నాలు ఫలిస్తాయి. అవివాహితులైన వారికి వివాహకాలం. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని మీపై ఆరోపణలు వస్తాయి. అహంకారంగా ప్రవర్తిస్తున్నారని అపనిందలు వస్తాయి. విదేశీయాన సంబంధమైన ప్రయత్నాలు ఫలిస్తాయి. విదేశాల్లోని వారికి గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. మంచివాళ్లతో స్నేహ సంబంధాలు బలపడతాయి. ఆలోచనలు, సలహాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉంటాయి. ఇతరుల మీద అధికంగా ఆధారపడరు. కేవలం అవసరమైన సలహాలు మాత్రమే తీసుకుంటారు. సినీ, టీవీ, కళారంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. టీ.వీ. రంగంలోని వారికి మంచి అవకాశాలు కలిసి వస్తాయి. యోగా, మెడిటేషన్ వంటివి ఉపయోగపడతాయి. ఆధ్యాత్మిక రంగం పట్ల ఆకర్షితులు అవుతారు. దొంగస్వామీజీలను నమ్మి మోసపోతారు. నిత్యం అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపారప్రదేశంలోనూ నిత్యం ధూపం వేయండి. మొత్తం మీద ఈ సంవత్సరం ముఖ్యమైన సమస్యలు తీరి అనుకూలమైన వాతావరణం నెలకొంటుంది. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**8466932223/4/5 - 9014126121**

---



# 2014-2015 లో కన్యరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 14 | వ్యయం -08 | రాజ - 05 | అవ - 04 |

**ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త 1, 2, 3, 4 పాదములు, చిత్త 1, 2 పాదముల యందు పుట్టినవారు "టో, పా, పి, పూ, షం, ణా, ఠా, పే, పో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కన్యరాశికి చెందినవారు.**

## 2014-2015 సంవత్సర ఫలితములు

**కన్యరాశి -** కన్యరాశి వారికి ఈ సంవత్సరం బాగుంది. ఆర్థిక విషయాల్లో పురోగతిని సాధిస్తారు. రావలసిన డబ్బు, స్థిరాస్తులు చేతికి అందుతాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా మీ స్థాయి, మీ స్థానం పెరుగుతుంది. సివిల్ సర్వీసు వంటి ఉన్నత విద్యలకు ఎంపికవుతారు. వివాహాది శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. విదేశీయాన సంబంధమైన ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యారంగంలో మెరిట్ మార్కులు సాధిస్తారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగానికి సంబంధించిన పోస్టింగ్ వస్తుంది. క్రమశిక్షణాయుతమైన పద్ధతులతో, చక్కటి వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుంటారు. ఎలాగైనా సరే జీవితాశయం సాధించాలనే పట్టుదలతో కృషి చేస్తారు. దగ్గరి దాకా వచ్చి వెళ్ళిపోతున్న అవకాశాల్ని ఈసారి చేజిక్కించుకుంటారు. ఇతరుల అసూయాద్వేషాలకు మందు లేదని తెలుసుకుంటారు. స్నేహంలో నమ్మక ద్రోహానికి గురి అవుతారు. ప్రతి విషయంలోనూ ఆచితూచి వ్యవహరిస్తారు. జాగ్రత్తగా ఉంటారు. నూతన వ్యాపారాలు లాభిస్తాయి. నమ్మకమైన భాగస్వాములు దొరుకుతారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు, డిస్ట్రిబ్యూషన్ వంటి వ్యాపారాలు అనుకూలంగా ఉన్నాయి. వ్యవసాయ సంబంధమైన ఉత్పత్తులు, ఆహార ధాన్యాలు, అపరాల వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు, సేవాసంస్థలు మంచి ప్రఖ్యాతి గడిస్తాయి. సన్నిహితులతో బంధుత్వం కలుపుకోవాలని మీరు చేసే ప్రయత్నాలు ఫలించవు. స్నేహం బంధుత్వంగా మారే అవకాశం ఉంది. వృత్తి వ్యాపారాల్లో అనుకూల ఫలితాలు సాధించగలుగుతారు. విద్యా, వైజ్ఞానిక రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తారు. మీ పదవిని అడ్డుపెట్టుకొని ఇతరులు ధనం సంపాదించే ప్రయత్నాలు చేస్తారు. వాటిని గమనించి అటువంటి వారిని దూరంగా ఉంచుతారు. నూతన భాగస్వాములతో సాన్నిహిత్యాన్ని మరింతగా బలపరచుకుంటారు. ముఖ్యమైన కార్యక్రమాలను ఉత్తరోత్తర సక్రమంగా నడిపే ప్రత్యామ్నాయ వ్యక్తులను ఎంచుకుంటారు. అధికంగా శ్రమిస్తారు. ప్రతి పనిని వ్యయప్రయాసలకోర్చి పూర్తి చేయవలసి వస్తుంది. టెండర్లు అనుకూలిస్తాయి. లైసెన్స్‌లు, లీజులు పొడిగింపబడతాయి. వ్యాపార విస్తరణ ఆలోచనలు కలిసి వస్తాయి. ఈ విషయమై చేసే ప్రయత్నాల్లో ఒకింత పురోభివృద్ధిని కూడా సాధించగలుగుతున్నారు. సంభాషణలు, చర్చలు సాగించేటప్పుడు సహనం

కోల్పోకుండా సంయమనం పాటించండి. ఆర్థికంగా ఇబ్బందిలేదు. కార్యాలయంలో సహోద్యోగులతో, అధికారులతో నేర్పుగా వ్యవహరించండి. తొందరపడకుండా సంయమనం పాటిస్తూ ప్రతి విషయంలోనూ సమయం కోసం ఎదురుచూడండి. అప్పుడే మీకు విజయం లభిస్తుంది. మధ్యవర్తి ద్వారా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులను సానుకూల పరచుకోగలుగుతారు. కొన్ని నూతన ఒప్పందాలను కుదుర్చుకుంటారు. విధి నిర్వహణలో సంతృప్తికరమైన ఫలితాలను సాధిస్తారు. ఆధునిక కాలానికి తగినట్లుగా మిమ్మల్ని మీరు మార్చుకోవడానికి మీ జీవనశైలిపై దృష్టి సారిస్తారు. ఇతరుల నుండి మీకు రావలసిన సమాచారాన్ని నేర్పుగా తెలుసుకుంటారు. వృత్తి రీత్యా మీకు తెలియని కొన్ని రహస్యాలను గమనిస్తారు. వైద్య విధానాలలో నూతన పద్ధతులను అవలంబిస్తారు. మీ మౌనం, సహనం మీకు మేలు చేస్తాయి. రాని బాకీలు స్థిరాస్తి వ్యవహారాలు, అమ్మకాలు అనుకూల వాతావరణంలోనే ఉంటాయి. "పరుగెత్తి పాలు త్రాగటం కన్నా, నిలబడి నీళ్లు త్రాగటం మిన్న" అన్న సూక్తిని గుర్తుకు తెచ్చుకుంటారు. ఖర్చులు అదుపు చేయటంలో వైఫల్యం చెందుతారు. కొన్ని సందర్భాలలో మీకన్నా మీ సహోద్యోగులు, సహచరులు అధికంగా లాభపడటం, మీ అసంతృప్తికి కారణమవుతుంది. తల్లిదండ్రులు లేక ఆప్తులతో మీ కష్టసుఖాలు చెప్పుకుంటారు. వారి అనునయ వాక్యాల వల్ల ఓదార్పు చెందుతారు. ఒకానొక సందర్భంలో ఉద్దేశపూర్వకంగానే కొనుగోలు, అమ్మకానికి సంబంధించిన అంశాలను వాయిదా వేస్తారు. మీ సంతానం మీ కనుసన్నలలో మెలగడం మీకు ఆనందాన్ని కలిగిస్తుంది. జీవితం సంతృప్తికరంగా ఉన్నట్లుగా తోస్తుంది. తరతమ భేదం లేకుండా అందరినీ కలుపుకొని లాభపడతారు. వస్త్రధారణ, అలంకరణ పట్ల ఎక్కువ శ్రద్ధ కనబరుస్తారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న అంశాలపైన దృష్టి సారిస్తారు. ఉద్యోగస్తులు మెరుగైన పనితీరుతో కార్యాలయంలో అందరి ప్రశంసలు అందుకుంటారు. ఆస్తి తగాదాలకు సంబంధించిన వ్యవహారంలో మధ్యవర్తిత్వం చేయవలసిన బాధ్యత నెత్తిన పడుతుంది. మీ ఆత్మీయులు చేసిన పొరపాటు పనులకు మీరు సంజాయిషీ ఇచ్చుకోవలసి వస్తుంది. స్వయం కృతాపరాధం మీకు మీరుగా చేయనప్పటికీ ఇటువంటి సంఘటనలు చోటుచేసుకోవడం వల్ల చికాకు, అసహనం ఏర్పడుతుంది. కొత్త పరిచయాలు లాభిస్తాయి. జీవితాశయాన్ని సాధించుకోవాలన్న దృఢసంకల్పంతో అడుగులు ముందుకు వేస్తారు. సమాజంలో, బంధువుల్లో ప్రతిష్ట పెరుగుతుంది. ఉద్యోగపరంగా స్థాన చలనానికి చేసే ప్రయత్నాలు సానుకూల పడతాయి. వ్యాపారంలో రొటేషన్స్ బాగున్నప్పటికీ, లాభాలు మీరు ఆశించిన స్థాయిలో ఉండవు. ఒదిగి ఉంటేనే ప్రయోజనాలు చేతికి అందివస్తాయని భావిస్తారు. అదే విధంగా నడచుకుంటారు. ఫైనాన్షియల్ స్కీంల వల్ల నష్టపోతారు. సంతానం విషయంలో అతి స్వల్పమైన విషయాలకు కూడా ఆందోళన చెందుతారు. ఏ మాత్రం సహాయం చేయమన్న ఓ వర్గం మీకు సహాయాన్ని అందించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. మీరు శత్రువులుగా భావిస్తున్న వర్గం నిజమైన శత్రువులు కాదని తెలుసుకుని ఊరట చెందుతారు. వ్యక్తిగత సౌకర్యాలకు గానూ, అధికంగా ఖర్చులు సూచిస్తున్నాయి. నిర్మొహమాటంగా మీ నిర్ణయాలు తెలియచేస్తారు. వ్యవహారాల్లో స్పష్టత లోపించకుండా జాగ్రత్త తీసుకుంటారు. స్వయం సంపాదనలో స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. అందరినీ ఒకే మార్గంలో నడిపించడానికి సన్నాహాలు సాగిస్తారు. అందరూ ఒకే మార్గంలో ఉంటేనే విజయాలు సాధిస్తామని అందరికీ నచ్చచెబుతారు. ఈ వ్యూహం వల్ల మంచి అవకాశాలు ఎక్కువగా మీ వర్గమే దక్కించుకుంటుంది. ప్రతిష్ఠాత్మకమైన, ఒక ఉన్నతమైన

స్థానాన్ని సంపాదించుకోగలుగుతారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటారు. మీ మనసుకు తోచింది చేస్తారు. విలువైన వస్తువుల తనఖాలను విడిపిస్తారు. ఉద్యోగులు కార్యాలయంలో అధికారుల మెప్పును సాధించగలుగుతారు.

ఒక సందర్భంలో వృత్తి ఉద్యోగ బాధ్యతల వల్ల ఇతరులకు మీరిచ్చిన వాగ్దానం నిలుపుకోలేరు. పెద్దగా కృషి చేయకపోయినా ఒక వ్యక్తికి మీ లాభాల్లో భాగం ఇస్తారు. నీచ రాజకీయాలు చోటు చేసుకోవడం మీ మనోవేదనకు, వైరాగ్యానికి కారణం అవుతాయి. కార్యాలయంలో సమర్థవంతంగా పని చేస్తున్న మీరు మంచి కోసం కొన్ని సంస్కరణలు, మార్పులు చేస్తారు. సోమరిపోతులైన వారికి మీ ఉత్తర్వులు నచ్చవు. మీ ఉత్తర్వుల్ని వివాదాస్పదం చేస్తారు. సమాజంలో ఉన్నటువంటి అనారోగ్య పరిస్థితులు కుల, మత వర్గ ప్రాంతీయ ద్వేషాలు, అగ్నిజ్వాలలుగా సమాజాన్ని ఆవహించడం మీరు భరించలేని అంశంగా మారుతుంది. కృషికి, సామర్థ్యానికి, ధర్మానికి విలువలు లేని కాలం దాపురించిందని విచారిస్తారు. చాలా సందర్భాల్లో సమస్యల నుంచి తప్పించుకోవడానికి అవకాశం ఉన్నా ఆ విధంగా చేయక సమస్యలను, బాధ్యతలను సమర్థవంతంగా ఎదుర్కొంటారు. నైతిక ధర్మానికి ప్రాతిపదికగా నిలుస్తారు. పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగి ఉంటారు. తెలియని విషయాలు తెలుసుకోవడానికి, అన్యభాషలు నేర్చుకోవడానికి ప్రాధాన్యతనిస్తారు. ఉద్యోగ సంబంధమైన చికాకులు, కోర్టు తీర్పుల వల్ల మీకు అనుకూలంగా మారతాయి. కోర్టులు, పోలీస్ స్టేషన్‌లు మొదలైన వ్యవహారాలన్నింటికీ తెరపడుతుంది. తాత్కాలిక ప్రశాంతత లభిస్తుంది. సంవత్సర ద్వితీయార్థంలో వ్యాపార సంబంధమైన విషయాల్లో లాభనష్టాల సమతుల్యత జాగ్రత్తగా సరిచూసుకోవలసి వస్తుంది. వచ్చే లాభానికి, ఖర్చులకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉండదు. ఆ సమయంలో మరొక సంపాదన కోసం కష్టపడవలసి వస్తుంది. జీవితభాగస్వామితో సర్దుకుపోవడానికి మౌనపోరాటం చేస్తారు. విద్యారంగంలో ఉన్నవారికి మరింత అనుకూలమైన పరిస్థితులు సూచిస్తున్నాయి. మానవత్వం లేని మనుషుల దగ్గర ఎంత మొత్తుకున్నా ప్రయోజనం శూన్యం అని ఆలస్యంగా గ్రహిస్తారు. వృద్ధులు, పెద్దల సంక్షేమానికి ఎక్కువ ఖర్చు చేస్తారు. ఆదర్శవంతమైన మార్గంలో సక్రమంగా నడుస్తున్న మీపై బంధువర్గం నుండి విమర్శలు వస్తాయి. ఇది ఎంతో బాధ కలిగించే అంశంగా మారుతుంది. దూరప్రాంతంలో ఉన్న మీ వాళ్ళను కొంతకాలం ఆర్థికంగా ఆదుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరిగిన వాటిని అమ్మడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతి విషయంలోనూ ఇంట్లో వాళ్ల జోక్యం అధికం అవుతుంది. పోటీ పరీక్షలు బాగా కలిసివస్తాయి. కొన్ని పరిస్థితుల ప్రభావం వలన అంతరాత్మసాక్షికి విరుద్ధంగా ఇష్టంలేని వ్యక్తులతో కలిసి పనిచేయవలసి వస్తుంది. అక్కడ కూడా మీ శక్తిసామర్థ్యాలు గుర్తించబడతాయి. ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి, ఆర్థికంగా మీ స్థాయిని పెంచుకోవడానికి ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు గట్టి పునాది వేయడానికి అందుకు అవసరమైన ధనం కోసం కొన్ని సిద్ధాంతాలను పక్కన పెట్టవలసి వస్తుంది. భాగస్వామ్య వ్యాపారాల్లో జరుగుతున్న మోసాలను గ్రహించి నమ్మక ద్రోహులను సాగనంపుతారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం అవుతుంది. మితిమీరిన ఆత్మవిశ్వాసం, నమ్మకం మీకు నష్టం కలిగిస్తాయి. సమాజంలో ఉన్నత స్థాయి కలిగి మహోన్నత భావాలు కలిగి ఉన్న వ్యక్తులతో కొంతకాలం కలిసి పనిచేస్తారు. వాళ్ళకి మీరు సన్నిహితులు అవుతారు. ఇది మీకు ఎంతో సంతృప్తికరంగా మారుతుంది. దైవానుగ్రహం ఉంటే ఏదైనా సాధ్యమేనని

కాలం మరోసారి రుజువు చేస్తుంది. కార్యాలయంలో ఇతరుల అసమర్థత మీ పాలిట వరం అవుతుంది. ముఖ్యమైన బాధ్యతలు, అధికారాలు మీ చేతికి అందుతాయి. గతంలో ఆగిపోయిన ఓ అమ్మకం వల్ల ప్రస్తుతం లాభం పొందుతారు. ఆశించిన వాటిపై అంతగా లాభాలు రావు. యాదృచ్ఛికంగా చేసిన కార్యక్రమాల వల్ల ప్రయోజనాలు ఎక్కువగా వస్తాయి. కొన్ని ప్రమాదాలు తప్పుకొని చేదు వాస్తవాలు తెలుసుకుంటారు. జీవితం యాంత్రికంగా సాగుతున్నట్లు తోస్తుంది. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉన్నాయి. స్త్రీల సహాయ సహకారాలు అందుకుంటారు. వ్యాపారంలో ప్రచార మాధ్యమాలకు అధిక ప్రాధాన్యతనిస్తారు. మొండి ధైర్యంతో మీ పనిని మీరు చేసుకుపోతారు. శుభకార్యాల విషయంలో మీ మాటనే అందరూ గౌరవిస్తారు. వ్యసనపరులైన కొంతమంది వ్యక్తుల వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. కొన్ని ఆరోపణలను సమర్థవంతంగా ఎదుర్కొనవలసిన పరిస్థితి వస్తుంది. పెద్దల ప్రేమాభిమానాలు ఎంత విలువైనవో తెలుసుకోగలుగుతారు. సహోదర, సహోదరీ వర్గంలో సత్‌సంబంధాలు ఏర్పడి ఒక ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవడంలో కృతకృత్యులవుతారు. అందరూ కలిసి ఐక్యంగా ఉండాలన్న మీ భావనకు తూట్లు పొడిచే వాళ్ళు తయారవుతారు. వాళ్ళ ఎత్తులు పారవు. అయితే మీ మంచి మనస్తత్వానికి మంచి గుర్తింపే లభిస్తుంది. ఇంట్లో వాళ్ళకి, బయటవాళ్ళకి సహాయం చేయటంలో మీరే ముందుంటారు. మీకు అనుభవం లేని కొన్ని కార్యక్రమాల్ని నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అంతేగాక కొన్ని గడ్డు సమస్యల్ని పరిష్కారించాల్సిన బాధ్యత కూడా మీపైనే పడుతుంది. కుటుంబ ప్రతిష్ఠ కోసం మానసికంగా, శారీరకంగా శ్రమిస్తారు. మిమ్మల్ని ఇష్టపడి మీ జీవితంలో ప్రవేశించాలనుకున్న ఒకరికి మీ నుండి నిరాశాపూరిత సమాధానం వెలువడుతుంది. ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కి అనే విధంగా ఆలోచనలు మందకొడిగా సాగుతాయి. ఈ క్రమంలో ఇతరుల నుండి సలహాలను, సూచనలను ఎక్కువగా తీసుకుంటారు. వేటిని ఆచరించాలో, ఏ సూచనని పరిగణలోకి తీసుకోవాలో తెలియని అయోమయం ఆవరిస్తుంది. చివరికి మనస్సాక్షి ప్రమాణికగా నిర్ణయాలు అమలు చేస్తారు. ఓ ప్రతిష్ఠాత్మకమైనటువంటి కార్యక్రమానికి మీకు ఆహ్వానం అందుతుంది. దీనివల్ల సంఘంలో మీ ప్రతిష్ఠ పెరుగుతుంది. సామాజిక సేవ చేయాలన్న ఆలోచన కలుగుతుంది. చేతివృత్తి పనుల వారికి, క్యాటరింగ్, గృహ సంబంధమైన తినుబండారాల తయారీ వారికి అలంకార సంబంధమైన వృత్తుల వారికి, అనుకూల కాలం. అసూయాగ్రస్తులైన బంధువర్గం చిన్నచిన్న కారణాలు చూపి మీకు దూరం అవుతారు.

విద్య వైద్యరంగంలోని వారికి పెను సవాళ్లు ఎదురవుతాయి. వాటిని అధిగమించి విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. జీతం ఎక్కువగా వస్తుందనే ఆశతో మంచి కంపెనీలో ఉద్యోగాన్ని వదులుకొని, వేరొక కంపెనీలో చేరుతారు. ఇది పొరపాటు నిర్ణయమని కాలక్రమేణా ఋజువవుతుంది. కొన్ని ముఖ్యమైన అవకాశాలను చేజిక్కించుకోవడానికి రాజకీయపలుకుబడి ఉపయోగపడుతుంది. రాజకీయాల గురించి సమయాన్ని, ధనాన్ని వెచ్చించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం కన్నా మెరుగైన అవకాశాలు అందివస్తాయి. మీ శక్తిని తెలుసుకొని ఇతరులకు సహాయం చేస్తానని మాట ఇవ్వండి. లేకుంటే ఇవ్వొద్దు. మాట మీద నిలబడిన వ్యక్తిగా మీ గుడ్‌విల్ నిలబెట్టుకోవటానికి మరింత కృషి చేయండి. ఇప్పుడున్న గుడ్‌విల్ చూసి మురిసిపోవద్దు. అపఖ్యాతి తెచ్చుకోవద్దు. నేరాలు చెప్పేవారిని, ఇతరుల లోపాలు చెప్పే వ్యక్తులను దూరంగా ఉంచండి. కేశ సంరక్షణ

పట్ల జాగ్రత్త వహించండి. జుట్టు రాలిపోయే అవకాశం ఉంది. మీ మనస్సు మంచిదని మీ ఒక్కరికి తెలుసు. కానీ సమాజం మీరు మాట్లాడిన మాటల ఆధారంగానే మిమ్మల్ని అంచనా వేస్తుంది. కనుక మీ అభిప్రాయాలు వ్యక్తపరిచేటప్పుడు మీ భాష, శైలి ముఖ్యం కనుక మీ అభిప్రాయాలను సౌమ్యమైన రీతిలో ఎదుటివారికి తెలియచేసే ప్రయత్నం చేయండి. నిరుద్యోగులైన విద్యావంతులు తరచు ఉద్యోగం మారవలసి వస్తుంది. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రశంసలు అందుకుంటారు. విదేశాల్లో నివసించే వారికి ఉద్యోగపరంగా మంచి అవకాశాలు కలిసి వస్తాయి. అరిష్ట ఉద్వాసనకు నలుపు వత్తులతో దీపారాధన చేయండి. విదేశాల్లో నివసించే వారికి స్థిర నివాసాలకు సంబంధించిన అనుమతులు మంజూరవుతాయి. సంవత్సర ద్వితీయార్థంలో స్త్రీలతో లేక భాగస్వాములతో విభేదాలు గోచరిస్తున్నాయి. వీలైనంత వరకు సర్దుకుపోవడానికి ప్రయత్నించండి. గతంలో మీరు ఇచ్చిన చేబదుళ్ల వసూలు కాక పోగా వాటి స్థానంలో తగాదాలు, చేదు అనుభవాలు ఎదురవుతాయి. విరక్తి కలిగి ఆ ధనాన్ని మీరే వదులుకుంటారు. పుకార్లు, గాలి కబుర్లు ఆధారంగా మీ ఇంట్లో వాళ్ళ ఒత్తిడి మేరకు కొన్ని నిర్ణయాలు తీసుకొని నష్టపోవలసి వస్తుంది. ఆర్థికంగా మీ అంచనాలను మించి అధికంగా ధనం ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇతరుల పేరు మీద మీరు చేసే వ్యాపారాలు లాభిస్తాయి. పశువుల పెంపకం, డెయిరీ, ఔషధ సంబంధమైన కొన్ని వ్యాపారాలు, మద్యం వ్యాపారం ఈ సంవత్సరం ఈ రాశి వారికి లాభాలు తెచ్చిపెడతాయి. లక్కీ డ్రాలు, ఫైనాన్స్ స్కీంలకు దూరంగా ఉండండి. మీ మిత్రవర్గాన్ని, బంధువర్గాన్ని కూడా అలాంటి విషయాలకు దూరంగా ఉంచండి. ప్రేమ వివాహాల గురించి సర్దిచెప్పటం, అన్యోన్యత లేని భార్యాభర్తల మధ్య సయోధ్య కోసం మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. కొన్ని తనఖాలు విడిపిస్తారు. ముఖ్యమైన ఋణాలు తీరుస్తారు. కష్టపడి సంపాదించిన ధనం అధిక వడ్డీలకు చెల్లించవలసి రావటం మానసిక వేదనకు కారణం అవుతుంది.

మీ సహచర వర్గం తెలివి తక్కువ తనం వల్ల వైరి వర్గానికి కొన్ని రహస్యాలు తెలుస్తాయి. తీరదు, కాదు అని వదిలేసిన ఓ కార్యక్రమం ఓ రాజకీయ నాయకుడి సహాయంతో నెరవేర్చుకోలుగుతారు. ఇది మంచి మలుపుగా మారుతుంది. సంతాన పురోగతి సంవత్సర ప్రథమార్థం కంటే ద్వితీయార్థం చాలా బాగుంది. ప్రతిష్ఠాత్మకమైన పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. గృహంలో అదనంగా ఒకరి సంపాదన పెరుగుతుంది. కొన్ని స్థిరాస్తుల విలువ సాధారణంగా పెరుగుతుంది. మీరు ఊహించినట్లుగా అసాధారణంగా పెరిగే అవకాశాలు లేవు. రాజకీయ ప్రవేశం చేయమని ఆహ్వానాలు వస్తాయి. ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకోలేరు. సంవత్సర ద్వితీయార్థంలో కోర్టు తీర్పులు అనుకూలిస్తాయి. బ్లాక్‌మెయిల్ చేసే వారికి లొంగరు, భయపడరు. సంఘ విద్రోహ శక్తులకు ఎదురు తిరుగుతారు. వాళ్ళ కన్నా మూర్ఖంగా వ్యవహరిస్తారు. మీ ప్రవర్తనకు వాళ్లే భయపడి మీ దారికి అడ్డు లేకుండా పోతారు. ప్రజా సంబంధాలు పెంచుకోవడానికి, పూర్వపు పరిచయాలు పునరుద్ధరణ చేసుకోవడానికి ఎంతగానో శ్రమిస్తారు. జన సమీకరణ ద్వారా, బల సమీకరణ చేసి మిమ్మల్ని మీరు నిరూపించుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. స్నేహితులలో వచ్చే కొన్ని మార్పులు మీకు ఇబ్బందికరంగా మారతాయి. బాధ్యతల్ని విస్మరించి మొండిగా మారతారు. సందర్భోచితంగా తీసుకునే నిర్ణయాలు లాభిస్తాయి. ఇతరులకు సంబంధించిన స్థిరాస్తి వివాదాలను పరిష్కరించి ఆర్థికంగా ప్రయోజనం పొందుతారు. ఉత్తర ప్రత్యుత్తరాలను నిర్లక్ష్యం

చేస్తారు. ఇందువల్ల నష్టపోయే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. ప్రతి రోజూ అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నాగసింధూరం ధరించండి. పెద్దలు, తల్లిదండ్రుల పట్ల గౌరవం కలిగి, వాళ్ళ మనోభావాలు దెబ్బతినకుండా ప్రవర్తించి వారి ఆశీస్సులు అందుకుంటారు. మీరు చేస్తున్న ఈ కార్యక్రమానికి కొంతమంది బాధపడుతున్నారని తెలిసినా మీ వైఖరిలో మార్పు రాదు. దశమ, ఏకాదశాల్లో సంచరించు గురుగ్రహ ప్రభావం, ద్వితీయ, తృతీయ, స్థానాల్లో సంచరించు శని గ్రహ ప్రభావం, అష్టమ, సప్తమ స్థానాల్లో సంచరించు కేతుగ్రహ ప్రభావం, ద్వితీయ జన్మరాశిలో సంచరించు రాహుగ్రహ ప్రభావం, గురు,శుక్ర మౌఢ్యములు, రవి, చంద్ర గ్రహణాలు ప్రధానమైనటువంటి ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. క్రమశిక్షణ లేని వ్యక్తులకు, వ్యసనాలు కలిగిన వ్యక్తులకు కొన్ని పనులు అప్పగించి నష్టపోతారు. బాధ్యతల్ని సక్రమంగా నిర్వహించడానికి అవసరమైన సామర్థ్యం ఎవరిలో ఉందో వాళ్లని ప్రక్కన పెట్టి స్నేహానికి ప్రాముఖ్యతనిచ్చి తప్పిదాలు చేస్తారు. ఈ పద్ధతి మార్చుకోవటం చెప్పదగిన సూచన. అవివాహితులకు వివాహకాలం పునర్వివాహాల ప్రయత్నాలు కూడా ఫలిస్తాయి. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీ, విద్యార్థులు సరస్వతీ తిలకం ధరించాలి. మొత్తం మీద ఈ సంవత్సరం కొన్ని గడ్డు సమస్యలను అధిగమిస్తారు. జీవితంలో చెప్పుకోదగిన స్థాయిని సాధిస్తారు. నిర్వహించిన శుభకార్యాలకు సంబంధించిన జ్ఞాపకాలు మనో బలాన్ని ఇస్తాయి. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు సంప్రదించండి. 8466932223/4/5 – 9014126121**

**కన్యరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. విద్యా, సాంస్కృతిక, క్రీడారంగాల్లో మంచి ఫలితాలను సాధిస్తారు. జీవితాశయ సాధనకు విశేషంగా కృషి చేస్తారు. కుటుంబ సమస్యలు చాలా వరకు తీరతాయి. సంతాన పురోగతి బాగుంటుంది. సాంకేతిక, వైద్య, విద్యల్లో ఉన్నవారికి మంచి అభివృద్ధి కనబడుతుంది. ఇష్టమైన చదువు చదువుకోవడానికి మంచి అవకాశం వస్తుంది. విదేశీయాన ప్రయత్నాలు కలిసి వస్తాయి. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ప్రభుత్వ ఉద్యోగం వస్తుంది. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. మీరు స్వయంగా నిర్వహిస్తున్న వ్యాపారాలు కూడా లాభాల బాటలోనే నడుస్తాయి. ఆహార సంబంధమైన వ్యాపారాలు, వస్త్ర వ్యాపారాలు, బ్యూటీపార్లర్‌లు అభివృద్ధి దిశలో ఉంటాయి. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. మీ జీవితంలో ప్రవేశించాలనుకున్న ఒక వ్యక్తికి మీ ద్వారా చేదు అనుభవాలు ఎదురవుతాయి. వంశపారంపర్యంగా రావలసిన ఆస్తులు చేతికి అందివస్తాయి. సహోదర, సహోదరీ వర్గానికి అండగా ఉంటారు. మీ మీద ఉన్న బాధ్యతల్ని మర్చిపోరు. కుటుంబం కోసం ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగా గానీ త్యాగం చేయడానికి సిద్ధపడతారు. తల్లిదండ్రులు, పెద్దలు అండగా నిలుస్తారు. మీరు సాధించే విజయాల వెనుక మీ కుటుంబ సభ్యులు ఉంటారు. క్రమశిక్షణాయుతమైన జీవితాన్ని గడుపుతారు. వివాదాస్పద విషయాల్లో లాగబడతారు. ఇష్టంలేని వ్యక్తులతో కలిసి ఉండటం కంటే ఒంటరిగా ఉండటమే మేలు అని భావిస్తారు. విద్యాపరంగా ఉద్యోగపరంగా దూరప్రాంతాల నుండి అవకాశాలు వస్తాయి. చాలా మంది మిమ్మల్ని ఎదురుగుండా పొగుడుతారు. పక్కకి వెళ్ళగానే విమర్శిస్తారు. మీరు అభిమానించిన వ్యక్తి మీ జీవితంలోకి రాకపోవటం జరుగుతుంది. సమాజాన్ని పరిశీలించి ప్రేమ వివాహాల పట్ల విముఖత

పెంచుకుంటారు. పెద్దలు కుదిర్చిన వివాహం జరుగుతుంది. సంసార జీవితంలో మీ అభిప్రాయాలను నిర్మొహమాటంగా చెబుతారు. మీ భావాలు మానసిక ఉద్దేశాలు మంచివైనా మీరు మాట్లాడే తీరు చాలా మందికి నచ్చదు. ఆర్థికపరమైన ఎదుగుదలకు, పొదుపునకు ప్రాధాన్యతనిస్తారు. స్వార్జితంతో ఒక ఆస్తిని కొనుగోలు చేస్తారు. బ్యాంకు ఋణాలు చేస్తారు. ఫైనాన్స్, చిట్టీల వ్యాపారం చేయవద్దు నష్టపోయే అవకాశం ఉంది. జీవితభాగస్వామితో విభేదాలు వచ్చే అవకాశం ఉంది. సాధ్యమైనంత వరకు సర్దుకుపోయే ప్రయత్నం చేయండి. మీ విభేదాల ప్రభావం పిల్లల మీద పడుతుందని గ్రహించండి. వ్యసనపరులు, మాట మీద నిలబడే వ్యక్తుల వల్ల ఇబ్బందులు వస్తాయి. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని పూజించండి. మొండికి పడ్డ సంతానాన్ని ఒక దారికి తీసుకురావడానికి చాలా కష్టపడతారు. జ్యేష్ఠ సంతాన విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరమవుతాయి. ఆర్థిక అవసరాల నిమిత్తం మీతో స్నేహం నటించే వాళ్ల పట్ల జాగ్రత్త వహించండి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తలు వహించండి. మధ్యవర్తి సంతకాలు పెట్టడం, ఇతరులకు హామీగా ఉండటం వంటివి మీకు ఇబ్బంది కలిగిస్తాయి. కష్టపడి సంపాదించుకున్న రాజకీయ పదవిలో ఎలాంటి ఉపయోగం లేదని తెలుసుకుంటారు. పేరుకు మీరు పదవిలో ఉన్నా పెత్తనం మాత్రం వేరే వాళ్లు చేయటం మీకు గిట్టని అంశంగా మారుతుంది. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వివాహాది శుభకార్యాలను ఘనంగా నిర్వహిస్తారు. అన్యభాషలలో మీకున్న ప్రావీణ్యత ఉపయోగపడుతుంది. కష్టాలు, ఇబ్బందులు, ఎదురైనా ఏదో విధంగా ఎదుర్కోగలుగుతారు. సంగీత నాట్యరంగాల్లో విశేషంగా రాణిస్తారు. టి.వి.రంగంలో కూడా మంచి అవకాశాలు కలిసి వస్తాయి. ప్రతిరోజూ అష్టమూలికా తైలంతో గృహంలోనూ, వ్యాపార ప్రదేశంలోనూ ధూపం వేయండి. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.


**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**9849453449-040-24758435**


## సర్పదోష నివారణా చూర్ణము

సర్పదోష నివారణా చూర్ణముతో స్నానము చేస్తే సర్పదోషాలు నివృత్తి అవుతాయి. జాతకంలో ఉన్న సర్పదోషాలేగాక అనువంశికంగా వస్తున్న సర్పదోషాలు పోతాయి. 1. అనంత కాలసర్పదోషం 2.గుళికా కాలసర్పదోషం 3.వాసుకి కాలసర్పదోషం 4.శంఖపాల కాలసర్పదోషం 5.పద్మకాల సర్పదోషం 6. మహాపద్మ కాలసర్పదోషం 7. తక్షక కాలసర్పదోషం 8.కర్కోటక కాలసర్పదోషం 9. శంఖపాల కాలసర్పదోషం 10. ఘటక కాలసర్పదోషం 11. విషధార కాలసర్పదోషం 12. శేషనాగ కాలసర్పదోషం. మొదలగు సర్పదోషాలు పోతాయి. స్నానం చేసే నీళ్ళలో రెండు స్పూన్ల చూర్ణాన్ని వేసుకుని స్నానం చేయాలి. ఈ చూర్ణముతో స్నానము చేయడం వలన చాలా శుభప్రదం

**గమనిక–** ఈ చూర్ణముతో తల స్నానం చేయరాదు.



# 2014-2015 లో తులారాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 08 | వ్యయం - 11 | రాజ - 01 | అవ - 07 |

**చిత్త 3, 4 పాదములు, స్వాతి 1, 2, 3, 4 పాదములు, విశాఖ 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు "రా, రి, రూ, రే, రో, త, తీ, తూ, తే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు తులారాశికి చెందినవారు.**

## 2014-2015 సంవత్సర ఫలితములు

**తులారాశి -** తులారాశిలో జన్మించిన వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంటుంది. ముఖ్యమైన అవకాశాల్ని చేజిక్కించుకోవడానికి కష్టపడాల్సి ఉంటుంది. శ్రమకు తగ్గ ఫలితం దక్కితే చాలు అని భావిస్తారు. సహోదర, సహోదరీ వర్గం అండగా నిలుస్తారు. చేస్తున్న ప్రతి కార్యక్రమానికీ ఎవరో ఒకరు అండగా ఉంటారు. కుటుంబ పురోగతిలో కొన్ని ఒడిదుడుకులు ఏర్పడతాయి. వాటిని పరిష్కరించడానికి ఎక్కువగా శ్రమిస్తారు. వైరివర్గం నైతిక ధర్మాలకు తిలోదకాలిచ్చి మిమ్మల్ని అప్రతిష్టపాలు చేయడం ఒక్కటే మార్గంగా ప్రయత్నాలు చేస్తారు. అయితే ముందస్తుగా మీరు తీసుకున్న జాగ్రత్తల వల్ల వాటి ప్రభావం ఏమీ ఉండదు. భూమి అమ్మకం వల్ల లాభపడతారు. ఆ ధనాన్ని మంచి సంస్థల్లో పెట్టుబడి పెడతారు. నూతన గృహం ఏర్పడుతుంది. లేక అపార్ట్‌మెంట్ అయినా కొనుగోలు చేస్తారు. రాజకీయ స్నేహాలు, రాజకీయ పలుకుబడి కొద్దిగా ఉపయోగపడతాయి. రాజకీయం గురించి సమయాన్ని, ధనాన్ని కూడా వెచ్చించవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. రాజకీయ, ఆర్థిక భారాన్ని మోయలేరు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్న వారికి ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం కన్నా మంచి ఉద్యోగం అందివస్తుంది. సమాజంలో పెరిగిపోయిన అవినీతి వల్ల వ్యక్తిగతంగా ఇబ్బంది పడతారు. శక్తి సామర్థ్యాలు ఉండి కూడా సరైన గుర్తింపు రాలేదన్న భావన మనోవేదనకి గురి చేస్తుంది. లంచాలు పోసి గుర్తింపు తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. లంచాలు పెట్టనిదే ఏ ఉద్యోగం రాదని నిర్ణయించుకుంటారు. గత అనుభవాల నుండి నేర్చుకున్న పాఠాలు, విషయాలు మీకెంతగానో ఉపయోగపడతాయి. విశ్రాంతిని, సౌకర్యాలను పక్కనబెట్టి విశేషంగా కృషి చేస్తారు. పరిస్థితుల ప్రభావం కూడా అలాగే ఉంటుంది. జ్యేష్ఠ సంతానం వల్ల సమస్యలు వచ్చే అవకాశం ఉంది. తోడబుట్టిన వాళ్ళ వల్ల, బంధువర్గం వాళ్ళ వల్ల సమస్యలు పెరుగుతాయి. సమాజం గుర్తించినటువంటి చిన్న వాళ్ళను గుర్తించి చేరదీస్తారు. వాళ్ల సహకారంతో మీరు అనుకున్న అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. తెల్లవారుజామున చేసే ఆలోచనలు కలిసి వస్తాయి. ఉద్యోగంలో బదిలీలు ఉంటాయి. సహోద్యోగులతో విభేదాలు, వివాదాలు సంభవిస్తాయి. సాహిత్యకళారంగాల్లో మీరు చేసే కృషికి అవార్డులు, రివార్డులు లభిస్తాయి. ఉన్నంతలో విలాసవంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకుంటారు. భూమి

కొనుగోళ్ల విషయం చివరి దాకా వచ్చి వాయిదా పడుతుంది. కమర్షియల్ ఏరియాలో ఒక స్థావరాన్ని ఏర్పరచుకోగలుగుతారు. ముద్రణ, ప్రచురణ వ్యాపారాలు లాభిస్తాయి. లీజులు, లైసెన్సులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. మధ్యవర్తిత్వం చేయటం వల్ల లాభం పొందుతారు. విడిపోయినటువంటి రెండు కుటుంబాలను కలుపుతారు. బంధువులతో, దాయాదులతో నిత్యం వివాదాలు సంభవిస్తాయి. మీరు చెప్పిన వాస్తవాలను ఎవరూ నమ్మరు. ఇతరులు మీపై మోపిన ఆరోపణలు, నిందలను మాత్రం నమ్ముతారు. అవి బహుళ ప్రచారంలో ఉంటాయి. సమాజ వైఖరి పట్ల కోపం, నైరాశ్యం ఏర్పడతాయి. ఎవరిని లెక్కచేయకుండా ఒంటరిగా పోరాటం చేస్తారు."మీ మనస్సుకు నచ్చని విషయాలు పక్కన పెట్టడం, మనస్సుకి నచ్చిన విషయాలను దగ్గరికి తీసుకోవడం" అనే కొత్త ప్రక్రియను అలవాటు చేసుకుంటారు. ఫలితం సాధించడం, ధనం సంపాదించడం అన్న రెండు విషయాలపైనే దృష్టిని సారిస్తారు. సెంటిమెంట్స్‌ని వదిలి పెడతారు. సంతానానికి సంబంధించిన విషయాలు పురోగతిలో ఉంటాయి. విద్యాసంబంధమైన విషయాలు, ఉన్నత విద్యకి సంబంధించిన విషయాలు బాగుంటాయి. తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాల మీద దృష్టిని సారించి లాభాలు గడిస్తారు. మొండి బాకీలు రాబట్టుకోవడానికి న్యాయస్థానాలను ఆశ్రయిస్తారు. వ్యాపార సంబంధమైన ఋణాలు తీసుకుంటారు. భూమి కొనుగోలు, అమ్మకాల వల్ల లబ్ధి పొందుతారు. అందుకు సంబంధించిన అంశాల పట్ల గోప్యంగా వ్యవహరిస్తారు. ప్రభుత్వపరంగా సంస్థల నుండి వర్క్ ఆర్డర్లు సంపాదిస్తారు. పోస్ట్‌పోన్ చెక్కులు ఇవ్వవలసిన పరిస్థితులు వచ్చినప్పుడు అన్ని విషయాలు ఆలోచించుకొని బేరీజు వేసుకొని ఇవ్వండి. కొత్తగా బ్యాంక్ అకౌంట్స్ ప్రారంభిస్తారు. భాగస్వామ్య వ్యాపారాల్లో నమ్మకద్రోహం ఎదురు కావచ్చు. జాగ్రత్త వహించండి. ఆరోగ్యం సహకరించినా మధ్యమధ్యలో చిన్నచిన్న అవాంతరాలు ఉంటాయి. ఏలిననాటి శని నడుస్తోంది. కావున ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలనేది చెప్పదగిన సూచన. ద్విచక్రవాహనం కొనుగోలు చేయవద్దు. వస్తు భద్రత గురించి దొంగతనాల గురించి జాగ్రత్త వహించండి. పోటీ పరీక్షల్లో అనుకూలమైన ఫలితాలను సాధిస్తారు. జీవనాధారం ఏర్పడుతుంది. దూరప్రాంతంలో ఉన్నవారికి కొంతకాలం (2నెలలు) ఇబ్బందులు ఎదురవుతాయి. శాశ్వత విదేశీ నివాసం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుకూల పత్రాలు చేతికి అందుతాయి. ఆహార నియమాలు పాటిస్తారు. ఫాస్ట్‌ఫుడ్‌కి దూరంగా ఉంటారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ల మీద వచ్చిన ఆదాయాన్ని ఒక ముఖ్య కార్యం నిమిత్తం పొదుపు చేస్తారు. రిటైల్ మార్కెటింగ్ బాగుంటుంది. సినీపరిశ్రమకు సంబంధించిన అంశాలు మిశ్రమంగా ఉంటాయి. ఎక్కువ వడ్డీలకు ఋణం తీసుకునే పనులు మానివేస్తారు. ఆదాయ పన్ను అధికారుల వల్ల ఇబ్బందులు ఏర్పడే సూచనలున్నాయి. జాగ్రత్త వహించండి. వైద్య,న్యాయవాద వృత్తుల్లోని వారికి కాలం అనుకూలంగా ఉంది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భాగస్వాముల మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరతాయి. అగ్రిమెంట్ల విషయంలో వివాదాలు ఏర్పడి న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎంత జాగ్రత్త వహించినా నిర్మాణ సంబంధమైన పనుల్లో లోపాలు ఏర్పడతాయి. శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి లోనవుతారు.

ఒక ముఖ్యమైన కార్యక్రమానికి సంబంధించిన చర్చలకు గానూ, వ్యూహాత్మకంగా మీరు హాజరు కాకుండా వేరే వాళ్లను పంపిస్తారు. అందువల్ల కార్యం సఫలీకృతం అవుతుంది. విదేశాల్లో ఉన్న వారు గృహాన్ని కొనుగోలు చేస్తారు. విదేశాల్లో చేసే వ్యాపారాలు బాగుంటాయి.

---

మీ బంధువర్గంలోని ఒకరితో బంధుత్వం కలుపుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి. అయితే ఈ విషయంలో మీ కుటుంబ సభ్యుల సహకారం మీకు లభించదు. ఆయుర్వేద వైద్యం పట్ల మక్కువ చూపుతారు. సంతానం యొక్క ఆదరణ బాగుంటుంది. వాళ్ళ బాధ్యతల్ని వాళ్లు సక్రమంగా నిర్వహిస్తారు. ఇది మీకు సంతోషం కలిగించే అంశంగా మిగులుతుంది. సంతానం కళా సాంస్కృతిక రంగాల్లో రాణిస్తారు. ఎందరు ఎన్ని విషయాలు మీ చెవిలో చెప్పినా మీ విచక్షణ మేరకే నిర్ణయాలు తీసుకుంటారు. సంవత్సరంలో ఒక నెలరోజుల పాటు ఉపయుక్తంలేని విషయంతో సమయం వృథా అవుతుంది. ముఖ్యమైన విషయాలపై దీర్ఘాలోచనలు కొనసాగిస్తారు. లోపాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకొని సరిదిద్దుకుంటారు. వర్గ వైషమ్యాలకు దూరంగా ఉంటారు. పట్టుదలతో, కృషితో కార్యక్రమాలను సఫలీకృతం చేసే దిశలో ఉంటారు. నూతన భాగస్వాముల కలయికలోనూ, సందర్భోచిత నిర్ణయాల వల్ల ఆర్థికంగా లాభపడతారు. ఓర్పు, సంయమనం లేని వ్యక్తుల వల్ల, దురుసుగా ప్రవర్తించే మీ ఆంతరంగిక వర్గం వల్ల కొన్ని చట్టపరమైన ఇబ్బందులు వస్తాయి. చాలా తక్కువ స్థాయిలో పంచాయితీలు చేసి విషయాలను సర్దుబాటు చేస్తారు. పరోపకారమే జీవిత ధ్యేయమని డాంబికాలు మాట్లాడుతూ గొప్పలు చెప్పుకునే వ్యక్తుల వల్ల చికాకు కలుగుతుంది. మీ పట్ల జరుగుతున్న అన్యాయాన్ని సహించరు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎదుర్కొంటారు. గతంలో వలె మెతక వైఖరి అవలంబించరు. మౌనంగా ఉండి మీరు అనుకున్న కార్యక్రమాలను అమలు పరుస్తారు. విభేదాలను మనసులో దాచుకొని మీ ఇబ్బందులకు కారణమైన వ్యక్తులకు సరైన గుణపాఠం నేర్పుతారు. చట్ట బద్ధంగా అందరికంటే ఎక్కువగా లబ్ది పొందుతారు. న్యాయవాదులను మారుస్తారు. ఒక సమస్య తీరితే మరో సమస్య ఎదురవుతుంది. విశ్రాంతికి తావు లేకుండా శ్రమించవలసి వస్తుంది. కోరి తెచ్చుకునే సమస్యలే ఎక్కువగా ఉంటాయి. సమాజంలో మీకు పెరిగిన ప్రజాదరణ వల్ల చాలా మంది మీకు సన్నిహితులవుతారు. మీ పరపతిని, సేవలని ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తారు. మిమ్మల్ని నిత్యం ద్వేషించే వ్యక్తులు కూడా మీరంటే కపట ప్రేమ ఒలకబోస్తారు. అన్ని విధాలుగా మీకు ఉపయోగపడేటటువంటి ఆంతరంగిక వర్గాన్ని ఏర్పరచుకోవటంలో మీరు సఫలీకృతులు అవుతారు. దుష్ట మనస్తత్వం కలిగిన అధికారుల వల్ల తాత్కాలిక ఇబ్బందులు ఏర్పడతాయి. సంతానం వల్ల స్నేహితుల్లోనూ, బంధువుల్లోనూ మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. నరఘోష కూడా అదే స్థాయిలో పెంపొందుతుంది. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిచ్చి, దురభ్యాసాలకు దూరంగా ఉంటారు. ఫైనాన్స్ వ్యాపారం చేయవద్దు. ఈ రాశి విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకం ధరించడం చెప్పదగిన సూచన. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. కాలం కఠినంగా ఉన్నా నిర్భయంగా మీరు మీ కార్యక్రమాలను, ఫలితం ఆశించకుండా చేసుకుపోవటం చెప్పదగిన సూచన. వాస్తవ పరిస్థితుల ఆధారంగా విషయాలను సక్రమంగా అంచనా వేసి, ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు. ఎలాంటి వర్గ విచక్షణ లేకుండా అందరినీ కలుపుకొని ఐకమత్యంతో కొన్ని విజయాలు సాధిస్తారు. అందులో వ్యాపార ధన సంబంధమైన విషయాలే కాకుండా, రాజకీయ విజయాలు కూడా ఉంటాయి. స్త్రీల సహాయ, సహకారాలు ఎంతగానో లాభిస్తాయి. జనరల్ నాలెడ్జ్‌ని అభివృద్ధి చేసుకోవడానికి విశేషంగా శ్రమిస్తారు. ఉద్యోగం కోసం రాసే పరీక్షలు లాభిస్తాయి. సంవత్సర ద్వితీయార్థంలో విదేశీయాన సంబంధమైన విషయాలు కూడా లాభిస్తాయి. విదేశాల్లో ఉద్యోగం చేసే ప్రయత్నాలు, గ్రీన్‌కార్డ్ కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. స్వగృహ యోగ్యత ఏర్పడుతుంది.

నూతన వాహనాన్ని కొనుగోలు చేస్తారు. కార్యాలయంలో అదనపు బాధ్యతలు అప్పగించబడతాయి. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి ఒడిదుడుకులు సూచిస్తున్నాయి. కార్యాలయంలో మీపై నిష్కారణంగా దుష్ప్రచారం చేసే వారికి బదిలీ ఏర్పడుతుంది. ఇది మీకు ఊరట కలిగించే అంశంగా మారుతుంది. కొంతమంది వ్యక్తులను నమ్మి పనులను అప్పగించటం జరుగుతుంది. అందువల్ల చేదు అనుభవాలు ఎదురవుతాయి. ఎవరిని నమ్మాలో! ఎవరిని నమ్మకూడదో! తేల్చుకోలేని అయోమయస్థితి ఏర్పడుతుంది. మీరు పెంచి పోషించిన వ్యక్తులే కీలక సమయంలో మీ అభివృద్ధికి ఆటంకం అవుతారు. సొంత మనుషుల సహాయం కూడా డబ్బులు ఇచ్చి కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మానవ సంబంధాలలో ఎక్కడా ఆప్యాయతలు, ఆత్మీయతలు కనిపించవు. అన్నీ ఆర్థిక సంబంధాలే కనిపిస్తాయి. అన్నీ ఆర్థిక సంబంధాలే, అన్నీ వాణిజ్య సంబంధాలే అనే భావన మీ మనసులో ఏర్పడుతుంది. వివాహాది శుభకార్యాల నిమిత్తం ఋణాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే ముఖ్యమైన బాధ్యతల్ని నెరవేర్చగలిగాం అన్న భావన సంతృప్తిని కలిగిస్తుంది. ప్రభుత్వ అధికారుల వల్ల చిక్కులు వస్తాయి. జమాఖర్చుల వివరాలు, అందుకు సంబంధించిన పుస్తకాలు భద్రపరచండి. సంతానంలో ఒకరు మొండిగా ప్రవర్తించి సొంత నిర్ణయాలు తీసుకోవటం బాధ కలిగిస్తుంది. ఆధ్యాత్మిక గ్రంథపఠనం అలవాటు చేసుకుంటారు. మానసిక ప్రశాంతతను పొందుతారు. వందరూపాయలు ఖర్చు పెట్టాల్సిన చోట వెయ్యి రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. ఖర్చు చేసే ధనంలో సగం మాత్రమే సద్వినియోగం అవుతుంది. వృత్తి ఉద్యోగాల పరంగా దూరప్రాంతాల్లో అవకాశాలు కలిసి వస్తాయి. అయితే కొత్త కొత్త ప్రయోగాలు చేయటం ఇష్టం లేక, ఉన్నచోటనే మేలు అని నిశ్చయించుకుంటారు. ఏనాడో సమసిపోయినటువంటి ఒక వివాదం మళ్లీ తెరమీదకి వస్తుంది. విలువ పెరిగిన స్థిరాస్తులను అమ్మకూడదని నిశ్చయించుకుంటారు. వంశపారంపర్యంగా ఆస్తులు కలిసి రావు. లక్కీ డ్రాలు, ఫైనాన్స్ స్కీంల వల్ల నష్టపోతారు. మధ్యవర్తి సంతకాలకు, రాయబారాలకు రాజీయత్నాలు, పంచాయితీలు వీటికి దూరంగా ఉండటం చెప్పదగిన సూచన. ఆదర్శవంతమైన హృదయంతో ఎంతో శ్రమించి ఒక పునర్వివాహం జరగడానికి కారణం అవుతారు. ఆశలు ఊహలకే పరిమితం అవుతాయి. మీరు చేసే శ్రమ ఎండమావిలా ఊరిస్తుంది. " స్వాతి చినుకు కోసం వేచి ఉన్నట్లు, బంగారు భవితకోసం " నిరీక్షించవలసి వస్తుంది. అయితే ఈ నిరీక్షణ ఎంతకాలం అనేది మీ మేధస్సుకి అందని శేష ప్రశ్నగా మిగులుతుంది. దైవం మీద భారం వేసి మచ్చలేని మనిషిగా మనుగడ సాగించాలని నిశ్చయించుకుంటారు. ఇతరులకు సంబంధించిన కొన్ని డాక్యుమెంట్లను మీరు భద్రపరచవలసి వస్తుంది. నూతన బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించడానికి పాత సమస్యల్ని పరిష్కరించాల్సిన అనవసరమైన శ్రమ మీపై పడుతుంది. వ్యాపారంలో లాభాలు కొంచెం మెరుగ్గా ఉంటాయి. రాజకీయంగా, సామాజికంగా, సామూహికంగా జరిగే కొన్ని మార్పులు మీపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావాన్ని చూపిస్తాయి. మీ స్నేహితులు చేసిన పొరపాట్లకు మీరు బాధ్యత వహించాల్సి వస్తుంది. మీడియా ప్రచార సాధనాల వల్ల ఇబ్బందులు రావచ్చు. జాగ్రత్త వహించండి. మీకు కొండంత ధైర్యం ఉందని ఋజువవుతుంది. మీ మాటలు, ప్రకటనలకు తప్పుడు భాష్యాలు చెప్పి ప్రయోజనాలు పొందడానికి ఒక వర్గం కుట్ర చేస్తుంది. మీపై అపార్థాలు, ఆరోపణలు కొంత కాలం నడుస్తాయి. దీని వల్ల చెప్పుకోదగిన నష్టం జరగకముందే జాగ్రత్త పడతారు. మిత్రభేదం వల్ల ప్రయోజనం పొందుతారు. మీ వైరివర్గంలో

ఐకమత్యం లేక పోవటం మీకు ఎంతగానో లాభిస్తుంది. అందువల్ల చాలా పనులు సునాయాసంగా చేసుకుపోగలుగుతారు. ఇతరులు తమ నిర్ణయాలు ప్రకటించకముందే వాతావరణాన్ని పరిశీలించుకుని మీరే ఒక నిర్ణయానికి రండి. మేలు జరుగుతుంది. రహస్య సమాచారం వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉంటే మీరు అంతగొప్ప ఫలితాలను పొందుతారు. మీరు ఇతరులపై అతిగా ఆధారపడుతున్నారన్న భావన ఎవ్వరికీ రానివ్వద్దు. ఊహాజనితమైన విషయాలకు, శక్తి సామర్థ్యాలు లేని సోమరిపోతులైన స్నేహితుల కొరకు ఏ మాత్రం ధైర్యం చేయలేని వాళ్ళకి నిర్ణయాలు చేయలేని వాళ్లకు, తాడు బొంగరం లేని వాళ్లకు మీరు ఒక పెద్దదిక్కు అవుతారు. అనవసరమైన ప్రసంగాలు, ఉత్తరప్రత్యుత్తరాలు, ఖండనలు, ఏ సమయంలో పడితే ఆ సమయంలో ప్రయాణాలు మీ విలువైనటువంటి కాలాన్ని హరిస్తాయి. మీ వ్యక్తిగత ప్రతిష్ట మీద ప్రభావం చూపిస్తాయి. ప్రభుత్వ పరంగా రావలసిన బిల్లులు ఆలస్యంగా చేతికి అందివస్తాయి. అయితే సరైన సమయంలో ఆ ధనం చేతికి రావటం వల్ల ఊరట చెందుతారు. భాగస్వామ్య వ్యాపారంలో జరుగుతున్న దుబారా, ఇతర భాగస్వాముల వ్యక్తిగత ఖర్చులు, ఇవన్నీ మీ దృష్టికి వస్తాయి. ఇన్ని రోజులుగా నేను నమ్మినది వీళ్లనేనా? అని మీ తెలివి తక్కువతనానికి చింతిస్తారు. సందర్భోచితమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఇతరులను వెళ్లగొట్టడం కంటే మనమే వాళ్లని వదులుకొందామని నిశ్చయించుకుంటారు. మీకున్న గుడ్‌విల్‌తో నూతన వ్యాపారాన్ని ప్రారంభిస్తారు. జ్యేష్ఠ సంతానానికి సంబంధించిన సమస్యలు తీరిపోతాయి. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా మీ నిపుణతకు సంబంధించి అధికారుల ప్రశంసలు అందుకుంటారు. పెద్దలు, వృద్ధులు తల్లిదండ్రుల అభిప్రాయాల్ని గౌరవించి మసలుకుంటారు. అవసరాలు తీరాక పెద్దల్ని నిర్లక్ష్యం చేయలేదన్న మంచి పేరుని నిలుపుకుంటారు. మీకు ఇష్టం లేనటువంటి రాజీయత్నాలు, రాయబారాలు చేసే వాళ్ల పట్ల విసిగిపోతారు. ఇలాంటి రాయబారాలు మానుకొమ్మని గట్టిగా చెబుతారు. సంతాన పురోభివృద్ధికి గాను, మీ ఆత్మసాక్షికి విరుద్ధంగా పరపతిని, ధనాన్ని వినియోగిస్తారు. దీర్ఘకాలికంగా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కొందరితో అంతంత మాత్రంగా ఉన్న సంబంధాలను త్రుంచుకోకుండా నిలబెట్టుకునే యత్నాలు చేస్తారు. సభలు, సమావేశాలు నిర్వహించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించి, మంచి ఖ్యాతి గడిస్తారు. ఓ అపూర్వమైన సభకు మీకు ఆహ్వానం అందుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా శ్రద్ధగా చేసుకోగలుగుతారు. పండుగలన్నింటికీ పొదుపు పథకాలకు గండి పడుతూనే ఉంటుంది. తోటల పెంపకం వల్ల లాభపడతారు. ప్రభుత్వపరమైన నూతన స్కీంలో చేరతారు. ప్రభుత్వపరమైన సబ్సిడీలను పెద్ద మొత్తంలో అందుకుంటారు. అరిష్ట ఉద్వాసనకు నల్లవత్తులతో దీపారాధన చేయండి. నిత్యం సర్పదోషనివారణ చూర్ణంతో స్నానం చేయండి. మీ ఆధారపడిన వారి ప్రయోజనాలను సంరక్షించడానికి మీ సిద్ధాంతాలకు విరుద్ధంగా అభిప్రాయాలను మార్చుకుంటారు. భాగ్య, దశమ స్థానాలలో సంచరించు రాహుగ్రహ ప్రభావం, జన్మరాశి, ద్వితీయ స్థానంలో సంచరించు శనిగ్రహ ప్రభావం, సూర్య,చంద్రగ్రహణాలు, గురు,శుక్ర మౌఢ్యములు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఒక మంచి వ్యాపారం చేయాలనే మీ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఫర్నీచర్, ఫాస్ట్‌ఫుడ్స్ బేకరీల వ్యాపారాలు బాగుంటాయి. కళారంగంలో నూతన అవకాశాలు కలిసి వస్తాయి. వివాదాలు ముదిరాక బాధపడటం కన్నా ఆదిలోనే పరిష్కరించుకోవటం మంచిది. తాత్కాలిక ప్రయోజనాలే తప్ప దీర్ఘకాలిక ప్రయోజనాలు పట్టించుకోక మొండి

వైఖరితో ఇంట్లో వాళ్ళు పెట్టే పోరు తీవ్రమైన కోపానికి కారణం అవుతుంది. మోకాళ్ల నొప్పులు, పాదాల నొప్పులు బాధిస్తాయి. ఆహార ఆరోగ్య నియమాలను పాటించండి. అవివాహితులైన వారికి వివాహం జరగటానికి కొద్దిపాటి అవకాశాలు ఉన్నాయి. కొన్ని విషయాల్లో రాజీపడనంత కాలం వివాహం కష్టమే! సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. ఏలిననాటి శని ప్రభావం నుండి తప్పుకోవడానికి ఎనిమిది శనివారాలు శనికి తైలాభిషేకం చేయించాలి. మొత్తం మీద ఈ సంవత్సరం గొప్ప ఫలితాలు కాకపోయినా సాధారణమైన ఫలితాలు సాధించగలుగుతారు. మొండికి పడ్డ కొన్ని పనులను ఒకదారికి తీసుకురాగలుగుతారు. కుటుంబ వృద్ధికి చేసిన కృషి ఫలిస్తుంది. వంశవృద్ధి జరుగుతుంది. పిల్లలు ప్రయోజకులు అవుతారు. చెప్పుకోదగిన అనారోగ్యాలు లేకుండా బయటపడతారు. సమస్యలు తీరటం వల్ల ఇక అభివృద్ధి వైపే దృష్టిని సారిస్తారు. ప్రతిరోజూ నాగసింధూరం ధరించండి. నవగ్రహదోష నివారణార్థం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు సంప్రదించండి. 8466932223/4/5 – 9014126121**

**తులారాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. స్వయం శక్తిలో కష్టపడి జీవనాధారాన్ని సంపాదించుకోగలుగుతారు. కుటుంబ బాధ్యతల్లో పాలు పంచుకుంటారు. పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించి సరైన నిర్ణయాలు తీసుకుంటారు. జీవితభాగస్వామితో మాట పట్టింపులు రావచ్చు. అలాంటి వివాదాలను ఎక్కువ చేసుకోకుండా సర్దుబాటు చేసుకోవటం చెప్పుకోదగిన సూచన. మోకాళ్ళ నొప్పులు, పాదాల నొప్పులు బాధించవచ్చు. సంతానం అభివృద్ధి బాగుంటుంది. మీ ఆలోచనలకు అనుగుణంగా వాళ్లని అభివృద్ధి చేస్తారు. వివాహ విషయంలో స్వతంత్ర నిర్ణయాలు ప్రతికూల ఫలితాలను ఇస్తాయి. మోసకారి మాటలకు ఆకర్షితులు కాకండి. విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తారు. ఇతరులు మీ పేరు మీద చేసే వ్యాపారాలు కలిసి వస్తాయి. మీకు మాత్రం లాభాలు అంతంత మాత్రంగా ఉంటాయి. అనాలోచిత నిర్ణయాల వల్ల మీ తొందరపాటు నిర్ణయాల వల్ల బంధువుల్లో ఒక వర్గం దూరం అవుతారు. వివాహాది శుభకార్యాలు అన్నీ మీ అభీష్టం మేరకే నెరవేరుతాయి. జ్యేష్ఠ సంతానం విషయంలో ఏర్పడే ఇబ్బందులు తొలగిపోతాయి. ఎంత చెప్పిన మార్పు రాని వ్యక్తులను మార్చడానికి, పట్టువీడని విక్రమార్కుడి వలె శ్రమిస్తారు. కన్నీళ్లకు కూడా కరగని వ్యక్తులను, చిన్న పిల్లలను చూసి కూడా మనస్సు మారని మనుషులను మార్చడానికి ప్రయత్నించకండి. స్వార్థం, వ్యసనం ఎంత దూరానికైనా తీసుకు వెళ్తాయి. సమాజాన్ని వదులుకోవడానికి కూడా సిద్ధపడతారు. ప్రత్యామ్నాయం లేని విషయాల గురించి విచారించకండి. కాలభ్రమణంలో సమానంగా పరిభ్రమించడమే మేలు. మరింత పట్టుదలతో మరిన్ని విజయాలను సాధించడానికి ప్రయత్నించండి. సఫలీకృతం అవుతాయి. విదేశీయాన సంబంధ విషయాలు, విదేశాల్లో చదువుకు సంబంధించిన అంశాలు సానుకూలంగా ఉన్నాయి. విదేశాల్లో స్థిర నివాసానికి సంబంధించిన అధికార పత్రాలు చేతికి అందుతాయి. మధ్యవర్తుల వల్ల మోసపోయి,ఆర్థికంగా నష్టపోయి,ఎన్నో వ్యయ ప్రయాసకోర్చి మీరు చేసిన కృషి ఫలితమే స్థిర నివాసానికి కారణం అవుతుంది. గృహయోగం, వాహన యోగం కలుగుతాయి. మంచి ఫలితాలు సాధించి పెడతారని మీరు నమ్మి చేరదీసిన వ్యక్తులు ఆచరణలో మిమ్మల్ని మోసం చేస్తారు. స్త్రీకి స్త్రీనే శత్రువు అన్న నానుడి మీ విషయంలో నిజమవుతుంది. ఆధ్యాత్మిక గ్రంథాలకు,

ఆధ్యాత్మిక ప్రసంగాలకు ప్రాముఖ్యతనిస్తారు. పెట్టుబడి పెట్టిన ఆస్తుల విలువ పెరుగుతుంది. ఉద్యోగ పరంగా స్థాయి పెరుగుతుంది. సౌకర్యాలు మెరుగుపడతాయి. ఆరోగ్య విషయమై స్వల్పమైన ఇబ్బందులు సూచిస్తున్నాయి. చెవి,గొంతు, ముక్కు, సంబంధమైన ఇబ్బందులు బాధించే అవకాశం ఉంది. దూరప్రాంత ప్రయాణాలు రహస్య చర్చలు ఫలిస్తాయి. వృద్ధాశ్రమాలకు సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. చిన్నచిన్న వ్యాపారాలు చేతి వృత్తి పనులు లాభిస్తాయి. రాజకీయంలో తలదూర్చ వలసిన పరిస్థితులు వస్తాయి. ప్రభుత్వ సంబంధంగా గానీ, ప్రైవేటు సంబంధంగా గానీ గౌరవ పురస్కారాలు లభిస్తాయి. సభలు, సమావేశాల్లో మాట్లాడటం అలవాటు చేసుకుంటారు. ఒక ముఖ్యమైన విషయంలో ఏకాభిప్రాయం కుదరక మీకే అవకాశం కల్పించాలని కొంతమంది వ్యక్తుల కూటమి నిర్ణయిస్తుంది. విలువైన వస్తువులు, వాహనాలు ఇచ్చి నిష్కారణ విరోధాలు తెచ్చుకోవద్దు. సీక్రెట్ లాకర్స్ మరియు వ్యక్తిగత అంతరంగిక మందిరంలోని సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తారు. భాగస్వామ్య వర్గం, మిత్రవర్గం మీ అభిప్రాయాలలో ఏకీభవిస్తారు. ఇందువల్ల మంచి ఫలితాలు సాధిస్తారు. వివాహం వంటి శుభకార్యాల విషయంలో మిమ్మల్ని విభేదించి వెళ్ళిపోయిన వారు తిరిగి మీ గూటికే చేరతారు. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ పూజ చేయండి. అష్టమూలికా తైలంతో లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**8466932223/4/5 - 9014126121**

## అష్టమూలికా తైలం

లక్ష్మీతామర గింజలు, కస్తూరి బెండ, శివ మారేడు, విష్ణు మారేడు, లక్ష్మీమారేడు మొదలగు సుగంధ వృక్షముల గింజల నుండి తైలము తీసి, దీర్ఘాయువు మూలికలతో సమ్మేళనము చేయుటద్వారా ఈ అష్టమూలికా తైలము తయారు చేస్తారు. ఈ తైలముతో దీపారాధన చేసి అష్టైశ్వర్యములతో, ఆయురారోగ్యములతో వర్ధిల్లుదురు గాక.

**అష్టమూలికా తైలముతో- దీపారాధన! భగవంతుని అనుగ్రహమునకు-చక్కని సాధన!!**



# 2014-2015 లో వృశ్చికరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 14 | వ్యయం - 02 | రాజ - 04 | అవ - 07 |

**విశాఖ 4వ పాదము, అనూరాధ, 1, 2, 3, 4 పాదములు, జ్యేష్ఠ 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు "తో, నా, నీ, నూ, నే, నో, య, యా, యూ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృశ్చికరాశికి చెందినవారు.**

## 2014-2015 సంవత్సర ఫలితములు

**వృశ్చికరాశి -** ఈ రాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ఏలిననాటి శని ప్రభావం వలన ప్రతి పనికి ఆటంకాలు ఏర్పడతాయి. కొనుగోలు చేసిన ఆస్తుల మీద విలువ తగ్గుతుంది. విద్యా సంబంధమైన విషయాల్లో కొన్ని ఆటంకాలను అధిగమిస్తారు. మీకు అనుభవం లేని రంగాల్లో అడుగు పెట్టి కొద్దిపాటి విజయాలు సొంతం చేసుకోగలుగుతారు. గురువు, అష్టమ రాశి సంచారం వల్ల ఆర్థిక పరమైన ఇబ్బందులు ఏర్పడతాయి. మనస్సాక్షికి విరుద్ధంగా ఉద్యోగం చేయాల్సి వస్తుంది. ఉద్యోగపరంగా మీరిచ్చే ఉత్తర్వులు కొన్ని సందర్భాలలో బేఖాతరు చేయబడతాయి. ఎదురులేదనుకున్న ఉద్యోగంలో ఎదురు దెబ్బలు తగులుతాయి. విద్యా సంబంధమైన విషయాలు లాభిస్తాయి. ఓ ప్రాంతాన్ని అభివృద్ధి పరచవలసిన బాధ్యత మీపై పడుతుంది. సరైన విధులు లేక ఎలా అభివృద్ధి చేయాలో మీకు అర్థం కాదు. నిధులు లేని విధులు నిర్వహించడం బహు భారమవుతుంది. నిధుల విషయమై ప్రజల్లో అపోహలు చోటు చేసుకుంటాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకోవడానికి ఎన్నో మార్గాల ద్వారా ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. ఫలితాలు గొప్పగా ఉండకపోయినా నిరుత్సాహంగా మాత్రం ఉండవు. సమాజంలో పరపతి కలిగిన వ్యక్తులతో సాన్నిహిత్యం ఏర్పడుతుంది. సాంకేతిక విద్యలో రాణిస్తారు. ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థల్లో సీటు డొనేషన్ ప్రాతిపదికన లభిస్తుంది. ప్రజాసంబంధాలు పెంచుకోవడానికి, నమ్మకస్థులైన అనుచరవర్గంను ఏర్పాటు చేసుకోవడానికి విశేషంగా శ్రమిస్తారు. దైనందిన జీవితంలో ఖర్చులు అధికం అవుతాయి. కుటుంబ వ్యవహారాల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తారు. అంతరంగిక విషయాల్లో ఇతరుల జోక్యాన్ని నిరోధిస్తారు. జ్యేష్ఠ సంతాన విషయమై కొద్దిపాటి ఇబ్బందులు ఎదురవుతాయి. వాటిని సరిదిద్ది వాళ్ళని సక్రమమైన మార్గంలో పెట్టడానికి ఒక నెల సమయం పడుతుంది. వెన్ను నొప్పి ఇబ్బంది కలిగించవచ్చు. పోటీ పరీక్షల్లో అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. మీకు దక్కవలసిన కొన్ని ప్రయోజనాలకు గాను స్వల్పమైన సాంకేతిక సమస్యలు ఏర్పడతాయి. దీని గురించి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదు. కాస్త ఆలస్యం అయినా మీ ప్రయోజనాలు మీకు అందుతాయి. విదేశాల్లో విద్యాభ్యాసానికి సంబంధించిన అంశాలు ఇబ్బందికరంగా మారతాయి. వ్యాపారంలో రొటేషన్ బాగున్నా భాగస్వాముల ప్రవర్తన వల్ల సంస్థకు ఆశించిన లాభాలు రావు. కొంతమంది ప్రభుత్వ అధికారులు మీ వైరివర్గం చేతిలో కీలుబొమ్మలుగా మారి మీకు ఇబ్బందులు సృష్టిస్తారు.

---

**ధనవంతులకు లోకమంతా బంధువులే.**

సహోదర, సహోదరీ వర్గానికి చెందిన కొన్ని బాధ్యతలు మీ నెత్తిన పడతాయి. ధర్మాన్ని అతిక్రమించలేక, కుటుంబ సభ్యులను ఒప్పించలేక మానసిక ఒత్తిడికి లోనవుతారు. మీకు జరిగిన నమ్మకద్రోహానికి తగిన ప్రతీకారం తీర్చుకుంటారు. ఉన్నత స్థానాన్ని అధిరోహించడానికి మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలకు గండికొడతారు. పరోక్షంగా వైరి వర్గాన్ని జయిస్తారు. ఆర్థిక సంస్థల్లో పనిచేస్తున్న వారు ప్రతి విషయంలోనూ జాగ్రత్త వహించాలి. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. బదిలీ వేటు తప్పకపోవచ్చు. మీ ప్రాధాన్యతను తగ్గించడానికి ప్రయత్నాలు జరిగినా, అవి తాత్కాలికమే. మళ్లీ అనుకున్న స్థానంలోకి రాగలుగుతారు. కొన్ని సందర్భాల్లో సహోదర, సహోదరీ వర్గం అండగా నిలుస్తారు. ఆశలు పెట్టుకున్న వ్యక్తులు ఆర్థిక సాయం చేస్తారు. వాస్తవాలకు అతీతంగా, ఊహాలోకంలో మీరు తీసుకున్న నిర్ణయాలు సక్రమమైన ఫలితాలను ఇవ్వవు. ఏకపక్ష నిర్ణయాలు కూడా కలిసి రావు. నలుగురితో కలిసి చర్చించి నిపుణుల సలహాలు తీసుకుని మీ ఆలోచనలు అమలు చేయండి. సంగీత, సాహిత్యాది లలితకళల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. ఊరేగింపులు, ఉద్యమాలు చక్కగా నిర్వహించగలుగుతారు. వాయిదాల చెల్లింపుల మీద ఒక భూమి గానీ, అపార్ట్‌మెంట్ గానీ కొనుగోలు చేస్తారు. ఫాస్ట్‌ఫుడ్స్, బేకరీల వ్యాపారాలు, హాస్టళ్ల నిర్వహణ మొదలైనవి మధ్యస్తంగా ఉంటాయి. హోల్‌సేల్ వ్యాపారాలు, సుగంధ ద్రవ్య వ్యాపారాలు బాగుంటాయి. లీజులు పొడిగించబడతాయి. అగ్రిమెంట్లు, లైసెన్సులు కూడా మీకే అనుకూలిస్తాయి. ఆకస్మికంగా ధనం చేతికి రావటం వల్ల కొన్ని మొండి బాకీలు తీర్చగలుగుతారు. ప్రేమ వివాహాలు ఫలించవు. పొదుపు పథకాల్లో ధనాన్ని పెట్టుబడి పెట్టి కొంతమేరకు లాభపడతారు. ఆహారసంబంధమైన నియమాలు పాటిస్తారు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. కొన్ని అవమానాలు ఎదురయ్యే పరిస్థితులు సూచిస్తున్నాయి. సహనాన్ని కోల్పోక మనస్సును దృఢం చేసుకోవాలి. ఈ అవమానానికి సన్నిహితులు, బంధువులే కారణం అవుతారు. మనస్సు కష్టపెట్టుకోక మనోధైర్యంతో మెలగండి. మీ ద్వారా లబ్ధి పొంది ఉన్నత స్థానంలో కూర్చున్న వ్యక్తులు మరియు మీ ఆలనా, పాలనలో పెరుగుతున్నా మీకన్నా చిన్నవాళ్లు మీ మాటను ధిక్కరిస్తారు. ఉద్యోగపరంగా మీరు తీసుకున్న నిర్ణయాలను క్రింది స్థాయి ఉద్యోగులు వ్యతిరేకిస్తారు. చెప్పుడు మాటలు మోస్తారు. వ్యసనాల వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. వ్యసనాలు మానివేసి, కఠినమైన క్రమశిక్షణతో కాలం గడుపుతున్నా హేళన భావంతోనే చూస్తారు. మీ ముందు పొగడటం, మీ చాటున తిట్టటం కొందరికి నిత్యకృత్యం అవుతుంది. గట్టిగా మాట్లాడి, సాక్ష్యాలను చూపించి కొన్ని వివాదాస్పద అంశాలను శాశ్వతంగా నిర్మూలించగలుగుతారు. తాత్కాలిక వేతనాల మీద ఉద్యోగం చేస్తున్న వారికి ఉద్యోగం పర్మనెంట్ అవుతుంది. వివాహం కాదు అన్న నిరాశలో ఉన్నవారికి ఈ సంవత్సరం ద్వితీయార్థంలో వివాహం అవుతుంది. పండ్లతోటలు, పూల తోటలు, ద్రాక్ష తోటలు మధ్యస్థంగా లాభిస్తాయి. వ్యవసాయదారులకు శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. (దురుసుతనంగా) యూనియన్లకు, సంఘాలకు సంబంధించిన విషయాలు మీ నాయకత్వంలో సలహాలతో సత్ఫలితాలను సాధిస్తాయి. ఉద్యోగంలోనూ, వ్యాపారంలోనూ మార్పులు వస్తాయి. భాగస్వాములతో విసిగిపోయి నూతన వ్యాపారం ప్రారంభిస్తారు. వైద్య, న్యాయ రంగాల్లోని వారు కఠిన సవాళ్లను ఎదుర్కొనవలసి వస్తుంది. మీ వృత్తి మీద దుష్ప్రచారం అనే మరకలు ఏర్పడే అవకాశం ఉంది. చేసే ప్రతి పనినీ జాగ్రత్తగా ఆలోచించి చేయాల్సి ఉంటుంది. కుటుంబసౌఖ్యం బాగుంటుంది. కుటుంబంలో ఏర్పడిన అడ్డంకులు తొలగిపోతాయి. క్రీడారంగంలోని వారికి ప్రోత్సాహకాలం. అవార్డులు లభిస్తాయి. ఆధ్యాత్మిక సంబంధమైన

వృత్తిలో ఉన్నవారికి మంచికాలం. సినీరంగంలోని వారికి మిశ్రమ ఫలితాలు. చిత్రకళా ప్రదర్శనలు, ఆర్ట్స్ డిజైనింగ్‌లో ఉన్న వారికి మంచి ఫలితాలు లభిస్తాయి. విద్యార్థినీ, విద్యార్థులు కొంత మానసిక ఒత్తిడికి లోనైనప్పటికీ విజయాన్ని సాధిస్తారు. నిత్యం సరస్వతీ తిలకం ధరించడం చెప్పదగిన సూచన. మీ ప్రవర్తన వల్ల ఒక సామాజిక వర్గం మద్దతు లభిస్తుంది. అందువల్ల లాభపడతారు. సమాజంలో గౌరవం పెరుగుతుంది. మీ ద్వారా ఆర్థికంగా లాభపడి ఉన్నత స్థితిలో ఉండి మీకు ఏమాత్రం సహాయం చేయకుండా మొహం చాటేసిన వ్యక్తుల పట్ల ఆగ్రహం పెంచుకుంటారు. సమయం, సందర్భం వచ్చినప్పుడు తగిన గుణపాఠం నేర్పాలని నిర్ణయించుకుంటారు. మీ గుడ్‌విల్ మిమ్మల్ని కాపాడుతుంది. కార్యాలయంలో ఉద్యోగస్తులు చేసిన దుబారా ఖర్చులకు మీరు సమాధానం చెప్పుకోవలసి వస్తుంది. ఆర్థికపరమైన వ్యవహారాల్లో అంటీముట్టనట్లుగా వ్యవహరించండి. ఎవరి స్వార్థానికి వాళ్ళు డబ్బులు వాడుకొని అవి మీ ఖాతాలో వేసే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. స్త్రీలతో బేదాభిప్రాయాలు సూచిస్తున్నాయి. సామరస్యంగా పరిష్కరించుకోవడానికి ప్రయత్నించండి. మీ మంచితనాన్ని అసమర్థతగా భావించినవాళ్లు కీలక సమయంలో మీ చేతిలో భంగపడతారు. గతంలో చేసినటువంటి పొదుపు పథకాలు ఎంతగానో అక్కరకు వస్తాయి. విదేశీయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. కానీ వెళ్ళాలా? వద్దా? అన్న సందిగ్ధంలో ఉంటారు. ప్రస్తుతం ఉన్నచోట ఉద్యోగం లభిస్తుంది. కుటుంబానికి ఇబ్బంది లేనటువంటి పరిస్థితి ఉంటుంది. నూతన వ్యాపారాలు లాభిస్తాయి. ప్రభుత్వపరంగా సబ్సిడీలు వంటివి చేతికి అందుతాయి. ప్రభుత్వపరంగా ఆర్థికంగా మంచి మేలును పొందగలుగుతారు. కొన్ని ప్రతిష్టాత్మకమైనటువంటి కాంట్రాక్టులు మీకు లభిస్తాయి. నిర్మాణసంబంధమైన పనులు చురుకుగా సాగటం వల్ల ఆర్థిక పరిస్థితి ఓ దారిన పడుతుంది. లైసెన్సులు, లీజులు పొడిగింపబడతాయి. ఉన్నతాధికారులు ఉన్నత స్థాయిలో ఉన్న స్నేహితుల వల్ల మేలును పొందగలుగుతారు. అయితే ఎంత సంపాదించినా చేతిలో ధనం నిలువదు. ఉద్యోగపరంగా సంస్థ నుండి ఒకరిని తొలగించవలసిన పరిస్థితి వస్తుంది. దానికి మీరే బాధ్యులని మీపై దుష్ప్రచారం జరుగుతుంది. ఈ విషయంలో మీకు ఏమాత్రం సంబంధం లేదని చెప్పినా ఇతరులు మీ మాట నమ్మరు. వృత్తి, ఉద్యోగాలపరంగా అనవసరమైన పనికిమాలిన బాధ్యతలు నెత్తిన పడతాయి. వీటిని తప్పించుకోవడానికి వీలులేని పరిస్థితి, వీటి వల్ల ఏమీ ఉపయోగం లేని పరిస్థితి ఏర్పడుతుంది. విద్యాపరంగా సంతానం మీరు అనుకున్న స్థానానికి చేరుకోగలుగుతారు. నరదృష్టి అధికంగా ఉంటుంది. నాగసింధూరం ధరించండి. అష్టమూలికా గుగ్గిలంతో ఉదయం, సాయంత్రం ధూపం వేయటం చెప్పదగిన సూచన. సహోదర, సహోదరీ వర్గంలోని వారికి మీ పరపతి ఉపయోగించి ఉద్యోగం ఇప్పించగలుగుతారు. మీరు కుటుంబ బాధ్యతల్ని విస్మరించరు. అదే మీకు శ్రీరామరక్ష. వైరి వర్గంతో హోరాహోరీ పోరాటం జరుపుతారు. తుదికంటా పోరాటంలో మీ శక్తియుక్తుల వల్ల మీరు బలపరచిన వర్గం విజయం సాధిస్తుంది. మీ వల్ల ఉపయోగం పొందిన వారికంటే నష్టపోయిన వారే ఎక్కువ గుర్తుపెట్టుకుంటారు. మీ పలుకుబడి వల్ల ఒక దుర్మార్గ వర్గం (దోపిడీవర్గం) ఉన్నత స్థానాలకు వెళ్ళకుండా నివారించగలుగుతారు. ప్రతిరోజూ సర్పదోష నివారణా చూర్ణంతో స్నానం చేయండి. అష్టమ భాగ్యాలలో సంచరించు గురుగ్రహ ప్రభావం, వ్యయంలోనూ, జన్మరాశిలోనూ సంచరించు శనిగ్రహం ప్రభావం, షష్టమ, పంచమ స్థానాలలో సంచరించు కేతుగ్రహ ప్రభావం, ద్వాదశ, ఏకాదశ స్థానాల్లో సంచరించు రాహుగ్రహ ప్రభావం,

గురు, శుక్ర మౌఢ్యములు రవి, చంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఒకరి కృతజ్ఞతలతో మరొకరి కోపంతో సంబంధం లేకుండా పట్టించుకోకుండా మంచి పని చేశాననే ఆత్మ సంతృప్తి మీకు చాలా విషయాల్లో కలుగుతుంది. విదేశాల్లో ఉన్న మిత్రులతో కలిసి ఇక్కడ చేస్తున్న వ్యాపారాలు లాభిస్తాయి. న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా ఎవరికి రావలసిన వాటాలను, వారికి పంపకం చేస్తారు. మీరు సంపాదించిన ఒక పెద్ద మొత్తాన్ని ఆంతరంగిక మిత్రుల వద్ద దాచి పెడతారు. మిత్రత్వాన్ని వదులుకొమ్మని కుటుంబ సభ్యుల నుండి ఎంత ఒత్తిడి వచ్చిన కుటుంబ సభ్యులను వదులుకోవడానికి సిద్ధపడతారేగానీ, స్నేహాన్ని వదులుకోవడానికి సిద్ధపడరు. అరిష్ట ఉద్వాసనకు నల్లవత్తులతో దీపారాధన చేయండి. మిమ్మల్ని మీరు అదుపు చేసుకోవటంలో మనస్సు నిగ్రహం చేసుకోవడంలో దృఢమైన మనస్సు కలిగి ఉంటారు. వేళకు తిండి, నిద్ర కరువవుతాయి. ఇది ఆరోగ్యం మీద ప్రభావం చూపే అవకాశం ఉంది. శ్రద్ధ వహించండి. విలువైన ఆభరణాలను ఇతరత్రా విలువైన వాటిని తనఖా పెడతారు. విడిపిస్తారు. ఉద్యోగానికి సెలవు పెట్టి అదనపు ఆదాయ మార్గాలు అన్వేషిస్తారు. వ్యసనాలకు పూర్తిగా బానిస కాకపోయినా కొద్దిగా రుచి చూస్తారు. ఉద్యోగపరంగా సంవత్సర ద్వితీయార్థంలో మీరు తీసుకున్న నిర్ణయాలు వివాదాస్పదం అవుతాయి. అరుదైన వస్తువులను సేకరిస్తారు. కుటుంబ వ్యవహారాల్లో బంధువుల ప్రమేయం వల్ల కొన్ని వివాదాలు చోటు చేసుకుంటాయి. పరిష్కరించడానికి వీలు లేనటువంటి సమస్యలు తలెత్తుతాయి. అమాయకులైనటువంటి మీ కుటుంబ సభ్యులకు లేనిపోని అపోహలు కల్పిస్తారు. మీ బంధువర్గంలో పదేపదే మీ నుండి ఆర్థిక సాయం ఆశిస్తున్న వాళ్లు విసిగించడం మొదలు పెడతారు. వాళ్లను వదిలించుకోవటం కష్టతరం అవుతుంది. భూమి అమ్మకం కౌలుకు ఇవ్వటం మంచిది కాదని ఆపివేస్తారు. ఫర్నీచర్, బేకరీ, ఫాస్ట్‌ఫుడ్, హోటల్, హాస్టల్స్ మొదలైన వ్యాపారాలు కలిసి వస్తాయి. ముద్రణ, ప్రచురణ వంటి వ్యాపారాలు మధ్యస్తంగా ఉంటాయి. ఒడిదుడుకులు ఉంటాయి. సంతకాలు చేసిన ఖాళీ చెక్కులను ఇంట్లో ఉంచే సంప్రదాయానికి స్వస్తి చెప్పండి. ప్రైవేట్ సంస్థల నుండి వ్యాపారపరమైన ఆర్డర్లు వస్తాయి. ఫైనాన్స్ స్కీంలు, లక్కీ డ్రాలు, షేర్లు, కోడిపందాలకు, గుఱ్ఱపు పందాలకు, పేకాటలకు దూరంగా ఉండటం ఎంతైనా శ్రేయస్కరం. ఆదాయ పన్ను అధికారుల వల్ల కృత్రిమమైన ఇబ్బందులు ఏర్పడతాయి. దైవానుగ్రహం వల్ల ఎలాంటి నష్టం జరగకుండా బయటపడతారు. శుత్రువర్గం పొంచి ఉందని గ్రహించండి. శత్రువర్గాన్ని కోలుకోలేని దెబ్బకొడతారు. నూతన వ్యాపారానికి ఆర్థిక వనరులను సమకూర్చుకోగలుగుతారు. నష్టాల బాటలో నడుస్తున్న ఒక సంస్థను ఉమ్మడిగా కొనుగోలు చేస్తారు. గతించిన వారి ఆత్మశాంతి కోసం కొన్ని మంచి కార్యక్రమాలు చేస్తారు. ఆంతరంగిక చర్చలు, రహస్య విషయాలు బయటికి పొక్కడం వల్ల ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితి వస్తుంది. సహచరవర్గం వల్ల ముఖ్యమైన అధికారుల వల్ల ఈ రకమైన ఇబ్బందులను అతికష్టం మీద అధిగమించగలుగుతారు. పోలీసు కేసులు చిల్లర, మల్లర అభియోగాలతో, చట్టపరమైన సమస్యలలో చిక్కుకున్న మీవారిని రక్షించవలసిన బాధ్యత మీపైన పడుతుంది. మీ పరపతి దుర్వినియోగం అవుతుంది. ఇన్సూరెన్సుల పట్ల జాగ్రత్త వహించండి. తమకు సంబంధం లేకపోయినా ఎదుటివాళ్ళ కుర్చీని లాగి, తమ వారిని కూర్చోబెట్టే వింత వితండవాద మనస్తత్వం కలిగిన వర్గం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకప్పటి మిత్రులతో భేదాభిప్రాయాలు చోటు చేసుకుంటాయి. మీ సహనానికి అగ్నిపరీక్షలు ఎదురవుతాయి. వ్యవసాయ సంబంధమైన విషయాల్లో రాబడి బాగానే ఉంటుంది. ప్రేమ పెళ్లిళ్ల ప్రధాన ప్రస్తావనాంశంగా మారతాయి. తలనొప్పిగా పరిణమిస్తాయి. మీ ప్రతిష్టను కాపాడుకోవడానికి సొంత వ్యక్తులను వదులుకోవడానికైనా ఇష్టపడతారు. నిర్మాణసంబంధమైన

లోన్‌లు తీసుకోవడానికి కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. తలనొప్పి, పార్శ్వపు నొప్పి కొంత ఇబ్బందికి గురి చేస్తాయి. హోమియోపతి వైద్యం వల్ల ఉపశమనం లభిస్తుంది. పంచాయితీలు, రాయబారాలు, కోర్టు తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. రాత్రిపూట చేసే దీర్ఘాలోచనలు కలిసి వస్తాయి. సహోదర, సహోదరీ వర్గానికి సహాయ, సహకారాలు అందిస్తారు. అండగా నిలుస్తారు. స్త్రీలకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకోగలుగు తారు. సమాజంలో గౌరవ స్థానాలలో ఉన్న వారికి మీ సొంత వ్యక్తులే మీ గురించి చెడుగా చెప్పటం జరుగుతుంది. పెద్దవాళ్ళ మనస్తాపానికి గురైనారని మీరు ఎంతగానో విచారిస్తారు. అసూయకు అవధులు, భవబంధాలు లేవని గ్రహిస్తారు. మచ్చలేని మనిషిగా వ్యక్తిత్వం నిలుపుకోవడానికి మీ ప్రయత్నం మీరు చేస్తారు. అతికష్టం మీద పోటీ పరీక్షల్లో అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. ఇది జీవితంలో మైలురాయిగా నిలుస్తుంది. కుల,మత ప్రాంత వర్గీయ ద్వేషాలు బాధిస్తాయి. వాటి వల్ల నష్టపోతారు. ఆధ్యాత్మికవేత్తలతో, సాహితీవేత్తలతో, కళారంగాలతో సాన్నిహిత్యం పెరుగుతుంది. ఆధ్యాత్మిక ప్రపంచంలో మానసిక ఆనందం పొందగలుగుతారు. కొన్ని కార్యక్రమాలు చేపట్టి పలువురి ప్రశంసలు అందుకుంటారు. ఒక గౌరవనీయమైన పదవికి మీ పేరు సిఫారసు చేయబడుతుంది. పరిశోధన రంగంలోని వారికి అనుకూలంగా ఉంది. మేధావులతోటి సామర్థ్యం కలిగిన వారితోటి విభేదాలు ఏర్పరచుకోకండి. సమాజంలో పలుకుబడి కలిగిన కీలకమైన వ్యక్తులను మీ వైపు మలచుకోవటంలో విజయం సాధిస్తారు. మీ కీర్తి ప్రతిష్టలకు ఎటువంటి మచ్చా రాకుండా జాగ్రత్త వహించండి. వ్యూహ ప్రతివ్యూహాలను రచించడంలో ఎంతో జాగ్రత్త తీసుకుంటారు. మీ వైరివర్గాన్ని బోల్తా కొట్టించడానికి మీరు పన్నిన వ్యూహం ఫలిస్తుంది. సంవత్సర ద్వితీయార్థంలో దూరప్రాంతాలకు వెళ్ళి చదువుకోవాలనే మీ ఆలోచనలకు, ప్రయత్నాలకు కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయి. కీలకమైన బాధ్యతల్ని సక్రమంగా నెరవేర్చగలుగుతారు. మీ వర్గానికి సంపూర్ణంగా న్యాయం చేయగలుగుతారు. పక్షపాత వైఖరితో వ్యవహరించారని మీపై విమర్శలు వస్తాయి. మీ నిర్ణయాలను ప్రతిఘటిస్తూ న్యాయ స్థానాలను కొందరు ఆశ్రయిస్తారు. ఇతరుల దుష్ప్రభావం మాటల ప్రభావం, సంతానం మీద ఉన్నదని గ్రహిస్తారు. వాళ్లని సరైన దారిలోకి తీసుకురావడానికి శ్రమించి ఫలితాలు సాధిస్తారు. మీ మాట వినకుండా మీ సన్నిహిత వర్గం ఆరంభశూరత్వంలో కొన్ని వ్యాపారాలు ప్రారంభిస్తారు. అవి పురిటిలోనే సంధికొడతాయి. మీ వాళ్లు చేసిన పనికి ఎంతో కోపం వస్తుంది. అదే సమయంలో వాళ్ళని ఆదుకోవాల్సిన బాధ్యత మీపై పడుతుంది. సనాతన విద్యల పట్ల ఆసక్తి చూపుతారు. చిన్నపాటి ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. శుభకార్యాలకు సంబంధించిన చర్చలు, రాజీలు ఫలిస్తాయి. మీపై ఉన్న బరువు బాధ్యతల్ని తీర్చుకుంటారు. నూతనంగా చేపట్టిన వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. సందర్భాన్ని బట్టి నిర్ణయాలు తీసుకుంటారు. మీవి ఏకపక్ష నిర్ణయాలు అని విమర్శలు వచ్చే అవకాశం ఉంది. పాత స్నేహాలు, కొత్త స్నేహాలు కలిసి మానసిక ఉత్సాహానికి కారణం అవుతాయి. మధ్యవర్తుల్ని మీ మనుషులుగా మార్చుకుంటారు. ఒకానొక సందర్భంలో మీ సామాజిక వర్గం వారే మిమ్మల్ని దూరంగా ఉంచటం కొంత ఇబ్బంది కలిగే పరిణామంగా మారుతుంది. సొంత విషయాలకు, సొంతమనుషులకు సంబంధించి అధికంగా ఖర్చుపెడతారని మీ మీద వచ్చిన ఆరోపణలకు కాలమే సమాధానం చెబుతుంది. పంతాలు, పట్టింపులకు పోకుండా చర్చలతో సమస్యలు పరిష్కరించడానికి ప్రాధాన్యతనిస్తారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తుంది. మీకు సంబంధించనివే అయినా విడాకులు, భార్యాభర్తలు

విడిపోవటం వంటి సమస్యలు మీ మనోవేదనకు కారణం అవుతాయి. రాబోయే రోజులు గడ్డు రోజులని, వాటిని ఎదుర్కోవటం మీ వల్ల కాదని నిరుత్సాహపరచే వ్యక్తులను దూరంగా ఉంచండి. మీ స్వయంకృతాపరాధాలు, తప్పిదాలు పెద్దగా నష్టపరచవు. ప్రభావం చూపవు. మీరు అభిమానించి ఒక స్థాయికి తీసుకొచ్చిన వ్యక్తులు మీ పట్ల సక్రమంగా ప్రవర్తించరు. కృతజ్ఞత చూపరు. అదృష్టవశాత్తు ఒకనాటి శత్రువులు మీకు మిత్రులు కావటం వల్ల మీకు మనశ్శాంతి, ఊరట లభిస్తుంది. నమ్మకద్రోహాన్ని, కృతఘ్నతను మీరు భరించలేరు. ఈ సంఘటనలు పదేపదే గుర్తుకు వచ్చి మనస్సును బాధిస్తాయి. కొన్ని సమస్యల్ని ఒంటరిగానే ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మొండిధైర్యంతో సమస్యలను దాటుకొని అనుకూల ఫలితాలను సాధిస్తారు. గ్రీన్‌కార్డ్ లభించే ప్రయత్నాలు దాదాపు చివరి దశకు చేరుకుంటాయి. మొత్తం మీద ఈ సంవత్సరం మధ్యస్థంగా ఉంటుంది. కృషిని నమ్ముకొని ఫలితాలు సాధిస్తారు. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు సంప్రదించండి. 8466932223/4/5 – 9014126121**

**వృశ్చికరాశి స్త్రీలకు ప్రత్యేకం -** వృశ్చికరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. స్వయం సంపాదన ఏర్పడుతుంది. విద్యారంగంలోనూ, సాంకేతిక రంగంలోనూ రాణిస్తారు. అభిమానించిన వ్యక్తులు కీలక సమయంలో నిర్ణయం చెప్పకుండా ముఖం చాటేస్తారు. నమ్మి మోసపోయామనే బాధ కలుగుతుంది. వైద్యవిద్యలో రాణిస్తారు. వైద్య, విద్య అభ్యసించడానికి తగిన అవకాశం లభిస్తుంది. కొన్ని విషయాల్లో అలుపెరుగని ఒంటరి పోరాటం చేయాల్సి వస్తుంది. ఫలితాలు ఎలా ఉన్నా కృషిలో మాత్రం లోపం ఉండకూడదని నిర్ణయించుకుంటారు. తల్లిదండ్రులు, పెద్దల మాటల్ని గౌరవిస్తారు. ఒకానొక సమయంలో వాళ్లని కాదని ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సాంస్కృతిక కళారంగాల్లో రాణిస్తారు. అవార్డులు, రివార్డులు లాభిస్తాయి. నామినేటెడ్ పదవి లభిస్తుంది. లేదా రాజకీయ పదవి లభిస్తుంది. ఎలాంటి సమస్యలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటారు. మీ మనోధైర్యమే మిమ్మల్ని చాలా విషయాల్లో రక్షిస్తుంది. యోగ, మెడిటేషన్ వంటివి మంచి ఫలితాలనిస్తాయి. అన్యభాషలు నేర్చుకోవాలన్న మీ కోరిక నెరవేరుతుంది. మార్షల్ ఆర్ట్స్, డ్రైవింగ్ నేర్చుకుంటారు. మాతృభాషలో పరిజ్ఞానం కోసం తంటాలు పడతారు. సంతానం విషయంలో కొంత కఠినంగా వ్యవహరిస్తారు. వాళ్లని ఒక మంచి దారిలో పెట్టడానికి మీరు చేసిన కృషి ఫలిస్తుంది. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు లాభిస్తాయి. వారసత్వంగా రావాల్సిన ఆస్తులు, ధనం వస్తాయి. పోటీ పరీక్షల్లో విజయం సాధించి, మంచి ఉద్యోగం సంపాదిస్తారు. కుటుంబానికి అండదండగా నిలుస్తారు. ప్రైవేటు ఉద్యోగాల్లో మార్పులు, చేర్పులు సూచిస్తున్నాయి. శారీరకమైన, మానసికమైన ఒత్తిడి తట్టుకోలేక మీరే బదిలీ కోరుకుంటారు. ఉద్యోగపరంగా మంచి అవకాశాలు కలిసివస్తాయి. శారీరక, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. కార్యాలయంలో రాజకీయాలు చికాకు పరుస్తాయి. పాత ఋణాలు తీర్చివేస్తారు. కొత్త ఋణాలు చేస్తారు. స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. వాహన సౌకర్యం ఏర్పడుతుంది. మారుతున్న దేశకాలమాన పరిస్థితులు మీపై ప్రభావం చూపుతాయి. కొన్ని ముఖ్యమైన విషయాలకు సంబంధించి జీవిత భాగస్వామితో విభేదాలు వచ్చే పరిస్థితులు గోచరిస్తున్నాయి. ఏ పరిస్థితులు ఎలా ఉన్నా ఓర్పుతో సంయమనంతో ఉండండి. విదేశాల్లో

నివసిస్తున్న వారికి గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. విద్యారంగంలో మెరిట్ మార్కులు సాధిస్తారు. అధ్యాపక వృత్తిలో ఉన్నవారికి మంచి పేరు ప్రఖ్యాతలు సూచిస్తున్నాయి. బ్యూటీపార్లర్లు నడిపేవారికి, వస్త్ర వ్యాపారులకు, ప్రభుత్వ సహకారంతో చిన్నచిన్న చేతి వృత్తులు చేసుకునే వారికి కాలం అనుకూలంగా ఉంది. కుటుంబపరంగా కొన్ని స్థిరాస్తులు కొనుగోలు చేయడానికి శక్తి వంచన లేకుండా పాటు పడతారు. జ్యేష్ఠ సంతానం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సహోదర, సహోదరీ వర్గం మీకు అన్ని విషయాల్లో అండగా నిలుస్తారు. అవివాహితులైన వారికి వివాహకాలం. అకస్మాత్తుగా జరిగే కొన్ని సంఘటనలు మీకు లాభిస్తాయి. ప్రాంతీయ అసమానతల వల్ల కొంత నష్టపోతారు. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి. మీతో విడిపోవాలని నిశ్చయించుకున్నవారు న్యాయస్థానాలను ఆశ్రయిస్తారు. ఆత్మీయతలకు, ఆపేక్షలకు తావు లేదని మానవ సంబంధాలు పూర్తిగా కలుషితం అయ్యాయని ఆవేదన చెందుతారు. జీవితాన్ని మరో మార్గంలో మళ్ళిస్తారు. దైవం మీద భారం వేసి మీ కార్యక్రమాలు యథావిధిగా కొనసాగిస్తారు. తల్లిదండ్రులు, సన్నిహితులు మీ గురించి బాధపడతారని తెలిసి ఆవేదన చెందుతారు. ఒక మధ్యవర్తి జోక్యంతో చాలా సమస్యలు పరిష్కారం అవుతాయి. "దైవం మానుష్యరూపేణ " అన్నట్లుగా మీకు సాయం జరుగుతుంది. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని పూజించండి. నిత్యం అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణచూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.


**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**8466932223/4/5 - 9014126121**




## సరస్వతీ తిలకము

జ్ఞాన వృద్ధికి, విద్యారంగములో విజయప్రాప్తికి, జ్ఞాపకశక్తి వృద్ధికి, సరస్వతీ కటాక్షమునకు ధరించే కుంకుమ ఈ సరస్వతీ తిలకము ! విద్యార్థినీ విద్యార్థులే కాక పెద్దవారు కూడా ధరించదగినది. అష్టద్రవ్యములు, సరస్వతీ తైలము, ఆవు నెయ్యి మొదలైన వాటితో మూలా నక్షత్రము శుక్రవారము నాడు సరస్వతీ హోమము 7 రోజులు చేసి ఆ హోమ భస్మమును కుంకుమ రాళ్ళతో, సరస్వతీ ఆకు పొడి, పసరు, దిష్టిచెట్టు చూర్ణముతో మిశ్రమము చేయుట జరుగుతుంది.



# 2014-2015 లో ధనుస్సురాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 02 | వ్యయం - 11 | రాజ - 07 | అవ - 07 |

**మూల 1, 2, 3, 4 పాllలు, పూర్వాషాఢ 1, 2, 3, 4 పాllలు, ఉత్తరాషాఢ 1వ పాదాల యందు పుట్టినవారు "యే, యో, బా, బి, భూ, ధా, భా, డ, భే" అను అక్షరములను తమ పేరునకు మొదట గలవారు ధనుస్సురాశికి చెందినవారు.**

# 2014-2015 సంవత్సర ఫలితములు

**ధనుస్సురాశి** - ధనుస్సురాశి వారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. చాలా కాలంగా వేధిస్తున్న మొండి సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. సమాజంలో ఉన్నతస్థాయి వ్యక్తులతో పరిచయం పెరుగుతుంది. వాళ్లు కూడా మీ వ్యాపారంలో భాగస్వాములు అవుతారు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు, సేవాసంస్థల పురోగతి బాగుంటుంది. విద్యాసంబంధమైన విషయాలు, ఉద్యోగ సంబంధమైన విషయాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు బాగుంటాయి. సాంకేతిక విద్యలోనూ, వైద్య విద్యలోనూ రాణిస్తారు. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ఐ.ఏ.యస్., ఐ.పి.యస్., ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపిక అవుతారు. స్థిరాస్తుల అభివృద్ధి బాగుంటుంది. వ్యాపారంలో రొటేషన్లు, లాభాలు బాగుంటాయి. శక్తిహీనులైన వారికి బాధ్యతలు అప్పగించి నష్టపోతారు. వ్యక్తుల సామర్థ్యాన్ని అంచనా వేయటంలో పొరపాటు పడతారు. విలువైన వస్తువుల్ని, ఆభరణాల్ని కొనుగోలు చేస్తారు. నమ్మకస్తులైన పరివారాన్ని నియమించుకుంటారు. మీకు సంబంధించిన వ్యక్తిగత విషయాలు గానీ, కుటుంబసంబంధమైన విషయాలు గానీ బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. సంతాన పురోగతి బాగుంటుంది. విద్యాసంబంధమైన విషయాల్లో చక్కగా రాణిస్తారు. క్రీడాసాంస్కృతిక, కళారంగాల పట్ల అభివృద్ధి పెంచుకుంటారు. అర్హులైన వారికి, వివిధ రంగాలకు చెందిన వారికి సన్మాన సత్కారాలు చేస్తారు. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. కోరుకున్న చోటుకి బదిలీ అవుతారు. ప్రాంతీయ అసమానతల ప్రభావం మీపైన కూడా ఉంటుంది. ప్రభుత్వపరంగా, ప్రైవేటు పరంగా రావలసిన బిల్లులు చేతికి అందుతాయి. గతంలో మీరు చేసిన ఋణాల్ని తీర్చి వేస్తారు. నూతన వర్క్ ఆర్డర్‌లు చేతికి అందివస్తాయి. రాజకీయ వ్యూహం ఫలిస్తుంది. ముఖ్యమైన అధికారుల వల్ల రాజకీయ నాయకుల వల్ల లబ్ధి పొందుతారు. ఇతరులకి సంబంధించిన ధనం, డాక్యుమెంట్లు, రహస్య పత్రాలు కొద్ది రోజులు మీదగ్గర దాచి ఉంచాల్సిన పరిస్థితి వస్తుంది. పిల్లలకు మితిమీరిన స్వేచ్ఛను ఇచ్చారని మీపై ఆరోపణలు వచ్చే అవకాశం

ఉంది. చిన్నవాళ్ళైనా, పెద్దవాళ్ళైనా అందరికీ స్వేచ్ఛనివ్వడం పొరపాటుగా మారుతుందని మీరు ఊహించలేరు. మీ అంతరాత్మ సాక్షికి విరుద్ధంగా కొన్ని కార్యక్రమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ' స్వార్థమే పరమార్థం' అయిన ఈ సమాజంలో మనుగడ సాధించడం ఎలా? అనే వైరాగ్యం ఏర్పడుతుంది. సన్నిహితులైన ఆత్మీయులతో కూడా సిద్ధాంతపరమైన విభేదాలు వస్తాయి. తాత్కాలిక వ్యాపారాలు చక్కగా లాభిస్తాయి. దూరప్రాంతంలో ఉన్న మిత్రుల సహాయ సహకారాలతో కొన్ని వ్యాపారాలు ప్రారంభిస్తారు. వ్యాపారంలో అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. మీ తెలివితేటలతో వంద రూపాయలను వెయ్యి రూపాయలు చేసి బాగుపడి, ఇతరులని కూడా బాగుపడేలా చేస్తారు. నిద్రాహారాలను లెక్కచేయకుండా శ్రమిస్తారు. శ్రమకి తగిన ఫలితాన్ని పొందగలుగుతారు. కొన్ని పరిస్థితుల ప్రభావం వల్ల ఏ మాత్రం శ్రమించని సోమరిపోతులకు కూడా లాభాల్లో వాటా పంచవలసి వస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలకు సంబంధించిన సమస్యలు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. నిర్మాణ సంబంధమైన పనులు వేగవంతంగా చేయగలుగుతారు. అందరి ప్రశంసలు అందుకుంటారు. క్వాలిటీతో పోటీ పడకుండా ప్రతిపనీ నైపుణ్యంతో చేస్తారు. వ్యాపారంలో ధనంతోపాటు పేరు కూడా చాలా ముఖ్యం అని మీరు భావిస్తారు. పని చేయటంలో గానీ, చేయించడంలో గానీ ఎక్కడా రాజీపడరు. ఈ లక్షణమే మీ విజయానికి కారణం అవుతుంది. ఏ పని అయినా మీకు అప్పగిస్తే నిశ్చింతగా ఉండవచ్చు అనే భావన చాలా మందిలో కలుగుతుంది. ఆదాయం వచ్చే వాటిల్లోనే ధనాన్ని పెట్టుబడిగా పెడతారు. కుటుంబపరమైన వ్యవహారాల మీద దృష్టి పెట్టడం లేదని, వృత్తి ఉద్యోగాలకు తాళికట్టాడని మీపై విమర్శలు వస్తాయి. కుటుంబం కోసమే కష్టపడుతున్నారన్న విషయం మీ మనస్సాక్షికి తప్ప, మరొకరికి తెలియదు. కుటుంబ సంబంధ వ్యవహారాలు మీరు గమనిస్తున్నారన్న సంగతి కూడా చాలా మందికి తెలియదు. స్నేహం కోసం, బంధుత్వం కోసం సమయాన్ని, ధనాన్ని వెచ్చిస్తారు. ముఖ్యమైన పనులు పక్కన పెట్టి, చిన్ననాటి స్నేహితులతో హాయిగా కాలక్షేపం చేస్తారు. చాలా సందర్భాల్లో ముఖ్యంగా ఆత్మీయులతో గడిపేటప్పుడు మీ స్థాయిని, మీ స్థానాన్ని కూడా మర్చిపోయి చిన్నపిల్లల్లా ప్రవర్తిస్తారు. నిరాడంబరంగా ఉండడానికే ఎక్కువగా ప్రయత్నిస్తారు. మీకు నచ్చని అంశాలతో రాజీపడరు. ఎంత ప్రయోజనం ఉన్నా వదిలేస్తారు. గతంలో చేసిన పొరపాటు మళ్లీ చేయకూడదని నిశ్చయించుకుంటారు. నరదృష్టి పొంచి ఉంది నల్లవత్తులతో దీపారాధన చేయండి. వ్యాపార నిమిత్తం కమర్షియల్ ఏరియాలో ఓ స్థలాన్ని తీసుకుంటారు. ముఖ్యమైన వ్యక్తులతో ఉన్నటువంటి సత్‌సంబంధాలను అనుసరించి వాళ్ళ సహకారంతో కమర్షియల్ కాంప్లెక్స్‌ని అభివృద్ధి చేస్తారు. స్త్రీలతో నిష్కారణమైన విభేదాలు ఏర్పడే అవకాశం ఉంది. మీకు ఏమాత్రం సంబంధం లేక పోయినా ఒక స్త్రీ మీరు మోసం చేశారన్న నిష్కారణమైన ఆరోపణలను చేస్తుంది. "తప్పు చేయనంత వరకు ఎవ్వరికీ భయపడకూడదు" అని నిర్ణయించుకుంటారు. దానికి తగినట్లుగానే మీ ప్రవర్తన ఉంటుంది. ధీటుగా సమాధానం చెప్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు విశేషమైన ప్రాముఖ్యతనిస్తారు. ధనం కూడా విశేషంగా ఖర్చు పెడతారు. " మానవ సేవయే మాధవ సేవ " అను ఆర్యోక్తిని అక్షరాలా అమలు

చేస్తారు. మీ వల్ల సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నిజమైన బాధితులకు సహాయం అందుతుంది. సమాజంలో పెరుగుతున్న మీ స్థాయిని చూసి చాలా మంది ఈర్ష్య పడతారు. ఇలాంటి విషయాలను మీరు పట్టించుకునే స్థితిలో ఉండరు. నిత్యం సర్పదోషనివారణ చూర్ణంతో స్నానం చేయండి. జీవిత భాగస్వామితో అన్ని విషయాలు అరమరికలు లేకుండా పంచుకుంటారు. జీవితభాగస్వామి చెప్పిన పనులను కాదనకుండా చేస్తారు. జీవితభాగస్వామికి ఇవ్వవలసిన గౌరవాన్ని, సముచిత స్థానాన్ని ఇస్తారు. సంతానం యొక్క మనోభావాలను గౌరవిస్తారు. ఏకపక్ష నిర్ణయాలు చేయరు. ప్రేమ పెళ్లిళ్ల వంటి విషయ వ్యవహారాల్లో చాలా కఠినంగా వ్యవహరిస్తారు. మీరు మధ్యవర్తిగా ఉండి కొన్ని ప్రేమ వివాహాలకు అడ్డుకట్ట వేస్తారు. క్రీడారంగంలో అవార్డులు లభిస్తాయి. యూనియన్ వ్యవహారాల్లో చురుకుగా పాల్గొంటారు. యూనియన్ వ్యవహారాల్లో ఉన్న కుళ్లు రాజకీయాలను తొలగిస్తారు. మీడియాపరంగా మంచి ఖ్యాతి లభిస్తుంది. శుభకార్యాలు నిర్వహించడంలో మీదైన శైలి పాటిస్తారు. డబ్బుకి వెనకాడకుండా ఘనంగా కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రిపూట చేసే ఆలోచనలు కలిసి వస్తాయి. కొన్ని ముఖ్యమైన విషయాలకు సంబంధించిన ప్రయాణాలకు సంబంధించిన విషయాలను ఎవ్వరితోనూ చెప్పరు. ముఖ్యమైన సభలకు, సమావేశాలకు మీకు ప్రత్యేక ఆహ్వానం అందుతుంది. చారిత్రాత్మక ప్రదేశాలను, పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. వృత్తి ఉద్యోగాల పరంగా ఉన్న చికాకులు తొలగిపోతాయి. ముఖ్యమైన కోర్టు తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. దూరప్రాంతంలో ఉన్న మీ ఆత్మీయవర్గానికి ఆర్థిక సహాయం చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. గనులు, ఇసుక వ్యాపారంలో లాభాలు గడిస్తారు. సభలు సమావేశాలు సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు ప్రఖ్యాతలు గడిస్తారు. ఫర్నిచర్, వస్త్ర వ్యాపారం, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్స్, హోటళ్లు మొదలైన వ్యాపారాలు మధ్యస్థంగా ఉంటాయి. కొంతమంది రాజకీయ నాయకులకు మీరు ఆంతరంగికులు అవుతారు. నిర్మాణ సంబంధమైన పనుల్లో లోపాలు గమనిస్తారు. ముందు జాగ్రత్తలు తీసుకొని ఎవరి వలనా మాట పడకుండా బయటపడతారు. ఇతరులు చేసినటువంటి పనికిమాలిన పనులకు మీరు బాధ్యత వహించవద్దు. స్నేహ ధర్మాన్ని నిరూపించుకోవడానికి ఇది సరైన దారి కాదు. కొంతకాలం మీ ప్రవర్తన కుటుంబ సభ్యులకు ఆశ్చర్యకరంగా ఉంటుంది. జ్యేష్ఠ కుమార్తె, కుమారుడి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. స్నేహితుల వల్ల పిల్లలు వక్రమార్గం పట్టకుండా జాగ్రత్త వహించండి అవసరాలకు మించిన ధనాన్ని పిల్లలకి ఇవ్వొద్దు. వ్యాపారంలో భాగస్వాములను అతిగా నమ్మొద్దు. వ్యవహారాలను వ్యవహారాలుగానే నడవనివ్వండి. స్నేహాలకు, బంధుత్వాలకు ఇక్కడ ప్రాధాన్యతనివ్వొద్దు. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే విషయంలో బంధుత్వాలనీ, స్నేహాలనీ లంకెలు పెట్టుకోవద్దు. వ్యక్తిగత ఖర్చుల నిమిత్తం భాగస్వాములు డబ్బును దుబారాగా ఖర్చు చేయటం, దుర్వినియోగం చేయటం మీరు గమనిస్తారు. స్త్రీలతో పరిచయాల వల్ల సమాజంలో అపోహలు ఏర్పడతాయి. అందువల్ల ఏ విషయంలోనూ మితిమీరి పోవద్దు. సమస్యలకు మద్యపానం పరిష్కారం కాదు. దుర్వ్యసనాలకు ఎంతదూరంగా ఉంటే అంత మంచిది. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. కొన్ని కొత్త ఋణాలు చేస్తారు. భవిష్యత్తులో అండదండలుగా నిలబడే

అంగబలం కొరకు యత్నించి ఫలితం సాధిస్తారు. అదృష్టవశాత్తు మీకు కొన్ని ముఖ్యమైన రహస్య సమాచారాలు అందుతాయి. వాటి వల్ల వృత్తి ఉద్యోగాల పరంగా మేలు జరుగుతుంది. ఆ రహస్య సమాచారం ఎంతగానో ఉపయోగపడుతుంది. లావాదేవీలు, జాయింట్ ఖాతాలు, నిధుల వినియోగ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కొన్ని ప్రతిష్ఠాత్మకమైన సంస్థల్లో సభ్యత్వం తీసుకుంటారు. భూమి అమ్మకాలు, కొనుగోలు మొదలగు విషయాలు లాభిస్తాయి. చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ వ్యాపారాలకు దూరంగా ఉండండి. ఆర్థిక సంబంధమైన విషయాల్లో మధ్యవర్తిత్వం చేయవద్దు. సంవత్సర ద్వితీయార్థంలో వృత్తి ఉద్యోగాల పరంగా కొన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ, సామాజిక, ప్రాపంచిక విషయాలు ప్రతికూలంగా ఉన్నప్పటికీ అనుకూలమైన విశేష గ్రహ ప్రభావం చేత మీరు నిలదొక్కుకోగలుగుతారు. కీళ్ళ నొప్పులు, ఎలర్జీ సమస్యలు జీర్ణకోశ సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. చెప్పుకోదగ్గ స్థాయిలో ఆరోగ్యం ఇబ్బంది పెట్టకపోయిన కొన్ని పనులకు ఆటంకమవుతుంది. ఆధ్యాత్మిక గ్రంథ పఠనం వల్ల మనోబలం పెరుగుతుంది. ఆధ్యాత్మికంగా ఉన్నత స్థానంలో ఉన్న స్వామీజీల ప్రవర్తన మీకు అసహ్యం కలిగిస్తుంది. గతించిపోయిన ఆత్మీయుల జ్ఞాపకాలు బాధిస్తాయి. వాళ్ల జ్ఞాపకార్థం కొన్ని మంచి కార్యక్రమాలు చేస్తారు. వృద్ధుల పట్ల, పెద్దల పట్ల కుటుంబంలోని వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. మీరు ఎంత శ్రద్ధ వహించి ప్రేమ చూపించినప్పటికీ కొంతమందిని మెప్పించలేరు. నిష్ఠూరాలు, నిట్టూర్పులు తప్పవు. మీకు అనుకూలంగా ఉన్నటువంటి స్థిరాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లలో కొన్ని మార్పులు, చేర్పులు చేయాలని కొందరు ప్రయత్నిస్తారు. జాగ్రత్త వహించండి. పన్నులు వసూలు చేసే అధికారుల నుండి మీకు ఇబ్బందులు ఏర్పడాలని కొందరు కృత్రిమంగా ప్రయత్నాలు చేస్తారు. అయితే సమాచారం మీకు ముందుగా అందటం వల్ల తగిన జాగ్రత్తలు తీసుకొని ఎటువంటి అవాంతరాలూ లేకుండా బయటపడతారు. ఉద్యోగపరంగా బదిలీకి అవకాశం ఉంది. అదనపు బాధ్యతలు, అదనపు సౌకర్యాలు పెరిగే అవకాశం ఉంది. కోర్టులో ఉన్న వ్యవహారాలు మధ్యవర్తుల పరిష్కారం వల్ల ఒక కొలిక్కి చేరే అవకాశం ఉంది. సంతానం విద్య గురించి విదేశీయానాల గురించి అధికంగా ఖర్చు పెట్టవలసి వస్తుంది. కుటుంబ పరమైన వ్యతిరేక వాతావరణం సంతానం మీద పడకుండా జాగ్రత్త వహిస్తారు. కొంతమంది విషయంలో ప్రేమ వివాహాలు ఫలిస్తాయి. అయితే వైవాహిక జీవితం ప్రశ్నార్థకంగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో దుఃఖం సన్నిహితం అవుతుంది. అయితే మీ బాధని మనస్సులోనే ఉంచుకుంటారు. ఎందుకంటే మీ దుఃఖాన్ని ఇతరులకు పంచటం మీకు ఇష్టం ఉండదు. స్కాలర్‌షిప్‌లు లాభిస్తాయి. లైసెన్స్‌లు, లీజ్ వ్యవహారాలు, అలాట్‌మెంట్లు అనుకూలంగా ఉంటాయి. వ్యవసాయ సంబంధమైన విషయాలు ప్రోత్సాహంగా ఉంటాయి. గృహ నిర్మాణ సామాగ్రి, ఆయుర్వేద, హోమియోపతి, అల్లోపతి మందులు, నూనె సంబంధమైన వ్యాపారాలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. రాజకీయ పైరవీలు ఫలిస్తాయి. మొండికి పడినటువంటి కొన్ని పనులను సానుకూల పరచుకోవడానికి సన్నిహితులను ఆశ్రయిస్తారు. మీ ద్వారా సహాయ, సహకారాలను పొందిన రాజకీయ నాయకులను ఆశ్రయిస్తారు. అయినా పని మొండికి పడుతుంది. చివరికి లంచం ఇచ్చి ఆ పనిని సానుకూల

పరచుకుంటారు. అప్పుడు మీకు అనిపిస్తుంది. న్యాయానికి, ధర్మానికి కాని కాపురం దాపురించిందని, సామాజిక సంబంధాలు ఇంత చేటు కలుషితం అయ్యాయని బాధ పడతారు. సంవత్సర ద్వితీయార్థంలో మీ పలుకుబడి ద్వారా వచ్చిన లాభాల్ని మీ భాగస్వాములు స్వీకరిస్తారు. మీ అభిప్రాయంలో మాత్రం ఏకీభవించరు. అధిక మొత్తంలో ఋణం మంజూరు ప్రయత్నాలు ఫలిస్తాయి. అధిక లాభాల్ని ఆశించి కొన్ని అమ్మకాలను వాయిదా వేస్తారు. చాలా కాలంగా వివాహం కాకుండా సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ సంవత్సరం వివాహం నిశ్చయం అవుతుంది. పిల్లలు లేని వారికి సంతాన సాఫల్య కేంద్రాల వల్ల మేలు జరుగుతుంది. రహస్య చర్చలు పూర్తి చేస్తారు. అందుకు సంబంధించిన విషయాలు ఎవ్వరికీ చెప్పరు. ఏది ఏమైనప్పటికీ మీ వ్యూహ ప్రతివ్యూహాలు ఫలిస్తాయి. మీ వర్గం ఉన్నత స్థాయి సాధించే విధంగా మీరు చేసే కృషి ఫలిస్తుంది. ఒక వర్గానికి మీరు సహాయం చేస్తున్నారన్న విషయం బయటపడి కొంతమంది వ్యక్తులు మీకు దూరం అవుతారు. సంవత్సర ద్వితీయార్థంలో స్త్రీల వల్ల ఏర్పడిన ఇబ్బందులు, సమస్యలు తొలగిపోతాయి. సువర్ణాభరణాలు భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. పత్రికా ముఖంగా కొన్ని ముఖ్యమైన ప్రకటనలు చేస్తారు. కొన్ని ఆస్తుల మీద మీకున్న హక్కుల నిమిత్తం ఈ ప్రకటనలు చేస్తారు. కొన్ని కొత్తకొత్త అలవాట్లు దరి చేరతాయి. జాగ్రత్త వహించండి. బ్యాంకు లాకర్లు, ఎ.టి.ఎం. కార్డులు, క్రెడిట్ కార్డులు, వీసా, పాస్‌పోర్ట్ వంటి కార్డుల విషయంలో జాగ్రత్త వహించండి. పెద్దలతో కలిసి చేసే వ్యాపారంలో మీకు ఆడంబరాలు తప్ప, ఆర్థికపరమైన లాభాలు ఏమీ ఉండవు. సేవాసంస్థలకు విదేశాల నుండి వస్తున్న సహాయ సహకారాలు యథాతథంగా కొనసాగుతాయి. నిరుద్యోగులైన విద్యావంతులు చదివిన చదువుకు సంబంధం లేని ఉద్యోగం కొంతకాలం చేయాల్సి వస్తుంది. చెప్పుడు మాటలు వినవద్దు. ప్రతి విషయం చూసి నిర్ధారించుకోండి. మీ సన్నిహితులు, స్నేహిత వర్గం మీ పరపతిని, పలుకుబడిని, దుర్వ్యసనాలకు, స్వప్రయోజనాలకు వాడుకుంటారు. మీ అధికారాన్ని ఉపయోగించుకొని వాళ్లు పెత్తనం చేయటం జరుగుతుంది. ఈ విషయంలో మీరు పరోక్షంగా బాధ్యత వహించాల్సి వస్తుంది. వారసత్వపు ఆస్తి రావలసిన దానికన్నా అధికంగా రావటం వల్లనే బాగుపడ్డారన్న వదంతులు వినిపిస్తాయి. నిష్కారణమైనటువంటి ఈ నిందారోపణ మానసిక వైరాగ్యానికి దారి తీస్తుంది. సంవత్సర ద్వితీయార్థంలో ప్రభుత్వ పరంగా మీకు రావలసిన అవార్డులు, ఉద్యోగపరంగా మీకు రావలసిన ప్రమోషన్స్ కోసం అంతర్గత పోరాటం అనివార్యం అవుతుంది. యూనియన్ జోక్యం వల్ల లాభపడతారు. యూనియన్‌కి సంబంధించిన కార్యక్రమాల్లో మీ అవసరం లేనట్లుగా చిన్నచూపుగా వ్యవహరించిన ఓ వర్గం ఇప్పుడు మీపై ఆధారపడుతుంది. విదేశాల నుండి వచ్చిన ధనంతో ఉమ్మడిగా స్థిరమైనటువంటి ఆస్తులు కొనుగోలు చేస్తారు. ఈ విషయానికి సంబంధించి బంధువుల్లో వివాదాలు వస్తాయి. అసూయ ఏర్పడుతుంది. ఎవరు చెప్పినా మాట వినని మొండి వారు మీ మాట వినటం బంధువుల్లో ఆశ్చర్యం కలిగిస్తుంది. మీ కుటుంబ సభ్యులు వినోదం కోసం ఎక్కువ సమయం కేటాయించడం, ఎక్కువ సేపు టీవీలకు అతుక్కుపోవటం మీ అసహనానికి కారణం అవుతుంది. వాళ్లలో మార్పురాదని చెప్పి వదిలేస్తారు. నూతన విద్యాప్రయత్నాలు, జనరల్‌నాలెడ్జ్ అభివృద్ధిచేసుకోవడానికి చేసే

ప్రయత్నాలు ఫలిస్తాయి. భాగస్వాములతో కలిసి చేసే స్పెక్యులేషన్ వ్యాపారాల్లో నష్టపోయే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. ప్రేమ అనుభవాలు చేదు అనుభవాలను మిగులుస్తాయి. తరచు ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. అందులో కొన్ని రహస్య ప్రయాణాలు కూడా ఉంటాయి. మొత్తం మీద ప్రయాణాల వల్ల వ్యవహార విజయం, లాభం పొందుతారు. రాజకీయ సంబంధమైనటువంటి స్నేహాలు, పరిచయాలు వృద్ధి చెందుతాయి. మీ వాళ్ళను ఒక దారిలో పెట్టడానికి మీరు చేసే ప్రయత్నాలు విజయవంతం అవుతాయి. అభినందించిన వాళ్లు అందరూ మీ వాళ్లే అని మురిసి పోవద్దు. ఆ అభినందనల వెనుక ఉన్న అంతర్యం గ్రహించండి. మానసిక ప్రశాంతత, మనోధైర్యం ఏర్పడుతుంది. ఆర్థిక వనరులను చేకూర్చే ఒప్పందాలు, వాగ్దానాలు కుదురుతాయి. భూములకు సంబంధించిన విషయాలు వివాదాస్పదం కాకుండా చర్యలు తీసుకోండి. తొందరపడి అగ్రిమెంట్లు చేయవద్దు. పోటీ పరీక్షల సాధన కోసం చాలా సమయం వెచ్చిస్తారు. జీవితంలో స్థిరత్వం పొందుతారు. స్థిరాస్తులు రూపాంతరం చెందవచ్చు. ఇందువల్ల లాభమే గానీ, నష్టం ఏమీ ఉండదు. ఆధ్యాత్మిక గ్రంధాలను ఆసక్తిగా ఒక క్రమపద్ధతిలో అభ్యసిస్తారు. ఆధునిక పోకడలు ఇంట్లో ప్రవేశించకుండా కళ్ళెం వేస్తారు. ఇందువల్ల కుటుంబంలో విభేదాలు ఏర్పడినా మీరు వెనక్కి తగ్గరు. మీకు మేలు చేసే పత్రాలు, ఫైల్స్ ఆలస్యంగా అధికారుల పరిశీలనకు వస్తాయి. ఎంతో సమయం వృధా అవుతుంది. వృథా అయిన సమయాన్ని సాంకేతికంగా సరిచేసుకోగలరు. ఫైనాన్స్ వ్యాపారస్తులు జాగ్రత్తపడవలసిన కాలం. వ్యవసాయ సంబంధమైన ఉత్పత్తుల వ్యాపారస్తులకు అనుకూలమైన కాలం. ట్యాక్సులు చెల్లించవలసిన దానికన్నా తక్కువగా చెల్లిస్తారు. మినహాయింపులు వస్తాయి. బంధువులకు సంబంధించిన బాధ్యతల్లో సహాయపడటం తప్పకపోవచ్చు. అందులో ఒక బాధ్యతను పూర్తిగా స్వీకరిస్తారు. స్వప్రయోజనాల అభివృద్ధి కొరకు మీ పరపతిని ఉపయోగిస్తారు. ఆర్థిక వనరులకు గోప్యంగా పెట్టుబడి పెడతారు. ఉద్యోగ వ్యాపారాల్లో మీ అంచనాలు నిజం అవుతాయి. ముందు జాగ్రత్త చర్యలు అనుకూల ఫలితాలను ఇస్తాయి. సప్తమ, అష్టమ స్థానాల్లో సంచరించు గురుగ్రహ ప్రభావం, ఏకాదశ, వ్యయ స్థానాల్లో సంచరించు శనిగ్రహ ప్రభావం, పంచమ, చతుర్థ స్థానాల్లో సంచరించు కేతుగ్రహ ప్రభావం, ఏకాదశ, దశమ స్థానాల్లో సంచరించు రాహుగ్రహ ప్రభావం, గురు మౌఢ్యములు, రవి, చంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. మీకు అనుకూలంగా వచ్చిన ఉత్తర్వులు అమలులోకి వస్తాయి. ఒక ప్రముఖ వ్యక్తి మీకు ఇచ్చిన మాట ప్రకారం చేయూతనందిస్తాడు. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో మీ వాళ్లు చేసిన పనులను మీరే అడ్డుకుంటారు. మీ శత్రువర్గానికి ఆయుధం లేకుండా చేస్తారు. విలువైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. చోరభయం పొంచి ఉంది. ప్రత్యర్థి వర్గంలోని గ్రూపు రాజకీయాలను మీకు అనుకూలంగా మార్చుకుంటారు. మీ మంచి ప్రవర్తనతో ముఖ్యమైన వ్యక్తులను, ఆత్మీయులను దగ్గరకు చేర్చుకుంటారు. ఏకపక్ష నిర్ణయాలు చేయకుండా ఎదుటి వారు చెప్పిన విషయాలను సంయమనంతో వినండి. మీ వల్ల మంచి కార్యాలు వాయిదా పడ్డాయన్న నిందలు రానివ్వకండి. మీ మిత్రవర్గానికి శత్రువులైన వారందరినీ శత్రువులుగా చూడకండి. ఎవరితో ఎప్పుడు ఏ అవసరం వస్తుందో

ఎవ్వరూ చెప్పలేరు. లౌక్యంగా ప్రవర్తించండి. ఇరువర్గాల వారికి ఆమోదకరమైన వ్యక్తిగా ప్రవర్తించండి. ఎంతటి వారినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకొని పనులు పూర్తి చేసుకోగలుగుతారు. లేటునైటు పార్టీలలో అపశ్రుతులు చోటు చేసుకుంటాయి. జాగ్రత్త వహించండి. గడచిపోయిన కాలాన్ని పట్టించుకోకుండా భవిష్యత్తుకు అధిక ప్రాధాన్యత నివ్వండి. మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ఊరట చెందడానికి వినోద కార్యక్రమాలపై దృష్టి సారిస్తారు. చెల్లించవలసిన చెల్లింపులను సకాలంలో చెల్లిస్తారు. గార్డెనింగ్ పట్ల, మొక్కల పెంపకం పట్ల మనస్సు ఆకర్షితం అవుతుంది. బంధువులతో శుభకార్యాల విషయమై చర్చలు సాగిస్తారు. మొత్తం మీద ఈ సంవత్సరం నూటికి 90% బాగుంది. అనువైన కాలాన్ని సద్వినియోగం చేసుకోండి. ప్రతి రోజూ అష్టమూలికా తైలంతో, తెల్ల జిల్లేడు వత్తులతో దీపారాధన చేయండి. నాగసింధూరం ధరించండి. నవగ్రహదోష నివారణార్థం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు సంప్రదించండి. 8466932223/4/5 - 9014126121**

**ధనుస్సురాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. చేపట్టిన ప్రతి పనిలోనూ విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. ప్రతిష్ఠాత్మకమైన పదవులకు ఎంపిక అవుతారు. మంచి ఉద్యోగం వస్తుంది. మనోధైర్యం, మానసిక ఉత్సాహం కలుగుతుంది. విద్యాసంబంధమైన విషయాలు కూడా బాగున్నాయి. సాంకేతిక విద్యారంగంలోనూ, వైద్యవిద్యారంగంలోనూ రాణిస్తారు. కుటుంబానికి, సహోదర, సహోదరీ వర్గానికి అండగా నిలుస్తారు. నమ్మించి మోసం చేసే వ్యక్తుల వల్ల మానసిక వేదన కలుగుతుంది. ప్రేమ, వివాహాలు ప్రధాన ప్రస్తావనాంశాలు అవుతాయి. కొన్ని సందర్భాల్లో మీ వ్యక్తిత్వం నిలబెట్టుకోవడానికి పెద్దవాళ్ళతో విభేదించే పరిస్థితులు ఏర్పడతాయి. కుటుంబ బాధ్యతల్లో మీ వంతు కర్తవ్యాన్ని సక్రమంగా నెరవేరుస్తారు. చిన్నచిన్న వ్యాపారాలు, పెట్టుబడులు లాభిస్తాయి. మీ స్వతంత్ర నిర్ణయాలకు, స్వేచ్ఛాజీవితానికి ఆటంకాలు వస్తాయి. పోటీ పరీక్షలకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉన్నాయి. ఉద్యోగం అనుకున్న చోటుకి బదిలీ అవుతుంది. ఆత్మీయులతో, సన్నిహితులతో వాగ్వివాదాలు సంభవిస్తాయి. అందరూ మిమ్మల్ని వేరుగా చూస్తున్నారు అన్న భావన కలుగుతుంది. సహోదరీ వర్గం అండగా ఉంటారు. వాళ్ల బాగోగులకు సంబంధించి మీ నుండి సహాయ సహకారాలు వాళ్లకి లభిస్తాయి. దూరప్రాంతంలో చదువుకోవాలనుకునే మీ ఆశలు, ఉద్యోగం చేయాలనే పట్టుదల కొంత నిదానం మీదట ఫలిస్తాయి. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు అవసరం. మోకాళ్ల నొప్పులు బాధించే అవకాశం ఉంది. పెద్దలు చేసిన పాత బాకీలు తీరుస్తారు. వివాహాది శుభకార్యాలు, విషయాలు సానుకూల పడతాయి. సంవత్సర ద్వితీయార్థంలో వృత్తి, ఉద్యోగాల పరంగా మీ స్థాయి పెరుగుతుంది. ముఖ్యమైన సందర్భాల్లో జీవితభాగస్వామి, లేక ఆత్మీయులు మీ మాటకన్నా ఇతరుల మాటకి విలువనిస్తారు. మీ కుటుంబ జీవితంలో మరో స్త్రీ ప్రవేశించడం వివాదాలకు కారణం అవుతుంది. మీలో లోపాలు లేకపోయినా అందరూ మిమ్మల్ని శత్రువుగా చూడటం రకరకాల ఆలోచనలకు దారితీస్తుంది. అసూయా, ద్వేషాలవల్ల చిన్నచిన్న విషయాలే చిలికి చిలికి గాలివాన అవుతాయి.

సంపాదించిన ధనాన్ని మంచికి ఉపయోగిస్తారు. కళా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో మీ ప్రతిభకి మంచి గుర్తింపు లభిస్తుంది. ప్రేమ వివాహాలు సఫలంకావు. ఇష్టం లేని వ్యక్తులతో చట్టబద్ధంగా విడిపోతారు. జుట్టుకి సంబంధించిన, చర్మరోగాలకు సంబంధించిన జాగ్రత్తలు చాలా అవసరం పిహెచ్.డి.కి సంబంధించిన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా నూతన అవకాశాలు కలిసివస్తాయి. జీతం ఆధారంగా ఉద్యోగ నిర్ణయాలు చేయరు. ప్రదేశం ఆధారంగా ఉద్యోగ నిర్ణయం చేస్తారు. మీ పేరు మీద మీ వాళ్లు చేసే వ్యాపారాలు లాభిస్తాయి. ధనాన్ని పొదుపు చేస్తారు. లాభాలు వచ్చే వాటిల్లో పెట్టుబడిగా పెడతారు. మీరు అనవసరమైన విషయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్న విమర్శలు వస్తాయి. కొన్ని పుకార్లు తాత్కాలికంగా ఇబ్బంది పెడతాయి. ఎవరిని లెక్క చేయకుండా మీరు చేయవలసిన కార్యక్రమాల్ని నిర్భీతిగా చేస్తారు. ఎక్కువ మంది సలహాలు తీసుకోవద్దు. జీవిత భాగస్వామి మాటలు వింటే మేలు. మీరు ఎంత సర్దుకుపోయినా వివాదాస్పద స్త్రీగానే ముద్రపడతారు. మాతృ వర్గం వైపు బంధువులకు సహాయం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మీరు కష్టపడి సంపాదించిన సొమ్ము మీద కూడా మీకు అధికారం లేకుండా పోతుంది. మీరు అభిమానించే చిన్నచిన్న వస్తువులు చేజారిపోతాయి. ఇంట్లో చిల్లర దొంగతనాలు ఆశ్చర్యం కలిగిస్తాయి. కీలక సమయంలో సహోదర వర్గం సహాయ పడతారు. అన్యభాషలు నేర్చుకోవాలన్న మీ ప్రయత్నాలు నత్తనడక నడుస్తాయి. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారు. అవకాశవాదులు మళ్లీ దరిచేరతారు. అతి కష్టం మీద వాళ్లను మీ దరి చేరనీయకుండా నిరోధించగలుగుతారు. ప్రతిష్టాత్మకమైన పోటీల్లో విజయం లభిస్తుంది. మిమ్మల్ని ఆదరించి, అభిమానించిన చిన్ననాటి టీచర్లను ఆదుకుంటారు. ఉమ్మడిగా ఏ కార్యక్రమాలూ చేపట్టరు. ఒంటరిగానే ముందుకు వెళ్తారు. సీటు బదిలీ చేసే ప్రయత్నాలు సానుకూల పడతాయి. ముఖ్యమైన డాక్యుమెంట్లు సరైన సమయంలో కనబడక ఇబ్బందికి లోనవుతారు. వీసా లభిస్తుంది. గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. గృహసౌఖ్యం, వాహనసౌఖ్యం, ఏర్పడుతుంది. వీలైనంత వరకు విభేదాలకు దూరంగా ఉండండి. మీకు మీరుగా సమస్యల్ని పెద్దవిగా చేయవద్దు. సంతానం లేని వారికి సంతానప్రాప్తి. అవివాహితులకు వివాహకాలం. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ పూజ చేయండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్వదోష నివారణచూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**8466932223/4/5 - 9014126121**

గమనిక -: **స్వాతిహెర్బల్స్‌కు సంబంధించిన పూజా సామాగ్రి లేబుల్‌పై 040-24758435 నెంబరు చూసి కొనండి. నకిలీవి కొని మోసపోవద్దు. స్వాతి హెర్బల్స్ లేబుల్ పరిశీలించి తీసుకోండి.**



# 2014-2015 లో మకరరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 05 | వ్యయం - 05 | రాజ - 03 | అవ - 03 |

**ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం 1, 2, 3, 4 పాదములు, ధనిష్ఠ 1, 2 పాదముల యందు పుట్టినవారు "జో, జా, జీ, జూ, జే, ఖా, గా, గీ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మకరరాశికి చెందినవారు.**

## 2014-2015 సంవత్సర ఫలితములు

**మకరరాశి** - మకరరాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు సూచిస్తున్నాయి. ఆర్థికపరమైన విషయాలు బాగున్నాయి. వ్యవహారాలకు సంబంధించిన విషయాలు, స్థిరాస్తులకు సంబంధించిన విషయాలు బాగుంటాయి. కోర్టు తీర్పులు అనుకూలంగా వస్తాయి. ఆరోగ్య సంబంధమైన సమస్యల్ని అధిగమిస్తారు. ఒకనాటి మిత్రులు శత్రువులు అవుతారు. ఉద్యోగంలో ఒడిదుడుకులు ఏర్పడినా వాటిని ఎలాగోలా అధిగమిస్తారు. శత్రువుల్లోని అందరూ బలహీనులని భావించవద్దు. సమయం కోసం వేచి ఉన్నారని గ్రహించండి. సంతానం పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితి వస్తుంది. కొంతకాలం స్థానచలనం కలుగుతుంది. పరపతి కలిగిన రాజకీయ నాయకులు, స్నేహితులు అండగా ఉంటారు. బలహీనులైన అధికారులు, పనికిరాని స్నేహితులు, బంధువర్గం దూరం అవుతారు. మీకు రావలసిన ధనం కొద్దికాలం ఇతరుల చేతుల్లో ఉండిపోతుంది. సాంస్కృతిక, సాహిత్య కళారంగాల పట్ల శ్రద్ధ పెరుగుతుంది. ఆర్థిక పురోగతి సాధించడానికి నూతన వ్యూహాలను వెతుకుతారు. మీడియా వల్ల మేలు జరుగుతుంది. గోప్యంగా విలువైన ఆస్తులను కొనుగోలు చేయాల్సి వస్తుంది. భాగస్వాములతో విభేదాలు ఏర్పడతాయి. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఇబ్బందులు రావచ్చు. జాగ్రత్త వహించండి. సహోదర వర్గానికి అండగా నిలవాల్సిన పరిస్థితి వస్తుంది. ఆర్థిక స్థితిలో సమతుల్యత (బ్యాలెన్స్) ఏర్పడుతుంది. వివాదాలు లేని చోట ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని చెడగొట్టే వ్యక్తులు ప్రధాన సమస్య అవుతారు. మీకు ఏ మాత్రం సంబంధం లేని వివాదాలకు, మీరే కారణం అని ప్రచారం జరుగుతుంది. వ్యాపారంలో అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుంది. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా మిమ్మల్ని దెబ్బతీయాలని మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలు ప్రారంభంలోనే విఫలం అవుతాయి. కీలకమైన సమయంలో ఉన్నతాధికారుల అండదండలు లభిస్తాయి. జీవితభాగస్వామి ఆత్మీయులతో విభేదాలు కొద్దికాలం చికాకు కలిగిస్తాయి. పెద్దల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఏకాగ్రత కుదరదు. సంతానానికి సంబంధించిన విషయాల్లో విశేషమైన శ్రద్ధ వహిస్తారు. ధనాన్ని అధికంగా ఖర్చు చేస్తారు. మార్పు రాని మనుషుల గురించి ఆలోచించవద్దు. శ్రమించవద్దు. వారిని అభిమానించవద్దు వదిలివేయండి. చెప్పుకోదగిన కారణాలు లేకపోయినా, ఓ సందర్భంలో

వైరాగ్యం ఆవరిస్తుంది. వైరాగ్యంలో, నైరాశ్యంలో ఓ విధమైన అనుభూతిని పొందుతారు. ప్రతి విషయం మీకు పట్టనట్టుగా వ్యవహరిస్తారు. మీ ప్రవర్తన, ఆలోచన ఇతరులకు అర్థం కాదు. మీ మనస్సుకు తగిలిన గాయాన్ని ఇతరులతో పంచుకోవడానికి ఇష్టపడరు. మీ వైరివర్గం నీచమైన ప్రవర్తన మీకెంతో ఆగ్రహం తెప్పిస్తుంది. సందర్భం వచ్చినప్పుడు ప్రతీకారం తీర్చుకుంటారు. మోకాళ్లు, పాదాలకు సంబంధించిన నొప్పులు, ఇ.ఎన్.టి. సమస్యల వల్ల ఇబ్బందిపడే అవకాశం ఉంది. గురు, షష్టమ స్థానంలో ఉన్న కారణంచేత విశేషంగా ధనాన్ని ఖర్చు పెట్టాల్సి వస్తుంది. అయితే ఖర్చుపెట్టే ధనం అభివృద్ధి కోసమే అవుతుంది. శత్రువర్గం బలహీన పడుతుంది. ప్రజాకర్షణ ఏర్పడుతుంది. రాజకీయపరమైన పదవులు లభించే అవకాశం ఉంది. నిర్మాణపరమైన కార్యక్రమాలు, కాంట్రాక్టు వ్యవహారాలు మానసిక అసౌకర్యానికి కారణం అవుతుంది. అవి సక్రమంగా సాగవు. సాంస్కృతిక కళా క్రీడా రంగాల్లో క్షుద్ర రాజకీయాలను అధిగమించి మీ ప్రతిష్టను నిలుపుకోగలుగుతారు. వృత్తి, ఉద్యోగాల పరంగా సంవత్సర ప్రథమార్థంలో పురోగతి సాధారణంగా ఉంటుంది. ద్వితీయార్థంలో మంచి అభివృద్ధి కనబడుతుంది. కొన్ని అవకాశాలు చేయి దాకా వచ్చి జారిపోయినా సమాజంలో మీ ప్రతిష్ఠ పోతుందన్న భయం పోతుంది. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. స్త్రీల వల్ల, అధికారంలో ఉన్న స్త్రీల వల్ల మేలు కలుగుతుంది. ఆత్మీయ వర్గం చేసే పనులు మనస్తాపం కలిగిస్తాయి. చాలా విషయాల్లో దైవానుగ్రహం ముఖ్యం అని ఋజువు అవుతుంది. దొంగ స్వామీజీల వల్ల కుతంత్ర భావాలు కలిగిన భాగస్వాముల వల్ల మోసపోతారు. ఎవరిని నమ్మాలో ! ఎవరితో నూతన కార్యక్రమాలు ప్రారంభించాలో నిర్ణయించుకోవటం కష్టతరం అవుతుంది. నమ్మకం నల్లపూస అవుతుంది. కొంత అయోమయం, అస్పష్టత అనుమానాలకు దారితీస్తుంది. స్వల్పకాల పరిచితులే అపరిమిత సహాయం చేస్తారు. మీ అవసరాలకు సంబంధించి ఋణ సహాయం లభిస్తుంది. బాల్యమిత్రులు, చిరకాల పరిచితుల నిర్ణయాలు, సలహాలను అమలుచేసేముందు నిపుణుల సలహాలను తప్పకుండా తీసుకోండి. డాక్యుమెంట్లు, లిఖిత పూర్వక వ్యవహారాల యందు జాగ్రత్త వహించండి. కొనుగోలులో మోసపోయే అవకాశాలున్నాయి జాగ్రత్త వహించండి. మీ పలుకుబడితో, మీ పేరును ఉపయోగించి మీ పరపతిని ఉపయోగించి తప్పులు చేస్తున్న వారిని వీలైనంత త్వరగా వదిలించుకోండి. అసమర్థులకు, అధికార దుర్వినియోగం చేసే వారికి మీ నుండి తగిన దండన లేకపోవడంతో పరోక్షంగా మీరు వారిని సమర్థించారన్న వాదనలు వస్తాయి. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ పెళ్లిళ్లు, కులాంతర వివాహాలు మొదలగు విషయాల్లో మీ అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా తెలియజేస్తారు. మీరు ఎవరిపైన ఆశలు పెంచుకున్నారో వాళ్లే మీకు కష్టాలు తెచ్చిపెడతారు. మీ మాటలు వినకుండా పొరపాటు నిర్ణయాలు చేస్తారు. మొండితనంగా వ్యవహరిస్తారు. కాలం కఠినమైనదని గ్రహిస్తారు. నూతన భాగస్వాముల కూటమిని ఏర్పరుస్తారు. వినూత్నమైన వ్యాపారం ప్రారంభిస్తారు. అనుకూలమైన ఫలితాల్ని సాధిస్తారు. గ్రీన్‌కార్డు కోసం ప్రయత్నిస్తున్న వారికి గ్రీన్‌కార్డు లభిస్తుంది. మారుతున్నటువంటి సామాజిక సమీకరణలు మీకు అనుకూలిస్తాయి. ఇరువర్గాల మధ్య పోరు మధ్యేమార్గంగా మీకు అనుకూలిస్తుంది. న్యాయపరమైన చిక్కులను ఎదుర్కోవాల్సి వస్తుంది. తక్కువ స్థాయి వ్యక్తులను, వ్యసనాలు కలిగిన స్నేహితులను నెత్తిన పెట్టుకున్నందుకు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది. సెల్ఫ్‌డ్రైవింగ్, స్విమ్మింగ్‌లో తగిన జాగ్రత్తలు తీసుకోండి. మధ్యవర్తిత్వం చేయకండి. గతంలో మీరు డాక్యుమెంట్లపై చేసిన సంతకాలు వివాదాస్పదం అవుతాయి. ఆధ్యాత్మిక సేవా

కార్యక్రమాలకు ధనాన్ని వెచ్చిస్తారు. మానసికమైన ప్రశాంతత ఏర్పడుతుంది. మీరు పట్టించుకున్నా, పట్టించుకోకపోయినా కుటుంబ పురోగతి బాగుంటుంది. అమ్మే ఉద్దేశంతో కొనుగోలు చేసిన భూమి ఓ పట్టాన అమ్ముడుపోదు. దానికి సరిపడ ధర రాదు. ఇందువల్ల సమయానికి డబ్బులు అందక ఇబ్బంది పడతారు.

సాహసోపేతమైన నిర్ణయాలు, సాహసకృత్యాలు అన్ని వేళలా సక్రమమైన ఫలితాల్ని ఇవ్వవు. ఈ విషయం గ్రహించి, సందర్భాన్ని బట్టి నిర్ణయాలు తీసుకోండి. వృత్తి, ఉద్యోగాల్లో సామర్థ్యం, నైపుణ్యం మరింత మెరుగవుతుంది. మీ స్థానాన్ని పదిలం చేసుకోగలుగుతారు. నూతనమైన విద్యాకోర్సులు అభ్యసించాలన్న కోరిక బలపడుతుంది. క్రీడాసంఘాలు, యూనియన్లు, సామాజిక సేవాకేంద్రాలు, క్లబ్బులు మొదలైన వాటిలో మీ ప్రాధాన్యత పెరుగుతుంది. కొంతమందికి సేవ చేయడానికి, ఆదుకోవడానికి అవసరమైన పదవి లభిస్తుంది. విద్యార్థినీ విద్యార్థులకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉంది. ప్రతి రోజూ సరస్వతీ తిలకం ధరించాలి. పోటీ పరీక్షల్లో అనుకూలమైన ఫలితాలు సాధించగలుగుతారు. మొండికి పడిన శుభకార్యాలను శక్తివంచన లేకుండా కృషి చేసి అనుకూలమైన ఫలితాలను సాధిస్తారు. పుస్తక పఠనం పట్ల, పురాతన గ్రంథ పఠనం పట్ల ఆసక్తి కలుగుతుంది. ఆర్థికపరమైన ఒడిదుడుకులు ఏర్పడినా ధనం ఏదో రూపంలో సర్దుబాటు అవుతుంది. ఊరేగింపులు, ఉద్యమాలు, బహిరంగ సభలు మొదలైనవి జీవితంలో చోటుచేసుకుంటాయి. మీ శక్తి సామర్థ్యాలకు, నిపుణతకు అవార్డులు లభిస్తాయి. అనవసరమైన భయభ్రాంతులకు లోనవుతారు. అతీంద్రియ శక్తుల గురించి కొంతకాలం ఆలోచిస్తారు. పుకార్లను, దుష్ప్రచారాలను ఎదుర్కొన వలసి వస్తుంది. సంవత్సర ద్వితీయార్థంలో విలువైన ఒక భూమి గానీ, లేక మీ అభిరుచికి తగిన ఓ గృహాన్ని గానీ, ఏర్పరచుకోగలుగుతారు. కాలం కఠినమైంది. ధర్మం నిష్టూరమైనది. న్యాయం సమదృష్టి కలిగినటువంటిది. కాలగమనంలో భాగంగా ఈ మూడింటినీ మీరు ఎదుర్కొనవలసి వస్తుంది. నీతీ నిజాయితీలతో విధినిర్వహణ చేస్తున్న మీకు కొంతమంది అధికారుల వల్ల ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులు వస్తాయి. మీ ఉద్దేశంలో అవినీతితో సమాజం మైల పడ్డప్పటికీ నిజాయితీగా పని చేస్తున్నటువంటి మీలాంటి వాళ్లకు ప్రశంసలు వస్తాయని భావిస్తారు. అయితే ప్రశంసలు రాకపోగా, అవినీతిపరుల నుండి అడ్డంకులు వస్తాయి. యదార్థమైన ఈ సత్యాన్ని గ్రహించడానికి ఎంతగానో బాధ పడతారు. వాస్తవాలు మింగుడు పడవు. కొన్ని సమస్యలు దైవానికే వదిలేయడం ఉత్తమం అని భావిస్తారు. ఏది జరిగినా ఫర్వాలేదు అని మొండి ధైర్యంతో ప్రవర్తిస్తారు. సమాజంలో మచ్చలేని మనిషిగా నిలబడతారు. అరిష్ట ఉద్వాసనకు నల్లవత్తులతో దీపారాధన చేయండి. ఎంత ధనం వచ్చినా అందుకు తగ్గ ఖర్చులు ఉంటాయి. విసుగు, విశ్రాంతి లేకుండా శ్రమిస్తారు. ఓ సామాజిక వర్గం యొక్క అండదండలు లభించడం వల్ల కొన్ని కార్యక్రమాలు విజయవంతంగా నెరవేరుతాయి. యోగాభ్యాసాల పట్ల, ప్రకృతి వైద్యం పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్సాహంగా కార్యక్రమాలు చేయగలుగుతారు. రాజకీయ నాయకులు మీకు ఇచ్చిన వాగ్దానాలు తప్పుతారు. సమాజంలో ఉన్నత స్థానంలో ఉండి పదిమందికి నిష్పక్షపాతంగా సలహాలు, తీర్పులు ఇస్తున్నటువంటి వారు, గౌరవ స్థానాల్లో ఉన్నవారు మీ విషయంలో అన్యాయమైన మధ్యవర్తిత్వం వహిస్తారు. మీ ప్రయోజనాలకు గండి కొడతారు. ఇది మీకెంతో ఆశ్చర్యానికి గురిచేస్తుంది. దీని వెనుక ఉన్న మర్మాన్ని గ్రహించలేకపోతారు. కుటుంబంలో ఐకమత్యం ఉత్సాహాన్ని కలిగించినా అన్ని విషయాల్లో జీవితభాగస్వామి తోడ్పాటు లభించదు. మీ శక్తి సామర్థ్యాలు నిరూపించుకోవడానికి

సరైన సమయం లభిస్తుంది. మీతో నిద్రానమైన, నిర్లిప్తంగా ఉన్న సామర్థ్యం ఒక్కసారి ఉప్పొంగిన ఉప్పెనలా బయటికి వస్తుంది. తరతమ భేదం లేకుండా దొరికిన అవకాశాన్ని చేకూర్చుకొని శత్రుశేషం లేకుండా చేయగలుగుతారు. మీ అభివృద్ధి బాటలో అడ్డుపడుతున్న ముళ్లను తుడిచి వేస్తారు. ఆర్థికపరమైన ప్రయోజనాలను పొందగలుగుతారు. కాంట్రాక్టులు, సబ్–కాంట్రాక్టులు, ప్రభుత్వ లీజులు అనుకూలిస్తాయి. కీలక స్థానాల్లో ఉన్న ముఖ్య అధికారులు మీకు అత్యంత సన్నిహితులు అవుతారు. ఇది మీకు ఎంతగానో ఉపకరించే అంశంగా మీరు సాధించినా పురోగతి మాత్రం రహస్యంగా ఉంచుతారు. సహోదర, సహోదరీ వర్గానికి రహస్యంగా మీరు చేసిన ఆర్థిక సహాయం కొందరి తప్పుల వల్ల బయటపడుతుంది. ఈ కారణం వల్ల గృహంలో అశాంతి ఏర్పడుతుంది. చేతగాని వాళ్లకు, ఎందుకూ పనికిరాని వాళ్లకు, సోమరిపోతులకు మీరు వివరణ ఇచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వసుదేవుడంతటి వాడు గాడిద కాళ్లు పట్టుకోవాల్సి వచ్చిందన్న విషయం గుర్తుకు తెచ్చుకొని ఊరట చెందండి. పరిశ్రమ స్థాపించాలనే మీ నిర్ణయం కార్యరూపం దాల్చుతుంది. ప్రభుత్వపరంగా వలసిన అన్నిరకాల అనుమతులు శరవేగంగా చేతికి అందుతాయి. సేవకా జనం వల్ల, కార్మికుల వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. దేవుడు వరం ఇచ్చినా పూజారి అడ్డుకున్నట్లు కొన్ని సంఘటనలు నిరూపిస్తాయి. స్త్రీల సహాయ సహకారాలు లభిస్తాయి. వివాహశుభకార్యాది విషయాల్లో మీకు కొన్ని అభ్యంతరాలు ఉన్నప్పటికీ సర్దుకుపోతారు. మౌనం వహిస్తారు. కంటిచూపు మందగించే అవకాశం ఉంది. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు వహించండి. ఏది ఎలా ఉన్నప్పటికీ మీ జీవన విధానానికి ఆరోగ్య సమస్యలు అడ్డుపడవు. స్నేహితులతో కలిసి చేసే చిన్నచిన్న వ్యాపారాలు చక్కగా కలిసి వస్తాయి. స్నేహ సంబంధాల వల్ల మానసిక ఉల్లాసం ఏర్పడుతుంది. విందు, వినోదాలు అధికం అవుతాయి. మద్యపాన ప్రియులకు మద్యం వినియోగం అధికమవుతుంది. వాహన సౌఖ్యం ఏర్పడుతుంది. ఆడంబరాల కోసం ధనాన్ని ఎక్కువగా ఖర్చు చేస్తారు. అనాథాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు, ఆధ్యాత్మిక కేంద్రాలకు యథాశక్తి విరాళాలు ఇస్తారు. గతించిన వ్యక్తుల జ్ఞాపకార్థం కొన్ని మంచి పనులు చేస్తారు. విలాసవంతమైన వస్తువుల మీద, వస్త్రాల మీద మక్కువ పెరుగుతుంది. అష్టమూలికా గుగ్గిలంతో ఇంట్లో ఉదయం, సాయంత్రం ధూపం వేయండి. మధ్యవర్తి సంతకాలు పెట్టవద్దు. స్పెక్యులేషన్‌కి దూరంగా ఉండండి. బంధువుల్లో ఏర్పడిన విభేదాలను పరిష్కరించడానికి విధిలేని పరిస్థితులలో మీరు మధ్యవర్తిత్వం వహించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో ఒక శుభకార్యానికి మీరు పెద్ద మనిషిగా వ్యవహరించాల్సి వస్తుంది. ఇందువల్ల ప్రయోజనం లేకపోగా, మీపైన అనవసరపు నిందలు పడతాయి. వివాదాస్పదమైన ఆస్తి కలిసి వస్తుంది. కొన్ని పైరవీలు లాభిస్తాయి. నిజాయితీ, నిబద్ధత లేని వ్యక్తులతో ఇష్టం లేకపోయినా కలిసి పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వర్గసమీకరణ చేయటంలో ముందుంటారు. ఉద్యోగపరంగా మీకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా ఓ వ్యక్తిని బదిలీ చేయిస్తారు. స్త్రీ సంతానం పట్ల విశేషమైన శ్రద్ధ కనబరుస్తారు. వాళ్ళ ఉన్నతి కోసం పాటుపడుతున్నాను అనే భావనతో మీరు పడ్డ శ్రమను కూడా మర్చిపోతారు. సువర్ణాభరణాలు, విలువైన ఆస్తులు కొనుగోలు చేసేటప్పుడు మోసానికి గురి కాకుండా జాగ్రత్త వహించండి. దొంగ స్వామీజీల వల్ల నష్టపోతారు. ఆధ్యాత్మిక రంగంలో తీయని మాటలు చెప్పి మోసం చేసేవాళ్లు ఎదురవుతారు జాగ్రత్త వహించండి. అనువంశికంగా రావాల్సిన వివాదాలు సమసిపోతాయి. అది మీ అనుభవంలోకి వస్తాయి. అడుగడుగునా నమ్మకద్రోహులు ఎదురవుతారు. వీళ్లు ఎక్కడ తారసపడతారో అని ఆలోచిస్తారు. వీళ్లు స్నేహితులలోనూ,

ఆత్మీయులలోనూ, బంధువులలోనూ ఉంటారు. దీని గురించి రెండవ ఆలోచన వద్దు జాగ్రత్త వహించండి. మీ సంతానానికి విద్యాసంబంధమైన అవకాశాలు, ఉద్యోగ సంబంధమైన అవకాశాలు దూరదేశంలో లభిస్తాయి. అందరికీ మేలు చేద్దామనే ఆలోచనలో ఉంటారు. చాలా మంది మీ సేవలను ఉపయోగించుకుంటారు. ఇతరులకి సహాయం చేయటం తప్పు కాదు కానీ, అందుకు సంబంధించిన ఫలితాలు మీ శత్రువర్గానికి చేరకుండా జాగ్రత్త వహించండి. జూదాలు, పందాలు వంటి పోటీలకు దూరంగా ఉండండి. ఎవరు ఎంత రెచ్చగొట్టినా మీరు సంయమనం పాటించండి. సంవత్సర ప్రారంభంలో ప్రారంభించిన వ్యాపారం బాగా విస్తరిస్తుంది. రొటేషన్లు, లాభాలు బాగుంటాయి. అధికారులకు శక్తికి మించిన లంచాలు ఇవ్వవలసిన పరిస్థితి మీకు ఇబ్బంది కలిగిస్తుంది. వ్యాపారంలో స్త్రీల భాగస్వామ్యం లాభిస్తుంది. మార్పులేని, మార్పు రాని వ్యక్తులను మార్చే ప్రయత్నాలు మానండి. ఇది వృథా శ్రమ. అవివాహితులైన వారికి ఈ సంవత్సరం వివాహ కాలం. ఆత్మీయ వర్గం మితిమీరిన అహంభావంతో తప్పుడు నిర్ణయాలు తీసుకొని నష్టపోతున్నా, అగ్ని ప్రవేశం చేసినా మీరు ప్రేక్షకపాత్ర వహించాల్సి వస్తుంది. బాల్యమిత్రులతో స్వల్ప కారణాల వల్ల అనివార్యమైన పోరాటం సూచిస్తుంది. కళా సాహిత్య సాంస్కృతిక రంగాల్లో మీ ఆత్మీయ వర్గం, మీ రక్త సంబంధీకులు ఘన విజయాలు సాధిస్తారు. మీరు ఎవరినీ నిరుత్సాహపరచరు. ప్రోత్సహిస్తారు. ఏ రంగం పట్ల వ్యతిరేకత ఉండదు. అందరూ వాళ్లవాళ్ల రంగాల్లో పురోగతి సాధించాలని మీరు కోరుకుంటారు. అయితే ఈతలు, సాహస క్రీడలు, అందుకు సంబంధించినటువంటి పోటీలు నిషిద్ధం. పిక్నిక్‌లకు దూరంగా ఉండండి. ఇందుకు సంబంధించి మీరు ఏ బాధ్యత తీసుకోవద్దు. మీరు కూడా వాటిల్లో పాల్గొనవద్దు. మీ ఆధ్వర్యంలో ఇలాంటివి జరగకుండా జాగ్రత్త వహించండి. రాక్షస మనస్తత్వం కలిగి జాలి, దయలేని కర్కశమైన వ్యక్తులతో విరోధం ఏర్పడుతుంది. పెను ముప్పులాగా వచ్చిన ప్రమాదం ఓ వ్యక్తి మధ్యవర్తిత్వం వల్ల తొలగిపోతుంది. దూరంగా ఉంచాల్సిన వ్యక్తులను ఆదరించి, వాళ్ళతో విరోధం ఏర్పడి, పోరాటం చేసి విసిగిపోతారు. తరతమ భేదం లేకుండా ప్రయోజనం లేని వ్యక్తులను వదిలించుకుంటారు. కుటుంబ చరిత్ర గొప్పదైనంత మాత్రాన ఆ కుటుంబంలోని వాళ్ళందరూ గొప్పవారు కాకపోవచ్చు అనే కఠినమైన సత్యాన్ని మీరు గ్రహిస్తారు. సాక్షీభూతమైన ఈ సత్యాన్ని కాలం కాదనలేదు. మీ అసందర్భ సంభాషణల వల్ల మంచివాళ్లు, ఆత్మీయులు, దూరం అవుతారు. "కాలు జారినా తీసుకోవచ్చుగానీ, మాట జారితే తీసుకోలేం" అన్న సామెతలో ఉన్న సత్యాన్ని గ్రహిస్తారు. పునర్వివాహ సంబంధమైన విషయాలు సఫలీకృతం అవుతాయి. సంవత్సర ద్వితీయార్థంలో మిమ్మల్ని వదిలి పెట్టి వెళ్ళిన ఆత్మీయ వర్గం తిరిగి దరి చేరుతారు. కొన్ని రాజకీయ పైరవీలకు మధ్యవర్తిత్వం వహించి మాట పడతారు. మీ సొంత పలుకుబడితో ఆ కార్యక్రమాల్ని పూర్తి చేసి మీ మీద పడిన నిందని తొలగించుకుంటారు. ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు ఏర్పాటు చేసి వాటిని విజయవంతంగా పూర్తి చేసి మంచి పేరు సంపాదించగలుగుతారు. విదేశాల్లో ఉన్న మీ ఆత్మీయులు, బంధువులు, రక్తసంబంధీకులు స్వదేశానికి రావాలన్న నిర్ణయం తీసుకుంటారు. విద్యాసంబంధమైన లోన్లు, వ్యాపార సంబంధమైన లోన్లు లభిస్తాయి. చెక్కులు తీసుకునేటప్పుడు జాగ్రత్త వహించండి. ఏనాడో చేసిన మంచి పనికి ఇప్పుడు విచారించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పరమేశ్వరుడి సంకల్పాన్ని అనుసరించి సకల చరాచర సృష్టి ఏర్పడుతుంది. పరమేశ్వరుడి సృష్టిలో భాగమైన మానవుడు పరమేశ్వర సంకల్పానికి ఏ మాత్రం అతీతుడు కాదు. ఈశ్వరేచ్ఛని సంతోషంగా ఆమోదించాల్సిందే. షష్ఠమ, సప్తమ స్థానాల్లో సంచరించు

గురుగ్రహ ప్రభావం, చతుర్ధ, తృతీయ స్థానాల్లో సంచరించు కేతుగ్రహ ప్రభావం, దశమ, భాగ్య స్థానాల్లో సంచరించు రాహుగ్రహ ప్రభావం, దశమ, ఏకాదశాల్లో సంచరించు శని గ్రహ ప్రభావం, గురు,శుక్రమౌఢ్యములు, రవి,చంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఓ చోట భూమిని అమ్మి వేరే చోట భూమిని కొంటారు. ఇది మీకు లాభించే అంశంగా మారుతుంది. ఉద్యోగం నుండి రిటైర్ అయిన వారికి వేరే చోట మంచి ఉద్యోగం లభిస్తుంది. మార్కెటింగ్ రంగంలో ఉన్న వారికి అనుకూల ఫలితాలు వస్తాయి. మీలో ఉన్న క్రియేటివిటీ వల్ల ఎక్కువగా లబ్ధి పొందుతారు. మీకంటూ ఓ ప్రత్యేకమైన స్థానం లభిస్తుంది. భయపడేవారికి, భ్రాంతి చెందేవారికి మీ వంతు కర్తవ్యంగా ధైర్యం చెబుతారు. మీరు కోరుకున్న వ్యక్తులు, అభిమానించే వ్యక్తులు ఉన్నత స్థితిని సాధించగలుగుతారు. సంవత్సర ద్వితీయార్ధంలో తిరిగి బద్ధకస్తులు, సోమరిపోతులు మీకు ఆత్మీయులు అవుతారు. సభలు, సమావేశాలు, సన్మానాలు మొదలైన వాటికి దూరంగా ఉండాలనుకున్నా వాటిలో పాల్గొనక తప్పని పరిస్థితి ఎదురవుతుంది. తాత్కాలిక ఉద్యోగాలు చేస్తున్న వారికి ఉద్యోగం పర్మనెంటు అవుతుంది. ముద్రణ, ప్రచురణ, వ్యాపారాలు, తోలు ఉత్పత్తులతో చేయు వ్యాపారాలు, ఫ్యాన్సీ షాపులు సాధారణంగా ఉంటాయి. మిల్లు, పిండి మరలు, ధాన్యం వ్యాపారం, ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యాపారం, బ్యూటీ పార్లర్లు స్టేషనరీ వ్యాపారం బాగుంటాయి. ప్రభుత్వపరంగా రావాల్సిన అధికార అనుమతులు, కాంట్రాక్టులు, లీజులు రెన్యువల్స్ అనుకూలిస్తాయి. మొండి బాకీలు వసూలు చేయడానికి సంఘవ్యతిరేక శక్తుల సహాయాన్ని అర్థిస్తారు. వాయిదా పద్ధతులలో కొన్ని కొనుగోలు చేస్తారు. వ్యాపారాన్ని విస్తరించడం కోసం నూతన భాగస్వాముల్ని కలుపుకుంటారు. అధిక వడ్డీలను చెల్లించడం ఇష్టం లేక ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచిస్తారు. అగ్రిమెంట్లు చేసుకున్న స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్ రిజిస్ట్రేషన్‌కి నోచుకోవు. వృత్తి, ఉద్యోగాల పరంగా మంచి పరిణామాలు ఎదురవుతాయి. మానసిక సంతోషం కలుగుతుంది. శారీరక శ్రమ, మానసిక శ్రమ తప్పదు. ఒత్తిడికి లోనవుతారు. చాలా విషయాల్లో అదృష్టానికి దగ్గరగా జాతకం నడుస్తుంది. పైరవీల మీద దృష్టి సారిస్తారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న ఆలోచనలు బలపడతాయి. సినీ, కళా పరిశ్రమలో ఉన్న వారికి పరిస్థితులు అంత అనుకూలంగా లేవు. మొత్తం మీద ఈ సంవత్సరం సంతృప్తికరంగా ఉంటుంది. సంవత్సర ప్రథమార్థం కంటే ద్వితీయార్థం బాగుంది. నిత్యం అష్టమూలికాతైలంతో దీపారాధన చేయండి. సర్పదోష నివారణా చూర్ణంతో స్నానం చేయాలి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు సంప్రదించండి. 8466932223/4/5 – 9014126121**

**మకరరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము బాగుంది. వివాహం కానివారికి వివాహ ప్రాప్తి. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. విద్యా సాంస్కృతిక కళారంగాల్లో రాణిస్తారు. విదేశాల్లో ఉన్నత విద్యని అభ్యసించడానికి అవకాశాలు కలిసివస్తాయి. నరఘోష అధికంగా ఉంది. నల్ల వత్తులతో దీపారాధన చేయండి. ఏ విషయ వ్యవహారం అయినా సంపూర్తి అయిన తర్వాతనే ఇతరులకు చెప్పండి. విషయ వ్యవహారాలు మధ్యలో ఉన్నప్పుడు వాటి గురించి ఇతరులకు చెప్పవద్దు. మీరు కోరుకున్న వివాహం చేసుకోవడానికి చాలా ఆటంకాలు ఏర్పడతాయి. సొంత నిర్ణయాలు ఫలించవు. సంతానానికి సంబంధించి, ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో కొన్ని సమస్యలు ఎదురవుతాయి. మొండితనంగా వ్యవహరించి జీవితాన్ని వక్రమార్గంలోకి నెడుతున్న వాళ్ల మనస్తత్వాన్ని ఆలోచనా

విధానాన్ని మార్చలేరు. స్వయం సంపాదనతో స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం అవుతాయి. అనువంశికంగా రావాల్సిన ఆస్తిలో పెద్దలు వ్రాసిన డాక్యుమెంట్లలో కొన్ని లోపాలు బయటపడతాయి. ఈ లోపాల కారణంగా మీరు గానీ, మీ జీవితభాగస్వామి గానీ నష్టపోయే అవకాశం ఉంది. ఆత్మీయ వర్గంతో విడిపోయి ఉండటం కన్నా కలిసి ఉండటం మేలు అని గ్రహించండి. రాక్షస మనస్తత్వం కలిగిన వ్యక్తులతో కొంతకాలం సహజీవనం చేయాల్సి రావచ్చు. ఆధ్యాత్మిక కేంద్రాలను, మనోహరమైన ప్రదేశాలను సందర్శిస్తారు. పెద్దల ఆరోగ్యం గురించి అధికంగా ధనాన్ని వెచ్చిస్తారు. కుటుంబానికి బరువు కాకూడదని కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఆపద సమయంలో మిమ్మల్ని ఆదుకున్న వారి ఋణం తగిన విధంగా తీర్చుకుంటారు. విడిపోవాలనుకునే వ్యక్తులతో శాశ్వతంగా విడిపోతారు. చేయవలసిన మేలు, మంచిచేసి మీ నోటి దురుసుతనం వల్ల స్నేహితుల అభిమానాన్ని, రావలసిన ప్రయోజనాల్ని పోగొట్టుకుంటారు. ఓర్పు, సంయమనంతో వ్యవహరించండి. మేలు జరుగుతుంది. అందరూ ద్వేషించే ఓ వ్యక్తిని కాపాడటానికి మీ పలుకుబడిని ఉపయోగిస్తారు. ఉద్యోగ అవకాశాలకు, సాంకేతిక, సమస్యలు ఎదురవుతాయి. అనేక సందర్భాలలో ఇతరుల అభిప్రాయాలతో విభేదిస్తారు. విలువైన బహుమతులు గెలుచుకునే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు, అధికారదర్పం పెరుగుతాయి. మీ సృజనాత్మకమైన శక్తికి ప్రతిష్ఠాత్మకమైన అవార్డులు లభిస్తాయి. అపార్టుమెంటు కొనుగోలు చేయాలన్న మీ కోరిక నెరవేరుతుంది. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు లాభిస్తాయి. బ్యూటీపార్లర్‌ల నిర్వహణ, లాభాలు బాగుంటాయి. కుతంత్రాలు మనస్సులో పెట్టుకుని ఆత్మీయులుగా నటిస్తున్న వారి పట్ల జాగ్రత్త వహించండి. వాళ్ల అభిమానం మీ పదవి మీద, డబ్బు మీద తప్పితే మీ మీద కాదని గ్రహించండి. విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి ధనాన్ని వెచ్చిస్తారు. మీరు ఎదురు చూస్తున్న ఓ ప్రతిష్ఠాత్మకమైన ఉద్యోగం లభిస్తుంది. అపోహలు, ఊహలతో కొంతకాలం వృధాగా గడిచిపోతుంది. ముఖ్యమైన విషయాలను గోప్యంగా ఉంచకుండా బహిరంగంగా చేసినందుకు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది. కీలక స్థానాల్లో ఉన్న వ్యక్తులు మీ శ్రమను, సామర్థ్యాన్ని గుర్తిస్తారు. ఇందువలన దీర్ఘకాలిక ప్రయోజనాలు ఏర్పడతాయి. నిజంగా మిమ్మల్ని అభిమానించే వ్యక్తులను మీరు గుర్తించకపోవటం జరుగుతుంది. యాంకరింగ్ రంగంలో ఉన్నవారికి కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. చెప్పుడు మాటలు విని, పొరపాటు నిర్ణయాలు తీసుకొని కొన్ని విషయాల్లో నష్టపోతారు. లీజులు, లైసెన్స్‌లు, అగ్రిమెంట్స్ లాభిస్తాయి. ఈ-మెయిల్స్ సకాలంలో చూసుకోవటం వల్ల లబ్ధి పొందుతారు. కొన్ని బాంధవ్యాలు బరువుగా మారతాయి. సమాజంలో పరపతి కలిగిన వారితో స్నేహాలు బలపడతాయి. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్త వహించండి. ఆదాయ, వ్యయాలకు సంబంధించిన పుస్తకాలను భద్రపరచండి. సంతాన పురోగతి అన్ని విధాలుగా బాగుంటుంది. శుభకార్యాలు ముడిపడతాయి. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ దేవి పూజ చేయండి. లక్ష్మీతామర వత్తులతో, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్వదోష నివారణచూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**8466932223/4/5 - 9014126121**

---

**కొండకంటే నింద బరువైంది.**



# 2014-2015 లో కుంభరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 05 | వ్యయం - 05 | రాజ - 06 | అవ - 03 |

**ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం 1, 2, 3, 4 పాదములు, పూర్వాభాద్ర 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు "గు, గే, గో, సా, సీ, సు, సే, సో, దా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కుంభరాశికి చెందినవారు.**

## 2014-2015 సంవత్సర ఫలితములు

**కుంభరాశి -** కుంభరాశి వారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంది. వ్యాపారాభివృద్ధి మీరు ఊహించిన దానికన్నా బాగుంటుంది. సంతాన పురోగతి బాగుంటుంది. విద్యా సంబంధమైన విషయాలు, సాంకేతిక విద్యకు సంబంధించిన అంశాలు, గణిత విద్యకు సంబంధించిన అంశాలు బాగున్నాయి. కుటుంబ పురోగతి బాగుంటుంది. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించి మంచి ఉద్యోగం సంపాదిస్తారు. మంచి మెరిట్ మార్కులు సాధిస్తారు. విద్యాలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. సంవత్సర ప్రథమార్థం, ద్వితీయార్థం రెండూ బాగున్నాయి. స్వయం కృతాపరాధాలు చోటు చేసుకోనంతవరకు మీకు తిరుగులేదు. పాత బాకీలు తీర్చేస్తారు. తనఖాలు విడిపిస్తారు. సంతానం విదేశాలకు వెళ్ళి చదువుకోవడానికి అవకాశం లభిస్తుంది. అంతేకాక ఈ రాశి వారికి ఈ సంవత్సరం విదేశీయానాలు కలిసివస్తాయి. సమాజంలో గౌరవం, కీర్తిప్రతిష్టలు పెరుగుతాయి. గతంలో వచ్చిన అపోహలు, ఆరోపణలు తొలగిపోతాయి. పార్టుటైం ఉద్యోగాలు చేస్తున్న వారికి ఉద్యోగం పర్మినెంటు అవుతుంది. విదేశాల్లో నివసించే వారికి గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. విదేశాల్లో చేసే వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. దీర్ఘకాలికంగా మనోవేదనకు కారణమైన శుభకార్యాలు ఈ సంవత్సరం ముడిపడతాయి. వివాహాది శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. ధనాన్ని విశేషంగా ఖర్చు చేస్తారు. కొంతమంది వ్యక్తులతో కలిసి నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వ్యాపారంలో అభివృద్ధి ఉంటుంది. మీరు చేస్తున్న వ్యాపారానికి ఉన్నత స్థాయి వ్యక్తుల పరపతి తోడ్పడుతుంది. ఎందుకంటే వాళ్లు కూడా ఈ వ్యాపారంలో రహస్య భాగస్వాములే కనుక, వ్యాపార, ఆర్థిక విషయాలకు సంబంధించి స్నేహితులను, ఆత్మీయులను దూరంగా పెడతారు. అంత్య నిష్ఠూరం కన్నా, ఆది నిష్ఠూరమే మేలు అని భావిస్తారు. తీరిక సమయంలో కుటంబ సభ్యులతో కాలక్షేపం చేస్తారు. కుటుంబంతో అనుబంధం పెరుగుతుంది. గతంలో ఎదురైన చేదు అనుభవాలు తిరిగి పునరావృతం కాకూడదని వ్యాపార, ఆర్థిక విషయాలకు స్నేహితులను దూరంగా ఉంచుతారు. ఆరోగ్యం పట్ల కొంత శ్రద్ధ అవసరం. యోగ,మెడిటేషన్ వంటిని సత్‌ఫలితాలను ఇస్తాయి. పండ్ల తోటల పెంపకం, వ్యవసాయం వల్ల మానసిక ఆనందం, ఆర్థిక లాభాలు కలుగుతాయి.

---

**స్త్రీలను గౌరవించు వారి ఇంట సంపదలు వృద్ధి చెందుతాయి.**

స్త్రీలతో వచ్చిన విభేదాలు కొంతకాలం ఇబ్బంది పెడతాయి. మారుతున్న సామాజిక సమీకరణలు, ప్రాంతీయ విభేదాలు మీపై ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ప్రభావం చూపిస్తాయి. గతించి పోయిన రక్త సంబంధీకుల జ్ఞాపకాలు మనసును బాధిస్తాయి. ఎవరూ చూడకుండా బాధపడతారు. మీ మనస్సులోని ఆంతర్యం, వైరాగ్యం, నిర్వేదం, ఇతరులతో పోల్చుకోవడానికి ఇష్టపడరు. పైకి నిండుకుండలా కనిపిస్తారు. గంభీరంగా ప్రవర్తిస్తారు. వృత్తి, ఉద్యోగాలపరంగా అదనపు బాధ్యతలు, అధికారాలు అప్పగించబడతాయి. మీ బాధ్యతల్ని సక్రమంగా నెరవేర్చుతారు. వృత్తి, ఉద్యోగాలపరంగా న్యాయం జరగవలసిన వారికి మీ ద్వారా న్యాయం జరుగుతుంది. మీ అధికారాన్ని ధర్మబద్ధంగా ఉపయోగిస్తారు. ఈ సందర్భంగా ఒక శత్రువర్గం మిమ్మల్ని ఆటంకపరచాలని ప్రయత్నిస్తుంది. రకరకాల బెదిరింపులు కూడా ఎదురవుతాయి. మీరు అంతరాత్మసాక్షి చెప్పినట్లు నిర్భయంగా నడచుకుంటారు. మీరు ఓ పట్టాన లొంగే మనిషి కాదు అని అందరికీ అర్థం అవుతుంది. శత్రువర్గం మీ బవహీనతలను వెదికే ప్రయత్నం చేసి విఫలం అవుతుంది. మీరు ఇచ్చిన ఉత్తర్వుల ద్వారా అందరికీ అర్థం అవుతుంది. మీ శత్రువర్గం బలహీనమవుతుంది. సమయం, సందర్భం అధికారం చేతిలో ఉన్నప్పుడు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఉద్యోగ ధర్మాన్ని నెరవేర్చడమే భగవంతుడు మెచ్చే పని అని మీరు భావిస్తారు. తరతమ భేదం లేకుండా అందరినీ ఆదుకుంటారు. పదిమందికీ సాయం చేయగలిగిన శక్తిసామర్థ్యాలు, ధనబలం భగవంతుడు మీకు ఇస్తాడు. ధర్మమార్గంలో నడుస్తున్న మీకు అన్యాయమైన తీర్పులు ఎదురవుతాయి. (కోర్టు పరంగా కాదు) మీ విషయంలో పక్షపాత వైఖరి చూపించిన వారిపై మీరు కోపం పెంచుకోరు. అది కూడా దైవేచ్ఛగానే భావించి మిన్నకుంటారు. జ్యేష్ఠ సంతాన పురోగతి మానసిక సంతోషానికి కారణం అవుతుంది. మంచి ఉద్యోగం లభిస్తుంది. ఆర్థికంగా మీకు అండగా ఉంటారు. పునర్వివాహ సంబంధ విషయాల్లో జోక్యం చేసుకొని వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. పెద్దలు, వృద్ధులు, తల్లిదండ్రులు, వాళ్ళ మనస్సు నొప్పించకుండా, వాళ్ళకు నచ్చినట్లుగా నడచుకుంటారు. జీవితభాగస్వామితో విభేదాలు చికాకు కలిగిస్తాయి. మొండికి పడ్డ పిల్లల ప్రవర్తనలో మార్పులు తీసుకువస్తారు. బంధువుల్లో బంధుత్వం కలుపుకోవడానికి ఇష్టపడరు. వ్యసనపరులైన చిన్ననాటి స్నేహితుల్ని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రాజకీయపరమైన వ్యూహాలు లాభిస్తాయి. రాజకీయ పదవి లభిస్తుంది. ఉద్యోగస్తులు ప్రాధాన్యత కలిగిన సీటుకి బదిలీ అవుతారు. కోర్టు సంబంధమైన వ్యవహారాలు అనుకూలిస్తాయి. వృత్తి, ఉద్యోగాలపరంగా అన్యాయం జరగకుండా కోర్టు తీర్పులు అడ్డుపడతాయి. రావలసిన అద్దె బకాయిలు ఎక్కువ అవుతాయి. ఖాళీ చేయరు, అద్దె ఇవ్వరు. ఇది కొంతకాలం బాధిస్తుంది. సంతానం కొన్ని విషయాల్లో స్వతంత్ర నిర్ణయం చేస్తారు. వక్రమార్గంలోకి వెళ్తారు. మంచి మాటలు చెప్పి వేరే చోట ఉంచి వాళ్లని ఓ దారికి తీసుకువస్తారు. విందులు, వినోదాలు ఎక్కువవుతాయి. వాటికి దూరంగా ఉండాలని మీరు చేసే ప్రయత్నాలు అంతగా ఫలించవు. ఫైనాన్స్ వ్యాపారానికి, షేర్లకి దూరంగా ఉండండి. మధ్యవర్తిత్వాల వల్ల నష్టపోతారు. జాగ్రత్తగా ఉండండి. మీ కీర్తి ప్రతిష్టలను, పలుకుబడిని, ధనాన్ని మీ ఆత్మీయవర్గం దుర్వినియోగం చేస్తారు. అసమర్థులైన స్నేహితులకు, శక్తిసామర్థ్యాలు లేని ఆత్మీయులకు ముఖ్యమైన పనులు అప్పగించవద్దు. వాళ్ల మీద ప్రేమ కొద్ది మీరు ధన సహాయం చేయండి. ఎవ్వరికీ నష్టం ఉండదు. అసమర్థుల్ని నెత్తిన ఎక్కించుకుంటే చేదు అనుభవాలు సంప్రాప్తిస్తాయి. జాగ్రత్త వహించండి. ఆకస్మికంగా

సుదూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. వ్యాపారంలో నూతన ఒప్పందాలు చేసుకుంటారు. వ్యాపార పరంగా నూతన బ్రాంచీలను ఏర్పాటు చేస్తారు. కొత్త భాగస్వాములను కలుపుకుంటారు. నిర్మాణ సంబంధమైన పనుల్లో రాజీపడరు. క్వాలిటీ కోసం ప్రయత్నిస్తారు. చాలా మంది చాదస్తం అని అవహేళన చేసినా మీ పద్ధతి మార్చుకోరు. అదే మీకు మంచి కీర్తి ప్రతిష్ఠలను తెచ్చిపెడుతుంది. సమాజంలో నిజాయితీపరుడిగా నిలబెడుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆధ్యాత్మిక గ్రంథాల కోసం, సీరియల్స్ కోసం ధనాన్ని విశేషంగా ఖర్చు చేస్తారు. మీకు నచ్చిన ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రింటింగ్ చేయిస్తారు. దొంగ స్వామీజీల వల్ల నష్టపోతారు. నష్టపోయిన విషయాన్ని చెప్పుకుంటే సిగ్గు పోతుందని మిన్నకుంటారు. కంటిచూపు మందగింపు ఎక్కువయ్యే అవకాశం ఉంది. ముందు జాగ్రత్తలు వహించండి. ఒంటరిగా మద్యపానం చేసే విధానానికి స్వస్తి చెప్పండి. (దీని అర్థం జంటగా తాగమని కాదు). స్త్రీ సంతానం పట్ల విశేషమైన ప్రేమతో విలువైన బహుమతుల్ని కొనిస్తారు. స్థిరాస్తుల్లో వాటా ఇవ్వాలని నిర్ణయించుకుంటారు. మీ ద్వారా సహాయం పొంది ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు, అధికారులు, రాజకీయ నాయకులు, సమయం వచ్చినప్పుడు మీకు అండగా నిలుస్తారు. సంతానం పురోగతి విషయంలో గొప్పగా సహాయం చేస్తారు. మీ వ్యాపారంలో ఓ స్త్రీ భాగస్వామ్యం కలిసివస్తుంది. మిమ్మల్ని పొగిడేవాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండండి. వాళ్ల పొగడ్తల వెనుక ఉన్న ఆంతర్యం గ్రహించండి. మంచిగా ఉంటూ కీలక సమయంలో నమ్మకద్రోహం చేస్తారు. మంచిగా ఉన్నట్లు నటించినా మీ అభివృద్ధి పట్ల వాళ్లకు ఎనలేని ద్వేషం ఉంటుంది. యూనియన్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ముఖ్యమైన సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహిస్తారు. సభలను నిర్వహించడంలో మీకంటూ ఒక ప్రత్యేకత ఉంటుంది. అది అందరిలో ప్రశంసింపబడుతుంది. వంశ పారంపర్య ఆస్తులు కలిసివస్తాయి. అందులో అధికారం లేని వారికి కూడా కొంత వాటా పంచి ఇస్తారు. మీ ఔదార్యం, మీ దానధర్మాలే మిమ్మల్ని ప్రతి విషయంలోనూ ఆదుకుంటాయి. కొంతమంది ఉన్నత స్థాయి వ్యక్తులతో బాహాబాహి పోరాటం తప్పదు. మీ స్థాయికి మించిన పనులను చేపడతారు. మీ పెట్టుబడి కేవలం ధైర్యం, మొండితనం. సంవత్సర ప్రథమార్థంలో కుటుంబ సంబంధ విషయాలు కొంత అసంతృప్తికి దారితీస్తాయి. గతంలో ఇతరులకు చేసిన సహాయానికిగానూ ఇప్పుడు బాధపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కుటుంబంలో మరొకరి సంపాదన ఉండటం ఊరట కలిగిస్తుంది. కోర్టు కేసుల్లో ఇరుక్కునే అవకాశం ఉంది. ప్రతి విషయంలోనూ జాగ్రత్త వహించండి. వివాదాస్పదమైన అంశాలు ఎక్కువగా చోటు చేసుకుంటాయి. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వల్ల ఇబ్బందులు రావచ్చు. వ్యాపార సంబంధమైన విషయాల్లో భాగస్వాములు మీపై నిష్కారణమైన నిందలు మోపే అవకాశం ఉంది. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. ఫర్నిచర్, గృహ సంబంధమైన పరికరాలు, హోమియోపతి, ఆయుర్వేద వైద్యం, హోటళ్లు, బేకరీలు నడిపే వారికి అనుకూలంగా ఉంది. రాజకీయ నాయకుల సాన్నిహిత్యం లాభిస్తుంది. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీ విద్యార్థులకు కాలం అనుకూలంగా ఉంది. మెరిట్ మార్కులు సాధిస్తారు. కొన్ని సందర్భాల్లో ఇతరులతో పోల్చుకొని వాళ్లకన్నా తక్కువ స్థాయిలో ఉన్నామని బాధపడతారు. ఆత్మన్యూనతా భావం ఏర్పరచుకుంటారు. కుటుంబ సభ్యులతో కలిసి సుందర ప్రదేశాలను సందర్శిస్తారు. తీర్థయాత్రలు చేస్తారు. యూనియన్లు, క్లబ్బులు, ప్రతిష్టాత్మకమైన సేవాసంస్థల్లో మీకు మంచి గౌరవం, స్థానం లభిస్తుంది. ప్రజా సంబంధాలు మెరుగుపరచు

కోవడానికి మంచి అవకాశం లభిస్తుంది. ఏనాడో చేసిన పొరపాటు పనికి ఇప్పుడు మూల్యం చెల్లించాల్సి వస్తుంది. సమస్యలను వదిలిపెట్టి పారిపోవడానికి వీలు లేదు. సైంధవుడిలా అడ్డుపడి పోరాడటం మినహా మరో దారి లేదు. భీష్ముడి వలె అస్త్ర సన్యాసం చేయడానికి పరిస్థితులు అనుకూలించవు. మీ కుటుంబ విషయాల్లో, బంధువుల విషయాల్లో ఇతరుల మితిమీరిన జోక్యం ప్రతికూల ఫలితాలకు దారితీస్తుంది.

" స్వార్థం అనెడి రెండు అక్షరముల విషపు మాట" పవిత్రమైన స్నేహాన్ని విధ్వంసం చేస్తుంది. స్నేహానికి కొత్త భాష్యాలు, వక్రభాష్యాలు చెబుతుంది. స్నేహమంటే వ్యాపారం, స్వార్థం అని తేల్చిచెబుతుంది. ఈ రకమైన అనుభవాలు మీ మనస్సును బాధిస్తాయి. స్నేహం అంటేనే భయం కలుగుతుంది. చాలామంది స్నేహితులకు దూరంగా ఉంటారు. ఆగిపోయిన నిర్మాణ కార్యక్రమాలను పునః ప్రారంభిస్తారు. చిన్న విషయాలకు కూడా ఎక్కువగా స్పందిస్తారు. కొత్తవారితో కలుపుగోలుతనం కలిగి ఉంటారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసరమైన విషయాల్లో తల దూర్చరు. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తారు. దురాశకు పోయి మోసపోయిన మీ ఆత్మీయులను ఓదారుస్తారు. మీ చేతిలో ఉన్న సహాయాన్ని అందిస్తారు. చిన్నపాటి ప్రయోజనాలకు కూడా ఎక్కువగా కష్టపడాల్సి రావటం, మానసిక అశాంతికి కారణం అవుతుంది. సనాతన సంప్రదాయాలకు విలువనివ్వటం మంచిదని గ్రహిస్తారు. ప్రేమ పెళ్లిళ్లను నిద్వంద్వంగా తిరస్కరిస్తారు. అర్థం లేకుండా, అజ్ఞానంతో వేధించే మనుషులను మార్చలేమని నిర్ణయించుకుంటారు. కళా సాంస్కృతిక రంగాల్లో ఉన్నవారికి కీర్తి ప్రతిష్ఠలు, అవార్డులు లభిస్తాయి. పలుకుబడి ఉపయోగించి ఈ అవార్డులు సంపాదించారని మీపై దుష్ప్రచారం జరుగుతుంది. స్నేహితుల మధ్య సరదాగా ప్రారంభమైన పోటీ చిలికి చిలికి గాలి వానగా మారి తీవ్ర విభేదాలకు దారి తీస్తుంది. కీళ్లనొప్పులు, కాళ్లనొప్పులు, ఎలర్జీ సమస్యలు బాధిస్తాయి. కుటుంబంలో ఐకమత్యం లేని కారణం చేత సంతానాన్ని సక్రమమైన దారిలో నడిపించలేరు. అయితే ఈ సమస్య ఒక్క నెల మాత్రమే బాధిస్తుంది. తదుపరి సంతాన పురోగతి బాగుంటుంది. ఇతరులు మీకిచ్చిన చెక్కులు చెల్లవు. ఈ విషయంలో గట్టిగా మాట్లాడలేని పరిస్థితి ఏర్పడుతుంది. మార్షల్ ఆర్ట్స్ పట్ల మనస్సు మొగ్గు చూపుతుంది. నేర్చుకోవాలనే తపన కూడా నెరవేరుతుంది. వడ్డీ వ్యాపారం, చీటీల వ్యాపారం లాభించవు. స్పెక్యులేషన్‌కి దూరంగా ఉండండి. పన్నులు వసూలు చేసే అధికారులు మీ స్నేహితులు కావటం వల్ల మీ పొరపాట్లకు జరిమానా పడదు. మీరంటే ఎంతమాత్రం పడనటువంటి ఉన్నత స్థాయిలో ఉన్న అధికారి ఆకస్మికంగా మిమ్మల్ని పిలిపించి అనుకూలమైన ఉత్తర్వులు ఇవ్వటం జరుగుతుంది. మీకు నమ్మలేని ఆశ్చర్యం కలుగుతుంది. కొన్ని బంధాలను మీరు తెంచుకోవాలని ప్రయత్నించినా పెనవేసుకున్న మమతానురాగాల వల్ల కఠినంగా ప్రవర్తించలేకపోతారు. కాంట్రాక్టులు, సబ్-కాంట్రాక్టులు, లీజులు పొడిగింపబడతాయి. మీకు తెలియకుండా మీ భాగస్వాములు దిక్కుమాలిన నిర్ణయాలు తీసుకొని సంస్థకి చెడ్డపేరు తెస్తారు. స్థిరాస్తుల పంపకం వ్యవహారంలో పెద్దలు, బంధువులు మీకు అనుకూలంగా వ్యవహరిస్తారు. స్త్రీలతో విభేదాలు, స్త్రీల అనారోగ్యం రెండూ మీకు ఇబ్బంది కలుగజేస్తాయి. ఒకనాటి స్నేహితులే నేటి విరోధులు, పోటీదారులు అవుతారు. ఇతరుల రహస్యాలు తెలుసుకోవటంలో విజయాలు సాధిస్తారు. మీ రహస్యాలు బయటికి పొక్కకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. షాపింగ్ కాంప్లెక్స్‌ల మీద వచ్చే అద్దె వాటి నిర్వహణకే సరిపోతుంది. కలలో కూడా మీ మాట జవదాటని మీ రక్త సంబంధీకులు, కుటుంబ

సభ్యులు మీ మాట వినని పరిస్థితి ఏర్పడుతుంది. "అద్దాల నాడు బిడ్డలు గానీ గడ్డాలనాడు కాదు" అనే సామెత గుర్తుకు వస్తుంది. చాలా సందర్భాల్లో మిమ్మల్ని మీరు ఋజువు చేసుకోవాల్సి వస్తుంది. మీరు చదివిన చదువుకు సంబంధం లేని ఉద్యోగం కొంతకాలం చేయాల్సి వస్తుంది. పంచమ, షష్ఠమాల్లో సంచరించు గురుగ్రహ ప్రభావం, తృతీయ, ద్వితీయ, స్థానాల్లో సంచరించు కేతుగ్రహ ప్రభావం, భాగ్య అష్టమ స్థానాల్లో సంచరించు రాహుగ్రహ ప్రభావం, భాగ్య, దశమ స్థానాల్లో సంచరించు శనిగ్రహ ప్రభావం, గురు, శుక్ర మౌఢ్యములు, రవి, చంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఎవరో మిమ్మల్ని తక్కువగా చూస్తున్నారన్న భావం కలుగుతుంది. ఆత్మన్యూనతా భావాన్ని మీరు అధిగమించాలి. "మొండివాడు రాజు కన్నా బలవంతుడు" అన్న సామెతను గుర్తు పెట్టుకోండి. గృహంలో మంచి వాతావరణం కోసం, గొడవలు లేకుండా ఉండటం కోసం, మీరు చాలా విషయాల్లో రాజీపడి తగ్గి ఉంటారు. ఇంటి విషయాల గురించి ఆత్మీయులతో కూడా చర్చించరు. "కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుంది" అని మిన్నకుంటారు. దూరప్రాంతంలోని బంధువుల వల్ల, స్నేహితుల వల్ల కొంత ఊరట కలుగుతుంది. వాళ్ళ అండదండలు లభిస్తాయి. సమస్యలు ఇతరులకు చెప్పినందువల్ల గౌరవం పోతుందని భావిస్తారు. మీ సమస్యలను మీరే పరిష్కరించుకుంటారు. ఎవరికీ చెప్పే సాహసం చేయరు. అంతరాత్మకు, మనస్సుకి మధ్య సంఘర్షణ ఏర్పడుతుంది. పదిమందిని బ్రతిమలాడి సహాయం అర్థించడం కన్నా, లాభాలు ఇచ్చి పని చేయించుకుని ప్రశాంతంగా ఉండటమే మేలు అని భావిస్తారు. విదేశాల్లో ఉంటున్నవారు స్వదేశానికి రావాలని నిర్ణయించుకుంటారు. వాలంటరీ రిటైర్‌మెంట్ గురించి ఆలోచన చేస్తారు. ఇతరుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తారు. మీ సిద్ధాంతాలకు, అంతరాత్మసాక్షికి విరుద్ధంగా ప్రయోజనాల పరిరక్షణ కోసం కొన్ని పనులు చేయమని మీ ఆత్మీయవర్గంవారు ఒత్తిడి చేస్తారు. ప్రయోజనాలు వదులుకుంటారు గానీ మనస్సాక్షికి విరుద్ధంగా ఏ పనీ చేయరు. తప్పని పరిస్థితుల్లో మీ సామాజికవర్గం పేరుని ఉపయోగించుకుంటారు. బ్రతిమలాడినా కానీ పనులకు, భయపెట్టి సాధిస్తారు. పనిలో పనిగా మీ వైరివర్గానికి బెదిరింపు సంకేతాలు పంపిస్తారు. మీరంటే ఓ విధమైన భయం, గౌరవం ఏర్పడే విధంగా పరిస్థితులను మార్చుకుంటారు. జీవితభాగస్వామి మనస్తత్వంలో మార్పు రాదు. కొన్ని విషయాలను కాలానికి వదిలేయటం మంచిదని అలాగే చేస్తారు. నూతన వాహన యోగ్యత కలుగుతుంది. జీవితాన్ని మరో కోణంలో ఆవిష్కరించాలని, విలాసవంతమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటారు. ఊహలు, ఆశలు నెరవేరాలంటే దైవానుగ్రహం అవసరమని భావిస్తారు. న్యాయబద్ధమైన మీ కోరికలకు, ఆశయాలకు దైవానుగ్రహం లభిస్తుంది. దైవసమానులైన పెద్దలకు మీపైనే ఆధారపడ్డ సహోదర వర్గానికి సహాయం చేయడానికి మరొకరి అనుమతి తీసుకోవాల్సి రావటం మీకు అత్యంత బాధాకరంగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో వైవాహిక జీవితం బంగారు సంకెళ్లు వేస్తుందని గ్రహిస్తారు. గృహశాంతి పాడుచేసుకోవటం ఇష్టం లేక జీవితంలో నటించాల్సి వస్తుంది. మోసకారి మాటలు చెప్పేవాళ్ళను, భజన బృందాలను దూరంగా ఉంచుతారు. దురుసుగా మాట్లాడే విధానానికి స్వస్తి చెబుతారు. కోపాన్ని అదుపులో ఉంచుకుంటారు. మంచి మాట తీరును ప్రదర్శిస్తారు. రహస్య వ్యూహాలు, ప్రతివ్యూహాలు ఫలిస్తాయి. గతంలో వృత్తి, ఉద్యోగాల పరంగా మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారు మీ చేతికి చిక్కుతారు. స్నేహంగా ఉంటూనే వాళ్లు చేసిన ద్రోహం ఏదైతే ఉందో అంతే చేసి ప్రతీకారం తీర్చుకుంటారు. క్షమించే గుణానికి మొదటి సారి స్వస్తి

చెబుతారు. అతీంద్రీయ శక్తులు, అతీంద్రియ వస్తువులు సాధించవచ్చునని మంత్రదండంతో నిధులు వెలికి తీయవచ్చునని రాత్రికి రాత్రి కోటీశ్వరులు కాగలమని, కనుక ఇందులో మీరు తప్పని సరిగా ఉంటే బాగుంటుందని కొంతమంది దురాశపరులు, అజ్ఞానులు మీ వెంట పడతారు. కష్టపడి వాళ్లని ఏదో విధంగా వదిలించుకుంటారు. కుటుంబంలో ఒకరి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సి వస్తుంది. నిత్యం సర్వదోష నివారణా చూర్ణంతో స్నానం చేయండి. నల్లవత్తులతో దీపారాధన చేయండి. సంవత్సర ద్వితీయార్థంలో సభలు, సమావేశాలు, సమారాధనలు, మధ్యవర్తి పరిష్కారాలు, పెద్దల తీర్పులు, అభిప్రాయాలు, అభిప్రాయ భేదాలు, సామాజిక సమీకరణలు మొదలైన వ్యవహారాల్లో క్షణం తీరిక లేకుండా గడుపుతారు. స్పెక్యులేషన్‌కు ఉద్దేశించిన ధనాన్ని స్థిరాస్తుల వైపు మళ్లిస్తారు. శత్రువులకు సైతం మేలు చేయుట దైవ దృష్టిలో గొప్ప విషయం అలా చేయమని చెప్పే స్వేచ్ఛ జ్యోతిష్య శాస్త్రానికి లేదు కనుక విచక్షణతో వ్యవహరించండి. అవకాశాలు కలిసి వచ్చి గతంలో కన్నా మంచి స్థితిని సాధిస్తారు. ఈ సంతోషంలో దైవాన్ని మరువద్దు. ఏ విషయంలోనైనా మీ తప్పు లేకుండా, కృషి లోపంలేకుండా చూసుకోండి. ఫలితాల కోసం, ప్రశంసల కోసం ఎదురుచూడవద్దు. వాటి దారిన అవే వస్తాయి. జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన పుస్తకాలను అధ్యయనం చేస్తారు. ఇతర భాషలు నేర్చుకోవాలన్న కోరిక కలుగుతుంది. ఆచరణలో పెడతారు. ఆధునిక పోకడల పట్ల ఆకర్షితులైన, సనాతన సంప్రదాయాలను మరువరు. సాహసోపేతమైన నిర్ణయాలు అన్ని వేళలా లాభించవు. వాస్తవ పరిస్థితులను గమనించి ప్రవర్తించండి. సమాజంలో బాగా వ్యాపించిన అవినీతి వల్ల మీరు వ్యక్తిగతంగా చాలా ఇబ్బంది పడతారు. మీ పోటీవర్గంవారు అవినీతిపరులను సంతృప్తిపరచి, మీకు రావలసిన, చెందవలసిన ప్రయోజనాలకు గండి కొడతారు. విలువైన వస్తువులని మీరు భావించి కొనుగోలు చేసిన వస్తువులు అంత విలువైనవి కావని గ్రహిస్తారు. మోసపోయామని ఆలస్యంగా తెలుసుకుంటారు. ఎప్పటికైనా ఉపయోగపడుతుందని భావించి కొనుగోలు చేసిన స్థలం అమ్ముడు పోక ఇబ్బంది పడతారు. దొంగస్వామీజీల వల్ల తీవ్రంగా నష్టపోతారు. చీటికీ మాటికీ తగాదాలతో తల్లడిల్లుతున్న బంధువర్గాన్ని ఓ దారిలో పెట్టడానికి శ్రమించి కొంతవరకు అనుకూల ఫలితాలు సాధిస్తారు. చదువులు, క్రీడలు, కళా సాహిత్య రంగాలకు సంబంధించి మీరు చేసే దూరపు ప్రయాణాలు ఫలిస్తాయి. వివాహపరంగా ఆత్మీయుల స్వతంత్ర నిర్ణయాలు ఇబ్బంది కలిగిస్తాయి. కోరి తెచ్చుకున్న సేవకా జనం గుదిబండలుగా మారుతారు. మీమీద నమ్మకాన్ని, గుడ్‌విల్‌ని ఋజువు చేసుకుంటారు. శ్రమ విభజన (వర్క్ డిస్ట్రిబ్యూషన్) సక్రమంగా చేస్తారు. ఎవరు ఏ పనిని సక్రమంగా నిర్వహిస్తారో వారినే ఆ పనికి నియమిస్తారు. ఈ విషయంలో బంధుత్వాలకు, స్నేహాలకు అతీతంగా వ్యవహరిస్తారు. ఇతరుల శక్తిసామర్థ్యాలను మీకు అనుకూలంగా మార్చుకోగలుగుతారు. టీం వర్క్‌ను టీం స్పిరిట్‌తోనే పూర్తి చేస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్ వీలైనంత వరకు తగ్గించండి. మీరు చెప్పే మంచి మాటలు స్త్రీ వర్గానికి నచ్చవు. కాలం కలిసిరానప్పుడు చక్రవర్తులే అరణ్యవాసం చేశారు. యాచించారు. మీ పట్ల దుర్మార్గంగా ప్రవర్తించే వారిలో వచ్చిన ఆకస్మిక మార్పులు మిమ్మల్ని ఆశ్చర్యానికి గురి చేస్తాయి. వారు మీ సహాయాన్ని అభ్యర్థిస్తారు. గతంలోని విషయాలను మరిచిపొమ్మని వేడుకుంటారు. మీ చేతిలో ఉన్న

సహాయాన్ని అందించి వాళ్లను సంతృప్తిపరుస్తారు. మొత్తంమీద ఈ సంవత్సరం సంతృప్తికరంగానే ఉంటుంది. కష్టానికి తగిన ఫలితం, దైవానుగ్రహం లభిస్తాయి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నాగసింధూరం ధరించండి. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్వదోష నివారణచూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు సంప్రదించండి. 8466932223/4/5 – 9014126121**

**కుంభరాశి స్త్రీలకు ప్రత్యేకం -** కుంభరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. ఆర్థిక విషయాలు బాగున్నాయి. పోటీ పరీక్షల్లో నెగ్గి, వైద్య కళాశాలల్లో సీటు సంపాదిస్తారు. విద్యా సంబంధమైన విషయాలు, సాంకేతిక విద్యకు సంబంధించిన విషయాలు కూడా అనుకూలంగా ఉన్నాయి. మంచి ఉద్యోగం వస్తుంది. ఆర్థికంగా సొంతకాళ్లపై నిలబడతారు. మార్షల్ ఆర్ట్స్, స్విమ్మింగ్ నేర్చుకుంటారు. సెల్ఫ్ డ్రైవింగ్‌కి ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. పిల్లలు జీవితంలో స్థిరత్వం సాధించలేదన్న దిగులు తీరుతుంది. వివాహాది శుభకార్యాల్ని సంతృప్తికరంగా నిర్వహించగలుగుతారు. విదేశీయాన సంబంధమైన విషయాలు కలిసివస్తాయి. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. బదిలీ కోరుకునే వారికి బదిలీ అవుతుంది. జీవితంలో దగ్గరైన ఓ వ్యక్తిని నమ్మటం జరుగుతుంది. కానీ అతని వల్ల మీకు నమ్మక ద్రోహం ఎదురవుతుంది. ప్రేమ వివాహాలు ఫలించవు. ప్రతిష్ఠాత్మకమైన యూనివర్సిటీల్లో చదువుకోవడానికి సీటు లభిస్తుంది. ఐ.ఏ.ఎస్., ఐ.పి.యస్., ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపిక అవుతారు. డాక్టర్ కావాలన్న మీ కోరిక నెరవేరుతుంది. చాలా సందర్భాల్లో ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో తేల్చుకోవటం పెద్ద సమస్య అవుతుంది. రాజకీయపరమైన జీవితం బాగుంటుంది. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. భార్య, భర్తల మధ్య అభిప్రాయ భేదాలు వచ్చినా సర్దుకుపోవడానికి ప్రయత్నించండి. ఏది ఏమైనా కొన్ని సందర్భాల్లో ఆత్మీయులతో చట్టబద్ధంగా విడిపోవటం అనివార్యం అవుతుంది. (కొందరి విషయంలో) వ్యాపార విస్తరణలో సన్నిహితులైన వారంతా సహకరిస్తారు. అందువల్ల మంచి ఫలితాలు సాధించగలుగుతారు. అలంకార సామాగ్రి వ్యాపారాలు, బ్యూటీపార్లర్‌లు బాగుంటాయి. మొండివాళ్లని మార్చే ప్రయత్నం చేయవద్దు. మీరు ఎంత చేసినా వాళ్లలో మార్పు రాదు. సహోదర, సహోదరీ వర్గానికి రహస్యంగా ఆర్థిక సహాయం చేస్తారు. కుటుంబ బాధ్యతలు పూర్తిగా నెరవేర్చనందుకు బాధపడతారు. యోగా, మెడిటేషన్ వల్ల మంచి ఫలితాలు వస్తాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనస్ఫూర్తిగా చేస్తారు. దైవ కార్యక్రమాలకు, సామాజిక సేవా కార్యక్రమాలకు విరాళాలు విరివిగా ఇస్తారు. కొన్ని సందర్భాల్లో పెద్దల మాటను ధిక్కరించవలసి వస్తుంది. మీ జీవితాన్ని మీరే తీర్చి దిద్దుకోవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. చిట్టీలు, ఫైనాన్స్ వ్యాపారానికి దూరంగా ఉండండి. ప్రభుత్వ సంబంధమైన లీజులు, కాంట్రాక్టులు పొడిగించబడతాయి. ముఖ్యమైన అధికారులు మీకు అనుకూలంగా వ్యవహరిస్తారు. ప్రభుత్వపరమైన సబ్సిడీలు లభిస్తాయి. జ్యేష్ఠ సంతానం విషయంలో ప్రత్యేకమైనటువంటి జాగ్రత్తలు అవసరం అవుతాయి. యాంకరింగ్ రంగంలో రాణిస్తారు. వస్త్ర వ్యాపారం, స్టేషనరీ వ్యాపారం, ఆహార పదార్థాలకు సంబంధించిన వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి. అందరికీ అన్ని విధాలుగా సహాయపడి చివరికి ఎవరికీ కాని వ్యక్తిగా మిగులుతారు. దీని గురించి మీరు పెద్దగా విచారించాల్సిన అవసరం లేదు. ఎవరి తప్పు వాళ్లుతెలుసుకొని

మళ్లీ అందరూ దగ్గరవుతారు. కుటుంబంలో ఐకమత్యం కోసం విశేషంగా శ్రమిస్తారు. ఫలితాలు మాత్రం నామమాత్రంగా ఉంటాయి. కళా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో మీ శక్తిసామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. క్రీడారంగంలో మీకున్న నైపుణ్యానికి తగిన గుర్తింపు, అవార్డులు లభిస్తాయి. భిన్నమైన వాదనలతో, విభిన్నమైన నడవడికతో నిర్ణయంగా ప్రవర్తించే మీ తీరు సొంతవాళ్లకు కూడా మింగుడు పడని అంశంగా మారుతుంది. వృత్తి, ఉద్యోగాలపరంగా మీ విధులను సక్రమంగా, నీతిగా, నిజాయితీగా నిర్వహిస్తారు. ఇది చాలామందికి నచ్చని అంశంగా మారుతుంది. ఉన్నతాధికారుల ప్రశంసలు లభిస్తాయి. మీ కీర్తిప్రతిష్ఠల వలన కొంతమంది ఉన్నతాధికారులకు అసూయ కలుగుతుందితీ. ఉద్యోగపరంగా మీపై అన్యాయమైన నిర్ణయాలు తీసుకుంటారు. న్యాయస్థానాల వల్ల ఊరట కలుగుతుంది. కోర్టు తీర్పులు మీకు జరిగిన అన్యాయాన్ని అడ్డుకుంటాయి. దొంగ స్వామీజీల వల్ల నష్టపోతారు. ఈ విషయంలో జాగ్రత్త వహించండి. అనువంశికంగా రావలసిన ఆస్తుల విషయంలో మీకు సమన్యాయం జరుగుతుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేసే వారికి అనుకూలమైన ఫలితాలు సంప్రాప్తిస్తాయి. సంతానం లేని వారికి సంతానం కలుగుతుంది. బంధువుల్లో బంధుత్వం కలుస్తుంది. సమాజంలో కుటుంబ ప్రతిష్ఠ పెరుగుతుంది. ఆరోగ్యపరమైన విషయాల్లో ప్రత్యేకమైన శ్రద్ధ అవసరం. కీళ్లనొప్పులు బాధిస్తాయి. దీర్ఘకాలిక వ్యాధులు కలిగినవారు జాగ్రత్తగా ఉండాల్సిన కాలం. గ్రీన్‌కార్డ్ కోసం ప్రయత్నించే వారికి గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. సమష్టిగా చేసే వ్యాపారాల్లో లాభం వస్తుంది. ఒకప్పుడు మిమ్మల్ని చులకన భావంతో చూసినవారు మీకు మంచి ఉద్యోగం రావటంతో మీకు భజనపరులుగా మారతారు. వాళ్ల స్వార్థ ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి, ఆర్థికపరమైన లబ్ధిని పొందడానికి శత విధాలా ప్రయత్నిస్తారు. "ఆశ్చర్యం. కాలం చాలా కఠినంగా నడుస్తున్నప్పుడు ఒక అదృష్టపు కెరటం వల్ల అన్ని మాసిపోతాయి. సమసిపోతాయి. స్వప్రయోజనాల కోసం ఇంత నిర్లజ్జగా నిస్సిగ్గుగా ప్రవర్తించే వారు ఉంటారని ఒక రకమైన దిగ్భ్రాంతికి లోనవుతారు." పూల మొక్కల వ్యాపారాలు, పాల వ్యాపారం, చేతివృత్తి పనులు, గ్రూపుగా చేసే వ్యాపారాలు కలిసి వస్తాయి. విద్యారంగంలో ఉన్నవారికి శక్తిసామర్థ్యాలకు తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ఆరావళి కుంకుమతో శ్రీమహాలక్ష్మీ దేవి అమ్మవారిని పూజించండి. నిత్యం నవగ్రహదోష నివారణార్థం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**8466932223/4/5 - 9014126121**

గమనిక -: **స్వాతిహెర్బల్స్‌కు సంబంధించిన పూజా సామాగ్రి లేబుల్‌పై 040-24758435 నెంబరు చూసి కొనండి. నకిలీవి కొని మోసపోవద్దు. స్వాతిహెర్బల్స్ లేబుల్ పరిశీలించి తీసుకోండి.**



# 2014-2015 లో మీనరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 02 | వ్యయం -11 | రాజ - 02 | అవ - 06 |

**పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర 1, 2, 3, 4 పాదములు, రేవతి 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు "ది, దు, శ్యం, ఝా, దా, దే, చా, చి" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మీనరాశికి చెందినవారు.**

## 2014-2015 సంవత్సర ఫలితములు

**మీనరాశి** - ఈ రాశిలో జన్మించిన వారికి ఈ సంవత్సరం బాగుంది. సంవత్సర ప్రథమార్థం, ద్వితీయార్థం రెండూ బాగున్నాయి. సంవత్సర ప్రథమార్థం కంటే ద్వితీయార్థం మరింత బాగుంది. ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. ఆరోగ్యం కుదుటపడుతుంది. ప్రభుత్వ ఉద్యోగం, లేదా దానికి సమానమైన ఉద్యోగం లభిస్తుంది. విద్యా సంబంధమైన విషయాలు సాంకేతిక విద్యకి సంబంధించిన అంశాలు, వైద్య, విద్యకు సంబంధించిన అంశాలు సానుకూల పడతాయి. స్థిరాస్తుల వృద్ధి బాగుంటుంది. స్థిరాస్తులు కలిసి వస్తాయి. పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్న వారికి పర్మనెంటు ఉద్యోగం దొరుకుతుంది. కుటుంబం పట్ల మీకున్న బాధ్యతల్ని సక్రమంగా నెరవేర్చుకోగలుగుతారు. వ్యాపార సంబంధమైన విషయాలు, రియల్ ఎస్టేట్‌కి సంబంధించిన వ్యాపారాలు కలిసివస్తాయి. మీ స్థాయిని, మీ స్థానాన్ని అభివృద్ధి చేసుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు కలిసివస్తాయి. అనువంశికంగా రావలసిన ఆస్తుల వ్యవహారాల్లో సంపూర్ణంగా న్యాయం జరగదు. స్వయం శక్తితో ముఖ్యమైన కార్యక్రమాలను విజయవంతంగా చేయాలని నిశ్చయించుకుంటారు. అయితే కార్యాచరణకు అవసరమైన పెట్టుబడి ధనం దొరకదు. ప్రాంతీయ సంబంధమైన విభేదాలు మీపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. స్త్రీల వల్ల మేలు పొందుతారు. అధికార స్థానాల్లో ఉన్న స్త్రీల వల్ల కొన్ని ప్రభుత్వ ఆర్డర్‌లు పొందుతారు. సహోదర, సహోదరీ వర్గం అండగా ఉంటారు. యోగా, మెడిటేషన్ వంటివి అనుకూలమైన ఫలితాలనిస్తాయి. ప్రకృతి చికిత్సల వల్ల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది. ఏక పక్ష నిర్ణయాలు తీసుకోకుండా ఏదైనా పని చేసేటప్పుడు సన్నిహితులను, నిపుణులను సంప్రదించండి. కార్యాలయంలో పని ఒత్తిడి పెరుగుతుంది. శాడిస్టు మనస్తత్వం కలిగిన అధికారుల వల్ల ఇబ్బంది పడతారు. వ్యాపారాన్ని విస్తరిస్తారు. కొత్త బ్రాంచీలను ఏర్పాటు చేస్తారు. వ్యాపారంలో రొటేషన్స్, లాభాలు బాగుంటాయి. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు మధ్యస్థంగా ఉంటాయి. ప్రతి విషయాన్నీ కొత్త కోణంలో ఆలోచించి నూతనమైన విషయాలు కనిపెట్టాలని యోచిస్తారు. పెయింటింగ్, ఆర్ట్ డిజైనింగ్‌లో మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయి. పొదుపు చేసిన ధనాన్ని సక్రమమైన వాటిల్లో పెట్టుబడిగా పెడతారు. దుబారా ఖర్చులు తగ్గిస్తారు.

---

వీలైనంత పొదుపుగా కాలం గడుపుతారు. అయితే స్వసుఖాలను త్యాగం చేయరు. ఇతరులకు పెట్టే విషయంలో లోటు చేయరు. కుటుంబంలో అనవసరమైన వ్యక్తుల సలహాలను స్వీకరించరు. కుటుంబ వ్యవహారాల్లో బంధుమిత్రుల ప్రమేయాన్ని పూర్తిగా తగ్గించేస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. విద్యా సంబంధమైన విషయాల్లో మెరిట్ మార్కులు సాధిస్తారు. సంతానాన్ని అతి గారాబం చేస్తున్నారన్న విమర్శలు వస్తాయి. వాటిని పట్టించుకోకండి. ఎప్పుడో కొనుగోలు చేసిన భూములకు, పొలాలకు, మంచి ధర లభిస్తుంది. అమ్మాలనే ఉద్దేశంతో కొనుగోలు చేసిన ఓ ప్లాటును అమ్మి ఆ ధనాన్ని వ్యాపారంలో పెట్టుబడిగా పెడతారు. బంధువుల మధ్య అనైక్యత తగాదాలు చికాకు కలిగిస్తాయి.

ప్రతి విషయంలోనూ జీవిత భాగస్వామికి వివరణ, సంజాయిషీ ఇవ్వవలసి రావటం మనోవేదనకి కారణం అవుతుంది. జీవిత భాగస్వామి నమ్మికులకు తీసుకోకపోవటం బాధ కలిగిస్తుంది. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మీ బాధ్యతల్ని మీరు సక్రమంగా నిర్వర్తించగలుగుతారు. సమాజంలో మీకున్న పేరు ప్రఖ్యాతల్ని గుడ్‌విల్‌ని నిలబెట్టుకోగలుగుతారు. కష్టపడి పనిచేసి ఫలితాలను ఆశిస్తారు. కష్టపడకుండా ఎలాంటి ఫలితాల్నీ ఆశించరు. కొన్ని సందర్భాల్లో చేతినిండా పని ఉంటే బాగుండు, క్షణం తీరిక లేకుండా పని ఉంటే బాగుండు అని అనిపిస్తుంది. కొన్ని వ్యాపార సంబంధమైన వ్యవహారాలకు మీరు నాయకత్వం వహిస్తారు. మంచి లాభాలు సాధిస్తారు. లాభాలు పంచుకునే విషయంలో పనిచేయని వ్యక్తులకు, సోమరిపోతులకు భాగాలు ఇవ్వాల్సి వస్తుంది. ఇలాంటి అనివార్యమైన పరిస్థితి మీ మనోవేదనకు కారణం అవుతుంది. దొంగకి, దొరకు ఒకే న్యాయం – మీరు జీర్ణించుకోలేకపోతారు. కుటుంబంలోని వారి సంతోషం కోసం విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తారు. ఆధ్యాత్మిక, చారిత్రాత్మకమైన ప్రదేశాలను సందర్శిస్తారు. మనస్సుకు ఊరట కలుగుతుంది. మీ మీద ఉన్న బాధ్యతలు ఎప్పుడు స్నేహితుడిలా గుర్తు చేస్తాయి. వివాహాది శుభకార్యాల విషయంలో కుటుంబపరంగా సమష్టి నిర్ణయం తీసుకుంటారు. ఎక్కువ ఆలస్యం చేయకుండా శుభకార్యాల్ని ఘనంగా నిర్వహిస్తారు. చిన్నా చితకా వ్యాపారాలు, చేతివృత్తులు, ఆధ్యాత్మిక సంబంధమైన వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. మీరు నమ్ముకున్న రాజకీయ నాయకుల వల్ల ఆశించిన ప్రయోజనాలు లభించవు. పోటీ పరీక్షల్లో రెండవసారి ప్రయత్నాలు ఎక్కువగా లభిస్తాయి. గతంలో అప్పుగా ఇచ్చిన ధనాన్ని వసూలు చేసుకోవటం కష్టతరం అవుతుంది. మీరు ఎక్కడ ఆర్థిక సహాయం అడుగుతారో అని సన్నిహితులే మొహం చాటేస్తారు. ఆప్యాయతతో ఆదరించవలసిన వారే మిమ్మల్ని దూరంగా ఉంచుతారు. ప్రతి పనినీ ఇతరుల సహాయంతో చేసి వచ్చిన లాభంలో వారికి వాటా ఇచ్చి వారిని సంతృప్తి పరుస్తారు. వ్యక్తిగత బలహీనత కలిగిన ఉన్నతాధికారి మీ చేతికి చిక్కుతారు. అతని సహాయంతో కొన్ని ముఖ్యమైన పనులను సాధించుకుంటారు. నమ్మకం లేకపోయినా, ఎదుటి వారు మంచి వారు కాదు అని తెలిసినా వాళ్లనే నమ్మి కార్యక్రమాలు నడపాల్సిన పరిస్థితి సూచిస్తారు. మీ భాగస్వాముల తప్పుడు నిర్ణయాల వల్ల, అనాలోచిత చర్యల వల్ల ఎంతో ప్రయోజనం పొందాల్సిన ఓ వ్యవహారంలో కొద్దిపాటి లాభాలు మాత్రమే దక్కుతాయి. మీరు ఊహాలోకాలకు తెరదించాల్సిన పరిస్థితి తప్పదు. వాస్తవాలు గ్రహించి నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి తప్పని సరిగా

ఏర్పడుతుంది. ముఖ్యమైన ఒక సందర్భంలో మిమ్మల్ని ఆదుకుంటానని మాట ఇచ్చిన ఓ అధికారికి స్థానచలనం సంభవిస్తుంది. దీని వల్ల ఎంతో నిరాశకు లోనవుతారు. మీ వ్యూహాన్ని మార్చుకుంటారు. మీ జీవితాశయం సాధించడానికి ప్రయత్నం చేస్తారు. సమాజంలో గుడ్‌విల్‌ను నిరూపించుకోవలసిన పరిస్థితి వస్తుంది. ఎన్నాళ్లు కష్టపడి సేవ చేసినా ప్రయోజనాలు పొందలేక పోయాం అనే భావన చాలా సందర్భాల్లో కలుగుతుంది. ఇలాంటి వ్యక్తులు ఎంత గొప్ప వాళ్లైనా వదులుకోవలసిన పరిస్థితి వస్తుంది. ఇది చికాకు పరుస్తుంది. నిజాలు చెప్పి నమ్మించలేక అబద్ధాలు చెబుతారు. సందర్భాన్ని బట్టి,అవసరాన్ని బట్టి నడచుకోవటం, "ఏ ఎండకా గొడుగు పట్టడం మంచిద"ని భావిస్తారు. ఆర్థికంగా బలోపేతమైన ఏ సమస్యనైనా ఎదుర్కొనవచ్చు అన్న భావన కలుగుతుంది. చాలా సందర్భాల్లో నైతిక విలువలకు, నైతిక ధర్మాలకు తిలోదకాలిస్తారు. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహిస్తారు. మీ సంతానాన్ని పక్కదోవ పట్టిస్తున్న వారి స్నేహితుల గురించి ఆలోచిస్తారు. మీ అంతరంగిక వర్గం, సన్నిహిత వర్గం ప్రాధాన్యత లేని విషయాలకు ప్రాముఖ్యతనిచ్చి అనవసరంగా భయపడి భ్రాంతి చెంది మిమ్మల్ని మానసిక ఒత్తిడికి గురి చేస్తారు. మీ ఆత్మీయుల మీద పడినటువంటి నిందలను మీపై వేసుకుంటారు. బరువు, బాధ్యతలు, ఇబ్బందులు కోరి తెచ్చుకుంటారు. వాళ్లను రక్షించడానికి మరో మార్గం లేక మీరు ఈ విధంగా చేయాల్సి వస్తుంది. ఇది అర్థం లేని త్యాగం అని కుటుంబ సభ్యులు విమర్శిస్తారు. మీరు మాత్రం ఇటువంటివి పట్టించుకోకుండా సమస్యలు పరిష్కారం అయ్యే మార్గం వెదుకుతారు. "యేరు దాటి తెప్పలు తగలేసే" వ్యక్తులను ప్రత్యక్షంగా చూస్తారు. మీరు ఊహించని విధంగా మీ భాగస్వాములు లాభాలలో చాలా భాగాన్ని తమ స్వార్థానికి వాడుకుంటారు. మీకు రావలసిన లాభాలు మాత్రం పెట్టుబడి రూపంలో ఉంటాయి. అరిష్ట ఉద్వాసనకు నల్లవత్తులతో దీపారాధన చేయండి. నాగసింధూరం ధరించండి. గురుగ్రహ అనుకూల ప్రభావం వల్ల ఇతర భాషలు నేర్చుకుంటారు. ఆర్థిక ప్రయోజనాలు కలిగిన బాటలో మీ ప్రమేయం లేకుండానే పయనిస్తారు. కళా సాహిత్య సాంస్కృతిక రంగాల్లో మంచి గుర్తింపు లభిస్తుంది. ఇది కేవలం వినోదమే కాకుండా జీవితానికి ఉపయోగపడుతుంది. పూర్వికులు వ్రాసిన డాక్యుమెంట్లలోని లోపాలు కొంత ఇబ్బంది పెడతాయి. దాయాదుల వల్ల నష్టపోతారు. అష్టమ, శని ప్రభావాన్ని అధిగమించడానికి అనుకూలమైన ఫలితాలు సాధించడానికి సంవత్సర ప్రారంభంలో 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించండి. కాలభైరవ రూపు ధరించండి. విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ మార్కులు వస్తాయి. స్కాలర్‌షిప్‌లు వస్తాయి. సరస్వతీ తిలకం ప్రతిరోజూ ధరించడం శుభప్రదం. మనస్సు విప్పి మాట్లాడటం వల్ల ఎలాంటి కష్టాలు ఎదురవుతాయో అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు. బంధువులలో ఇబ్బందిగా మారిన, కష్టతరమైన పెళ్లిని పూర్తి చేస్తారు. బంధువుల్లో ఐకమత్యం కొరకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన ధనం వసూలు చేసుకోవడానికి అనేక ప్రత్యామ్నాయ మార్గాలు వెదుక్కుంటారు. కుటుంబంలో మరొకరి సంపాదన ప్రారంభం అవుతుంది. ఆర్థిక భారం తగ్గుతుంది. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. సువర్ణాభరణాల భద్రత అవసరం. పోలీసు స్టేషన్ స్థాయి పరిష్కారాలు ఇష్టం లేకపోయినా, స్నేహితులను విడిపించడానికి వాటిని తప్పక ఆశ్రయించని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాలను మీరు

త్రోసిపుచ్చుతారు. ఈ విషయంలో ఎక్కడా రాజీపడరు. మీ శత్రువర్గంవారు ఎప్పుడూ మీ కార్యక్రమాల మీద, మీరు చేసే పనుల మీద నిఘావేసి ఉంచుతారు. మీ ఆత్మీయవర్గం మీ ఎదుగుదలను సహించలేరు. మీ ఎదుగుదలలో మీరు తొక్కిన అడ్డదారులను ఎండగడుతారు, విమర్శిస్తారు. స్త్రీల సహాయ నిరాకరణ వల్ల, వాళ్లలో ఏర్పడిన విభేదాల వల్ల కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తి చేయడానికి ఆటంకాలు ఎదురవుతాయి. అనవసరమైన ఐకమత్యం వలన మీరు ఒంటరి వారు అవుతారు. వివాదాస్పదమైన సంపద, ఇతరులకు ప్రతిరోజూ మానసిక ఒత్తిడి, మిగిలేది కొద్దిపాటి లాభం ఈ వ్యవహారాలన్నీ మీకు వైరాగ్యం కలిగిస్తాయి. అంతరాత్మ ప్రబోధం వల్ల ఇలాంటి కార్యక్రమాలను కాలానికి వదిలేస్తారు. కొన్ని ప్రయోజనాలు వదులుకొని మీ పెద్దరికం, మర్యాద సమాజంలో నిలుపుకుంటారు. మీడియా ప్రతినిధులతో సాంగత్యం ఏర్పడుతుంది. ఇల్లు వాడుకకు ఇచ్చి చికాకులకు లోనవుతారు. స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోరాని విధంగా ప్రతిబంధకాలు ఏర్పడతాయి. ఉన్నత స్థాయి వ్యక్తులకు మీరు వ్రాసిన లేఖలు మంచి ప్రచారం పొందుతాయి. గ్రూపుగా ఒక యూనిట్‌గా చేసే వ్యాపార వ్యవహారాలు అభివృద్ధి పథంలో నడుస్తాయి. బ్యాంకు ఋణాలు తీసుకుంటారు. తీర్చివేస్తారు. "అనంతకాల గమనంలో ఎన్నో మధురానుభవాలు, మరెన్నో చేదు అనుభవాలు ఇదే జీవితం". ఇలాంటి భావాలు మనస్సును అలముకుంటాయి. కష్ట సుఖాలను సరిసమానంగా చూస్తారు. ఏది కోల్పోయినా మనోధైర్యం మాత్రం కోల్పోరాదు అన్న దృఢ నిర్ణయానికి వస్తారు. వైఫల్యాల నుండి నేర్చుకున్న పాఠాలు విజయవంతమైన దిశకు నడిపిస్తాయి. కొన్ని కీలకమైన విషయాలు విజయవంతం అవుతాయి. దాని తాలూకు ఫలితాలు చేతికి అందడానికి సాంకేతిక కారణాలు అడ్డువస్తాయి. శక్తికి మించి శ్రమిస్తారు. అందరూ కూడి వచ్చి సహాయం చేస్తాం అని మాట ఇస్తారు. సమస్యలు మొదలుకాగానే మొహం చాటేస్తారు. కష్టాలు ఎప్పుడు ఒంటరిగా రావు. రెండో,మూడో కలిసి వస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించి వైరి వర్గం చికాకు పెడుతున్న తరుణంలో అండగా ఉంటాడని భావించిన వ్యక్తి విరోధంతో దూరం కావటం జరుగుతుంది. ఈ సమస్యల వలయం నుండి బయటకు రావలసిన స్థితిలో ఆర్థిక ఒత్తిడులు, అనారోగ్యం, న్యాయపరమైన సమస్యలు వస్తాయి. చాలా వేదనకు గురి అవుతారు. స్త్రీల సహకారం, వృద్ధుల సహకారం వల్ల కొంత ఊరట చెందుతారు. కోర్టు కేసుల నుండి క్షేమంగా బయటపడతారు. మీకు ఈ రకమైన ఇబ్బందులు రావడానికి మూడు వంతులు మీ ఆత్మీయవర్గమే కారణం. మానవాతీత శక్తులు బాధిస్తాయని కొంతమంది సలహాలు చెబుతారు. వాటిని పట్టించుకోవద్దు. మీరు సూచించి, ఏర్పాటు చేయించిన ఓ చిన్న వ్యాపారం వృద్ధి చెందుతుంది. మీ వాళ్లకు కొంత ఊరట కలుగుతుంది. విద్యా సంస్థల విషయంలో లాభాలు బాగుంటాయి. కానీ చెడ్డ పేరు వస్తుంది. గుడ్‌విల్ దెబ్బతింటుంది. వైద్య రంగంలో ఉన్న వారికి సాధారణ కాలం. హోమియోపతి, ఆయుర్వేద వైద్యులకు మంచికాలం. పురోగతి బాగుంటుంది. విమర్శలకు మంచి ఫలితాల ద్వారా చక్కటి సమాధానం చెబుతారు. పాల వ్యాపారులకు, పౌల్ట్రీ వ్యాపారులకు, నీళ్ల, శీతలపానీయ వ్యాపారులకు కాలం అనుకూలంగా ఉన్న అధికారుల వేధింపులు ఉంటాయి. తోటలు కొనుగోలు చేస్తారు. భూమిని కౌలుకు తీసుకుంటారు. కొన్ని సందర్భాల్లో లాభాల కన్నా ప్రకృతి ఉపయోగాల కోసం కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. మీ ఆస్తులు కాజేయాలని

పథకాలు పన్నేవారు ఉంటారు. వాళ్లతో ఇబ్బందులు, హోరాహోరీ పోరాటం తప్పదు. సభ్య సమాజంలో చట్టాలు, కోర్టులు, పోలీసు వ్యవస్థ ఉన్నాయన్న విషయం మరచి మీపై అకారణంగా దౌర్జన్యానికి పాలుపడే శత్రువర్గం ఆగడాలు మితిమీరిపోతాయి. ఏం చేసినా మీరు ఏమీ చేయలేరన్న ధీమా శత్రు వర్గానికి కలుగుతుంది. సౌమ్యమైన మీ ప్రవర్తన చేతకానితనంగా భావించబడుతుంది. సమయం అనే ఆయుధంతో వాళ్లని విజయవంతంగా ఎదుర్కొంటారు. అంతర్గతంగా మీకున్న బలగం, పలుకుబడి ఏమిటో అందరికీ తెలిసి వస్తాయి. ఉద్యోగంలో చేస్తున్న కృషికి అధికారుల ప్రశంసలు లభిస్తాయి. కర్ణుడు ప్రయోగించిన నాగాస్త్రం తృటిలో తప్పినట్లుగా మీ ప్రయత్నాలు అన్నీ చిట్ట చివరి క్షణంలో చేజారి పోతాయి. అయినా పట్టు విడువని విక్రమార్కుడిలాగా కార్యాన్ని సాధిస్తారు. మీ పాండిత్యం అందరిచేత ప్రశంసింపబడుతుంది. గొప్ప కీర్తిప్రతిష్ఠలు లభిస్తాయి. వృద్ధులను, తల్లిదండ్రులను ప్రేమగా చూడటం ధర్మమే అవుతుంది. కానీ ఇది మీ విషయంలో పెద్ద అపరాధంగా కనిపిస్తుంది. ఆశ్చర్యం! కలియుగ ధర్మానికి ఇది పరాకాష్ఠ. వివాహం చేసుకోవటంతోనే అన్ని బంధాలు తెగిపోతాయా? స్వేచ్ఛ నశించిపోతుందా? మొదలైన ప్రశ్నలకు అంతరాత్మ మనస్సుకు సమాధానం చెప్పలేదు. సంతాన పురోగతి బాగున్నప్పటికీ వారిలో ఒకరి ప్రవర్తన ఇబ్బందికరంగా మారుతుంది. అతి గారాబం చేటు తెచ్చిందని గ్రహిస్తారు. జాగ్రత్తలు తీసుకుంటారు. శుభకార్యాల విషయంలో కఠినంగా దృఢంగా వ్యవహరిస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో బంధువుల్లో వచ్చిన ఓ సంబంధాన్ని తిరస్కరిస్తారు. వృత్తి ఉద్యోగాల్లో పురోగతి ఉన్నా, ఏదో అసంతృప్తి వెంటాడుతుంది. గతం గుర్తుకు వస్తే ఇప్పుడు ఎంత బాగున్నామో అర్థం అవుతుంది. కానీ గతాన్ని గుర్తుకు తెచ్చుకునే ఓపిక, తీరిక ఉండదు. అకాల భోజనాలు, కాఫీలు, టీలు, అధికం అవుతాయి. భగవద్గీతను మీరు చదివినా చదవకపోయినా శ్రీకృష్ణపరమాత్ముడు చెప్పినట్లు మీ కర్తవ్యం, కృషి నిర్వహిస్తారు. శక్తి వంచన లేకుండా పని చేస్తారు. ఫలితం కోసం ఎదురుచూడరు. హేళన మితిమీరిన చతురోక్తుల వల్ల సున్నితమైన మనస్తత్వం కలిగినవారికి దూరం అయ్యే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. భాగస్వామ్య వ్యాపారాల్లో నిర్మొహమాటంగా వ్యవహరిస్తారు. విందులు, వినోదాలకు గతంలో మాదిరి ఖర్చు చేయరు. ఖర్చులను పక్కవాళ్ల మీద తోయటానికి ప్రయత్నిస్తారు. కార్యాలయంలో మీరు చేస్తున్న అదనపు కృషికి గానూ తగిన ప్రతిఫలం ఇవ్వాలని కోరతారు. అడ్డమైన వాళ్లకి చేతికి ఎముకలేకుండా విచ్చల విడిగా సహాయం చేసిన అధికారులు మీదాకా వచ్చినప్పటికీ చదివిన న్యాయ శాస్త్రంలా, ధర్మశాస్త్రంలా సారాంశం గుర్తుకు రావటం విచిత్రంగా ఉంటుంది. ఇతరులకు వర్తించని ధర్మసూత్రాలు మీకు వర్తింపచేస్తారు. అధికారుల భజన చేయటమే సామర్థ్యం, కులమే సామర్థ్యానికి కొలమానం అవుతుంది. "గుణ్ణమే పోయింది. ఇక నాడా పోయిందని" బాధపడటం దేనికని సరిపుచ్చుకుంటారు. విలాసవంతమైన జీవితం గడపాలని భావిస్తారు. ఈ మేరకు గృహంలో ఉన్నంత మేరకు మార్పులు చేస్తారు. వాహనం మార్పు చేసి విలాసవంతమైనది కొనుగోలు చేస్తారు. లక్కీడ్రాలలో చేరతారు. ఫైనాన్స్ స్కీంకి దూరంగా ఉండండి. మీరు పెట్టుబడి పెట్టిన చట్ట నిబద్ధత లేని ఓ ఆర్థిక సంస్థ దివాళా తీస్తుంది. గృహంలోనూ, ఆఫీసులోనూ భద్రతకు అధిక ప్రాముఖ్యత నివ్వాలి. ముఖ్యమైన టెండర్ పనులు

చేతికి అందుతాయి. ప్రభుత్వరంగానికి సంబంధించిన వర్క్ ఆర్డర్‌లు లభిస్తాయి. వీధి తగాదాలు, పోలీస్ స్టేషన్ స్థాయి పరిష్కారాలకు దూరంగా ఉంటారు. ఇందుకోసం కొన్ని ప్రయోజనాలు వదులుకుంటారు. క్రమంగా మీలో ఉన్న లోపాలను తగ్గించుకుంటారు. పుస్తక పఠనం పట్ల మంచి విషయాలు తెలుసుకుంటారు. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి, ప్రయత్నాలు విజయవంతం అవుతాయి. డిటెక్టివ్ ఏజెన్సీల ద్వారా పోలీసుల ద్వారా ఇతరులు మీకు చేసిన నష్టానికి బదులు తీర్చుకోగలుగుతారు. సంతానం లేని వారికి ఈ సంవత్సరం సంతాన ప్రాప్తి కలుగుతుంది. క్రీడా జీవితంలో అనుకోని మంచి మలుపులు వస్తాయి. కళా సాహిత్య సాంస్కృతిక రంగాల్లో దీర్ఘకాలికంగా పాతుకుపోయిన అధికారుల రాజకీయాలకు మీరు బలిపశువులు అవుతారు. కుళ్ళు రాజకీయాలను మీపై ప్రయోగిస్తారు. బహుమతులు రావలసిన చోట అందరూ మీరే గెలిచారని భావించిన క్షణాలలో రాజకీయాలు చోటు చేసుకుంటాయి. మీడియాపరంగా న్యాయం జరగదు. వ్యక్తిగత రక్షణకు మారణాయుధాల లైసెన్స్‌లకు అర్జీలు దాఖలు చేస్తారు. మీరు కోరుకున్న వ్యక్తులకు క్షమాభిక్ష, విడుదల లభిస్తాయి. సహోదర, సహోదరీ వర్గానికి చెందవలసిన ఆస్తులను వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయిస్తారు. కొన్ని గిఫ్ట్, డి.డి.లు మీ పేరుమీద రిజిష్టర్ అవుతాయి. విదేశాల్లో మీ ఆత్మీయ వర్గం స్వదేశానికి రాబోతున్నారన్న సమాచారం అందుతుంది. వాళ్లకు మీరు ఇవ్వాల్సిన ధనాన్ని సిద్ధం చేయాల్సిన పరిస్థితి పరోక్షంగా సూచిస్తుంది. మీరు ఆశలు పెట్టుకున్న వంశాంకురాలు, సంతానం పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ద్విచక్ర వాహనం కొనిపెట్టమని సంతానం ఎంతగా ఒత్తిడి చేసినా ద్విచక్రవాహనం కొనవద్దు. చతుర్థ, పంచమాల్లో సంచరించు గురుగ్రహప్రభావం, అష్టమ, భాగ్యాల్లో సంచరించు శనిగ్రహ ప్రభావం ద్వితీయ, జన్మరాశి యందు సంచరించే కేతుగ్రహ ప్రభావం అష్టమ, సప్తమాల్లో సంచరించు రాహుగ్రహప్రభావం, గురు, శుక్రమౌఢ్యములు, చంద్ర,రవి,గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. సంవత్సర చివరి భాగంలో జీవిత భాగస్వామి తోడ్పాటు లభిస్తుంది. ఆరోగ్యకరమైన, ఐకమత్య పూరితమైన వాతావరణం ఏర్పడుతుంది. మీరు నడుపుతున్న సేవాసంస్థకు అవార్డు లభిస్తుంది. దాయాదులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారం అవుతాయి. ఏది ఏమైనా దేశకాలమాన పరిస్థితులకు అనుగుణంగా మీ అభిప్రాయాలను, సిద్ధాంతాలను మార్చుకోక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. మీతో పోటీ పెట్టుకున్న వాళ్లను దాటిపోయి ఆధిక్యత నిరూపించుకుంటారు. ఇద్దరి స్త్రీల మధ్య ఏర్పడిన వివాదాలను పరిష్కరించడానికి ఎంతో శ్రమిస్తారు. కానీ ఫలితం ఉండదు. ఒరిగిపోయిన ఓ జీవి జ్ఞాపకాలు అదే పనిగా గుర్తుకురావటం వల్ల చెప్పలేని మానసిక వేదన, హృదయభారం, వైరాగ్యం, నిర్వేదం, నిరుత్సాహం కలిగిస్తాయి. కొన్ని సందర్భాలలో ఏమి సాధించాలని జీవిస్తున్నామన్న భావన మనస్సును త్రుంచి వేస్తుంది. ఎప్పుడో గతించిపోయిన మృత్యు విషాద ఘోష ఇంకా చెవుల్లో మార్మోగుతున్నట్లు అనిపిస్తుంది. భగవంతుడి సంకల్పం ముందు మానవుడి శక్తిసామర్థ్యాలు, అభ్యర్థన, విన్నపాలు, ప్రార్థనలు పనిచేయవన్న కఠోర సత్యాన్ని తెలుసుకుంటారు. రాజకీయ స్నేహాలను మీకు అనుకూలంగా మార్చుకొని వ్యాపార విస్తరణకు ఉపయోగించుంటారు. కనుమరుగైన కొన్ని సెంటిమెంట్ వస్తువులు, డాక్యుమెంట్లు తిరిగి మీకు దొరుకుతాయి. మీకు ఏమాత్రం సంబంధం లేని విషయాల్లో మీ పేరు వినబడుతుంది.

స్త్రీ సంతానాన్ని అమితమైన ప్రేమతో చూస్తారు. ఆత్మీయ వర్గం, సన్నిహిత, సహచర వర్గం ఆంతరంగికులు చేసే పొరపాట్లు, నష్టం మీ కంటికి కనిపించవు. కనిపించినా, అవి మీకు తప్పులుగా అనిపించవు. ఈ రకమైన ఆశ్రిత పక్షపాతం వల్ల కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. మొత్తం మీద ఈ సంవత్సరం నూటికి 90% అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. ఆర్థిక కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపార సంబంధమైన విషయాలు, శుభకార్యాలకు సంబంధించిన అంశాలు ముడిపడతాయి. కొన్ని ఒడిదుడుకులు ఉన్నా మొత్తం మీద ఈ సంవత్సరం బాగానే ఉంటుంది. ప్రతి రోజూ అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణచూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు సంప్రదించండి. 8466932223/4/5 - 9014126121**

**మీనరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. విద్యా, సాంకేతిక రంగాల్లో అనుకున్న అభివృద్ధిని సాధిస్తారు. సమాజంలో పేరు సంపాదించాలన్న మీ తపన నెరవేరుతుంది. పోటీ పరీక్షల్లో సంవత్సర ప్రథమార్థంలో మంచి ఫలితాలు సాధిస్తారు. ప్రతి విషయంలోనూ జాగ్రత్తగా ఉంటారు. దాదాపుగా ఎవరినీ నమ్మరు. స్త్రీకి అందం కొన్ని సందర్భాల్లో శాపం అవుతుంది. మీరు కోరుకున్న వివాహం చేసుకోలేరు. పెద్దలు కుదిర్చిన సంబంధం చేసుకోవడానికి మనస్సు అంగీకరించదు. నీచ మనస్తత్వం కలవారు మీ వైవాహిక జీవితాన్ని ఇబ్బందులకు లోను చేస్తారు. మారని మనిషిని మార్చడానికి ప్రయత్నించి విఫలం అవుతారు. ఓర్పు, సహనం నశిస్తుంది. కాలం దొర్లుతుంది. మనశ్శాంతి ఉండదు. కొన్ని సందర్భాలలో చట్టపరమైన విషయాల గురించి ఆలోచిస్తారు. ఆత్మీయులతో విడిపోవటం జరుగుతుంది. వ్యాపార సంబంధమైన విషయాలు వృత్తి, ఉద్యోగాలకు సంబంధమైన విషయాలు, ఆర్థిక స్థితి బాగుంటాయి. సమాజంలో అన్ని విధాలా ఎదుగుదల ఉంటుంది. అయితే ఈ ఎదుగుదల ఎవరికోసం? చూసి ఆనందించే వారే కరువవుతారు. డబ్బు ముఖ్యమైనదే గానీ, అంతకంటే ముఖ్యమైనవి చాలా ఉన్నాయని తెలుసుకుంటారు. లోకజ్ఞానం లోపించిన విషయాలకు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది. సంతానం విషయంలో కూడా సంపూర్ణమైన సంతృప్తి ఉండదు. ఎప్పుడూ ఎవరి సహాయం ఆశించని మీరు ఇతరుల సహాయం కోసం పరితపిస్తారు. నరదృష్టి అధికంగా ఉంది. నాగసింధూరం ధరించండి. విలువైన వస్తువుల భద్రత విషయంలో అశ్రద్ధ చేస్తారు. ఇందువల్ల అపశ్రుతులు ఏర్పడతాయి. కోర్టు తీర్పులు సంతృప్తికరంగా ఉండవు. స్థిరాస్తులకు సంబంధించిన విషయంలో వైరాగ్యం ఏర్పడుతుంది. అయినా మీ హక్కులు పదిలంగా ఉంటాయి. వైవాహిక జీవితంలో ఏర్పడిన ఒడిదుడుకులు పలురకాల ఇబ్బందులకు దారితీస్తాయి. రక్తసంబంధీకులు శత్రువులను చూసినట్లుగా చూస్తారు. మీ శక్తిసామర్థ్యాలకు తగిన గుర్తింపు, అవార్డులు లభిస్తాయి. విమర్శల ప్రపంచాన్ని లెక్కచేయరు. అపనిందలకు బెదిరిపోరు. ప్రతిష్టాత్మకమైన ఉద్యోగ బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించి కీర్తి ప్రతిష్టలు సాధిస్తారు. ఆరోగ్యపరమైన చిక్కులు కొంత బాధిస్తాయి. వృద్ధాశ్రమాలకు, అనాథశరణాలయాలకు చెప్పుకోదగిన స్థాయిలో సహాయం చేస్తారు. ఆరోగ్య కారణాల వల్ల గర్భం ఉంచాలా? అబార్షన్ చేయించాలా? అన్న చర్చ కొందరికి అవసరం పడుతుంది.

పునర్వివాహ ప్రయత్నాలు చేసే వారికి అనుకూలమైన ఫలితాలు సంప్రాప్తిస్తాయి. జీవితంలో మళ్లీ నూతన శకం ప్రారంభం అవుతుంది. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రసంగాలు మిమ్మల్ని ఆకర్షిస్తాయి. దొంగ స్వామీజీల వల్ల నష్టపోతారు. టెండర్లు, వర్క్ ఆర్డర్‌లు లభిస్తాయి. అన్యభాషలను నేర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితికి ఇబ్బంది లేదు. అందరికీ మీరు సంపాదించిన డబ్బు మీద ఉన్న ప్రేమ, మీ మీద లేదని తెలుసుకుంటారు. శాశ్వతంగా దూరమైన వ్యక్తుల జ్ఞాపకాలు మనోవేదనకి కారణం అవుతాయి. కన్నీళ్లు తెప్పిస్తాయి. మీ మానసిక ఆందోళనలను పట్టించుకునే వారు లేరు అనే భావన కలుగుతుంది. అయినా వాళ్ళ తప్పులను క్షమించి, సంతానం చేసిన పొరపాట్లను మనస్సులోనే దిగమింగి వాళ్లని సరైన మార్గంలో నడిపిస్తారు. కఠినమైన సమస్యలకు ఎదురొడ్డి ధైర్యంగా పోరాడతారు. పట్టుదల గల స్త్రీగా పేరు వస్తుంది. రాజకీయాలు లాభిస్తాయి. వస్త్ర, వ్యాపారం, బ్యూటీపార్లర్‌లు సాధారణంగా ఉంటాయి. జీవితభాగస్వామి సహాయ, సహకారాలు కొన్ని విషయాల్లో లభిస్తాయి. ప్రకృతి వైపరీత్యాల వల్ల మారుతున్న రాజకీయ, సామాజిక పరిస్థితుల వల్ల మీ ప్రయోజనాలు వాయిదా పడతాయి. విద్యా సంబంధమైన విషయ వ్యవహారాల్లో మంచి పేరు వస్తుంది. ఉపాధ్యాయ, అధ్యాపక వృత్తిలో ఉన్న వారికి కీర్తి, ప్రతిష్ఠలు, సాంస్కృతిక కళారంగాల్లో అవార్డులు లభిస్తాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా వచ్చే ఆదాయం ఊరట కలిగిస్తుంది. మీ ఆదాయం, మీ స్థితి బంధువుల అసూయకి కారణం అవుతుంది. రహస్యంగా సహోదర, సహోదరీ వర్గాన్ని ఆదుకుంటారు. సర్దుకుపోయే మనస్తత్వాన్ని ఏర్పరచుకోండి. ముక్కుమీద కోపం నష్టం తెచ్చిపెడుతుంది. విదేశీయాన యత్నాలు ఉన్నత విద్యని అభ్యసించాలనే మీ కోరికలు చాలా తేలికగా సానుకూల పడతాయి. అనువంశికంగా మీకు రావలసిన ఆస్తులు కొంత మేరకే వస్తాయి. సహోద వర్గం మోసం చేసే అవకాశాలు ఉన్నాయి. మోకాళ్ల నొప్పులు, గైనకాలజీకి సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. ఏది ఏమైనా ఈ సంవత్సరం చాలా వరకు సంతృప్తికరంగా ఉంది. నిత్యం అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి. ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ దేవి పూజ చేయండి. నవగ్రహదోష నివారణార్థం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**8466932223/4/5 - 9014126121**


**ములుగు సిద్ధాంతి గారి ఆధ్వర్యంలో**

**రాహుకాల తైలము**

విప్పనూనెతో తయారు చేసిన ఈ తైలముతో పాటు వత్తులు కూడా ఉచితముగా ఇవ్వబడును. రాహుకాలములో దీపారాధన చేయుటకు
ఈ తైలము ఎంతో ఉపయుక్తమైనది.

**యు. ఉమాదేవి, గుంటూరు. ఫోన్ : 2354252, సెల్ : 9394117003**